# నేడీ నిన్నటి స్వప్నం

## బలభద్రపాత్రుని రమణి



'ఈ నవలలో పాత్రలూ, సన్నివేశాలూ, స్థలాలూ, పేర్లూ అన్నీ కల్పితం. ఎవర్నీ వుద్దేశించి రాయబడినవి కాదు'

– బలభద్రపాత్రుని రమణి

# ఏదీ నిన్నటి స్వప్నం

డిసెంబర్ రాత్రుల గురించి ఎవరూ వర్ణించరు. ఎందుకంటే ఆ చలిలో బయటికొచ్చి ఆ నిశీధుల్ని, నిర్మానుష్యమైన వీధుల్ని ఎవరూ వీక్షించాలనుకోరు. అందరూ ఘూడంకె వేసి రగ్గుల్లో దూరి వెచ్చగా నిద్రపోతుంటారు.

నేను నెమ్మదిగా రగ్గు తొలగించుకొని లేచి బయటకొచ్చాను. నా ఒంటిమీద కాటన్ చీర నలిగిపోయి వుంది.

నేను లేచేటప్పుడూ, స్లిప్పర్స్ వేసుకునేటప్పుడూ శబ్దం కాకుండా జాగ్రత్తపడ్డాను.

జయంత్ నిద్రపోతున్నాడు. నిశ్చింతగా పక్కకు తిరిగి కొద్దిగా ముడుచుకుని నిద్రపోతున్నాడు. అతని ముఖంలో అంతులేని నిశ్చింత, సంతృప్తి.

నేను అలా ఎన్నడైనా నిద్రపోగలిగానా? నేను నిద్రపోయేటప్పు నా మొహం ఇలాగే సంతృప్తిగా వుంటుందా? నిజాయితీ నిద్రపో టప్పుడే కనిపిస్తుందా? నిజంగా ఇతనికేమీ బాధలు లేవా? వుంటే వా పంచుకోడా? మా మధ్యన మంచంమీద తప్ప దగ్గరతనం లేదా? ఇతను నిశ్చింత నటిస్తున్నాడా? అసలు ఎన్నడూ తనకి రహస్యాలున్నట్లు ప్రవర్తించడేం? నేను తప్ప ఇతని జీవితంలో మరో స్త్రీ లేదా?

ఇలాంటి పిచ్చి ప్రశ్నలు రావడం ఈ సమయంలో చాలా సహ నిశ్శబ్దంగా ఆ గదిలోంచి బయటకి నడిచాను. బాల్కనీలోకి నడుస్తు పిల్లల బెడ్‌రూం డోర్ గాలికి కొట్టుకుంటున్నట్లు అనిపించింది. ఆగి లికి చూశాను.

పద్నాలుగేళ్ళ శ్రియా, పదేళ్ళ తేజ్ నిద్రపోతున్నారు.

శ్రియ తల దగ్గర టెడ్డీబేర్ బొమ్మ!

బాల్యం తాలూకు తియ్యదనాన్ని వదిలిపెట్టలేని స్థితి! కానీ అప వస్తున్న యవ్వనం కొత్త హీరోల పోస్టర్స్ బెడ్‌రూం డోర్‌కి అల చింది.

తేజ్ కొద్దిగా వూగుతున్నాడు. బహుశా నిద్రలో కూడా కం టర్ గేమ్స్ ఆడుతున్నట్లున్నాడు.

తలుపు దగ్గరగా వేసి బాల్కనీలోకి వెళ్ళాను. ప్రతి స్త్రీ.... ఒక రాత్రి ఇలాగే నిద్రపోతున్న తన ఇంట్లో ఒంటరిగా తిరుగు భర్తనీ, బిడ్డల్నీ చూసుకొని.... గడిచిన తన జీవితాన్ని చూసుకొ నేనేనా ఇన్నాళ్ళూ ఈ పాత్రని పోషిస్తున్నదీ.... వీళ్ళంతా నా వా నేనిక్కడికి ఎలా వచ్చాను? అని ఆలోచించకుండా వుంటుందా?

బొమ్మల పెళ్ళిళ్ళు చేసి ఉత్తుత్తి అన్నం వండిపెట్టి మొగుడ్ని సుకి పంపించిన నాలోని బుల్లి పాపాయి ఏదీ? పౌడర్ డబ్బాని చ పెట్టుకొని పసిపాపలా లాలించిన మాతృత్వం ఏమైంది?

బడిలో కంపాస్ బాక్స్‌లో దాచుకుని తీసుకెళ్ళి పంచుకొని మామిడికాయ ముక్కల పుల్లదనం తలుచుకుంటేనే పళ్ళు పులుస్తున్నా అప్పుడు నాతో కలిసి ఆడుకున్న సీతా, హైమా, రాధా జీవితాంతం నా



వుంటారనుకున్నాను. అలా అనుకునే ఎన్నెన్నో రహస్యాలు చెప్పు కున్నాం. ఏరి వాళ్ళంతా? మళ్ళీ ఈ జీవన ప్రయాణంలో ఏ స్టేషన్‌లో అయినా కలుస్తారా?

కాలేజీలో పొందిన చిన్న చిన్న అవమానాలు.... పెద్ద పెద్ద థ్రిల్స్.... అంటీ అంటని అనుభవాలు.... చెరిగిపోని అనుభూతులూ.... నమిలిన చెరుకుగడ తీపిదనాన్ని మిగిల్చి పిప్పిలా జారిపోయాయి.

ప్రతి మనిషికీ ఒక రహస్యమైన చోటు కావాలి.... ఎవరూ చూడ లేనిది.... అక్కడికి ఎవరూ మన అనుమతి లేకుండా రాలేనిది.... మనసు పొరల్లోని జ్ఞాపకాలని కెలకలేనిది.... ఒక చోటు కావాలి.... ప్రైవెసీ కావాలి! నిద్రపోతున్న ఈ ఇంట్లోని గ్యాస్‌స్టౌ, ట్యూబ్‌లైటు, రికార్డ్ ప్లేయర్, టెలివిజన్, కంప్యూటర్.... ఇంకా మనుషులూ.... నిద్రలేవక ముందే మన మనస్సు కడుక్కునేందుకు ఒక చోటు కావాలి!

చలిగాలి రివ్వున వీచి వణికిస్తోంది. కట్టుకున్న కాటన్‌చీర పూర్తి రక్షణ నివ్వలేకపోతోంది. అయినా సూదులు గుచ్చుతున్నట్లున్న ఈ చలి బాధ చాలా ఆనందాన్నిస్తోంది.

నన్నెవరూ పేరుపెట్టి గట్టిగా పిలవరు.... అవిడే ఫలానా వారి కోడలు.... కూతురు.... భార్య.... తల్లి అంటూ నన్ను బలవంతంగా వాళ్ళవైపు లాగడానికి ఈ సమయంలో రారు!

మధుమతి గుర్తొచ్చింది. ఆమెని నేను ఆంటీ అని పిలవాల్సిన వయసులో నాతో స్నేహం చేసింది. మల్లెపూవు సున్నితత్వాన్ని, పారిజాత సౌరభాన్ని కలగలిపినట్టుండేది. ఆమె నాకు తిలక్‌ని, శరత్‌ని, కృష్ణ శాస్త్రిని పరిచయం చేసింది.

'కొన్ని నాళ్ళామె, సుకుమార కుసుమమొక్కటి
నవ్వె కిలకిల మని నా వనమ్ములోన!'

అని నా యవ్వనాన్ని మొట్టమొదటిసారిగా గుర్తుచేసింది మధుమతే!

అమ్మా, నాన్న, ఇంటి చుట్టుపక్కలవాళ్ళు మధుమతి మంచిదికాదు అనేవారు. అంత మంచిది!! నేను వెళితే కమలాపండు తొనలు ఒలిచి

పెట్టేది.... సాహిత్యం గురించి గళం విప్పి మధురంగా మాట్లాడేది. పాలరాతి బొమ్మలా వుండేది.... లేతరంగు చీరలూ, పువ్వుల జాకె వేసుకునేది.... ఒత్తయిన పొడవాటి జుట్టుని ముడి వేసుకునేది. ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించేది.... అందంగా నవ్వేది.... పెద్దదె కయిందో నాకు అర్థం అయ్యేది కాదు!

కాలేజీ వదిలిపెట్టగానే మధుమతి దగ్గరికి పరిగెత్తేదాన్ని. కర్టెన్ తోసుకుని లోపలకి అడుగుపెడుతుంటే చందనం - వాసనలు గు మనేవి.

సన్నగా గ్రామ్‌ఫోన్‌లోంచి 'కొండగాలి తిరిగిందీ.... గుండె ఊ లాడిందీ.... గోదావరి వరదలాగ కోరిక చెలరేగిందీ....' లాంటి పా పాటలు వినిపిస్తుండేవి.

మధుమతి జుట్టు విరబోసుకుని నిద్రపోయేది. చీరకుచ్చెళ్ళు నలి కావు— గంజిపెట్టిన కాటన్ చీరల అందం చెదిరేది కాదు. నేనూ యితే.... ఇలాగే వుంటాను లాంటి భీషణ ప్రతిజ్ఞలు నా మనసులో లేవి.

"మైత్రీ.... కాఫీ తాగుదామా?" అనేది.

మా ఇంట్లో కాఫీ నిషిద్ధం. ఆమె చేతి కాఫీ తాగుతూ కాలేజీ షాలు చెబుతుంటే అద్భుతంగా వుండేది.

ఒకరోజున అలాగే పరికిణీ కుచ్చెళ్ళు పైకి పట్టుకుని పరి తుంటే.... నా కాళ్ళకి బ్రేకుపడింది. ఆ ఇంట్లోంచి మగగొంతు వి పించి.

మధుమతి అంత పెద్దగా నవ్వడం కూడా మొదటిసారి చూ

గడ్డం పెంచి టీషర్ట్, జీన్స్‌ప్యాంట్‌లో వున్న ఒక యువ ఆమెకి అతి దగ్గరగా కూర్చుని వున్నాడు.

నా హృదయం భగ్గుమంది! అతనికి కమలాకొసలు ఒలిచి తోంది.

"మైత్రీ ... విక్కీ వచ్చాడు. నువ్వు తర్వాత రా!" అంది.



విక్కీ కళ్ళెత్తి నావైపు చూసి "మధూ.... ఈ అమ్మాయేనా మైత్రి?" అన్నాడు.

ఆమె తల ఊపింది.

నేను చటుక్కున తల తిప్పుకుని వచ్చేసాను. ఆ ఇంటి మెట్లు దిగుతుంటే చాలా అవమానంగా అనిపించింది.

విక్కీ చాలా అందగాడు.... ఇంక మధుమతి నాతో ఇదివరకులా చనువుగా వుండదేమో అనిపించింది.

ఆరోజు అన్నం కూడా సయించలేదు.

అమ్మ పిలిస్తే పలకలేదని తిట్టింది.

"దీనికి ఆ మధుమతి దెయ్యం పట్టింది. దాని ఇంటికి వెళ్ళనీయకు" అంది నానమ్మ.

"కొంపతీసి ఆ మధుమతిని నీ కూతురు ప్రేమించడంలేదు కదా!" అన్నారు నాన్న.

ఇదేనా ప్రేమంటే? ప్రేమంటే ఈర్ష్యా?

ఆ రాత్రి ఒక్కదాన్నే పడుకుని ఏడిచాను.

విక్కీ, మధుమతి నవ్వుతూ ఎక్కడికో నన్ను వదిలేసి వెళ్ళిపోతున్నట్లు కలొచ్చింది.

రెండురోజులు మధుమతి ఇంటికేసి వెళ్ళలేదు. మూడోనాడు మధుమతే మా ఇంటికొచ్చింది. చేతిలో తెల్లగులాబీ పూవులున్నాయి.

మధుమతి అంటే ఇష్టం లేకపోయినా నానమ్మ, అమ్మా మర్యాదలు చేస్తారు.

అమ్మ మధుమతి కట్టుకున్న ఉల్లిపొట్టురంగు ప్లెయిన్ సిల్కుచీర వైపు ఈర్ష్యగా చూస్తోంది.

నానమ్మ కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది.

నేను ఇవతలకి రాగానే, "మైత్రీ.... నిన్న కనిపించలేదేం?" అంది మధుమతి.

"మీ ఫ్రెండ్.... వెళ్ళిపోయారా?" కాస్త కటువుగానే అడిగాను.

మధుమతి నవ్వింది. నా బుగ్గపట్టి లాగి త్వరగా రా.... నీకో కొత్త పుస్తకాలు తీసుకొచ్చాను" అంది.

పుస్తకాల మాట వినగానే పోతున్న ప్రాణాలు కూడా తిరిగొ వట్లనిపిస్తాయి నాకు. చటుక్కున బయలుదేరాను.

మధుమతి తన ఆఫీసులో జరిగిన సంగతులు చెప్తూనే వం చేసింది. నేను పుస్తకాలు తిరగేస్తూ అవి వింటున్నాను.

"నువ్వు రాకపోతే నాకేం తోచలేదు మైత్రీ!" అంది. నేను చ క్కున దగ్గరకెళ్ళి ఆమె బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాను.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అన్నాను.

పిండి కలుపుతున్న మధుమతి ముంజేత్తో జుట్టు పైకి తోసుకుంట పడి పడి నవ్వింది.

"నన్ను.... ప్రేమిస్తున్నావా?" అని మళ్ళీ మళ్ళీ నవ్వింది.

నా కళ్ళలోకి పిలవని చుట్టాల్లా కన్నీళ్ళొచ్చాయి.

"నిన్ను చూడకుండా ఒక్కరోజు వుండడం కూడా కష్టమే.. ఇదేగా ప్రేమంటే...." అన్నాను.

"కాదు!" ఆమె వెంటనే జవాబిచ్చింది.

"మరి....?" అడిగాను.

"ఇది స్నేహం....ఆలంబన....మన మనసులోని మాటలూ, అ ప్రాయాలూ, అభిరుచులూ ఇంట్లో వాళ్ళతో పంచుకోలేని వయసులో ఓ తోడు దొరికితే వాళ్ళే సర్వస్వం అనిపిస్తుంది."

"ఇది ఆధారపడడం! ప్రేమ....అపోజిట్ జెండర్‌తో కలిగే మాత్రమే" అంది.

"నీకు విక్రమ్‌తో కలిగిందా?" ఈర్ష్యగా అడిగాను.

జవాబివ్వకుండా నవ్వి నా బుగ్గకి పిండి పూసి "ఆ కూర కలి దిప్పు....నేను మొహం కడుక్కొని వస్తాను" అని బాత్‌రూంలోకి వెళ్ళిం

నేను కిచెన్‌లోకి వెళ్ళి జడ ముందుకి వేసుకొని ఒంగి కూర వ కిందా లేదానని చూస్తున్నాను. ఎవరో గట్టిగా నా కళ్ళు మూసారు.

ఆ స్పర్శ మధుమతి స్పర్శలా లేదు!



ఆ చేతులు గరుకుగా....నులి వెచ్చగా వున్నాయి.

"ఎవరూ?" అన్నాను.

చటుక్కున వదిలేసాయి.

వెనక్కి తిరిగి చూస్తే విక్రమ్!

"నువ్వా?" అన్నాడు.

అతన్ని అంత దగ్గరగా చూడగానే నాకు కోపం వచ్చింది. ఇత స్తే మధుమతి మళ్ళీ నన్ను ఇంటికి పంపించేస్తుంది. ఏకాంతంగా వుంటారు. నా స్వేచ్ఛనీ ఈ ఇంట్లో నా స్వాతంత్ర్యాన్ని హరిస్తాడు. ఇత నంటే నాకు ఇష్టంలేదు.

"ఇక్కడున్నావేంటి?" విక్కీ అడిగాడు.

"నా ఇష్టం" కావాలనే పొగరుగా చెప్పాను.

"ఇంటికెళ్ళు" దురుసుగా అన్నాడు.

"వెళ్ళను" గట్టిగా అన్నాను.

"ఎవరూ....?" మొహం టవల్‌తో తుడుచుకుంటూ మధుమతి వచ్చింది.

"మధూ! ఈ పిల్లకేం పనిలేదా? ఇల్లూ వాకిలీ లేదా?" అని అడిగాడు.

నేను అతన్ని తప్పించుకుంటూ వెళ్ళి మధుమతి భుజం మీద చెయ్యి వేసి "పాపం....అయితే ఈయనకి ఇల్లూ వాకిలీ లేదన్నమాట" అన్నాను.

మధుమతి నవ్వింది.

"ఆ అమ్మాయిని పంపించెయ్యి....నీతో చాలా మాట్లాడాలి...." అన్నాడు.

"నేను వెళ్ళను" మధుమతిని గట్టిగా పట్టుకుని అన్నాను.

మధుమతి నా బుగ్గలు నిమిరి "మైత్రీ! వెళ్ళు....తర్వాత రా!" అంది.

నేను ఉక్రోషంగా అతనివైపు చూసాను.

అతను విజయగర్వంతో నావైపు చూసాడు.

"ఇంక నువ్వు పిలిచినా రాను!" బెదిరించాను మధుమతిని.

"ఫ్రెండ్స్ మీద కోపం తెచ్చుకోకూడదు" నవ్వుతూ అంది.

"అసలా చిన్నపిల్లతో నీకేమిటి ఫ్రెండ్‌షిప్?" చిరాగ్గా అడిగా[illegible]

"నేనేం చిన్నపిల్లని కాదు!" వెళ్ళిపోతూ అరిచాను.

మధుమతి నవ్వు మెట్లు దిగుతుంటే వినిపించింది.

అది వినడానికి జలతరంగిణిలా ఎంతో బావుంటుంది.

నాకు విక్రమ్ మీద చచ్చేంత కోపంగా వుంది. మధుమతిని నా[illegible] దూరం చేస్తున్నందుకు?

• • • •

ఆ రోజులు గుర్తుచేసుకుంటుంటే ఆనందం....బాధా కలిపి తియ్య[illegible] అనిర్వచనీయమైన భావన!

మధుమతి ఇప్పుడు నన్ను చూస్తే ఏమనేదో?

"మైత్రీ! 'వాన చినుకుగ సాగని....వలపుచూపుగనెగని. పదిపో[illegible] నేనే. పరువు బిడుదు నేనే.' అనే కవితల్ని చదివి పులకించి జీవితం [illegible] అద్భుత కావ్యంలా వుండాలి అని కలలు కన్న నువ్వేనా ఇలా నిర్వి[illegible] గృహ్యకంలో నిర్నిద్రాగానంలా, ఈ యాంత్రికమైన సంసారంలో బంధి[illegible] బడ్డావు? నిన్నిలా వంటలుచేస్తూ, పిల్లల్ని చదివిస్తూ....మొగుడు [illegible] పెడుతుంటే పడుతూ వుండటం చూడలేకపోతున్నాను" అంటుండేమో.

ఎన్నెన్నో భావాలు పంచుకునే వాళ్ళం.

నాకు ఇప్పుడు అనుమానం వస్తోంది? నేనూ జీవితంవల్ల [illegible] భంగం చెందానా?

ఇరవై ఏళ్ళకే లేబర్ రూంలో నరకం అనుభవించా. అత్తగ[illegible] ఆరళ్ళను, భర్త ఆధిపత్యాన్ని సహిస్తూ, పిల్లల ఆలనా పాలనలో మొత్త[illegible] సమయాన్ని వెచ్చిస్తూ అసంతృప్తి పొందానా? నేను చిన్నప్పుడు కం[illegible] కన్నట్టు ధీరోదాత్తని కాలేకపోయినా ఫరవాలేదు. నా జీవితచరిత్ర ఎ[illegible] వెయ్యకపోతేపోనీ. నా ఫోటోలు నా గురించిన వార్తలూ నలుగురూ చెప్[illegible] కోకపోతే పోనీగాక....కాస్తంత ధైర్యంగా వుండేనేం?

జయంత్ విసుక్కుంటే చిన్నబుచ్చుకోడం, మూడ్ బాలే[illegible] నాలుగు రోజులు మాట్లాడకపోతే బాధపడడం, పిల్లలకి ఒంట్లో బాలేకపో[illegible]



విపరీతమైన ఒత్తిడికి లోనవడం. ఇవన్నీ కాకుండా మైత్రి కొత్త విభ్ర[illegible]రంగా, నిదానంగా మధుమతిలా ఎందుకుండకూడదూ?

నా కష్టాలు చిరు చినుకుల్లాంటివి. వాటికే కంతబడి తడబడిపోతుంటాను.

మధుమతి జడివానలా సుడిగాలిలా జీవితానికి ఎదురీదింది. అయినా ఎప్పుడూ కంగారుపడలేదు.

కింద అలికిడైంది. చూస్తే పిల్లి పిల్లల్ని నోటితో కరిచి తీసుకు వెళుతున్న దృశ్యం కనిపించింది.

రేపటి గురించి ఏ అద్భుతమైన ఆలోచనలున్నాయని ఈ జీవులు పిల్లల్ని కనడం, పెంచడం, మళ్ళీ కలయికవల్ల గర్భం దాల్చడం.... పిల్లల్ని కనడం, కాపాడడం చేస్తాయి. ఒక సైకిల్.

నాకు ఈ ఒంటరి రాత్రి అర్థమైంది నాకేం కావాలో? ఒక నేస్తం. ఒకప్పటి మధుమతిలాంటి నేస్తం.

నా మనోభావాలు విని షాక్ అయి చెప్పేందుకు పక్క ఇళ్ళకి పరుగు తియ్యని ఒక ఫ్రెండ్. నాతో కలసి నా ఆనందాల్ని, విషాదాల్ని పంచుకుని మనసారా నవ్వించే నవ్వగలిగే ఒక స్నేహం. జయంత్ కంపెనీలో పనిచేసే అబ్బాయిలు, ఇరుగు పొరుగూ ఆడవాళ్ళు నాకు ఎందరో తెలుసు. కానీ నా హృదయం వాళ్ళ స్నేహాన్ని కోరుకోవడంలేదు. అలా స్పందింపచేసే స్నేహం కావాలి. ఈ పుట్టిన రోజుకి ఆ భగవంతుడ్ని నేను కోరే కోరిక ఇదే. తెల్లవారింది.

పాలవాడి కేకలూ, చీపుళ్ళ చప్పుడూ, తేజ శ్రియా పోట్లాటా, వంటింట్లో పంపు తిప్పి వదిలెయ్యడం వల్ల నీళ్ళ చప్పుడూ అన్నీ మామూలే.

బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ దగ్గర జయంత్‌తో చెప్పాను. "మీతో మాట్లాడాలి."

"ఇప్పుడు మాట్లాడుతూనే వున్నావుగా. ప్రత్యేకంగా అడిగావంటే దేనికో టెండర్ పెడుతున్నావన్నమాట." పెసరట్ తింటూ అన్నాడు.

ఆడవాళ్ళు చీరలు, నగలూ గురించి తప్ప మాట్లాడరనే ఈ అహం

భావమే నాకు బాధ కలిగిస్తుంది. ఇన్నేళ్ళ దాంపత్య జీవితంలో అలాం విషయాలు నేనెప్పుడూ అడగలేదు. అతనిచ్చిన బడ్జెట్ ప్రకారమే సంసారం సాగిస్తున్నాను.

"అలాంటివి కాదు. నాకు లైఫ్ చాలా రొటీన్‌గా వుంది" అన్నా

"ఈ సమ్మర్‌లో శ్రీయ స్విమ్మింగ్ నేర్చుకోవాలి. మనం టూర్ వెళ్ళడం కుదరదు" అన్నాడు.

"ఆ విషయం కూడా కాదు. ఏదైనా ప్రత్యేకంగా చెయ్యాలనిపిస్తే వుంది" అన్నాను.

"చేస్తూనే వున్నావుగా కేటరింగ్ క్లాసులకి వెళ్ళొచ్చి నేర్చుకు కేకులూ, పుడ్డింగ్స్."

"అదీ కాదు. నాకెంటూ నలుగురిలో ఒక గుర్తింపు లభించేట్లు ఏదైనా చెయ్యాలని వుంది."

"ఏం చేస్తావు?"

"అదే తెలియడం లేదు!"

"ఓ పని చెయ్యి" సీరియస్‌గా చెప్పాడు.

"ఏమిటీ?"

"బట్టలిప్పుకుని నెక్లెస్ రోడ్‌మీద నడు. అందరూ చెప్పుకుంటా అనేసి చెయ్యి కడుక్కున్నాడు.

"షటప్!" కోపంగా అన్నాను. అది సెన్సాఫ్‌హ్యూమరో, నన్ను ఇన్‌సల్ట్ చెయ్యడమో అర్థంకాలేదు.

ఎప్పటికి ఇతను అర్థం అవుతాడు?

పద్నాలుగు సంవత్సరాలుగా ఒకే బెడ్‌మీద పడుకుంటున్నాడు! నన్ను పూర్తిగా తెలిసిన వాడు. పూర్తిగా చూసిన వాడు. కానీ పూర్తిగా అర్థంచేసుకున్న వాడు మాత్రం కాదు.

ఈ సంఘంలో మర్యాద, సంప్రదాయం, చట్టుబండలూ అనే ముసు తీసేస్తే మైత్రి ఏమిటో నాకైనా తెలుస్తుంది.

అసలు నేనేమిటి? నాకో అస్తిత్వముందా? నేనేం కావాలనుకుం న్నాను?



ఒక మంచి రొమాంటిక్ నవల చదివితే కలిగే స్పందనలు....నా ర్తతో బెడ్‌మీద ఎందుకు కలగడంలేదు?

అతనంటే నాకు ఇష్టంలేదా? కాదు. కాదు. విపరీతమైన ఇష్టం! క్యాంప్‌కెళ్ళి వస్తానన్న రోజుకి రాకపోతే తట్టుకోలేను. అన్నం సహిం మరి ఎందుకీ ప్రేమరాహిత్యం?

ఈ ఆలోచనలకి అర్థం చెప్పేందుకైనా నా మధుమతి ఒకసారి కని బావుండు!

భర్తలకి భార్యల శరీరాల గురించే తెలుసు! స్నేహితులకి వారి మనసుల గురించి కూడా తెలుస్తుంది.

ఈ రోజు నా చుడీదార్ మీద కుట్టిన అద్దాలు చూసి మా ఫ్రెండ్స్ అంతా బావుందన్నారు." చెప్పింది నా పక్కన నిలబడిన శ్రీయ.

నేను పకోడీలు వేయిస్తూ "మధుమతి నేర్పింది ఆ కుట్టు" అన్నాను.

"ఎవరమ్మా ఆవిడా? అన్నీ ఆవిడే నేర్పిందా? ఎప్పుడూ ఆవిడ పేరే చెప్తావేం?" అంది ఆశ్చర్యంగా.

"అన్నీనూ! వంటలూ, కుట్లూ, పుస్తకాలు చదవడం, ఇలా జీవిం చడం" ఎర్రటి రంగులోకి మారుతున్న పకోడీలని గభాల్న తీస్తుంటే నూనెబొట్టు చింది మెడమీద పడింది.

అక్కడ చెయ్యేసి తడుముకుంటుంటే మధుమతి జ్ఞాపకం వచ్చింది.

"నాకు ఇంటికెళ్ళాలంటే భయంగా వుంది. ఆ వెధవ....అందరూ నిద్రపోయాక నా పక్క దగ్గరకొస్తున్నాడు. నెమ్మదిగా తడిమి పరికిణీ పైకి తోస్తున్నాడు. నేను కాళ్ళు విదిలించి లేచి కూర్చునేలోపు పారిపోతు న్నాడు! రోజూ ఇదే తంతు. అదమరిచి నిద్రపోలేక పోతున్నాను!" ఏడుస్తూ చెప్పాను.

"మీ అమ్మతో చెప్పావా?"

"అమ్మ నమ్మదు. వాడు ఆవిడకి పిన్ని కొడుకు. నానమ్మకి వాడు ఇంట్లో వుండటం ఇష్టంలేక అలా చెప్పిస్తోందంటుంది."

"సరే! నువ్వే వాడి పని పట్టు."

"ఎలా?"

మధుమతి చెప్పింది.

ఆ రాత్రి వాసుగాడు కాలిమీద చెయ్యెప్పుడు వేస్తాడా అని ఎదు
చూస్తూ కూర్చున్నాను. నాకు నిద్ర వచ్చేదాకా వాడు రానేలేదు. ఓ రా
వేళ కాళ్ళమీద పురుగులు పాకినట్లయి కళ్ళిప్పితే....కాళ్ళ దగ్గర కూర్చు
పరికిణీ కుచ్చిళ్ళు పైకి తోస్తున్నాడు. లాగి ఒక్క తాపు తన్నాను. వెనక్
పడ్డాడు. వెంటనే లేచి పాకుతూ వెళ్ళిపోయాడు.

"నేను లేచి లైటేసి "నాన్నా....అమ్మా....ఆ వాసుగాడు
కాళ్ళని తడుముతున్నాడు. ప్రతి రాత్రీ ఇంతే" అని గట్టిగా అరిచాను.

"చాల్లే....వెధవ వాగుడు" అంది నిద్రమత్తులో అమ్మ. నా
మాత్రం కంగారుగా "నిజమా" అన్నాడు.

"కావాలంటే వాడి బుగ్గ మీద నా గోరింటాకు అంటే వుంటుం
చూసుకోండి! మీరు నమ్మరనే ఈరోజు కాళ్ళకి గోరింటాకు పెట్టుక
పడుకున్నాను" అన్నాను.

వాళ్ళు వెళ్ళి లైటేసి చూస్తే నిద్ర నటిస్తున్న వాడి బుగ్గని గో
టాకు అంటి వుంది.

నాన్న వాడి చెవి పట్టిలేపి చెంపలు వాచేలా కొట్టారు.

నానమ్మ శాపనార్థాలు పెట్టింది.

అమ్మ కొంగు నోట్లో కుక్కుకుని ఏడ్చింది.

• • • •

"మీ అమ్మలా ఏడవటం ప్రాక్టీసు చెయ్యకు!" అంది జరిగింది వి
మధుమతి.

"ఛీ! మగవాళ్ళు చెడ్డవాళ్ళు....దొంగలు....అయినా అలా మన
ముట్టుకుంటే వాళ్ళకేం లాభం?" అడిగాను.

అప్పుడు నా వయసు పదహారు!

మధుమతి అమ్మలా నన్ను దగ్గరికి తీసుకుంది.

"అలా ముట్టుకుంటే వాళ్ళకి బావుంటుంది." అంది.

"మరి మనకీ బావుండాలిగా" అన్నాను.



"అవును....ప్రతి స్త్రీ పెళ్ళయ్యాక అనుకునే మాట నువ్వు ఇప్పుడే అన్నావు" అంది.

అది ఎంత లోతైన మాటో అప్పుడు అర్థంకాలేదు.

"............!"

"అమ్మా! బూస్ట్ ఇయ్యవా?" తేజ టి.వి చూస్తూ అరిచాడు. ఈ లోకంలోకి వచ్చాను.

"ఆ! వస్తున్నా....!! బూస్ట్ డబ్బా తీస్తూ శ్రీయవైపు చూశాను. గట్టు పట్టుకు ఊగుతోంది.

"ఏంటమ్మా! అలా చూస్తున్నావ్?" అంది.

"నేనూ నీ వయసులో అలాగే ఎప్పుడూ ఊగుతూ వుండేదాన్ని. కుదురుగా కూచోమని మా అమ్మ తిట్టేది."

బూస్ట్ చెమ్చాతో కలుపుతూ అన్నాను.

"మరి నువ్వు నన్ను తిట్టవేం?" శ్రీయ నవ్వుతూ అడిగింది.

"ఇప్పుడు నేను నీలా ఊగుతూ, ఎగురుతూ వుండనుగా....నీది వూగే వయసు!"

శ్రీయ నవ్వుతూనే వచ్చి నా బుగ్గమీద ముద్దుపెట్టి "కరక్ట్" అంది.

"చెప్పాగా....మా మధుమతి జీవించడం నేర్పించింది" అన్నాను.

"జీవించడం అంటే....?" శ్రీయ అడిగింది.

నేను దాని తల నిమిరి ఊరుకున్నాను.

• • • •

జీవించడం అంటే ప్రేమించడం....ప్రేమింపబడటం.

అతను నా వైపు చూస్తూనే నాన్నగారితో మాట్లాడుతున్నాడు.

యాత్రకి మేమందరం కలకత్తా వెళ్తున్నాం. నానమ్మ కునుకు తీస్తోంది. అమ్మ కిటికీలోంచి బయటకి చూస్తోంది.

ఇందాకే అతను పరిచయం అయ్యాడు.

నేను తోచక ఊగుతున్న రైల్లో పైకి పట్టుకుంటూ అటూ ఇటూ నడుస్తున్నాను. అలా ఊగుతూ నడుస్తుంటే చాలా థ్రిల్లింగ్‌గా అనిపిం

చింది. వెళ్ళగానే ఈ విషయం మధుమతికి చెప్పాలనుకున్నాను. ఇం
విజిల్‌తో పాట వినిపించి ఆగిపోయాను.

ఎందుకంటే ఆ పాట నాకు చాలా ఇష్టమైన తెలుగు పాట!

"ఆడువారి మాటలకీ....అర్థాలే వేరులే" ఆ పాట ట్యూన్ 
న్నాడంటే తప్పకుండా ఎవరో తెలుగతనే అని అటు నడిచాను.

వాష్‌బేషిన్ దగ్గర షేవ్ చేసుకుంటున్న అతను ఈలవేస్తూ నా
తిరిగి చూసాడు! బావున్నాడు!

"తెలుగువాళ్ళా?" అడిగాను.

విజిల్ వేసి కళ్ళెగరేసి "అవును" అన్నాడు.

చల్లనిగాలి బొయ్యిమని చెవుల్లో పాడ్తోంది. నేను అడుగుతూ
బడినదాన్ని కాస్తా పక్కకి తూలాను.

వెంటనే పట్టుకున్నాడు.

నేను సిగ్గుపడి దూరంగా జరిగాను.

అతను ఫక్కున నవ్వాడు.

ఆశ్చర్యంగా చూస్తే అద్దంలో చూసుకోమన్నాడు. అద్దంలో 
ఎత్తి చూసుకున్నాను. అతని షేవింగ్ క్రీమ్ నా గెడ్డానికి అంటి వుంది.

"ఉండండి. కలిసే చేసుకుందాం." కొంటెగా అన్నాడు 
చూపించి.

"ఏయ్...." అప్రయత్నంగా చెయ్యెత్తాను.

అది మా తొలి పరిచయం అని ఇద్దరికీ గుర్తు రాలేదు.

"ఆడవాళ్ళకి గెడ్డం ఎందుకు రాదో తెలుసా?" అడిగాడు.

"ఎందుకూ?"

"ఎక్కువగా అద్దం ముందు వుండే మీరు ఒక్కొక్క వెంట్రు
మొలిచినప్పుడల్లా పని మానేసి షేవ్ చేసుకుంటారేమోనని!" అన్నా

"మీకు ఆడవాళ్ళ గురించి బాగా తెలుసే!" అలకగా అన్నాను.

"జడెందుకు ముందుకు వేసుకుంటారో తెలుసా....? మా చూ
మొహం మీద నుంచి కిందిదాకా రావాలని....చీరకొంగు ఎందుకు వ
లేస్తారో తెలుసా?



'మీరేం అనుకుంటున్నారో మనసులో బయటికి చెప్పెయ్యండి' అని
మేం అనాలని!"

నేను జడ వెనక్కి వేసుకుని, చీర కొంగు వదిలేసి కోపంగా
వెనక్కి తిరిగాను.

"బావుంది" అన్నాడు.

అతని అతి చనువుకి కోపం వచ్చి మళ్ళీ, ఊగుతూ రైల్లో పై బెర్త్
లని పట్టుకుంటూ మా కంపార్ట్‌మెంట్ వైపు నడవ పోగాను.

"అంత జాగ్రత్తగా నడవకపోతేనేం....ఒకసారి పడచ్చుకదండీ....
పరదాగా పట్టుకునే వాడ్ని" అన్నాడు.

నేను కోపం వచ్చి క్రింద బెర్త్‌మీద పడుకున్న ముసలావిడ జుట్టు
గట్టిగా పీకి వచ్చేశాను.

ఆవిడ కెవ్వుమని అరుస్తూ లేచి ఎదురుగా వున్న అతన్ని
హిందీలో తిట్టిపోసింది.

నేను నవ్వుకుంటూ వచ్చేసాను.

అతను వేగంగా వెనకాలే వస్తూ "ఏమని తిట్టిందో తెలుసా?"
అన్నాడు.

నేను తల అడ్డంగా ఊపాను.

"బుద్ధిలేనివాడా....నీకు ఒక అల్లరిపిల్లతో వెంటనే పెళ్ళయి
పోవాలి. గంపెడుమంది పిల్లలు పుట్టాలి! వాళ్ళు అది కావాలి. ఇది కావాలి
అని పీక్కుతినాలి. ఇంకా ఏమో....నీ ముందు నడుస్తున్న ఆ పిల్లలాంటి
నీ పెళ్ళాం....నీ బట్టతలకి రోజూ నూనె రాయాలి అంది" అన్నాడు

నేను ఆశ్చర్యంగా వెనక్కి తిరిగిచూస్తూ "మీకు బట్టతల లేదుగా!"
అన్నాడు.

"గంపెడు మంది పిల్లలు పుట్టాక రాదా?" అన్నాడు.

నేను తల తిప్పుకుంటుంటే "థాంక్స్....నూనె రాయనని అన
వందుకు" అన్నాడు.

"నేనెందుకు రాస్తానూ?" కస్సుమన్నాను.

"మరి ఆవిడ మీలాంటి అమ్మాయితో పెళ్ళవ్వాలి అందిగా!" రిగా అన్నాడు.

మూతితిప్పి వెళ్ళి నాన్న పక్కన కూర్చున్నాను.

అంతమంది మధ్యలో మేం ఇద్దరం అనుభవిస్తున్న ఏకాంతం బయట చిక్కని చీకటీ....చలిగాలీ....తెలిసీతెలియని వయసు తొం

అతనొచ్చి నాన్నని అనుకుని కూర్చున్నారు.

"ఏ స్టేషనూ?" నాన్న అదిరిపడి లేస్తూ అడిగారు.

"ఇంకా బెజవాడ రాలేదు....మీరు పడుకోండు...." ఆయన దగ్గర ఒదిగి కూర్చుంటూ అన్నాడు.

నేను ఇబ్బందిగా కూర్చున్నాను.

అతని ముందు బెర్తు ఎక్కి పడుకోవాలంటే ఇబ్బందిగానే మరి!

"పేరేమిటి?" ముందుకు వంగి అడిగాడు.

చెప్పనన్నట్లు తల అడ్డంగా వూపాను.

"నా పేరు కార్తీక్" అన్నాడు.

అయినా నేను చెప్పలేదు.

గళాల్ని కిందనున్న మరచెంబు చేతిలోకి తీసుకుని అటూ తిప్పి చూశాడు.

"ఏం చేస్తున్నారూ?" అన్నాను.

"పేరు కోసం" అన్నాడు.

నేను వెనక్కి వాలి కొంగు నోట్లో కుక్కుకుని నవ్వుతుం కూర్చున్నాను. "పేర....వెంకట....చినసూరమాంబ" అని చదివాడు.

నేను కిసుక్కున నవ్వాను.

"ఏయ్....సూరమాంబా? ఎందుకు నవ్వుతున్నావ్?" అన గట్టిగా.

"ఎవర్రా....పిలుస్తున్నదీ?" నా బెర్త్ పైన పడుకున్న నా అడిగింది.



"అయి బాబోయ్....ఇది ఆవిడ పేరా? పెదసూరమాంబ అని వుండాలిగా మరీ!" అన్నాడు.

"మైత్రీ....ఏ స్టేషనూ?" నాన్న లేచి కళ్ళు నులుముకుంటూ అడిగారు.

"ఇంకా బెజవాడ రాలేదు పడుకోండి" అన్నాడు కార్తీక్.

నేను బుద్ధిగా తల వంచుకుని కూర్చున్నాను.

"మైత్రి!....చాలా బాగుంది పేరు" అన్నాడు.

నాన్న అతనివైపు ఎగాదిగా చూశాడు.

"పక్క కంపార్టుమెంట్‌లో ఇందాకా దొంగతనం జరిగింది. అందరూ నిద్రపోతే ఎలాగని నేను ఇక్కడ మెలకువగా వున్నానన్న మాట" అన్నాడు కార్తీక్.

నాన్న నావైపు, అతనివైపు అనుమానంగా చూశారు.

ఆడపిల్లల నాన్నలకి పోలీసు బుద్ధులొచ్చేస్తాయి.

నేను అమాకంగా కళ్ళు మూసుకున్నాను. అయినా అతను నన్నే చూస్తున్నాడని తెలుసు! గుండెల మీద వూగుతున్న లాకెట్ చైన్....దాని వెనకాల అదిరే నా గుండెలూ....అతను రెప్ప ఆర్పకుండా చూస్తాడని తెలుసు.

తెలిసీ తెలీని వయసంటారు కానీ ఎవరేం చూస్తున్నారో ఎక్కువగానే తెలుస్తుంటుంది.

నాన్నతో అతను తొందరగానే మాట కలిపి పాలిటిక్స్ మాట్లాడ్తూ కూర్చున్నాడు.

మధ్య మధ్యలో నావైపు చూసి నవ్వుతున్నాడు. కళ్ళతో ఏవో సైగలు చేస్తున్నాడు.

తెల్లవారింది. టాయ్‌లెట్స్ దగ్గర హడావిడి!

నాన్నా అమ్మ కూడా లేచి వెళ్ళారు.

"మైత్రీ....రాత్రంతా జాగారం చేయించావుకదూ....నీ పని చెప్తా. అడ్రస్ చెప్పు!" అన్నాడు.

2)

నేను అల్లరిగా నవ్వి అతని జేబులో కనిపిస్తున్న పెన్ అడిగా

అతను అందించాడు.

నా చేతి వేళ్ళకి అతని వేళ్ళు తగలగానే జిల్లుమన్నాయి!

గబగబా తెల్లటి కర్చీఫ్ మీద రాసి అందించినట్లు చూపాను.

ఆశగా అందుకోబోయాడు.

కిటికీలోంచి బయటకి వదిలేసి ఎలా వుందన్నట్టు చూశాను. కర్చీ గాల్లోకి ఎగిరిపోయింది.

తాయిలం చెయ్యి జారిపోయిన చిన్నపిల్లాడిలా చూశాడు. కళ్ళ బాధ కూడా కనిపించింది.

బెజవాడ వచ్చింది.

అందరం దిగుతున్నాం. సూట్‌కేస్ పట్టుకున్న నా చేతిమీద త చేయి వేసి నొక్కి "అడ్రస్ ఎందుకు పారేశావు? ఎలా నిన్ను కలు కోవటం?" అన్నాడు.

"ప్రాప్తం వుంటే కలుస్తాం. బై!" చెప్పాను.

నేను దిగిపోతుంటే చిరుకోపంగా చూశాడు.

కింద సామాన్లు లెక్కపెట్టుకుంటూ హైరానా పడిపోతూ నాన్న "పన్నెండు... పదమూడు....పద్నాలుగేదీ?" అంటున్నారు.

"ఇదిగో....మరచెంబూ!" అంటూ నానమ్మ మరచెంబుతో కింద దిగింది.

కార్తీక్ వచ్చి "వస్తానండీ" అంటూ నాన్నకి చెయ్యి కలిపాడు.

ఆయన ఎగాదిగా చూసి తల ఊపారు.

"మేం నారాయణపురంలో వుంటాం....మీరో?" అన్నాడు ఆశగా.

"మాది ఈ వూరు కానే కాదు....దిగుతూ తొందరగా....అన్నాను.

బెజవాడ స్టేషన్. దొంగవెధవలకి ప్రసిద్ధి...." నాన్న కోపంగా అత మీద అరిచారు.

తన ప్లాన్ ఫలించనందుకు నిరాశగా చూసి నాకు చెయ్యివూపి సూట్ కేస్‌తో వెళ్ళిపోయాడు.

అతను దూరంగా వంతెన మీద నడుస్తూ కిందకు చూస్తుంటే



చింది అడ్రస్ యిస్తేనే బావుండేదని!

"చుక్....చుక్....రైలు ప్రేమా?" నాకు జడ అల్లుతూ అడిగింది సుమతి.

"ప్రేమా?" ఆశ్చర్యంగా అన్నాను.

"అతను మళ్ళీ కనిపించాలని కోరుకున్నావుగా" అంది.

దిగులుగా చూశాను.

"అడ్రస్ ఎందుకు ఇవ్వలేదూ?" అంది.

తల వంచుకున్నాను.

"భయం కదూ?" తల నిమిరింది.

"అయినా ఎంతమందికని ఇస్తాం....ఈ వయసులో ప్రేమించడం పేల్చడం అంత సహజం! లే....కాలేజీ టైం అవుతోంది" అంది.

"ఈ వయసులో కనిపించినవాడినల్లా ప్రేమిస్తామా?" చిరుకోపంగా శాను.

"దాదాపుగా" అంది.

"నాకు మీ విక్రమ్ అంటే ఒళ్ళు మంట!" అన్నాను. ఫక్కున ంది.

"నీకు ప్రేమ కదూ?" అన్నాను.

తల వూపింది.

ఈర్ష్యగా చూశాను.

"నువ్వన్నా నాకు ప్రేమే" అంది.

"ఆ ప్రేమా....ఈ ప్రేమ ఒక్కటెలా అవుతుంది? ఆపోజిట్ దర్‌లో కలిగేదే ప్రేమ!" ఆరిందలా ఆమె మాటలు ఆమెకే అప్ప

ఆమె నవ్వి ఊరుకుంది.

• • • •

"మధుమతి ఇంటికి ఒక గెడ్డం అబ్బాయి వస్తాడు....ఆ అబ్బా ఏమౌతాడే?" అమ్మ ఓరోజు అడిగింది.

"ఫ్రెండ్ అవుతాడు" నోట్స్ రాసుకుంటూనే చెప్పాను.

"ఫ్రెండ్ ఎలా అవుతాడు?"

అదేం ప్రశ్న అన్నట్లు చూశాను.

"ఒకసారి వర్షం పడ్తుంటే ఒకే ఆటోలో డబ్బులు షేర్ చేస్ వచ్చారట!" అబద్ధం చెప్పాను.

"అయ్యో సోద్యం. అంత మాత్రానికే ఫ్రెండ్ అవుతారా? బుగ్గన వేలేసుకుంది.

అవును. అసలు ఫ్రెండ్‌గా మారడానికి ఓ మనిషికి ఎం పట్టాలి?

నాకు రైల్లో కలిసిన కార్తీక్ గుర్తొచ్చాడు.

ఇద్దరం కలిసి అల్లరి చేశాం. నవ్వుకున్నాం....అలాంటి కుర్రాడు తోడుంటే రైలు ప్రయాణమే కాదు....జీవన ప్రయాణం సరదాగా జరిగిపోతుంది కదూ! అతను ఫ్రెండ్ కాదా?

• • • •

"నువ్వెందుకు విక్రమ్‌ని పెళ్ళి చేసుకోకూడదూ?" ఆ సాయం మధుమతిని అడిగాను.

మధుమతి డాబామీద తెల్లని పక్కలేస్తోంది.

నావైపు ఆశ్చర్యంగా చూసింది.

"అతను నీకు ఫ్రెండ్ కదా" అన్నాను.

"ఇక్కడ పక్కలు ఎందుకు పరిచానో తెలుసా?" అడిగింది.

"పడుకోడానికి!"

"కాదు....రాత్రి కురిసే వెన్నెలని మూటగట్టుకోడానికి"

"ఎలా సాధ్యం?" అడిగాను.

"అలాగే ఫ్రెండ్‌షిప్‌ని జీవితాంతం కాపాడుకోవడం కూడా మంచి స్నేహితుణ్ని భర్తగా మార్చుకుంటే....ఒక స్నేహితుడు అవుతాడు. భర్తలు దొరకడం తేలిక....స్నేహితులు దొరకడం అంది.

వెన్నెల కురిసి పక్కలు చల్లబడ్డాయి.

మధుమతి మాటలు నాకు అప్పుడు అర్థంకాలేదు.



"అది పెళ్ళి చేసుకోలేదు. ఉద్యోగం చేస్తూ ఒక్కత్తే మగరాయులా బతుకుతోంది. తల్లి కానీ, తండ్రి కానీ తోడబుట్టిన వాళ్ళు కానీ అంటికేసి రావడం ఎన్నడూ కనిపించలేదు! ఒక గెడ్డం కుర్రాడు....వయసులో దీనికన్నా చాలా చిన్నవాడు మాత్రం వస్తూ పోతూ వుంటాడు. దాని పద్ధతి నాకేం నచ్చలేదురా....నీ కూతుర్ని దాని ఇంటికి ఎందుకు వెళ్ళనిస్తున్నావు?" వత్తులు చేసుకుంటూ నాయనమ్మ నాన్నతో సణుగుతోంది.

నేను విసుగ్గా నా గది తలుపు వేసుకుని పడుకున్నట్లు నటించాను.

మధుమతికి పెళ్ళి కాకపోతే వీళ్ళకేవిటి బాధ? ఆమె ఇంటికి ఎవరో వచ్చిపోతుంటే వీళ్ళకేం హాని?

నాన్న తలుపు తోసుకుని వచ్చారు.

"మైత్రీ!" అని పిలిచారు.

నేను రెండుసార్లు పలకలేదు. మూడోసారి ఆవలిస్తూ మత్తు నటిస్తూ లేచి కూర్చున్నాను.

"ఏంటి....నాన్నా?" అన్నాను.

"నువ్వు పెళ్ళి కావలసిన పిల్లవి....మధుమతి ఇంటికి వెళ్ళడం మానెయ్యి" అన్నారు.

"ఎందుకూ?"

"ఎందుకంటే...." అని ఆగిపోయి "చిన్నపిల్లవి నీకు చెప్తే అర్థం కాదు. ఆమె మంచిదికాదు అంతే" అన్నాడు.

"నాన్నా....మొన్న మన వీధిలో మూర్ఛలబ్బాయి పడిపోతే మధుమతే మొదటగా నీళ్ళబిందెతో వెళ్ళి నీళ్ళు పోసింది. ఆ తర్వాత అన్నం పెట్టి, డబ్బిచ్చి పంపించింది. సందుచివర నల్లకుక్క ఆటో కిందపడితే, వీధికుక్క అనైనా చూడకుండా దాన్ని హాస్పిటల్‌కి తీసికెళ్ళి మందిప్పించింది....పార్వతమ్మ అత్తయ్య భర్తకి హార్ట్‌ఎటాక్ వస్తే తనే రాత్రంతా ఆవిడకి తోడుంది....అమ్మకి డబ్బులు అవసరమైతే అప్పిచ్చి మళ్ళీ తిరిగి అడగదు....వీటిలో ఏ గుణం చూసి ఆమెని చెడ్డది అనుకోమంటావు?

ఇవన్నీ కాదుకదా....ఒక్కరైనా నువ్వు, నానమ్మా చేస్తున్నార
రైనా వాకిట్లోకి వచ్చి 'ధర్మం చెయ్యండమ్మా' అంటే తిట్టకుండా ప
స్తున్నారా?" అన్నాను.

"అవన్నీ కాదు....ఆమె కారెక్టర్ మంచిదికాదు. అర్థం
కోవేం?" చిరాకుపడ్డారు.

'కారెక్టర్' ఆ మాట వింటేనే నాకు నవ్వొస్తుంది.

అందరి గురించి చెడుగా మాట్లాడుతూ తిరిగే పంకజం అత్త
పరాయి మగవాళ్ళ ముందు పైట అస్సలు నిలవదు. అస్తమానం
కుంటూనే వుంటుంది. ఎప్పుడూ ఎవరి గురించో అసభ్యంగా మాట్లా
ఆనందిస్తుంది. ఆవిదొస్తే అమ్మ చాలా మర్యాదలు చేస్తుంది. నాన్న
అక్క అయిన కనకం అత్తయ్య ఇద్దరు పిల్లలు పుట్టాక ఇంట్లోంచి
తోనో వెళ్ళిపోయింది. మావయ్య అర్నెళ్ళ తర్వాత వెళ్ళి తీసుకొచ్చ
తిరిగే గన్నేరుపప్పు నూరుకుని తింటానంది. అందరూ నోరు మ
కున్నారు. నానమ్మ ఈ సంగతి ఎవరి దగ్గరా అనద్దంటుంది. ఇంత ర
పాపిట్లో కుంకుమా పెట్టుకున్న అత్తయ్య వస్తే అందరూ అగ్గగ్గలాడ
పక్కన భర్త వున్నాడు కాబట్టి.

మధుమతి పెళ్ళి చేసుకోకుండా స్వతంత్రంగా బతకడం....
స్నేహితుడు వుండడం వీళ్ళకి అభ్యంతరం అయిపోయింది.

మధుమతి పెళ్ళిచేసుకున్నా బావుండేది.

"ఇప్పుడు నీకు నా పెళ్ళి గురించి ఎందుకింత బాధా?"
ఎంబ్రాయిడరీ పువ్వులు కుడ్తూ అడిగింది చిరునవ్వుతో మధుమతి.

"నీ గురించి అంతా చెడుగా అనుకుంటున్నారు."

"అనుకోనీ. పరవాలేదు" అంది.

"నీకు ఎవరూ లేరా? అమ్మా, నాన్నా, అన్నయ్యా....పోనీ చు
చుట్టాలూ....?" అడిగాను.

ఆమె ముఖంలో బాధ కనిపించింది.

"ఎవరూ లేరు" అంది.

"మరి ఎక్కడ పెరిగావు?" అడిగాను.



"మైత్రీ....నాతో స్నేహం చెయ్యడానికి నీకు అవన్నీ అవసరమా?" అంది.

"లేదు....మా వాళ్ళకి అవసరం."

నవ్వింది.

"విక్రమ్ నన్ను ఎప్పుడూ ఏవీ అడగడు. అతనిలాటి స్నేహితురాలివి కాదా నువ్వు?" అంది.

"స్నేహితుల దగ్గర రహస్యాలేవిటి? నేను నీకు అన్నీ చెప్తున్నానుగా" కాస్త కోపంగా అన్నాను.

మధుమతి తల వంచుకుంది.

"నీకూ విక్రమ్‌కీ మధ్యన వున్న సంబంధం....వాళ్ళంతా అనుకునేదేనా?" అడిగాను.

మధుమతి కళ్ళెత్తి చూసింది. ఆమె కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

కోపం తెప్పిస్తే నిజం చెప్తుందనుకున్నాను. ఇలా ఏడుస్తుందనుకోలేదు.

"సారీ....ఇవన్నీ నాకు అవసరం కాదు. మా ఇంట్లో వాళ్ళకి చెప్పడానికి....లేకపోతే నీ దగ్గరకి రానియ్యరు" అన్నాను.

మధుమతి అర్థం చేసుకోమనట్లు చూసింది.

"నీకూ నాకూ మధ్య ఎలాంటి సంబంధమో విక్రమ్‌కీ నాకూ మధ్యనా అలాంటిదే" అంది.

నాకెందుకో నమ్మకం కుదరలేదు. మధుమతి నన్ను నమ్మడంలేదు. అబద్ధం చెప్తోంది అనుకున్నాను.

కాసేపటికి విక్రం వచ్చాడు.

అతని చేతిలో ప్యాకెట్లున్నాయి. "మధూ! నీకోసం వెంకటగిరినుంచి తెప్పించాను....చూడు" అని ప్యాకెట్లు తీసి చీరలు చూపించాడు.

"ఇలాంటి జరీ చీరలు నేను కట్టనుగా" అంది.

విక్రమ్ ఆమె పక్కకొచ్చి కూర్చున్నాడు. ఆమె చెయ్యి తన చేతిలోకి తీసుకుని 'నాకోసం ఈ సారికి తీసుకో. ప్లీజ్. దీపావళి పండుగొస్తోంది కదా....నళ్ళకి తెప్పిస్తూ నీకూ తెప్పించాను" అన్నాడు.

"సత్య ఎవరూ?" అడిగాను.

"విక్రమ్ భార్య" అంది.

నేను షాక్ అయ్యాను. ఏదో అర్థం అయినట్లయింది. వి
మధుమతి ప్రేమించుకుంటే అతనికి సత్యతో పెళ్ళయిందన్నమాట....
కున్నాను. అందుకే భగ్న ప్రేమికుడిలా గెడ్డం పెంచాడు.

"వంశీ పోయినప్పటినుండీ పండుగలు చేసుకోవడంలేదు వి
అంది.

"వంశీ ఎవరూ?" మళ్ళీ ఆశ్చర్యంగా అడిగాను.

"ఉంటే....నా భర్త అయివుండేవాడు" చెప్పి లేచింది.

"వంశీ లేకపోవడం ఏమిటి? అతన్ని ప్రతి నిమిషం తలచుకు
బతికించుకుంటున్నావుగా....టర్కీ టవల్స్ అతను వాడతాడని
దాస్తావు. అతనికి ఇష్టం అని లేత రంగు చీరలు కడతావు....అ
ఇష్టం వుండదని చుడీదార్లు మానేశావు....గోంగూర పప్పు అతనికి
కాకరకాయ కూర అతనికి ఇష్టం. కలవాస్తే గోల్కొండ ఖిల్లాలో అ
కూర్చునే చోటు....ఇలా ఎప్పుడూ అతని కోసం ఎదురుచూస్తూనే వ
వుగా.

"తిరిగి రాడని తెలిసీ....ఎదురుచూసే పిచ్చిదాన్ని" మధ
కన్నీళ్ళు కార్చింది.

"అసలు పోతేకదా....తిరిగి రావడానికి....వాడు అదృష్టవంత
విక్రమ్ ఆమెని దగ్గరకు తీసుకుని గుండెలకి అన్చుకున్నాడు.

అక్కడే వున్న నేను తల కిందకి వాల్చుకుని ఇబ్బందిపడ్డాను
"విక్రమ్....వంశీ....నా వంశీ....పోయేటప్పుడు ఎంత పెద్ద
పెట్టిపోయాడో తెలుసా?"

ఆమె వెక్కిళ్ళు ఆపుకుని కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ అ
"అస్సలు ఏడవకూడదన్నాడు. ఈ జీవితం తనదన్నాడు. తనని ఏ
కూడదన్నాడు. నా వల్ల....నా వల్ల కావడం లేదు విక్రమ్"
దుఃఖాన్ని ఆపుకోడానికి విక్రమ్ భుజంతో గట్టిగా పేళ్ళనొనిపి
త్నించింది.



"అవుతుంది.... ఇన్నాళ్ళున్నావుగా.... ఇకముందూ వుంటావు.
ట్రోల్ యువర్ సెల్ఫ్" విక్రమ్ ఆమె తలమీద అరచేత్తో రాస్తూ ఓదా
ర్చాడు.

మధుమతి ప్రేమించిన వంశీ ఎలా పోయాడో నాకు తెలీదు. కానీ
క్రమ్ కళ్ళల్లో తడి అతనికి ఆమె అంటే ఎంత ప్రేమో చెప్తోంది.

"మొహం కడుక్కో....బయటకెళ్ళి ఏమైనా తిందాం. నీకిష్టం కదా
ండి దగ్గర నిలబడి చాట్ తిందాం" చిన్నపిల్లని సముదాయిస్తున్నట్లు
ంటున్నాడు.

మధుమతి మొహం కొంగుతో తుడుచుకుంటూనే "ఐస్‌క్రీమ్ కూడా"
ంది.

"ఈ కోతిపిల్లని కూడా తీసుకెళ్దామా?" నా వైపు చూపించి అడి
డు.

"మీరు చిన్నప్పటినుండీ ఫ్రెండ్సా?" అడిగాను అతన్ని.

"మధూ మాస్టారుగారి అమ్మాయి" అన్నాడు.

"నాకంటే విక్రమ్ ఐదేళ్ళు చిన్నవాడు. మా నాన్న దగ్గర లెక్కలు
చెప్పించుకునేవాడు. అందరం ఒకే ఇంట్లో పిల్లల్లా కలిసిమెలిసి పెరిగాం"
చెప్పింది మధుమతి.

"వంశీ నాకు వరుసకు అన్నయ్య. బంధుత్వంకన్నా స్నేహమే
ఎక్కువ. నేను ఏం అడిగినా ఇచ్చేసేవాడు" అని మధు గురించి తలని
గుండెల దగ్గరగా తీసుకుని "జీవితాంతం మధుని ఇచ్చేసి వెళ్ళిపోయాడు"
అన్నాడు.

"ఎలా పోయాడూ?" అని అడగబోయి ఆగిపోయాను. ఎలా
అయినా మధుమతి అతను పోయాడనుకోవడంలేదు.

ప్రతి శుక్రవారం చక్కెరపొంగలి చేస్తుంది. "వంశీ కిష్టం" అని
ఎన్నిసార్లు చెప్పింది కూడా. ఎవరంటే మాట్లాడలేదు.

గోడకి గిటార్ వేళ్ళాడుతూ వుంటుంది. దాన్ని ప్రతిరోజూ తుడు
స్తుంది.

దానిమీద వంశీ అన్న అక్షరాలు వ్రాసున్నాయి.

శ్రీరాముడు వస్తాడని శబరి ప్రతిరోజూ కచ్చిక పుల్లల దగ్గ
స్నానానికి వేడినీళ్ళనుంచి, ఫలహారాలదాకా ఏ పూటకాపూట తాజాగా
చేసి ఇచ్చేదని హరిదాసు చెప్తే విన్నాను.

మధుమతి....వంశీ ఎన్నటికీ రాడని తెలిసీ ఇవన్నీ సిద్ధం చేస్తే
మూఢభక్తి కాదు. పిచ్చిప్రేమ.

ఆ వంశీ చాలా దురదృష్టవంతుడు.

విక్రమ్ టీ పెడుతూ ఆమెకి రకరకాల సినిమా ఏక్టర్ల అభి
మిమిక్రీ చేసి చూపిస్తూ నవ్విస్తున్నాడు.

మధుమతి చాలా అదృష్టవంతురాలు.

• • • •

ప్రేమించుకునేటప్పుడు అవతలి వ్యక్తి ఓ గంట కనిపించక
దుర్భరంగా వుంటుంది. ప్రతి పనిలో అతని గురించిన ఆలో
తోడుంటాయి.

పెళ్ళయిన కొత్తల్లో ప్రొద్దుట ఆఫీసుకెళ్ళిన భర్త సాయంత్ర
గొచ్చేదాకా బోర్ గా వుంటుంది. సాయంత్రం వచ్చే టైం అయిందని
చూస్తారు.

కొన్నేళ్ళయ్యాక శలవొస్తే 'అబ్బా ఈ రోజంతా ఇతను ఇ
వుంటాడు కదా....నా ప్రతి చేష్టనీ గమనిస్తూ' అనిపించి విసుగ్గా వు
కూడా జరుగుతుంది. అలాంటిది ఒక మనిషి చనిపోయాకా కూడా
తలపులు వెంటాడడం....అతన్ని ప్రతి నిమిషం బ్రతికించుకోవాలని
పడడం సంభవమా?

మధుమతి ఒకే ఒక పండగ గ్రాండ్ గా చేసేది. అది వంశీ
రోజు పండగ.

ఆ రోజు శలవు పెట్టింది. నాకూ, విక్రమ్ కీ కొత్తబట్టలు కొ
పదిహేను రాత్రులు కంటిమీద కునుకు లేకుండా కుట్టిన అద్దాల చీర
తెలిసి ఆశ్చర్యపోయాను.

మధుమతి 'జున్ను వండాను రమ్మ'ని ఫోన్ చేస్తే ఓసారి వి
ఆఫీసుకి లీవుపెట్టి వచ్చాడని నేను నవ్వాను. కానీ అందులో అ



వాళ్ళకి మన మీదున్న శ్రద్ధా, అనురాగం అర్థమైతే ఎంత ఆనందంగా
వుంటుందో ఇప్పుడు తెలిసింది.

"మైత్రీ....ఏ పనీ ఇతరుల కోసం మొక్కుబడిగా చెయ్యకు. ఆనం
దంగా చెయ్యి....ప్రేమగా చెయ్యి....ప్రేమతో కట్టివదేయచ్చు" అంది.

గ్యాస్ మీద కాకుండా నేనూ, విక్రమ్ కుంపటి వెలిగించి మొక్క
జొన్నపొత్తులు కాల్చుకునేవాళ్ళం. వానొస్తే మేం తడుస్తూ కాయితపు పడవ
లేసేవాళ్ళం.

విక్రం చాలా అల్లరి చేసేవాడు. మధుమతికి తలపాగా చుట్టి,
మీసాలు పెట్టి ఫోటోలు తీసాడు. నాకు ముసలమ్మ వేషం వేసి పళ్ళకి నల్ల
రంగు వేసి నవ్వుతున్న ఫోటోలు తీసాడు.

అతనికి చుడీదార్ వేసి మేమూ ఫోటోలు తీసాం.

"ఇక్కడ ఇలా అల్లరి చేస్తారుగా....మీ సత్య దగ్గర కూడా
చేస్తారా?" ఒకసారి అడిగాను.

"చేస్తాను. గట్టిగా గిచ్చుతుంది. ఒక్కోసారి తిడుతుంది. చాలాసార్లు
నవ్వుతుంది" మధుమతితో బాటుగా హాల్లో గచ్చుమీద పెయింట్ తో ముగ్గులు
పెడుతూ చెప్పాడు.

"మరి మధు గురించీ...." అని ఆపేసాను.

"మైత్రిది ఎదిగే వయసు. ప్రపంచంలో ప్రతిదీ వింతగా వుంటుంది.
సత్యకి మనమీద అనుమానం లేదా అని అడుగుతోంది. చెప్పు" అంది
మధుమతి.

విక్రమ్ నవ్వాడు. "లేదు....నా మీద కోపం వస్తే మీ మధుకి
చెప్తాను అంటుంది....అంతే."

"మరి ఒక్కసారీ మీరు తీసుకురాలేదేం?" అన్నాను.

"రాదు. మధుమతిని నా మాటల్లోనే చూస్తుంది. ఫోటో కూడా
చూపించద్దు అంది. ఒకవేళ ఆమె నాకన్నా అందంగా వుంటే ఈర్ష్యపడ
తాను. లేకపోతే ఏం చూసండీ ఆవిడ్ని అంతగా పొగుడుతున్నారూ అంటాను.
ఈ రెండూ స్త్రీ సహజంగా నాలోంచి వచ్చే మాటలు. అవి నాకిష్టంలేదు.
అందుకే ఊహించుకోనియ్యండి....చాలు అనేస్తుంది."

"నాకు అంత బాగా ఆలోచించే సత్యని చూడాలనుంది" అన్నా

"ఎందుకు మైత్రీ! ఆమె వ్యక్తిత్వాన్ని ఆమె మాటల్లో చూసి

పడలేవా? బాహ్యరూపం చూడాల్సిందేనా?" అంది మధుమతి.

"నేను మీ అంత ఎదగలేదు మరి" అన్నాను ఉక్రోషంగా.

మధుమతి నవ్వుతూ నన్ను దగ్గరకి తీసుకుంది.

"చిన్నప్పుడు నేనింకా తెల్లగా వుండేదాన్ని. పెద్దపెద్ద క

పెద్ద జడతో, అలంకరణ మీద శ్రద్ధతో చాలా....చాలా....అ

వుండేదాన్నని చూసిన వాళ్ళంతా అనేవారు. అబ్బాయిల్లో బాగా లేని

చూసి పాపం....వీళ్ళ భార్యలు వీళ్ళతో సంసారం ఎలా చేస్తున్నారో

అమాయకంగా జాలిపడేదాన్ని. పంచకళ్యాణి ఎక్కి నా ఊహాలోకం

ఓ అందమైన యువకుడు వచ్చి నన్ను తన లోకాలకి తీసుకెళతాడని

కనేదాన్ని.

అందమైన.... అన్న ఊహ దగ్గర ఆగిపోయి.... నాకు

సినిమా ఏక్టర్లందర్నీ గుర్తుతెచ్చుకునేదాన్ని.... తృప్తిగా వుండేది

అసలు అందానికి నిర్వచనం చెప్పడమే కుదిరేది కాదు. పొడుగ్గా....

ఇంటిలాగానా.... తెల్లగా.... అబ్బా.... పాలిపోయినట్లా....

కళ్ళు.... మగాడికి పెద్ద కళ్ళెందుకు? ఇలా.... ఆ రూపం కుదిరేది

కానీ ఒక అబ్బాయితో నేను కొన్నాళ్ళకి గొంతుదాకా ప్రేమలో

యాను. ఆ అబ్బాయి ఎలా వున్నాడో తెలుసా?"

చెప్పమన్నట్లు ఆసక్తిగా తలాడించాను.

విక్రమ్ ఓసారి పెద్దగా నవ్వి ముగ్గుపెట్టడంలో లీన

పోయాడు.

మధుమతి నవ్వుతూ చెప్తోంది. "సన్నగా.... చీపురుపుల్లల

చిన్న కళ్ళు.... నలుపు రంగు.... అందగాడని వాళ్ళమ్మ ఒక్కతే

అనేది."

"మరి నీకెలా నచ్చాడూ?" విచిత్రంగా చూస్తూ అడిగాను.

"నచ్చడం కాదు.... చచ్చిపోయేదాన్ని అతని కోసం.

పట్టించుకోకపోతే ఏడ్చేదాన్ని. అతను నడిచే బాటలో ధూళినై



యానే అని బాధపడేదాన్ని. విసుక్కుంటూ అయినా సరే.... మాట్లా

తే చాలు అనుకునేదాన్ని."

"ఎందుకు విసుక్కునేవాడూ?"

"అతను నన్ను ప్రేమించలేదు కనుక."

"నీ అంత అందగత్తెని ప్రేమించలేదా?"

"ప్రేమించబడటానికి అందం ఒక్కటే అర్హత కాదు. అది నీకు

ర్థం అవడానికే ఇదంతా చెప్పాను."

మా సంభాషణ వింటూనే ముగ్గు పూర్తిచేసాడు విక్రమ్.

"అతనిలో నువ్వేం చూసి ప్రేమించావు?"

"ఒకసారి సర్కస్‌లో కలిశాం."

"బాగా ఫీట్స్ చేస్తాడా?" ఆసక్తిగా అడిగాను.

మధుమతి నవ్వి "కాదు.... నాలా చూడ్డానికొచ్చాడు. నా ముందే

క్యూలో నిలబడ్డాడు. ముందు నిలబడ్డ ఒక పాపా బాబూ తండ్రిని 'ఏనుగు

లుంటాయా ... సింహాలుంటాయా?' అంటూ ప్రశ్నించడం, సంబరపడటం

కనబడింది. ఆ తండ్రి మావైపు చూస్తూనే నవ్వుతూ గర్వంగా సర్కస్

గురించి వర్ణిస్తున్నాడు. ఇంతలో కౌంటర్ తెరిచారు. ఆయన పదిరూపా

యలు ఇచ్చి 'మూడు టిక్కెట్లు' అన్నాడు.

'ఈరోజు నుంచి టిక్కెట్టు ఐదు చేసాం. ఇంకో అయిదు ఇవ్వండి'

అన్నాడు సర్కస్ అతను. టికెట్లు ధర మూడునుండి ఐదయింది కాబోలు.

ఆయన మొహంలో నిరాశ గమనించాను.

పిల్లలు ఉత్సాహంగా 'ఇంక వెళ్దామా లోపలికి' అని షర్ట్ లాగు

తున్నారు. కౌంటర్‌లో అతను తొందరపెడ్తున్నాడు. ఆయన అశక్తుడై

జేబులు తడుముకుంటున్నాడు. చిరిగిన చెప్పులూ, మాసిన చొక్కా ఆయన

దరిద్రాన్ని తెలియజేస్తున్నాయి.

నా గుండెని ఎవరో నొక్కినట్లయింది.

"పోనీ మీ ఇద్దరూ వెళ్ళిరండి పాపా.... నేను అర్జెంటుగా ఆఫీసుకి

వెళ్ళాలి" అన్నాడు పిల్లలతో.

"ఒద్దు. మాకు భయం" పిల్లలు తండ్రిని చుట్టుకున్నారు.

నా ముందు నిలబడ్డ అబ్బాయి కర్చీఫ్ కింద పడేసాడు.

ఆ పిల్లల తండ్రితో "మీ కర్చీఫ్.... డబ్బు.... కింద పడి తీసుకోండి" అనేసి లైన్‌లోంచి బయటికి వెళ్ళిపోయాడు.

నేనూ, ఆయనా ఒకేసారి కిందపడ్డ పదిరూపాయల నోట చూసాం.

ఆ అబ్బాయి గబగబా వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోతున్నా

కృతజ్ఞత మెరిసే కళ్ళతో ఆ తండ్రి ఆ డబ్బు అందుకున్నా

నేను ఆ అబ్బాయి మనస్తత్వం అంచనా వేస్తూ క్యూ వది ఇంట్లోవాళ్ళు పిలుస్తున్నా వినకుండా అతని వెనకాలే వెళ్ళాను.

"ఏమండీ?" అనగానే వెనక్కి తిరిగి చూసాడు. అతని వ్యక్తిత్ ఎంతో ఎత్తుగా అనిపించింది. చాలా నిర్లక్ష్యంగా చూసాడు. నిమిష క్రితం అతను చేసిన దానాన్ని అప్పుడే మర్చిపోయినట్లుగా వుంది అత చూపు.

"పర్కస్ చూడకుండానే వెళ్ళిపోతున్నారే?" అడిగాను.

"జేబులో చాలినంత డబ్బు పెట్టుకురాలేదు" అన్నాడు.

'ఎవరికి చాలినంత?' అని అడగాలనుకుని "మీరు పదిరూపాయ అతని చేతికే ఇవ్వొచ్చుగా" అన్నాను అంతా చూసానన్నట్లుగా.

"అందరికీ నేను ఇస్తున్నట్లు చాటుకోడానికా? ఆ మనిషి స్థానం నేనున్నట్లయితే చాలా సిగ్గుపడ్తాను" అన్నాడు.

ఎదుటి మనిషి స్థానంలో వుండి ఆలోచించేవాళ్ళు ఈ లోకం ఎంతమందుంటారూ?

"మీ పేరు తెలుసుకోవచ్చా?" అడిగాను.

"వంశీ!" అన్నాడు.

మధుమతి కళ్ళు మెరుస్తున్నాయి. వంశీ తలపులు ఆమెని ఎప్పు ఇంతే ఉత్తేజితని చేస్తాయి.

"వాడు ఈవిడ్ని ప్రేమించేదాకా పార్వతి శివుడికోసం తపస్ చేసినట్లు చేసింది" అన్నాడు పని పూర్తిచేసి లేస్తూ విక్రమ్.



"అతను అందంగా లేడని ఎప్పుడూ అనిపించలేదా?" కుతూ లంగా అడిగాను.

"ఊహూ! అతని మొహం అందరి మొహాల్లో వెతుక్కుంటాను. వ్వరో కాని నవ్వని అతని అపురూపమైన నవ్వు గుర్తుచేసుకుంటే ప్రపం లో అంతకన్నా అందమైన విషయం లేదనిపిస్తుంది" మైమరపుగా ది.

అందం అంటే.... ప్రేమ.

• • • •

"స్కూల్లో పేరెంట్ టీచర్స్ మీట్ వుందిట. నువ్వు వెళ్ళరా" ంత్ టిఫిన్ తింటూ చెప్పాడు.

"ప్రతిసారీ నేను ఒక్కదాన్నే వెళ్తున్నాను. మీరూ ఓసారి రావ గా" అన్నాను వూహల్లోంచి బయటపడి.

"నాకు టైంలేదు" అనేసి లేచెళ్ళిపోయాడు.

ఇంటికి కావలసిన వరుకులు తేవడం, పిల్లల్ని డాక్టర్ దగ్గరకి తీసు డం, స్కూళ్ళకెళ్ళి టీచర్లతో మాట్లాడటం ఇవన్నీ నా డ్యూటీలే ది అతని ఉద్దేశం.

శ్రేయ స్కూల్ టైం అయిపోతున్నా అద్దం ముందునుంచి కదలడం అన్ని కోణాలనుండీ తనని చూసుకుంటూ చెంపల దగ్గర వెంట్రుకలు గుండ్రంగా చూస్తోంది

"శ్రేయా.... టైం అవుతోంది. పద" అన్నాను.

"అమ్మా.... అమ్మమ్మ మొన్నొచ్చినప్పుడు ప్రీతిజింటాలా వుంటా . నిజమేనా?" మెరిసే కళ్ళతో అడిగింది.

ఆ మాటే నేనూ అంటే వినాలని దాని అభిలాష.

ఆ వయసులో ఎవరైనా పొగిడితే పదే పదే అదే వినాలనీ, తలుచు లనీ వుంటుంది. నానమ్మలూ, అమ్మమ్మలూ రెడీగా వుంటారు పొగడ . అప్పుడే వస్తున్న యవ్వనం నీరెండ లాంటిది. వెచ్చగా వుంటూనే మనిపిస్తుంటుంది. ఇంట్లో వుంటే బయటికెళ్ళాలనీ, బయటికెళ్తే ఒంటరిగా వుండాలనీ అనిపిస్తుంది.

నిన్నటిదాకా కలిసి ఆడుకున్న అబ్బాయి చూపులో మెరు
అన్నయ్యల స్నేహితుల మాటల్లో మార్పు.... ఎక్కడికైనా వెళ్ళ
అబ్బాయిలు పక్కనుండి రాసుకుని వెళుతుంటే కలిగే అలజడీ....
తమాషాగా వుంటాయి.

ఈ వయసులో అమ్మాయిల్ని రక్షించడానికి ప్రతి అబ్బాయ
సూపర్ మేన్ అవుతాడు.

శరీరంలోకి మనకి తెలియకుండా యవ్వనం వచ్చినట్లే మన
ప్రేమకూడా చొచ్చుకొస్తుంది. ఎవరిమీదైనా ఆ భావం కలిగిన
అతను నిన్నటిదాకా ఏం చేసాడూ.... రేపేం చెయ్యబోతున్నా
అసలు మనమీద చూపిస్తున్న ప్రేమంతా నిజమా అన్న ఆలోచనల
లేకుండా.... మనసంతా నిండి జీవితాన్ని మొత్తంగా నిర్దేశిస్తాడు.

అతని కళ్ళలోంచి మనసులో కంటా చూస్తూ కోటాను
సంగతులు పెదవులు కదపకుండా ఎంత కాలమైనా చెపుతూనే వు
పిస్తుంది. వినగలిగినవాడు దొరికితే అదృష్టం.... ఒక అబ్బా
ప్రేమెందుకు పుడ్తుందీ అంటే కోటి కారణాలు చూపించవచ్చు
చూపించలేని కారణం మాత్రం ఒక్కటే.... అతన్ని ఎంతదూర
చూసినా హృదయంలో కలిగే స్పందన.

పద్నాలుగేళ్ళ నా కూతురు కూడా ఈ స్థితి అనుభవిస్తుం
అన్నీ తెలిసిన నేను ఆమె ఒంటరిగా గడిపే సమయాన్ని ఎల
చేసుకోను?

....నటించడం ద్వారా.... ఏమీ అర్థంచేసుకోలేని అమ్మ
మూసుకుని నటించడం ద్వారా.

నేను ఒకప్పుడున్న స్థితిలో అది వుంది. అవన్నీ దా
వుంటే.... ఒక ప్రేక్షకురాలిలా చూస్తుండాలి. ఎందుకంటే....
means each person is free to follow his or he
heart.

• • • •



మొదటిసారి ప్రేమలేఖ అందుకున్నప్పుడు నేను వణికిపోయాను.
యంవల్లా....పులకింతవల్లా....అన్నది తెలియలేదు. కానీ ఆ వయసులో
దో గొప్ప టానిక్‌లా పనిచేసింది. వ్రాసినవాడు ఎవరైనా కానీ....
ాసినదాంట్లో ఎన్ని తప్పులయినా వుండనీ....భావాల్లో అందాలు లేకపోనీ
క....ఒక వాక్యం మాత్రం అతని వ్రాతలో స్పష్టంగా వుంది. I love
ou....ఎవరో మనని ప్రేమించడం....ఎంతటి అద్భుతమయిన భావనా?
ప్పటిదాకా కేవలం ఇంట్లో వాళ్ళు మాత్రమే మనని ప్రేమిస్తారు. అ
జ్ఞాత ప్రేమికుడు పిరికితనం కొద్దీ క్రింద తన పేరు వ్రాయలేదు.

ఎవరై వుంటారూ? నేను అద్దెకి పుస్తకాలు తీసుకునే షాపు
బ్బాయా....? ఎదురింటి మేడమీద నుండి నన్ను చూసే ఇంటి వాళ్ళ
నల్లుడా? మా కాలేజీకెళ్ళే దోవలో ప్రతిరోజూ ఎదురుపడే జులపాల
రాడా? అక్కడినుండి కళ్ళతోనే అన్వేషణ. ఏదో చేతిదాకావచ్చి పోయి
న మనసంతా వెలితి.

నా ప్రతి కదలికనీ ఎవరో గమనిస్తున్నారనే కాన్షస్‌నెస్....గమ
చలేమోననే బాధ....ఏదో తెలియని శూన్యం. నేను అసంపూర్తిగా
న్న ఫీలింగ్.

మధుమతికి చెప్తే నవ్వింది. "ప్రేమించగలగడం....దాన్ని స్వీక
చగలగడం....రెండూ ఆరోగ్యకరమే. నీ మనసులో లోపం లేదు అని
సైకియాట్రిస్ట్ యిచ్చే హెల్త్ సర్టిఫికేట్ లాంటిది నువ్వు పడే
బాధ. ఇంక దాని గురించి పెద్దగా ఆలోచించకు. రైల్లో కనిపించి దూర
న కుర్రాడిని మరిచిపోయినట్లే.... ఈ ప్రేమలేఖ వ్రాసినవాడ్ని మరి
ో. ప్రేమలేఖని గుర్తుంచుకో....మధురంగా వుంటుంది. స్వీట్ అనేది
దైన రేపర్‌లో చుట్టి అమ్మినా, అంగిడిలో పెట్టి అమ్మినా, తింటే తియ్య
నే వుంటుంది....ఆ తీపిదనమే గుర్తుంచుకోవాలి.... ఎక్కడ కొన్నాం
న్నది ముఖ్యంకాదు."

రోజులు గడుస్తున్నకొద్దీ మధుమతి అన్నట్లేగా ఆ అజ్ఞాత ప్రేమి

కుర్చి మరిచిపోయాను. ఆ స్థానంలో చాలామంది వచ్చిపోతూనే ఉ
నాలో ఈ వయసు తాకిడిని తట్టుకునే సామర్థ్యం పెరిగింది.

సామర్థ్యం అంటే....ఖాళీ కాయితం చేతికిస్తే దానిమీద
వ్రాసినట్లు....రిక్త హృదయంమీద ఆశల పూతలద్దడం.

సామర్థ్యం అంటే....మనుషెన్నడూ పరిచయంలేని క
మధ్యలోకి వెళ్ళి, స్నేహితులతో తిరిగిరావడం. సామర్థ్యం అంటే
చేసినప్పుడు ఒప్పుకోగలగడం.

రాజా స్వరంలో కమాండ్‌కి లొంగిడి అతనితో ఇంట్లో చెప్ప
సినిమాకి వెళ్ళినప్పుడు....ఎంతో మథనపడి....చివరికి నానమ్మకి చె
హాయిగా అనిపించింది.

• • • •

రాజా షైప్ ఇన్‌స్టిట్యూట్‌లో పరిచయంఅయ్యాడు. సుధతో
వగా మాట్లాడుతూ వుండేవాడు. ఒకరోజు సుధ షైప్‌కి రాలేదు.
పలకరించాడు.

ఇద్దరం ఆ రోజు ఇంటికొచ్చేటప్పుడు ఏమేం మాట్లాడుకు
ఇద్దరికి గుర్తులేదు కానీ....అనవసరంగా నవ్వుకున్నాం....ఇద్దరికీ
టక్లే తగిలించుకుని 'సారీ' చెప్పుకున్నాం.

రాజా ఏం చదివాడో....ఏ కులమో....ఎవరబ్బాయో నాక
నాకు తెలిసినదల్లా అతనికి నేనంటే ఇష్టమని!

రాజా నొక్కుల నొక్కుల జుట్టూ, స్కూటర్ నన్ను
చాయి.

అతనితో సినిమాకి వెళ్ళడానికి ఇవే కారణాలు. తీరా సినిమ
లైట్లు ఆర్పగానే అతని చెయ్యి నా భుజం మీదుగా క్రిందకొస్తున్న
మాత్రం భయం వేసింది. 'కెవ్వు'న అరిచి లేచి బయటకొచ్చేశాను.

గుండె దడదడా కొట్టుకుంది. ఒళ్ళంతా చెమటలుపట్టి ఆగకు
పోయాయి. ఇంట్లోకి అడుగు పెడుతుంటే అమ్మనీ, నానమ్మనీ మో
నట్లూ పెద్ద దొంగతనం చేసి తప్పించుకున్నట్లూ అనిపించింది.

తెల్లవారి నాన్న గంట గణగణా మ్రోగించి హారతిస్తుంటే



ళ్ళు తెరిచి నాన్నతో నా నిర్వాకం చెప్తాడేమోనని భయం వేసింది.

హత్యచేసి ఆ రహస్యాన్ని గుండెలో దాచుకున్నట్లు గుబులుగా
దిపాను ఆ రోజంతా.

రాజా ఇన్‌స్టిట్యూట్ దగ్గర కనిపించి మాట్లాడబోతే పారిపోయి
చ్చేశాను.

మధుమతి భుజం మీద తల ఆన్చి వెక్కివెక్కి ఏడుస్తుంటే తను
దార్చింది.

"నువ్వు ఇంతగా ఏడుస్తున్నది ఇంట్లో వాళ్ళని మోసం చేశాననేగా!
నీ చెప్పేస్తే పోలా?" అంది.

"అమ్మో! చంపేస్తారు" అన్నాను.

ఆమె నవ్వింది.

"నువ్వు చెప్పినందుకు ఆశ్చర్యపోతారు. ఆ తర్వాత ఆనంద
తారు. నీకు ఈ గిల్టీ ఫీలింగ్ తప్పుతుంది" అంది.

"రాజా కనిపిస్తే....భయంగా వుంది" అన్నాను.

"అతనంటే ఇష్టంలేదా?" అడిగింది.

తల అడ్డంగా వూపాను. అతను చెయ్యేసినచోట గరుకుగా....ఏవి
గా అనిపిస్తోంది.

"నువ్వు రాజాని ప్రేమించలేదు. ఒక అబ్బాయితో సినిమాకి
ళ్ళడం అనే థ్రిల్‌ని ప్రేమించావు....ఆ థ్రిల్ పొందాక కానీ దానిలో
సంతృప్తి నీకు అర్థంకాలేదు. ఏ ఆనందమైనా పొందాలంటే షేర్ చేసు
వడానికి ఇష్టమైనవాళ్ళు పక్కనుండాలి" అంది.

• • • •

ఆ రాత్రే ఇంట్లో రాజాతో సినిమాకి వెళ్ళినట్లు చెప్పేశాను.

నా సిన్సియారిటీకి వాళ్ళు మురిసిపోయి ముక్కలవలేదు. తోరు
ప్పు పుట్టేదాకా తిట్టి సంబంధాలు చూడడం మొదలుపెట్టారు.

పలితంగా జయంత్‌తో నా పెళ్ళి నిశ్చయం అయిపోయింది.

• • • •

"ఇంత మామూలుగా....ఒక అబ్బాయికి రెండు కాళ్ళుంటాయా....

స్యూటరుంటుండీ, ఉద్యోగం వుంది. వెనకాల ఆస్తిపాస్తులున్నాయ
చూసి పెళ్ళి చేసేసుకోవాలా? అతని గురించి నాకేం తెలుసు? నా
అతనికెలా చెప్పను?" అని ఏడ్చాను.

మధుమతి నా తల నిమురుతూ వుండిపోయింది.

విక్కీ పెద్దగా నవ్వి "అసలు నీకేం కావాలో నీకే తెలియ
సులో పెళ్ళేమిటి? ఇంకా అన్నిటికీ ఏడుస్తూ పేచీలుపెడుతూ
వయసు నీది" అన్నాడు.

"నేను చెడిపోతున్నానట....అమ్మా నాన్నా అంటున్నా
అన్నాను.

"అందుకని పెళ్ళి చేసుకుని చెడిపొమ్మంటున్నారా?"
అడిగాడు.

"విక్కీ!" మందలింపుగా అంది మధుమతి. ఆ తర్వాత నా
పట్టుకుని నా కళ్ళలోకి చూస్తూ "పెళ్ళంటే సోషల్ సెక్యూరిటీ
ఆడపిల్లకి ఎంతో అవసరం! ఆడపిల్లకి త్వరగా మెచ్యూరిటీ వస్తు
ఒకసారి జీవితంలో ఎదిగాకా ఎవరితోనైనా ఎడ్జస్ట్ అయి బ్రతకడం
అందుకే మానసిక పరిపక్వత లేనప్పుడే స్త్రీకి పెళ్ళి చేసెయ్యడం
దనుకుంటారు మనదేశంలో....ఎందుకంటే దాంపత్యం అంటే
ఎద్దులు కలిసి ఒక బండిని ముందుకు లాక్కెళ్ళడం. ఆదర్శ దాం
అంటే ఎదుటివారి బలహీనతల్ని క్షమించగలగడం" అంది.

"జీవితమంతా క్షమించడమేనా?" కోపంగా అడిగాను.

"క్షమించకపోతే....స్త్రీకే నష్టం" భారంగా నిట్టూర్చి చెప్పి

"అయితే యిప్పుడు మైత్రికి పెళ్ళి చెయ్యడం కరక్టే అం
విక్కీ అడిగాడు.

మధుమతి అతనికి జవాబివ్వకుండా నావైపు చూసింది.

"ప్రేమించడం నేర్చుకో మైత్రీ....క్షమ దానంతటదే
చాలా బాధ కలిగినప్పుడు నన్ను గుర్తు తెచ్చుకో! ఒక మనిషి
యాతే కూడా ప్రేమిస్తున్నానన్న నేరంవల్ల అందరూ నన్ను పె
కులు లేకుండా బరితెగించి బతుకుతున్నానంటున్నారు....వాళ్ళకో



రాటల్నుంచి తప్పించుకోవటం కోసం నేను ఎవర్నో ఒకర్ని పెళ్ళి చేసు
ని అతన్ని మోసం చేస్తూ బ్రతకలేను. అందుకే సమాజానికి ఎదురీదు
న్నాను. ఒక్కోసారి చాలా అలసటగా వుంటుంది....నేనేదో జీవితంలో
లోతున్నాననీ దాన్ని నాకు అందించాలనీ ఆబగా చూస్తున్న రాబం
ల్ని తప్పించుకుంటూ....నా జీవితాన్ని నన్ను జీవించనియ్యండి అని
రిచి చెప్పాలనిపిస్తుంది....ఇది ఏ ఆడపిల్లకీ రాకూడని పరిస్థితి! సొసైటీ
ర్పరచిన ఒక సెక్రెడ్ బాండేజ్‌ని అతిక్రమించానన్న నేరం నీ మీద
మోపి నానా రకాలుగా అంటున్నారు సమాజం అనబడే ఈ జనం. ఇలా
తకడంవల్ల నాకు మనశ్శాంతిగా వుంది....ఆనందంగా వుంది అంటే
లా జీవించే హక్కు నీకు లేదు అంటాడు. ఇదీ నా స్థితి! అలా కాకుండా
అందరి ఆడపిల్లల్లా పెద్దలు చూసిన పెళ్ళికొడుకుని చేసుకుని, అతనికి
ల్లల్నికని....ఆ పిల్లల్ని ప్రేమగా పెంచి పెద్దచెయ్య....అదే జీవితం
అంటే! అప్పుడు ఎవరూ ఏమీ అనరు!

"అదేనా జీవితం అంటే" ఆశ్చర్యంగా అడిగాను.

"ఫ్లూట్ పట్టుకుని గాలి వూదితే మురళీనాదం వస్తుంది అన్నంత
ంపుల్‌గా చెప్పింది కదూ!" విక్కీ నవ్వుతూ అన్నాడు.

"అవును....గాలి వూదితే రాగాలు పలుకుతాయా? సంగీతం నేర్చుకో
క్కరలేదా?" అనే ప్రశ్న నా మనసులో సుళ్ళు తిరిగింది.

• • • •

"అబ్బాయి బావున్నాడు కదూ!" పెళ్ళి చూపులు అయిపోగానే
అమ్మ గదిలోకొచ్చి నన్ను అడిగింది.

"మంచి ఉద్యోగం....బాదరబందీలు లేని కుటుంబం" నాన్న వెన
కే వస్తూ అన్నారు.

"నా మనవరాలు నా పోలికరా....దాన్ని ఎవరైనా ఇట్టే ఎగరేసుకు
పోతారు అని నేను చెప్పలేదూ?" నానమ్మ సంబరంగా అంది.

"అతను నాతో మాట్లాడకుండానే మీరు సంబంధం నిశ్చయం
అయిపోయినట్లు మాట్లాడేస్తున్నారేమిటి?" కోపంగా అడిగాను.

"బోలెడు మాట్లాడుకోవచ్చు....తొందరేం?" అంది అమ్మ.

"తొందరేం? ఒకసారి అతనితో ఒంటరిగా మాట్లాడాలి....
వాతే అంగీకారం చెప్తాను" అన్నాను.

"విన్నావా—అన్నీ ఆ పెళ్ళి పెటాకులూ లేనిది నేర్పినపా
కోపంగా అంది నానమ్మ.

"మీరేం అనుకున్నా సరే....నేను అతనితో మాట్లాడకుం
పెళ్ళి చేసుకోను....అంతే!" తెగేసి చెప్పాను.

• • • •

"నీకే హీరో అంటే ఇష్టం?" డిమ్‌లైట్స్ వెలుగుతున్న
రెంట్‌లో ముందుకు వంగి నా కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు జయంత్.

"సిల్వెస్టర్ స్టాలన్....నానాపటేకర్....ఎందుకూ?" అడిగాను

"నీ టేస్ట్ తెలుసుకుందామనీ!" నవ్వాడు.

"నా టేస్ట్ తెలుసుకోవడానికి ఇంతకన్నా మంచి ప్రశ్నలు
అనిపించింది.

"మీరు ఎలాంటి పుస్తకాలు చదువుతారు?" అడిగాను.

"కంప్యూటర్స్‌కి సంబంధించినవి" అన్నాడు.

"అవికాదు. లిటరేచర్ గురించి....ఏ ఆథర్స్ అంటే ఇష్టం
గాను.

"నేను నా జీవితంలో క్లాసు పుస్తకాలు తప్ప వేరే చదవ
అన్నాడు.

"ఇలాంటివాళ్ళు కూడా వుంటారా? అనుకున్నాను. మా
నానమ్మ ఎప్పుడూ సుందరకాండో, భాగవతమో పట్టుకు కనిపిస్తుంది
కూడా వారపత్రికలు పని మానేసి మరీ చదువుతుంది. మధుమతి స్నే
వల్ల నేను షేక్స్‌పియర్‌నీ, శరత్‌చంద్రనీ, కీట్స్‌నీ, కృష్ణశాస్త్రి
తెలుసుకున్నాను! అలాంటిది ఒక మనిషి సబ్జెక్ట్ పుస్తకాలు తప్ప
పుస్తకాలు చదవకుండా పెరగడం నాకు ఆశ్చర్యం కలిగించింది.
అతను మెరిట్ స్టూడెంట్ అయ్యాడేమో మరి! పుస్తకాలు చదవని
మనుషుల గురించి ఏం తెలుస్తుందీ? కంప్యూటర్స్ గురించే తెలు
అనిపించింది.



ఇంటి దగ్గర నన్ను దింపుతూ జయంత్ నన్ను ముద్దుపెట్టు
న్నాడు.

పెదవుల మీద వెచ్చని స్పర్శ....గరుకుగా మీసం....అంతలోనే
దవి మీద మంట....ఒక్కసెకనుపాటు ఉక్కిరిబిక్కిరిగా అనిపించింది.
ందరూ తెగ వర్ణించే తొలి ముద్దు ఇదేనా....అనిపించింది.

"అబ్బాయి ఏం అన్నాడూ? ఏం చేశాడూ?" మురిసిపోతూ ఆరాత్రి
మ్మ అడిగింది.

"అమ్మా...." అని ఆ తర్వాత మాటలు అడగలేక ఆపేశాను.

"ఏమిటే?" అంది.

"ముద్దు చాలా మధురంగా వుంటుంది అంటారు....ఇలా ఉండే
టి?" అని అడగలేక ఆపేశాను. అసలు అమ్మకి తెలుసా? అమ్మా నాన్న
ముద్దు పెట్టుకుంటారా? ఇప్పుడు కాకపోయినా ఒకప్పుడు పెట్టుకునేవారే
మాగా....అంటే జయంత్‌తో నా పెళ్ళయ్యాక....ఓ పదేళ్ళ తర్వాత
ముద్దు పెట్టుకోవటం మానేస్తాడా? అహా....పెట్టుకుంటాడు. పోనీ ఓ
రవై ఏళ్ళ తర్వాత ముద్దు పెట్టుకోవటం మానేస్తాడా? ఏమో....అప్పు
పటికైనా చూసుకుంటాడా?

రకరకాల ఆలోచనలతో ఆ రాత్రి నిద్రపట్టలేదు. పెదవుల మీద
వేలితో రాసుకుంటే ఇప్పుడు ముద్దు బావుందనిపిస్తోంది....జయంత్‌ని
ముద్దుపెడుతున్నట్లు వూహించుకుంటేనే ఎక్కువ బావుంది!

• • • •

ఊహ ఎప్పుడూ వాస్తవంకన్నా బావుంటుంది!

మా పెళ్ళి జరిగిపోయింది.

తొలిరాత్రినాడు....చాలా భయం వేసింది. నా భయాన్ని పంచుకోవ
డానికి అమ్మకన్నా ఓ ఫ్రెండ్ పక్కనుంటే బావుండేదనిపించింది....నా
మధుమతి ఎక్కడుందో?

మధుమతికి ట్రాన్స్‌ఫర్ అయి వేరే రాష్ట్రానికి వెళ్ళిపోతోందని
తెలిసిననాడు నేనెంత ఏడ్చానో....నా ప్రాణప్రదమైన వస్తువునెవరో బల
వంతంగా లాగేసుకుంటున్నంత బాధేసింది. కనీసం నా పెళ్ళినాటికైనా లేదు!

"మధూ....విక్రమ్‌నీ నన్నూ వదిలి నువ్వెలా వుంటావు? అ
నిన్నెవరు చూసుకుంటారు?" వెక్కిళ్ళమధ్య అడిగాను.

"నేను ఒంటరిని కాదు....వంశీ తోడుంటాడు. ఇది నేను
జీవిస్తున్న జీవితం....అంతా నిర్విచారం....నిర్విచారం....ఎక్క
ఒకటే నాకు! నన్ను కావాలనుకున్నవాళ్ళు నా దగ్గరకొస్తారు.
రావా?" అడిగింది.

"తప్పకుండా వస్తాను!" వెంటనే అనేశాను. ఎంత అమాయ
అంతా నా యిష్టమే అనుకున్నాను.

"నా జ్ఞాపకం పువ్వులు పూసినట్లుండాలి....సుకుమారంగా...
దంగా! కాయలు కాసినట్లు కాదు...." నా బుగ్గమీద ముద్దుపె
అంది.

ఆ మాటకి అర్థం ఇప్పుడు తెలుస్తోంది. కాయలు కాసిన
లంటే....హృదయంలో బలవంతంగా అణచబడి....ఒరుసుకుని, ఒ
రాటుదేలి కాయగాచినట్లు వుంటాయి.

జయంత్ నన్ను ఎప్పుడు చుట్టుకున్నాడో కానీ....నేను అత
ష్వంగంలో మొదటిసారి ఉక్కిరిబిక్కిరైన అనుభూతి గుర్తు చేసి
కొద్దీ కాయ కాచిన అనుభవమైంది.

అతనో వృక్షమై....నేనో లతనై వదివున్నామనిపించింది
వృక్షంమీదే ఆధారపడి చిగుళ్ళేసి పువ్వులనుపుష్పించాను. ఆ పీఠ
కున్నంత మేర మరో మొక్క మొలవనట్లు....నాలో ఏ కొత్త
ఏదో చేయాలనే ఆశయం వుదయించనే లేదు!

పిల్లలు పెద్దయ్యాక మొదటిసారిగా నాలో శూన్యం
తోంది....నాలోనూ భావాలున్నాయి. ఒంటరితనం వుంది....అవి పం
ఓ మంచి నేస్తం కావాలి!

మనసులో దాహం....మనిషికో స్నేహం. ఆ దాహం తీర్చే
నేస్తం కావాలి.



సెల్ చెవిలో పెట్టుకుని టిఫిన్ తింటూ కూడా జయంత్ బిజినెస్
షయాలు చర్చిస్తున్నాడు ఎవరితోటో!

• • • •

"చంద్రసదన్ వారి ఆహ్వానం....పిల్లలూ మీ అమ్మా, నాన్నా,
తయ్యా, అమ్మమ్మలతో వచ్చి ఒకరోజంతా మా ఆతిథ్యం స్వీకరించండి.
ండి."

స్కూల్ నుంచి తేజ ఆనందంగా తీసుకొచ్చి ఆ సర్క్యులర్
దించాడు.

"వెళ్దాం అమ్మా" నా చీర కుచ్చెళ్ళు పట్టుకుని లాగుతూ అన్నాడు.

"ఎప్పుడూ?" డేట్ చూశాను. పద్నాలుగో తారీఖు....ఇంకా వారం
ంది.

"చూద్దాంలే" అన్నాను.

వాడు బుంగమూతి పెట్టాడు.

పెద్దవాళ్ళు ప్రదర్శించే నిర్లిప్తత పిల్లల్లో ఎంత నిరాశని కలిగి
ందో నాకు తెలుసు! చప్పున ఒంగి వాడి బుగ్గమీద ముద్దుపెట్టుకుని
తప్పకుండా వెళదాం" అన్నాను,

"స్కూల్ నుంచి స్పెషల్ బస్సు వేశారు. మా జానీ వాళ్ళ
మ్మా, తాతయ్య కూడా వస్తారట" అన్నాడు.

"ఇక్కడలేని మీ అమ్మమ్మా, తాతయ్యనీ, ఇక్కడే వుండీ....
నని చికాకుపడే మీ నాన్ననీ నేను తీసుకురాలేను. కానీ....నేనైతే
స్తాను" అన్నాను.

వాడి మొహం చిన్నబోయింది.

ఆ రాత్రి జయంత్‌తో చెప్పాను ఈ విషయం.

"పక్కమీదకొచ్చాక భర్తతో మాట్లాడవలసినవి ఎప్పుడు నేర్చు
ంటావు నువ్వు?" అడిగాడు నా నైటీ హుక్ కోసం వెదుకుతూ.

నేను నోరు మూసేశాను.

'ఇన్నేళ్ళలో నైటీ హుక్ సరిగ్గా తియ్యడం ఒక్కసారి కూడా

చెయ్యనివాడు....నాకు శృంగారం రాదని విసుక్కుంటున్నాడు. తిరిగి
లేననేగా!' అనిపించింది.

మర్నాడు బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ దగ్గర కూడా అడిగాను.

"ఛస్తున్నాను....టైంలేక....ఇదొక్కటే తక్కువ!" అన్నాడు

"మీ పేకాటకి మాత్రం దొరుకుతూనే వుందిగా" అని పిల్లల
అనకూడదని వూరుకున్నాను.

తేజగాడు బుంగమూతి పెట్టేశాడు.

శ్రీయ ఇవన్నీ పట్టించుకోకుండా వాక్‌మెన్‌లో పాటలు వింట
అప్పుడే ఎగరడం వచ్చిన బంగారు పిట్టలా దానికి పరమ ఉత్సాహ
వుంది.

రాజేష్....వినోద్....టోనీ....విజయ్....ఒకసారి ఫోన్లో విని
పేరు మరోసారి వినిపించడంలేదు ఈ మధ్య.

నా గొంతు వినగానే పెట్టేసేవాళ్ళు కొందరు.

నేను తలుపు తియ్యగానే "శ్రీయ లేదా ఆంటీ?" అనే ఆ పి
నా నెత్తిన కొమ్ములూ, నోట్లో కోరలూ కనిపిస్తున్నాయేమో? భ
చూస్తారు.

నేను వాళ్ళతో స్నేహంగా, కలుపుగోలుగా వుండాలనుకున్నా
వుండరు! నేను అక్కడ వున్నంతసేపూ ఆడపిల్లలూ, మగపిల్లలూ
ముళ్ళమీద వున్నట్లు వుంటారు. వాళ్ళ బాడీ లాంగ్వేజి.... '....ఇంకా
సేపు? జైలర్‌గా మా మీద నిఘా ఎందుకూ? మీకు లోపల ఏ
లేదా?' అన్నట్లుగా వుండి నేనే వెళ్ళిపోతాను.

"శ్రీయా....ఆదివారమేగా....నువ్వూ మాతో రా!" అన్నాన

"షిట్....నేను చిన్నపిల్లనా?" అంది.

"తినేటప్పుడు అలాంటి మాటలనకు—నాకు అసహ్యం"
అన్నాను.

"సారీ!" అంది.



తప్పులుచేసి సారీలు చెప్పడం వూపిరిపీల్చి వదలడం అంత అల
వైన వయసది!

• • • •

"మనతో మీనాక్షి మామ్మ వస్తుందేమో అడుగు...." తేజ ఆడు
కోడానికి వెళుతూ నాకు సలహా ఇచ్చాడు.

మీనాక్షి పెద్దమ్మ మా అమ్మకి కజిన్ సిస్టర్. ఆవిడా ఇదే వూరిలో
వుంటుంది. కొడుకూ కోడలూ ఊళ్ళోనేవున్నా ఈవిడ ఒంటరిగా కొంపలో
ఒంటరిగా వుంటుంది. కానీ నిమిషం కూడా తీరిక వుండదు. ఆ పేటలో
ఎవరికి ఫోన్ కావాలన్నా, ఉద్యోగాలు కావాలన్నా, వాటర్ కనెక్షన్లు రావా
లన్నా....హాస్పిటల్స్‌కి వెళ్ళి చెకప్‌లు చేయించుకోవాలన్నా అరవై ఏళ్ళ
వయసులో వాళ్ళతోపాటు విసుక్కోకుండా వెళ్ళి ఆ పనులు చేసి పెడు
తుంది.

"నాకు కుదరదే....ఆరోజు రాజారావు గారి అబ్బాయి అమెరికా
నుండి వస్తున్నాడు. ఎయిర్‌పోర్ట్ కెళ్ళాలి....తర్వాత చిన్న టీపార్టీ ఎరేంజ్
చేశాను" అంది.

ఆ రాజారావుగారికి ఈ ఊళ్ళో ఎవరూలేరు. చుట్టపు చూపుగా ఎప్పు
డైనా అమెరికా నుండి వచ్చేళ్ళే పిల్లలు తప్ప.

"మీ బోయ్‌ఫ్రెండ్ ఇంట్లో పార్టీనా?" వేళాకోళం చేశాను.

పెద్దమ్మ నవ్వేసింది.

"ఓసారి వచ్చెళ్ళు చూసి చాలా రోజులయింది" అంది.

ఆవిడ నాకన్నా చాలా యంగ్‌గా ఆలోచించగలదు. ఆ వయసు
వచ్చేటప్పటికి నేనెలా వుంటానో అనిపిస్తూ వుంటుంది.

"నా దాకా ఎందుకూ? అమ్మా, నాన్నగారే అరవై నిండగానే అతి
వృద్ధులమైపోయినట్లు భావించి, ఎప్పుడూ జబ్బులు చెపుతూ, నణుగుతూ
ఒకరిని ఒకరు విసుక్కుంటూ కనిపిస్తారు.

శ్రీయ చీకటిపడినా ఇల్లు చేరలేదు.

జయంత్ ఇల్లు చేరేలోగా వచ్చేస్తే బావుండ్ను. లేకపోతే కూతుడ

టైంకి ఇల్లు చేరకపోవడం కూడా ఇల్లాలుగా నేను ఫెయిలవుతున్న
జాల్లో ఒకటిగా చేర్చి మాట్లాడతాడు.

"తేజా....అక్క ఎవరింటికి వెళ్ళిందో ఫోన్ నెంబర్
ఇచ్చిందా?" అడిగాను.

"ఉహూ! కానీ....బీనా వాళ్ళ నెంబర్ తెలుసు. బీనాకి
అన్నాడు.

"ఇవ్వు" ఫోన్ చేతిలోకి తీసుకుంటూ అన్నాను.

తేజా తల గోక్కున్నాడు....ఒకసారి ఆకాశంవైపు చూశాడు.

'6503826' కానీ,

'6508236' కానీ అయివుంటుంది.

"సరిగ్గా గుర్తులేదు!" అన్నాడు

"ఏడిసినట్లుంది" మొదట వాడు చెప్పిన నెంబర్ డయల్
అన్నాను.

టైం రాత్రి తొమ్మిదవుతోంది. ఫోన్ రింగ్ అవుతోందే కా
తలవాళ్ళు తియ్యడంలేదు.

ఇది అప్పుడే నిద్రపోయే సమయం కూడా కాదేమో!
కున్నాను.

నేను పెట్టేద్దాం అనుకునే లోపల ఫోన్ తీసిన శబ్దం అవ
"రాంగ్ నెంబర్!"

నేను హలో అనేలోగానే ఆ మాట చెప్పడం, ఫోన్ పెట్టేయ
కూడా అయిపోయాయి. నాకు కోపం వచ్చింది. చిరాకేసింది. ఆ
వేసింది.

ఎవరైనాసరే అవతలివాళ్ళు ఎవరో తెలుసుకోకుండా ఆ మా
చెప్పగలరు? కాలర్ ఐడీ వున్నా, నెంబర్ చూసినా అది రాంగ్
అనీ, అవతలివాళ్ళకు తమతో ఏ అవసరమూ లేదనీ....వాళ్ళకి ఫో
డిసైడ్ అవగలరూ?

మొండిగా మళ్ళీ రీడైల్ నొక్కాను.

అదే తంతు....చాలాసేపు మోగింది. చివరికి క్లిక్‌మంది.



"రాంగ్ నెంబర్!" ధన్‌మని క్రెడిల్ చేసేశారు. మగ కంఠమే.
మొహంమీద చరిచినట్లూ, గొప్ప అవమానం జరిగినట్లు అనిపిం
ంది నాకు!

పెదవిని మునిపంట బిగబట్టి మళ్ళీ రీడైల్ చేశాను. ఈసారి మూడు
ంగులకే "సారీ....తప్పు నెంబర్‌కి చేస్తున్నారు" అని వినపడింది.

"మైగాడ్!" అతనెవరు అది డిసైడ్ చెయ్యడానికి! మెంటల్ హాస్పి
ల్ అయినా, జైలైనా కూడా ఎవరికో ఒకరికి అవసరం పడ్తుంది కదా!
ంగ్ నెంబర్ అనీ.... నాకు ఆ నెంబర్ అవసరం లేదనీ చెప్పడానికి నా
గొంతు సయితం వినలేదే?

నా వయస్సుని అంచనా కట్టడానికి కానీ, నేను స్త్రీనని తెలియడానికి
కానీ నా నోరు తెరవనిస్తే కదా అసలూ....'హలో' అని కూడా అననీయ
కుండానే రాంగ్‌నెంబర్ అని పెట్టేస్తున్నాడు.

మళ్ళీ పట్టుదలగా ఫోన్ చెయ్యబోతుంటే-

"మమ్మీ....ఇంక నువ్వు చెయ్యక్కరలేదు" తేజ అరిచాడు.

"ఏం?" తలెత్తాను.

అప్పుడే లోపలికి వస్తున్న శ్రీయ కాలి స్లిప్పర్స్ నడుస్తూనే ఒకటి
ఒకటి ఫ్రంట్ రూంలో వెళ్ళి పడేట్లుగా విదిలించి-

"ఏం జరుగుతోంది?" అంది.

"మమ్మీ మీ బీనాకి ఫోన్ చేస్తోంది."

"ఎందుకూ?"

"నువ్వు ఇంకా ఇంటికి రాలేదని."

"ఇప్పుడు వచ్చేశానుగా....అన్నం పెట్టు మమ్మీ...." అంది.

నేను మళ్ళీ చేస్తుంటే-

"బీనా వాళ్ళు పూనా వెళ్ళారు. ఇంటికి లాక్ వుంది" అంది.

నేను ఫోన్ పెట్టేసి నేను చేస్తున్న నెంబర్ చెప్పి "ఇది కరక్టేనా?"
అడిగాను.

"కాదు....ఈ గాడిద చెప్పాడా? శుద్ధ తప్పు....6503336. రాంగ్
నెంబర్ అని చెప్పారా?" అడిగింది లోపలికి వెళుతూ.

నేను ఫోన్ బుగ్గకి అన్చుకుంటూ అనుకున్నాను. "నిజమే... నెంబరే.... కానీ ఆ సంగతి నేను అడిగాక కదా వాళ్ళు చెప్పా జాగ్రత్తగా నేను ఇంతసేపూ చేసిన నెంబర్ డయిరీలో నోట్ చే పిల్లలకి అన్నం పెట్టడానికి లేచాను.

మధ్యాహ్నం పనంతా అయ్యాక టి.వి. ముందు కూర్చు చేసాను. పరమ సుత్తి సీరియల్.... ఒకేమాట సోఫాలో కూర్చు పదే అంటుంది ఆ హీరోయిన్. హీరో నవ్వని ముఖం అంతా కుని గొప్ప అందగత్తెను చూస్తున్న ఎక్స్‌ప్రెషన్ బలవంతంగా తెచ్చుకుంటూ "ఫరవాలేదు ఎందుకొచ్చారో.... చెప్పండి" అంటూ

"అబ్బే! ఏవీ లేదండీ.... అదీ.... అదీ.... ఏవీలేదు....!" సిగ్గుని మొహంలో పలికించలేక ఆ డైరెక్టర్ బొటనవేలు అటి ట్లుగా నేలను రాయిస్తున్నాడు.

"చెప్పండీ.... ఫరవాలేదు.... మీరెందుకొచ్చినా సరే.... అనుకోను" అతను అదేమాట నూటపదకొండోసారి ఎక్కాలు అ నట్లు చెప్పాడు.

"అదీ.... అదీ.... అబ్బే.... ఏవీలేదు!"

కొంపదీసి డైలాగ్స్ మర్చిపోలేదు కదా అనిపించింది.

"ఫరవాలేదండీ.... చెప్పండి" నూట పన్నెండోసారి అత గాక ఆమె నోరు తెరిచింది. "సరే.... ఇంతగా అడుగుతున్నారు చెప్పేస్తున్నాను....అదీ....అదీ...."

"ఆ.... అదీ...." అతని ఫేస్‌లో రకరకాల ఎక్స్‌ప్రె మారుస్తూ ఎంతో నటించెయ్యాలన్నంత తపనతో అడిగాడు.

"అదీ.... మరేమో...." ఆమె మొహం మీద ఫ్రీజ్....త భాగం రేపు అని పడింది.

'నిజమే.... నాటకం అనే ప్రక్రియని రేప్‌చేస్తున్నట్లే వుం అనుకున్నాను.

ఇంకొక సీరియల్ గేప్ లేకుండా ప్రారంభం అయిపోయిం 'అలనాటి అహల్యని రాయిని చెయ్యలేదా.... అనసూయని



...ంచలేదా? సీతని నిప్పున కాల్చ లేదా....!' అంటూ అంతంత గొప్ప విషయాలు ఈనాడెందుకు జరగకూడదూ.... మనమేం తక్కువ తిన్నాం... అన్నంత ఎమోషనల్‌గా ఒక స్త్రీ భరతనాట్యం చేస్తూ పాడ్తోంది. టైటిల్ అపనిందలు'ట!

చిరాకేసి ఆఫ్ చేసేసాను. మామూలు కుటుంబ కథల్లో కూడా కడెన్‌గా రౌడీలూ, విలన్లూ, హత్యలూ, కిడ్నాపలూ, రేపులూ సహజమే అన్నట్లుగా వుంటున్నాయి సీరియల్స్. ఇంక అత్తలని చూస్తే పరమ కంపుల అలంకరణలూ.... కోడళ్ళు మరీ సత్యకాలపు పతివ్రతలూ.... అంతులేని కష్టాలూ.... అనంతమైన ఎత్తుకి పై ఎత్తులూనూ!

నిద్రొస్తోంది పడుకుందామా అనుకుంటుంటే నా బ్లాక్ డైరీ కనిపించింది.

నిన్నటి రాంగ్ నెంబర్ ప్రహసనం గుర్తొచ్చి చేతిలోకి తీసుకున్నాను.

ఈ రోజైనా ఫేతేవాళ్ళు తీసి మాట్లాడతారేమో చూద్దాం అని నెంబర్ వెదికి చేసాను.

కౌన్‌బనేగా కరోడ్‌పతికి ట్రై చేసినప్పుడు ఇలాగే వూపిరి బిగబట్టి అవతల రింగ్ అవడంకోసం వేచివుండేవాళ్ళం.

ఫోన్ తీసారు. 'రాంగ్ నెంబర్' కట్ అయింది.

అది రికార్డెడ్ ఇన్‌ఫర్మేషన్ కూడా కాదు! కంఠంలో విసుగూ, కోపం ఈ రోజు ఎక్కువగా వినిపించాయి.

ఈసారి చెయ్యగానే వాళ్ళకన్నాముందే నేను మాట్లాడాలని నిర్ణయించుకుని మళ్ళీ చేసాను. చాలాసేపు రింగ్ అయింది. తియ్యగానే "మీతో నే మాట్లాడాలి. ప్లీజ్...." పెట్టేయకండి అనేలోపుగానే ఫోన్ పెట్టేసిన ధ్వని!

నేను వుస్సూరుమన్నాను.

అసలు ఎవరై వుంటారు....? నా బుర్రలోకి రకరకాల ఆలోచనలొచ్చాయి. ఒకవేళ ఎవరైనా క్రిమినల్స్ కాదుగదా.... ఇంటివాళ్ళు

ఊరెళ్ళినప్పుడు లోపల దూరారేమో....! ఇలాంటి ఆలోచనలొచ్చా
డైరెక్టరీ తెచ్చి నెంబరు ఎదురుగా వుండే ఎడ్రస్ కోసం వెదికాను.

సన్‌ఫ్లవర్ మార్గ్, ఈస్ట్ కాకతీయనగర్, ప్లాట్ నెంబ
నాకు పెద్దగా అరవాలనిపించింది. అది మా కాలనీ నెంబరే!

మాడి మాట దెబ్బై ఎనిమిది.... అరవై ఐదు అండే
అవతలవైపున కామేశ్వరరావుగారి ఇంటివైపున వస్తుంది. వాళ్ళ
అని నాకు ఆవిడ చెప్పింది.

ఎంతో ఉత్సాహంగా అనిపించింది. ఒక పెద్ద డిటెక్షన్ చే
దానిలా ఫీల్ అయ్యాను.

లేచి అద్దంలో ఓసారి చూసుకుని, జడ సవరించుకుని, చీర
కున్నాను. కీ తీసుకుని బయటకెళ్ళబోయి ఆగి మళ్ళీ ఓసారి వంట
స్టౌ సరిగ్గా ఆఫ్ చేశానో లేదో చూసి బయటికి నడిచాను.

ఇలాంటి చిన్న చిన్న విషయాలే మగాళ్ళకీ ఆడాళ్ళకీ
తేడా తెలియజెప్పేది.

వీధంతా నిర్మానుష్యంగా వుంది. పిల్లలు స్కూళ్ళకీ,
సీరియల్స్ చూసేవేళకదా! పాపం....మగాళ్ళు ఆఫీసుల్లో ఎప్పుడో
పోయి టి.వి. బాధలు తప్పించుకుని వుంటారు.

నేను ఏదో పనిమీద వెళుతున్నట్లు గబగబా నడవాలా...
షికారుకి వెళుతున్నాను కాబట్టి నెమ్మదిగా నడవాలా అర్థంకాలేదు. అ
బస్‌స్టాండ్‌లో వున్న కుర్రాళ్ళు, షాపులవాళ్ళు ఏదో పనిమీదే
న్నాననే అనుకోవాలని వేగంగా అడుగులు వేసాను.

పార్కు కనిపించగానే నా గుండె ఎందుకో ఒకసారి ఆగి
కుంది!

నేను ఆ ఇంటి తలుపు కొట్టలా.... అందులో ఏ భయంకర
సైకోనో....కిల్లరో, దొంగో వుంటేనో.... పోనీ పక్కవాళ్ళకి ఈ
చెప్పి ఎంక్వైరీ చేద్దామా అంటే.... జయంత్‌కి పెద్ద ఉద్యోగి అని
పేరుంది మా కాలనీలో. పెళ్ళానికి మతి చలించింది పాపం అ
గదా!



63, 64 నా గుండె వేగంగా కొట్టుకుంటూ వుండగా 65 వచ్చేసింది.

అల్లిబిల్లిగా బోగన్ విల్లా గోడలనిండా అల్లుకుని వుంది. గేట్ చిన్నదే. లోపల ఇల్లు స్పష్టంగా కనపడ్తోంది. చాలా అందమైన నమూనా కానీ తోటంతా శుశ్రూష లేక ఎండిపోయినట్లుగా వుంది. కాస్త పాడుపడ్డ కళ కనిపించింది.

ఒక నిమిషం ఆగి చెప్పులో రాయి దూరితే కాలు విదిలిస్తున్నట్లు నటించి పరికించి చూసాను.

ఒక అమ్మాయి పనిమనిషిలా వుంది. ఆకులో అన్నం పట్టుకుని బయటికి వచ్చింది. నేను చూస్తుండగానే గేటు తీసి బయట చెట్టుకింద ఆ ఆకుని పెట్టింది. అన్నం చద్దన్నంలా లేదు. విచిత్రంగా అప్పుడే వండినట్లు వన్నగా పొగలొస్తున్నాయి. నాలుగు వీధికుక్కలు ఎక్కడినుండో పరిగెత్తుకువచ్చి ఆత్రంగా తినసాగాయి.

ఆమె లోపలికి వెళ్ళిపోతుంటే నేను పిలిచాను "అమ్మాయ్.... విన్నా....ఆగు...."

ఆ అమ్మాయి ఆగి విచిత్రంగా చూసింది.

"ఏంటమ్మా?" అంది.

"ఈ ఇంట్లో ఎవరుంటారు?" అడిగాను.

"బాబుగారు...." అంది.

నేను నిరాశపడలేదు. ఇంకాస్త తెలివిగా అడగాలనుకుని "అమ్మగారి పేరేవిటి?" అన్నాను.

"తెలీదు!" అంది.

ఉస్సూరుమన్నాను.

గేటుమీద పేరు కోసం వెతికాను.

'శేఫాలిక' అని మాత్రం రాసుంది. స్వప్నవాసన దత్తలో చదివిన శేఫాలిక పుష్పాలు గుర్తొచ్చాయి.

'తెలుగువాళ్ళే' అమ్మయ్య అనుకున్నాను.

"మా పాప క్లాసు అమ్మాయి ఈ ఇంట్లో వుంటుంది
అందుకూ....! చిన్నపిల్లలున్నారా?" అడిగాను.

"లేరమ్మా! బాబుగారొక్కరే వుంటారు. ఈ ఇల్లు కాదు....
అడగండి" అని ఆమె చెప్తుండగా.

"లక్ష్మీ!" అని లోపలనుండి పిలుపు వినిపించి "వస్తున్నా
అంటూ ఆ అమ్మాయి లోపలికి వెళ్ళిపోయింది.

మొత్తానికి ఏ వివరం లాగలేకపోయినా దొంగలు అయితే
అనుకుంటూ పరాజితలా వెనక్కి తిరుగుతుండగా.

"మిసెస్....జయంత్....మిసెస్....జయంత్!" అని ఎవరో
పల్లయింది.

వెనక్కితిరిగి చూస్తే కారాపి కిటికీలోంచి తల బయటపెట్టి
బెనర్జీ పిలుస్తోంది.

నవ్వుతూ దగ్గరకెళ్ళాను.

ఆవిడని క్లబులో ఒకటి రెండుసార్లు కలిశాను. శ్రీయ
పెట్టుకుంటే వచ్చి నాలాగా కాళ్ళకి పసుపురాయమని అడిగి రాయిం
బోలెడు సరదాపడింది.

"ఏవిటీ....మా వీధికొచ్చారూ?" అడిగింది.

"ఇది మీ వీధా?" ఆనందంగా అడిగాను.

"అవును....ఆ చివర గుల్‌మొహర్ చెట్టు లేదూ....అ
ఇల్లు....రండి" అంది.

"అబ్బే....వద్దులెండి" అని నేను అనడం, "ఫరవాలేదు రం
అని ఆవిడ అనడం టి.వి. సీరియల్‌లా సాగకముందే కారు ఎక్క

ఆవిడ పిల్లల గురించీ, మా వారి బిజినెస్ గురించీ అ
బోలెడు ప్రశ్నలేసి తెలుసుకుంది. వాళ్ళ ఇంట్లో ఇద్దరం కారు ది

"లోపలికి రండి" అంది మిసెస్ బెనర్జీ, కళ్ళకున్న గాగుల్
చేతితో పట్టుకుంటూ.

నేను గేట్ దగ్గరే నిలబడి ఆ వీధికి యింకో చివరను
నెంబర్ ఇంటిని కుతూహలంగా చూస్తున్నాను.



"ఏమిటి చూస్తున్నారూ?" అడిగింది.

"ఆ చివర ఇంట్లో ఎవరుంటారు?" అడిగాను.

"రామనాథం అయ్యర్ వుండేవారు" అంది.

"ఉండేవారా? మరి ఇప్పుడు?" అడిగాను.

"ఎవరో మీ తెలుగువాళ్ళు కొనుక్కున్నారట. మా పనిమనిషి
ప్పింది. ఆ ఇంట్లో ఆడవాళ్ళెవరూ కనిపించరట" అంది.

"ఎవరైనా రిటైర్డ్ పర్సన్ కొనుక్కొని వుంటాడు" అన్నాను.

"అదేం కాదు....యంగ్‌పర్సనే....రోజూ బ్రీఫ్‌కేసుతో కారులో
వెళ్తూ కనిపిస్తాడు. రండి చాయ్ తాగుతూ మాట్లాడుకుందాం...."
ంది.

ఆమెతో అసలు విషయం చెప్పేద్దామని అనిపించినా వూరు
న్నాను. ఆవిడని మిసెస్ బెనర్జీ అని నేనూ, మిసెస్ జయంత్ అని
న్న ఆవిడా పిలుచుకుంటున్నాం. మా పేర్లే మాకు తెలీదు....అలని
ంచేం అడుగుతాను?

కాసేపు ఆవిడ చేతి పనులని మెచ్చుకునీ, తోటలో మొక్కల
రించి తెలుసుకునీ తర్వాత అడిగాను "మీ పేరేమిటి?"

"పుడమి" నవ్వుతూ చెప్పింది.

చక్కని తెలుగు పేరులా వినిపించినా సంస్కృత మూలం నుండి
న బెంగాలీ పేరు.

నా పేరు విని ఆవిడ కూడా అలాగే "బెంగాలీ పేరులాగే వుంది"
సంతోషించింది.

చాయ్ తాగాకా ఆవిడ్ని మా ఇంటికోసారి రమ్మని ఆహ్వానించి
టికి బయలుదేరాను.

మళ్ళీ 65 ముందునుండి వెళుతుంటే నా గుండె కొట్టుకుంది.

నేను గేట్ దగ్గరకి రావడం, గేట్లోంచి కారు బయటకి రావడం
కేసారి జరిగిపోయాయి.

నేను ఉత్సుకతగా చూశాను.

డ్రైవింగ్ సీట్లో తెల్లటి పొడవాటి వ్యక్తి సిగరెట్ నోట్లో పెట్టు

కుని కూర్చుని వున్నాడు. అతను కారుని టర్న్ చేసుకుని వెళ్ళి
నడిచాను.

నాకెంతో రిలీఫ్‌గా వుంది. నాతో ఫోన్లో మాట్లాడిన వ్యక్తి
చూశాను. అతను నేను వూహించుకున్నట్లు కురూపి కాదు,
కాదు....ఆ ఫేస్ నాకు బాగా చూసిన ఫేస్‌లాగే అనిపించింది
ఎవరో ప్రముఖుడేమో....అందుకే ఫోన్లో అలా తప్పి
న్నాడేమో అనుకున్నాను చివరిగా.

• • • •

"మమ్మీ....హోం ఫర్ ది ఏజ్‌డ్ కోసం చందాలు వసూ
న్నాం....ఇక్కడ ఎమౌంట్ రాసి ఇక్కడ సైన్ చెయ్యి"
జబర్దస్తీగా తేజ. వాడి వెనకాల ఇంకో ఇద్దరు పిల్లలున్నారు.

"ఏవిటీ....ఈ పేర్లన్నీ....వీళ్ళంతా నిజంగా డొనేట్ చేశా
మీరే మమ్మల్ని ఎన్‌కరేజ్ చెయ్యడానికి రాసారా?" ఆ లిస్
నవ్వుతూ అడిగాను.

"నో....వీ ఆర్ నాట్ చీటర్స్ ఆంటీ!" అందో అమ్మాయి
నేను నవ్వి ఎమౌంట్స్ అన్నీ చూశాను. ఎవరూ ఇరవై,
మించి ఇవ్వలేదు....మిసెస్ బెనర్జీ కూడా ముప్పై ఇచ్చింది
నెంబర్ 65....ఆ ఎడ్రస్ చూడగానే నా కళ్ళు ఆగిపోయాయి.
సంతకం వుంది....కలిపిరాతలో కె. కుమార్ అని అర్థమైంది....
ఐదువందలు. నేను తేజా తలమీద ముద్దుగా మొట్టి ఐదు పక్క
సున్నాలు పెట్టావు చూసావా? అది యాభై అయ్యుంటుంది"
సాధారణంగా ఇలాంటి చందాలన్నీ తెలిసిన వాళ్ళ పిల్లలన్న మొ
వికే ఇస్తుంటాము.

ఇరవై....లేదా ముప్పై దాటనివ్వం.

"నో మమ్మీ....అంకుల్ ఈజ్ రియల్లీ వెరీకైండ్! ఫైవ్
బగ్స్ యిచ్చాడు" అన్నాడు ఆనందంగా తేజ.

నేను ఆశ్చర్యంగా "నువ్వు ఆయనతో మాట్లాడావా?"
శ్రీరాముడ్ని చూసానన్న తానీషాని ఈసుగా చూసిన రామదాసు

"నో....సర్క్యులర్ చూపించాను అంకుల్ లోపలికెళ్ళి డబ్బు
చ్చి ఇచ్చి సైన్ చేసాడు....మాట్లాడలేదు. నేను థ్యాంక్యూ అంకుల్
చెప్పి ఎక్కువసేపు అక్కడే వుంటే పెద్దాళ్ళ మనసు మారిపోతుం
పరిగెత్తుకొచ్చేసాను" అన్నాడు.

వాడి మాటలకి నేను నవ్వాను.

"మమ్మీ....ఎట్‌లీస్ట్ హండ్రెడ్ ఇవ్వు....బాగుండదు లేకపోతే!
అమ్మా, నాన్న లాంటి వాళ్ళు వుంటారు అక్కడ" అన్నాడు.

"మీ అమ్మా నాన్న లాంటి వాళ్ళుండరా?" కోపం నటిస్తూ అడి
ను.

"ఇప్పుడే అలా అని చెప్పలేను" అన్నాడు.

"ఓర్నీ" అనుకున్నాను.

మాట వరసకు కూడా 'మీరు అక్కడెందుకుంటారూ?' అనలేదు
డు.

తేజ వెళ్ళిపోయాక మళ్ళీ అతను గుర్తొచ్చాడు. చాలా హుందాగా
న్నాడు!

కుక్కలకి అన్నం వండించి పెట్టిస్తాడు....వృద్ధాశ్రమానికి అడగ
నే ఐదువందలు తీసి యిచ్చాడు....సైకో ఎలా అవుతాడు?

మళ్ళీ ఇంకోసారి ఫోన్ చేసాను.

ఎంగేజ్ సౌండ్....అతను ఎవరితోటో మాట్లాడుతున్నాడు కాబోలు
ని ఉత్సాహంగా మళ్ళీ మళ్ళీ రాత్రిదాకా ఏ పని చేస్తున్నా మధ్యలో
చ్చి ట్రై చేస్తూనే వున్నాను. అది మోగలేదు....బహుశా తీసి పక్కన
పెట్టేసి వుంటాడు!

• • • •

ఆదివారం తేజా నేనూ వెళ్ళేసరికి బస్‌నిండా జనం వున్నారు.
చంద్రవదన్ రిసార్ట్స్ వాళ్ళు పువ్వులు చేతికిచ్చి స్వాగతం చెప్పారు. వరు
గా నాలుగు బస్సులనిండా జనంతో పిల్లల గోలతో బస్ స్టార్ట్ అయింది.

బస్ స్టార్ట్ అవగానే ఒక నార్త్ ఇండియన్ అమ్మాయి చిన్న
జుట్టుతో, పెద్ద బొట్టుతో, చెవులకి పెద్దపెద్ద రింగులు పెట్టుకుని టీన్స్ టీ

షర్టులలో పాతా కొత్తా కలగలుపులా వచ్చి దట్టంగా మెరూన్ ...
స్టిక్ వేసిన తన అందమైన పెదవుల్ని తెరిచి 'ఐయామ్ సోనాలీ...
ఒక్కొక్కరే లేచి మిమ్మల్ని పరిచయం చేసుకోండి. తరువాత ...
కూర్చున్న వాళ్ళకీ ఈ సైడ్ కూర్చున్న వాళ్ళకీ మధ్యన అంత్యా...
మొదలవుతుంది' అంది.

ఒక్కొక్కరే లేచి తాము ఎవరితో వచ్చారో, చెప్పి ఆ ...
లేదా అమ్మాయినీ నిలబెట్టి, ఆ తర్వాత తమ పేరూ, వృత్తితో ...
చేసుకున్నారు.

నా వంతు రాగానే నేను నిలబడి నా పేరుచెప్పి హా...
చెప్పి కూర్చున్నాను.

ఆ తర్వాత అంత్యాక్షరీ మొదలైంది. తెలుగూ, హిందీ ఎవ...
భాషలు వాళ్ళు పాడుతున్నారు.

సోనాలీ స్కోరర్ గా వ్యవహరిస్తోంది.

నేను 'బోలేరే పపీహరా! 'చందన్ కి బదన్' పాడినప్పుడు ...
చప్పట్లు కొట్టి "మొత్తం పాడాలి" అని డిమాండ్ చేసారు. నే...
పాడుతుంటే అందరూ మంత్రముగ్ధులై విన్నారు.

"ఆప్ హమారా లతాజీహై...." అంది సోనాలీ నవ్వుతూ.
తేజ తన ఫ్రెండ్స్ వైపు గర్వంగా చూసాడు.

ఎన్నో ఏళ్ళుగా మూగపోయిన గొంతు విప్పి పాడుతున్న...
ఎంతో ఉత్సాహంగా అనిపించింది. పాత పాటలమీద నాకున్న ...
చూపించాను.

అందరం బస్సుదిగి రిసార్ట్స్ వెళ్ళేటప్పటికి ఉపాహారాలు ...
వున్నాయి.

అందరం స్నేహితుల్లా కలిసిమెలసిపోయాం.

"మిస్టర్ కుమార్! రాత్రంతా నిద్రలేదా మీకు?" సోనా...
వ్యక్తిని పరామర్శిస్తూ అంది.

నేనూ అటు చూసాను.

"లేడీస్ అండ్ జెంటిల్మన్....మీరు తింటున్న ప...



చూడండి. మసాలా దోశ, ఇడియాప్పం, శ్రీకంఢ్, రసగుల్లా, ఢోక్లా, జాంగిరీ....ఇన్ని స్టేట్ల వంటకాలని ఒకేచోట చూడడం బావుంది కదూ! ఈ క్రియేటివిటీ అంతా మిస్టర్ కుమార్ ది. రాత్రంతా ఏర్పాట్లు చేస్తూ పాపం ఇక్కడే వున్నారు. ఈయన ఎన్నో హోమ్స్ ఫర్ ది ఏజ్డ్ పీపుల్ కి సహాయార్థం రకరకాల ప్రోగ్రామ్స్ ఎరేంజ్ చేస్తారు. ఈ రోజు మనం ఇక్కడ టికెట్స్ కొని చాలా గేమ్స్ ఆడబోతున్నాం....అవన్నీ చైల్డ్ రిలీఫ్ ఫండ్ కి వెళతాయి. ఇవన్నీ నిస్వార్థంగా చేస్తున్న కుమార్ కి మన క్లాప్స్ ద్వారా అభినందనలు చెప్దామా?"

సోనాలీ మాట పూర్తవకముందే అంతా చప్పట్లు కొట్టారు.

"నో....ఇవన్నీ ఏమిటి? నేను వెళ్ళిపోతాను...." అతను చిరాగ్గా మాకు అభిముఖంగా తిరుగుతూ అన్నాడు.

నేను ఆశ్చర్యంగా చూసాను.

తేజ వెంటనే నా కొంగు లాగి "మమ్మీ....ఫైవ్ హండ్రెడ్ రూపీస్ డొనేషన్ ఇచ్చిన అంకుల్ ఈయనే!" అని అరిచాడు.

కుమార్ మొహంలో ఎంతో చిరాకూ, చెప్పలేని అలజడీ కనిపించాయి.

అతను వేసుకున్న తెల్లని కుర్తా, పైజమా, షేవ్ చెయ్యని గెడ్డం చూస్తే....బాగా అలసిపోయినవాడిలా కనిపించాడు. కానీ ఆ అలసట శారీరక శ్రమవల్ల కాదనిపించింది. నాకు అతనితో పీలుచేసుకుని మాట్లాడే సెయ్యాలన్న కోరిక ఆగడంలేదు.

అందరూ ఫలహారాల హడావిడిలో వున్నారు. నేను అతన్ని జనం మధ్యలో వెదుక్కుంటూ ప్లేట్ తో వెళ్ళాను.

ఒకచోట గుంపుగా పిల్లల్ని పెట్టుకుని వాళ్ళతో కబడ్డీ ఆడిస్తూ కనిపించాడు. ఇప్పుడు అతని మొహంలో అంత చిరాకు లేదు. ప్రశాంతంగా కనిపించాడు.

నేను తింటూ దూరంగా నిలబడి అతన్నే గమనించాను.

అతను నవ్వినప్పుడు కళ్ళు బాగా చిన్నవవుతున్నాయి. ఆ నవ్వు,

ఆ కళ్ళు....ఈ జీవన ప్రయాణంలో చూసినట్లే అనిపిస్తున్నాయి.
ఎక్కడో గుర్తురావడంలేదు.

కుమార్ పిల్లల్ని దగ్గరకి తీసుకుని ఏదో చెప్పాడు.

అందరూ హోలోమంటూ పరిగెత్తారు.

అతనొక్కడే ఒంటరిగా నిలబడి వుండగా....నేను అతని వైపు
గులు వేసాను.

"నమస్తే!" చేతులు జోడించడానికి వీలులేక కొద్దిగా తల
అన్నాను.

అతను బదులుగా తలవూపి వేగంగా ఏదో పని వున్నట్లు అక్క
నుంచి వెళ్ళిపోబోయాడు.

"ఆగండి....మీతో మాట్లాడాలి" తొందరగా అనేసాను.

"సారీ....ఐ హావ్ సమ్ అర్జెంట్ వర్క్!" మర్యాదగా అని
స్కారంగా వెళ్ళిపోయాడు.

ఫోన్‌లో చేసిన అవమానం కంటే ఇది ఎక్కువ అనిపించింది.

"మీరు....ఇక్కడ వున్నారా....రండి. మనకీ పిల్లంకి క్రి
మ్యాచ్‌ట" ఉత్సాహంగా బస్సులో పరిచయం అయిన ఒకావిడ నా చె
పట్టి లాక్కెళ్ళింది.

ఆడుతున్నానే కానీ మాటిమాటికీ అతను చేసిన అవమానమే
గుర్తొస్తోంది.

లంచ్ టైంలో అతని కోసం వెదికాను. ఎక్కడా కనిపించలే

సోనాలీ కనిపించగానే దగ్గరకెళ్ళి అడిగాను. "మీరు ఉదయం
చయంచేసిన కుమార్ ఏం పని చేస్తారూ?"

"ఆయన ఎక్స్ సర్వీస్ మెన్. ఈ సోషల్ వెల్ఫేర్ పంక్షన్
చాలా పెద్ద మొత్తాలు విరాళాలు ఇస్తుంటారు. ఆయనకి పిల్లలూ, వృద్ధు
అంటే చాలా ఇష్టం. ఆయన ఎడ్రెస్, ఫోన్ నెంబర్‌లాంటివి మ
తెలీవు. శాస్త్రి అనే ఆయన ఫ్రెండ్‌కి ఫోన్‌చేసి మేము ఆయనతో కమ్యూ
కేట్ చేస్తుంటాం. ఏం? ఎందుకు అడుగుతున్నారూ?"



"ఏమీ లేదు. ఇన్ని చేసే ఈయనతో పరిచయం చేసుకోవాలని
పించింది. అందుకూ...."

"ఆయన ఎవరితో మాట్లాడరు. సర్వీస్ చేసి కామ్‌గా వెళ్ళిపోతుం
డు. ఇప్పుడూ అలాగే వెళ్ళిపోయారు. చూసారుగా!" అంది.

"వెళ్ళిపోయారా?" ఆశ్చర్యంగా అడిగాను.

"ఔను."

తేజా దగ్గరకొచ్చాడు. వాడి చేతిలో చేపపిల్ల లాంటి గాలిపటం
ది.

"మమ్మీ! ఇది పైకెళ్ళాక ఎంత బావుంటుందో తెలుసా? రా చూపి
ను. కుమార్ అంకుల్ ఇలాంటివి మా అందరికీ ఇచ్చారు. టోనీకైతే
న్‌డర్ ఫేస్‌తో వున్నది ఇచ్చారు" అని నన్ను లాక్కెళ్ళాడు.

ఆకాశంలో వింత వింత ఆకారాలతో వున్న రంగురంగుల గాలి
టాలు ఎగురుతున్నాయి.

సాయంత్రం పోటీల్లో నెగ్గిన వారికి ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ జరిగింది.

మ్యూజికల్ ఛైర్స్‌లో, అంత్యాక్షరీలో నాకు ప్రైజులొచ్చాయి.
ఖన్నా విలువైనవి చాలామందితో స్నేహాలయ్యాయి. అందరం
కొకళ్ళం ఫోన్ నెంబర్లు ఇచ్చిపుచ్చుకున్నాం.

సోనాలీ, మధూ, కులకర్ణీ, విజేతా అనే అమ్మాయిలు అప్పటిదాకా
స్తులుగా వ్యవహరించారు. వాళ్ళు మా అందరికీ తమాషాగా వున్న
లు పెట్టి "ఈ రోజంతా మాతో గడిపినందుకు ధన్యవాదాలు. మీరు
న్న టికెట్ల ద్వారా వచ్చిన డబ్బుతో ఒక అనాధకి వైద్యం జరుగు
ది. ఇంకొక అర్జున్ విద్యావంతుడౌతాడు. మీరు స్పెండ్ చేసిన ఈ
జులో క్షణాలన్నీ చాలా విలువైనవి" అన్నాడు.

నేను సోనాలీ చెయ్యి పట్టుకుని శాస్త్రిగారి నెంబర్ ఇవ్వండి.
మార్ గారితో నాకు పనుంది" అన్నాను.

ఆమె నవ్వి "ఓకే" అని ఆయన విజిటింగ్ కార్డ్ తీసి ఇచ్చింది.

"శాస్త్రి, సిటిజెన్ ఆఫ్ ఇండియా"

ఇంతే వుంది ఆ కార్డ్‌మీద. పైన ఫోన్ నెంబరూ, క్రింద ఎడ్రెసూ.

"థాంక్యూ సోనాలీ!" నవ్వుతూ చెప్పాను.

తేజ చాలా ఉత్సాహంగా ఫ్రెండ్స్ అందరికీ పిడో్ కవి
బవ్వెక్కాడు. వాడు చిన్న చిన్న చేతులతో మోయలేనన్ని బహు
వాడికి రకరకాల గేమ్స్‌లో వచ్చాయి.

వాడి ఒడి బరువుగా వుంది. నా మనసు బరువుగా వు
పర్స్‌లో వున్న శాస్త్రిగారి నెంబర్ చాలా బరువుగా అనిపిస్తోం
గురించి శాస్త్రిద్వారా తెలుసుకోవడమే నా జీవితధ్యేయమై
టెన్షన్‌గా అనిపిస్తోంది.

• • • •

అది ఇల్లుకాదు, చిన్న కుటీరం. పైన "హిందూస్థాన్"
వుంది.

పొడవాటి హాలు. మధ్యలో గాంధీమహాత్ముడి విగ్రహం
కొందరు పిల్లలు నిశ్శబ్దంగా చాపమీద కూర్చుని చదువుకుంటున్నా
బయట విశాలమైన ఆవరణలో ఒక వస్తాదులాంటి వ్య
క్కి మల్లయుద్ధం నేర్పిస్తున్నారు. తాలింఖానాలో వుండే సామ
ఆ గదిలో వుంది.

ఇంకొకపక్క వీణా, హార్మనీ, తబలా లాంటి ఇన్‌స్ట్రు
బల్లమీద నీట్‌గా కవర్ చేసి వున్నాయి.

"ఎవరు కావాలమ్మా?" ఒక ముసలావిడ వచ్చి అడిగింది.

ఆవిడ కాషాయ వస్త్రాలు ధరించి నుదుట తిరుచూర్ణ
నుంది. చేతిలో రుద్రాక్షమాల వుంది.

"శాస్త్రిగారిని కలవాలి" అన్నాను.

"దాదాని పిలుస్తాను కూర్చోండి...." అని ఆవిడ
వెళ్ళింది.

వాతావరణం అంతా అతి నిశ్శబ్దంగా అంటే పవిత్రంగా
ఎక్కడో మంచిగంధం అరగదీస్తున్న వాసన! ఆహ్లాదంగా
కుర్రవాళ్ళు చెప్పులు విడిచి లోపలకొచ్చి గాంధీ ముందు వళ్ళో



ంకుమ తీసి నుదుట పెట్టుకుని, ప్లేట్లో వున్న మిస్రీ ముక్కలు నోట్లో వేసు
వి నమస్కారంచేసి వెళుతున్నారు.

ఇలాంటి గాంధీజీ ఆలయం....నేను ఈ ఊళ్ళో వుందని వినలేదనా
దే అనుకున్నాను.

"పప్పుదారు ఘుమ ఘుమలాడుతోందా....అయితే ఇక దింపేయ
చ్చు" అన్న మాటలతోబాటు గరిటె పట్టుకున్న ఒక శాల్తీ హాల్లోకి
వచ్చింది.

బదుగులు పొడవుతో సన్నగా, బట్టతలతో, ముక్కుమీదకి జారిన
కళ్ళజోడుతో భలే తమాషాగా వున్నాడు ఆ వ్యక్తి.

"ఎవరమ్మా....ఏం కావాలి?" అన్నాడు నన్ను చూసి.

నేను లేచి నిలబడి చేతులు జోడించి నమస్కారం చేసి "శాస్త్రి
గారిని కలవాలి" అన్నాను.

"నీదే....నీదే ఆ శాస్త్రి....గరిటె చూస్తున్నావేమిటీ? సాయంత్రం
వంట మొదలుపెట్టేసాను మరి...." అని నన్ను కూర్చోమని సైగచేస్తూ,
ఆయన పద్మాసనం వేసుకుని చాపమీద కూర్చున్నాడు.

"చంద్రసదన్ రిసార్ట్స్ వాళ్ళు నిర్వహించిన సాంస్కృతిక కార్య
క్రమాల్లో మీ గురించి తెలిసింది. మీరు కుమార్‌గారికి ఫ్రెండ్ అని తెలిసి
మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చాను" అన్నాను.

"ఏమ్మా....ఏమైనా సమస్యా? సహాయం కావాల్సి వచ్చావా?" అడి
గాడాయన దయగా.

"అవునండీ. నా సమస్యల్లా ఆ కుమార్‌గారే" అన్నాను.

"కుమారా?" ఆయన టక్కున తలెత్తి ఆశ్చర్యంగా అడిగాడు.

"అవునండీ....ఆయనతో మాట్లాడాలని చాలా ప్రయత్నించాను.
ఆయన నాతో మాట్లాడడంలేదు. అంత విచిత్రంగా ఎందుకు ప్రవర్తిస్తు
న్నారో తెలుసుకోవాలని వచ్చాను. అలా అని ఆయన నంఘానికి దూరం
గానూ లేరు. సోషల్‌వర్క్ చేస్తున్నారు. ఒకరోజు నేను అనుకోకుండా
ఆయన నెంబర్‌కి ఫోన్ చేసాను...." అంటూ మొత్తం పూసగుచ్చినట్టు
వివరించాను.

రాత్రిగారు ఏ భావం లేకుండా అంతా విన్నారు. ఆఖర్న నవ్వారు.

ఆ తర్వాత "అతనితో మాట్లాడడం కష్టం! నేనూ అతని చేస్తేనే మాట్లాడతాను. రోజూ ఏదో ఒక టైంలో "దాదా....ఏం న్నావ్?" అని అడగడానికి చేస్తాడు. అతనివల్ల జరగాల్సిన పని ఏదయినా వుంటే చెప్తాను. వీలయినంత సాయం చేస్తాడు. ఎప్పుడు ఇక్కడికి వస్తాడు. సాయంత్రం మాతో భజన చేస్తాడు. రాత్రి భో చేస్తాడు. వెళ్ళేటప్పుడు నాతో "ఇంకా ఎన్నాళ్ళు బతకాలి దాదా. బోర్ కొడుతోంది" అంటాడు. నేనేం చెప్పినా వింటాడు. అతనికి న నచ్చకపోయినా ఎదురుచెప్పడు. నచ్చకపోతే చచ్చినా ఆ పని చెయ్ నచ్చినవి వెంటనే చేస్తాడు. ఆర్మీలో మేజర్ గా చేసొచ్చాడు. దేశం ప్రాణాలివ్వటానికయినా సిద్ధమే. మనుషులంటే అతనికి భయం! ద దగ్గరికి రానివ్వడు. అతని గురించి నాకు ఇంతే తెలుసు" అన్నారా

నేను నిరాశగా–"మరి అతనితో మాట్లాడడం కుదరదా అన్నాను.

"నీ నెంబర్ ఇచ్చి వెళ్ళమ్మా....! అతనితో చెప్తాను. నీకెందుకమ్మా అంత కుతూహలం. అతని జీవిత శైలి అదీ...అ అతని దోవన బతకనియ్" అన్నాడాయన.

"అంత మంచిమనిషి ఇంత అనంతమైన సముద్రమంత లో ఆకాశమంత విశాలమైన ఒంటరితనం ఎందుకు భరించాలి? గుడ్ సిటి అతని గురించి మనం ఆలోచించకూడదా....?" నిజంగానే బాధ అడిగాను.

"ఇంతదూరం ప్రయాసకోర్చి నీలాంటి ఇల్లాలు వచ్చినప్పుడే సిన్సియర్ గా అతని ఒంటరితనం గురించి బాధపడుతున్నావని తెల కానీ సాగరాన్ని మధించడం, పర్వతాన్ని కదల్చడం మనవల్ల అవ కాదమ్మా" అన్నారు.

"పోనీ ఈ రకంగానయినా మీలాంటి మహనీయులతో పరి కలిగింది. మీకు కుమార్ గారు ఎలా పరిచయం?" అడిగాను.



"సరిహద్దు కాల్పుల్లో కుమార్ తోపాటు ఎదురుకాల్పులు జరుపుతూ నా కొడుకు అమరుడయ్యాడు. ఆ వార్త నాకు చెప్పడానికి మొదటిసారి నా ఆశ్రమానికొచ్చాడు. "ఎవరూ?" అని అడిగితే "మేజర్ కుమార్ గా కాదు దాదా...నీ బిడ్డగా వచ్చాను" అన్నాడు. అతనూ అలాగే పిలుస్తాడు. కానీ నాకు మాత్రం నా కొడుకు శివాజీ అతనిలో కనిపిస్తాడు. నేను లొడా లొడా వాగుతుంటాను. కుమార్ గంభీరంగా చిరునవ్వుతో వింటాడు. "ఒద్దు.... కాదు....సరే....బాగుంది" ఈ మాటలే ఎక్కువగా అతని నోటినుండి విని పిస్తాయి. ఒక్కోసారి అతను తండ్రిలా నా అల్లరంతా ఓపిగ్గా భరిస్తున్నాడా అనిపిస్తుంది" అని ఆయన ఫక్కున నవ్వి కళ్ళలో చిప్పిల్లిన నీరు తుడుచు కున్నారు.

"మీరేం చేసేవారు?" అడిగాను.

"చాలా చేసాను. ఆర్.ఎస్.ఎస్.లో తిరిగాను. తీవ్రవాదన్నారు. ఎమర్జెన్సీ టైంలో జైల్లో పెట్టారు. అండర్ గ్రౌండ్ లో కొంతకాలం గడి పాను. మళ్ళీ పైకొచ్చాను. పేదల తరఫున గళం విప్పి మాట్లాడితే నక్స లైట్ అన్నారు. లాఠీలతో కొట్టారు. ఉన్న ఒక్క కొడుకూ పోయాక వినోభాభావేగారు చూపిన బాటలో నా భూమంతా పేదలకి రాసిచ్చేసి ఇదొ క్కటీ వుంచుకొని ఇక్కడికిచేరాను. నాకున్నది ఒకే గది. కానీ అదో పెద్ద ప్రపంచం. ఇందులో తాలింఖానా వుంది. సంగీత పాఠశాల వుంది, గ్రంథా లయం వుంది. రాత్రి వయోజనవిద్య చెప్పే బడి వుంది.... అనాథలకి ఆశ్రమం వుంది. మంచితనం అనే వరం పుచ్చుకున్నవారికి మహాత్ముడి ఆలయం వుంది. ఎలావుంది మా ప్రపంచం?" నవ్వుతూ అడిగాడు ఆయన.

"అద్భుతం అన్నమాటకి అర్థంలా వుంది" నవ్వి మనస్ఫూర్తిగా చెప్పాను.

"వస్తూ వుండమ్మా....సౌదామినీ! అమ్మాయికి పండ్లు తీసుకురా" అన్నారు.

ఒక చిన్నపిల్ల ఆపిలో కర్జూరం పండ్లు తీసుకొచ్చి యిచ్చి వెళ్ళింది.

"జైహింద్!"

"జైహింద్" అప్రయత్నంగా అన్నాను.

ప్రతిరోజూ ఇలా అనుకునే ఈ మనుషులెంత ధన్యులా
చింది.

అప్రయత్నంగా ఒంగి ఆయన కాళ్ళకి నమస్కరి
ప్రణామం ఎప్పుడూ ప్రయత్నపూర్వకంగా చేయకూడదు. మనసు
రావాలి.

"విజయీభవ!" అన్నారు.

"మీకు ఫోన్ చెయ్యొచ్చా?" సంశయంగా అడిగాను.

"ఇది రాంగ్‌నెంబర్ కాదు! ఎవరికయినా రైట్ నెంబరే"
ళమ్మన నవ్వారు. మళ్ళీ అంతలోనే "ఉంది నా చేతి వప్పుదారు రు
వెళ్ళవా?" అడిగారు.

"ఇంకోసారి దాదా" అన్నాను.

ఆ ఇంటి గుమ్మం దాటుతుంటే మాతృభూమిని వదిలి, పరాయి
వెళుతున్నంత బాధగా అన్పించింది.

కర్జూరం పండు ఎండినదికప్ప ఇలా రసంతో మధురమైన పా
వున్న దానిని తినడం ఇదే మొదటిసారి. మనసంతా తియ్యబడింది.

మన సంస్కృతి, సంప్రదాయం, సంజీవినీ ఔషధాల్లాంటివి.
ఆత్మల్ని సైతం చైతన్యవంతం చేస్తాయి. జనజీవాల్ని నింపుతా
జైహింద్!!! ఎంత మధురంగా వుంది.

• • • •

ఆరోజు పిల్లలు ఇంటికొచ్చేటప్పటికి ఇంట్లో లేనని తేజ
గాడు. పనిమనిషి బ్రెడ్, జామ్ పెడ్తే తినలేదు. శ్రీయ త్వరగా
దట. కాఫీ కలుపుకోడానికి ప్రయత్నం చేస్తూ వంటింట్లో పాలన్నీ
బోసింది. జయంత్‌కి వరుసకి మేనత్త ఒకావిడ మనవల్ని తీసుకొ
నాకోసం చాలాసేపు ఎదురుచూసి వెళ్ళిందట.

ఆ పిల్లాడు ఒట్టి 'గీక్‌బోయ్' నా బొమ్మలన్నీ విరక్కొ
చాక్‌లెట్స్ ఇస్తే అన్నీ నాకి మళ్ళీ అక్కడే వదిలేసి వెళ్ళాడు.



రాలు చెప్పాడు. ఎవరైనా వాడికి నచ్చకపోతే వాడ్ని గీక్‌బోయ్ అనే
డు. "జయాఆంటీ, సుధా పిన్నీ ఫోన్ చేశారు" అన్నాడు.

పనిపిల్ల ప్రొద్దుట నేను పులకమన్న చుక్కీ ఉరికి ఆరెయ్య
డానే వెళ్ళిపోయింది. "చూశావా.... నువ్వు లేకపోతే ఇంట్లో అది పని
గొట్టేస్తుంది" అరుస్తూ కంప్లయింట్ చేసింది శ్రీయ.

ఐదు నిమిషాల పనికి అరగంట అరిచి గొడవ చేస్తుంది కానీ
య్యదు.

నేను తేజాకి పాలల్లో కార్న్‌ఫ్లాక్స్ వేసి ఇచ్చి నాకూ శ్రీయకీ కాఫీ
చి తెచ్చాను.

"డాడీ ఫోన్...." తేజా కేక పెట్టాడు.

నేను కాఫీకప్పు క్రిందపెట్టి పరుగెత్తుకుంటూ వెళ్ళి అందుకున్నాను.

"ఎక్కడికెళ్ళావోయ్.... రెండుసార్లు చేసాను" ఆయన గొంతులో
గం.

"ఫ్రెండ్ ఇంటికి. ఎందుకు చేసారూ?" అడిగాను.

"ఒక సెల్ తీసుకెళ్తూ వుండు. నిన్ను పట్టుకోవడం కూడా కష్టమై
తోంది చివరికి...." ఆ 'చివరికి' అనడం చాలా హేళనగా అన్నాడు.
"ఈరోజు ఆస్ట్రేలియా నుండి ఒక ఫ్రెండ్ వస్తే నైట్ డిన్నర్‌కి
న్వైట్ చేసాను. ఏవైనా స్పెషల్స్ చెయ్యి. మొహం ఆముదం తాగి
ట్టు పెట్టి వుంటావు. అదేం అక్కర్లేదు. నువ్వు తినే వెజిటేరియనే
య్యి. బయటికి తీసుకెళదామంటే వాడే వినకుండా సిస్టర్ని చూడాలి....
ల్లల్ని చూడాలి అంటూ సరదాపడ్డాడు. ఇక్కడ ఫార్మాస్యుటికల్స్
ఫ్యాక్టరీ పెడ్తాడుట. పనికొస్తాడులే అనిపించింది. డ్రింక్స్‌లోకి మ్యాచింగ్స్
మైనా తెప్పించు...." అని పెట్టేసాడు.

ఫ్రెండ్‌ని భోజనానికి పిలవడానికి కూడా ఎంతవరకూ పనికొస్తాడూ
అని చూసుకోవడం ఉత్తమ వ్యాపారి లక్షణమే కావచ్చు.... కానీ ఉత్తమ
ఫ్రెండ్ లక్షణమా?

పంటిల్లు శుభ్రం చెయ్యడానికే అరగంట పట్టింది. కూరలు తరు

గుతూ "శ్రీయా! హాల్లో కర్టెన్స్ మార్చమ్మా. డాడీ గెస్ట్స్ని ... న్నారూ!" అన్నాను.

"నో ... మమ్మీ. నేను చదువుకోవాలి" నిర్మొహమాటంగా ... వచ్చింది సమాధానం.

పిండి కలిపి పెట్టి, గోబీ మంచూరియా చేస్తూ ఆలోచింప... చిన్నప్పుడు ఇలా చెప్పడానికి కుదిరేదా? నేను ఎస్.ఎస్.సి. ఎగ్జామ్స్ రాస్తున్నప్పుడు కూడా ఆఖరి అత్తయ్య పురిటికి వస్తే ... చలిలో లేచి బాయిలర్ అంటించే డ్యూటీ నాకే చెప్పేది అమ్మ... ఇళ్ళల్లోనూ పిల్లలు ప్రొద్దుటే లేచి వాకిలి పాచిచేసి ముగ్గులు పె... పాలసీసాలు తెచ్చేవాళ్ళం. పాలనుండి వచ్చేటప్పుడు నానమ్మ పూ... పారిజాతాలు ఏరుకురావడం కూడా మరిచిపోకూడదు. బియ్యం ... కూరలు తరగాలి.... అత్తయ్యకి రాత్రిపూట గోలీసోడా, ... పెట్టడం, ఇంటికి చుట్టాలొస్తే అమ్మా, నానమ్మా పిండివంటలు ... పక్కనుండి కావలసినవి అందించడం. తరువాత శుభ్రం చెయ్య... నాదే.

ఇప్పటి పిల్లలు నోళ్ళల్లో సిల్వర్ స్పూన్స్ పెట్టుకుని పు... మాటకొస్తే మా ఇంట్లోనూ పెద్ద వెండి చెంబా వుండేది. ... చెంబులూ, పాత్రలూ అమ్ముకున్నాకా నానమ్మ పందుంపెట్లో అ... మిగిలి వుండేది. అవిశ అరకు తాగడానికీ, ఎప్పుడైనా మా... పొయ్యాలంటే అది నోట్లో దూర్చేది.... ఎంత కాలకూట విషమై... చెంబా అంగడిదాకా దూరి ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే గుటకేసి ... మొదటిసారి ఉగ్గుకూడా దానితోటే నాకు పోసిందట. మరి నేను ... స్పూన్‌తో పుట్టినదాన్నే కదా.... ఎందుకు ఇంత చాకిరీ?

టేబుల్‌మీద మేట్స్ మార్చి, డిన్నర్ సెట్లో భోజన... సర్దేటప్పటికి నాలుగు గంటల కాలం పట్టింది.

చాలా అలసటగా, నీరసంగా అనిపించింది.

ఈ మాట జయంత్‌తో అంటే "మైక్రోవేవ్.... గ్... మిక్సర్, ఎలక్ట్రిక్ కుక్కర్, ప్రెషర్ పాన్ వుంచేసే ఇంత అ...

...న్నావే? మీ పుట్టింట్లోలా రుబ్బురోళ్లో చేస్తే ఇంకెంత అలిసిపోయే ...వివో...." అంటాడు.

"అప్పుడు మా అమ్మ నాలా బజారు పనులకీ, బిల్లులు కట్టుకోడా...కీ, పిల్లల స్కూళ్ళకీ పరిగెత్తాల్సొచ్చేది కాదు. ఇంత టైం ప్రకారం మర...మ్మలా పనిచెయ్యాల్సొచ్చేది కాదు. ఇంట్లో వున్న మిగతావాళ్ళం ...యం చేసేవాళ్ళం' అని చెప్తే అతనికి అర్థంకాదు.

నడుం నమిలేస్తోంది అంతసేపు నిలబడి వంటచేస్తే. నాకు కాళ్ళు ...గేస్తున్నాయి. కాసేపు నడుం వాలుద్దామనిపించినా, మళ్ళీ జయంత్ వచ్చే...కి నేను ఫ్రెష్‌గా తయారయి కనిపించకపోతే అలుగుతాడని టవల్ ...కుని బాత్‌రూంలోకి నడిచాను.

జయంత్ ఫ్రెండ్ మధుసూధన్, అతని భార్య ఊర్మిళతో బాటు ...ళ్ళ మేనల్లుడు సాకేత్ వచ్చారు. ఇంజనీరింగ్ చేస్తున్నాడట. రాగానే ...చయాలు చేసుకోవడం, శ్రీయా అతనూ వీడియో గేమ్స్ అంటూ దాని ...లోకి వెళ్ళిపోయి పకపకలాడడం నాకెంతో చిరాగ్గా అనిపించింది.

శ్రీయ ఇంకా చిన్నపిల్ల కాదు. అది వేసే మోడ్రెన్ డ్రెస్‌లో దాని ...సు దాగడంలేదు. అతను ఇంజనీరింగ్ చేస్తున్న యువకుడు. అతనితో ...లేవిటి? ఏదన్నా అంటే 'మమ్మీవన్నీ బీసీనాటి బుద్ధులు' అనేస్తుంది. ...యంత్ దానికి పెద్ద సపోర్ట్!

ఆ వడలూ, గులాబ్‌జామ్, కూరలూ అన్నీ చాలా బావున్నాయి ...ని తెగ మెచ్చుకున్నాడు ఆరోజు మధుసూధన్.

"వాడు హోటల్‌కి తీసుకుపోయి చేతులు దులిపేసుకుందామను...న్నాడు. కానీ చక్కని ఆంధ్రా ఆడపడుచు చేతి భోజనం చెయ్యాలని నేనే ...డిగి మరీ వచ్చాను. ముఖ్యంగా ఆ గుత్తివంకాయ కూరా, గోంగూర ...చ్చడి సూపర్బ్!" అన్నాడు.

"అలాంటి కంట్రీ ఫుడ్స్ మా ఆవిడకి కొట్టినపిండిలే!" జయంత్ ...త్తిపొడిచినట్లుగా ఏదో ఒకటి అనకుండా వుండలేదు. ముఖ్యంగా నన్ను ...రైనా పొగిడితే భరించలేడనుకుంటా."

"మిసెస్ జయంత్ పాటలు కూడా పాడ్తారుట" అంది ఊర్మిళ

"అయితే నేను వినాల్సిందే. పాడమ్మా!" మధుసూదన్ బట్టాడు.

"ఒరేయ్.... కార్లో ఎక్కింది మొదలు అల్కాయాజ్ఞిక్, హారన్ చెవిలో రొద పెడ్తూనే వుంటారు కదరా. మళ్ళీ ఇక్కడ ఎందుకూ? వాళ్ళని మించిన సింగరా ఈవిడా?" అన్నాడు జయంత్.

"అవును. నావన్నీ పాతకాలపు పాటలు. ఇప్పటి పాటల రావు" అన్నాను.

"మీ ఆయన మాటలు పట్టించుకోకమ్మా. జయన్‌రాంబ్ విస్కీల్లో ఒక బ్రాండ్ అనీ, శరత్‌చంద్ర ఛటర్జీ అంటే తాగుబో లేసే నటుడనీ అనుకుంటాడు వాడు! వ్యాపారం తప్ప సరసం, పా తెలీని అమాయకుడు" నవ్వాడు మధుసూధన్.

నాకైతే చాలా ఆనందం వేసింది. జయంత్ పెద్దగా పట్టి లేదు. అది కూడా ఒక కాంప్లిమెంట్‌గా తీసుకున్నాడు. "ఎంత క ఈ స్థాయికొచ్చానో మరచిపోయావా?" అన్నాడు.

"మనిషన్నాక డబ్బొక్కటే చాలదురా. దాన్ని ఎంజాయ్ లన్నా కాస్త రసజ్ఞత వుండాలి. ఇంపోర్టెడ్ కారులో వెళ్ళి ఐదు రూపాయల టికెట్టు కొనుక్కొని జేసుదాస్ పాటకచ్చేరీకి వెళ్ళి వరుసలో కూర్చుంటే ఆనందం రాదు. సంగీతాన్ని ఆస్వాదించే హృ వుంటే తలుపు అవతల నిలబడి విన్నా ఆనందం కలుగుతుంది. అ లిరా.... ప్రతి పనీ ఆనందిస్తూ చెయ్యాలి" అన్నాడు.

ఇతని ముందు పాటపాడచ్చు. మనసున్న మనిషి అని కున్నాక నేను గొంతు విప్పాను.

"ఎందుకీ సందెగాలీ... సందెగాలి తేలి మురళీ....తొందర చేసే....విందులు విందులు చేసే...."

నిజంగానే సందెగాలి ఓ చెంపన కొడ్తూండగా. సముద్రం కూర్చుని మురళీనాదం వింటూ, ఇసుకలో అలనేసిన అడుగుల చూస్తూ రాగరంజితమైన ప్రకృతిని ఆస్వాదిస్తూన్న అనుభూతి



తోంది ఆ సాహిత్యం వింటుంటే. లీనమై పాడితే కన్నుల్లో చెమరింపు తప్పదా!

మధుసూదన్ ఆనందంగా తల వూపుతూనే వున్నాడు.

వెళ్ళేటప్పుడు జయంత్‌తో చెప్పాడు.

"యూ ఆర్ వెరీ లక్కీ. ఇంటిని చూసి ఇల్లాలిని చూడమన్నారు పెద్దలు. ఇంటిముందు పారిజాతం చెట్టూ, ఇంట్లో ఫ్లవర్‌వాజ్‌లో వున్న తాజా లిల్లీలూ చూస్తేనే ఆవిడ టేస్ట్ తెలిసిపోయింది. ఇక ఆవిడ్ని చూశాకా ఫారిన్ నుండి వచ్చిన నాకు తప్పిపోయి ఎక్కడెక్కడో తిరిగి మళ్ళీ సొంతగూటికి వచ్చి చేరిన ఫీలింగ్ కలిగింది. వస్తానమ్మా. నన్ను సొంత అన్నయ్యగా అనుకో. మా ఇంటికి పిల్లల్ని తీసుకుని రావాలి. వస్తూనే వుండాలి" అని ఆప్యాయంగా ఆహ్వానించాడు.

ఊర్మిళ కూడా ప్రేమగా ఆహ్వానించింది. సాకేత్, శ్రీయా ఫోన్ నెంబర్లు ఎక్స్‌చేంజ్ చేసుకుని చేతులు నొక్కుకుని "బై" చెప్పుకున్నారు.

గదిలోకొచ్చి నేను మెడలోంచి నెక్లెసూ, చేతి రాళ్ళగాజులూ తీసి పెడుతుంటే వెనకనుండొచ్చి జయంత్ అల్లుకున్నాడు.

"ఉండండీ....చీర మార్చుకొస్తాను" అన్నాను.

కాటన్ చీర అయినా జరీ అంచు వుండటం మూలాన నడుము దగ్గర గుచ్చుకుంటోంది.

"అందమైన అలంకరణ బయట మగాళ్ళకోసమే అని తెలుసుకో. అయినా అప్పుడప్పుడూ ఇంట్లోవాళ్ళకి కూడా పనికొస్తే మీకేం పోతుం దా?" అన్నాడు.

ఆ మాటలు నాకు గుచ్చుకున్నాయి. అలా అనకుండా "ఇలా నిన్ను చూస్తుంటే ఆగలేకపోతున్నాను" అని అంటే ఎంత బాగుండేదీ?

మధుసూదన్ "అన్నయ్యలాంటి" వాడిని అని పదే పదే చెప్పినా ఇలా మాట్లాడాడు. అదే తను పార్టీల్లో వేరే ఆడవాళ్ళ భుజాలమీద కొట్టి మాట్లాడినా నేనేం పట్టించుకోను. పెద్ద సర్కిల్స్‌లో అంతే అని సరి పెట్టేసుకుంటాను.

కోడల్ని మనకంటే తక్కువనుంచీ, అల్లుడ్ని ఎక్కువస్థాయినుంచీ

తెచ్చుకోవాలి అని చెప్పిన పెద్దవాళ్ళ మీద నాకు ఇలాంటప్పుడే కోపం వస్తుంటుంది, నేను లేనిఇంటినుండి వచ్చాననే ఆతనికి అలుసు అనిపిస్తుంది,

సరసం కంటిచూపు నుండి ప్రసరించి చేతివేళ్ళనుండి అందమన రేకువిప్పి, హృదయంలో పుష్పించి, తనువంతా ప్రవహించి ఒకరినిఒకరు ఆవహించి విడిపడలేనంతగా ఐక్యమై ఆనందాంబుధిలో ఆనందం చివరి అంచు చేరుకుని ఇక అలసిసొలసి ఒకరినొకరు ఆలంబనగా పట్టుకుని సంతృప్తితో కూడిన నిర్మలమైన చేసుకోవడమే శృంగారం!

అంతటి పారవశ్యం నా పదిహేనేళ్ళ సంసారంలో ఎన్నిసార్లు గిందో లెక్కించడం తేలికా. చెప్పుకోవడం కష్టం. కానీ....జయంత్ మొరటుగా నన్ను నలిపి, స్పందన లేదని నన్ను అనరానిమాటలు ప్పుడు మాత్రం శృంగారం గురించి ఒక క్లాసు తీసుకోవాలనిపిస్తుంది

"ఇవన్నీ నీకెలా తెలుసు? అంత అనుభవం వుందా?" అని వేటుతో మొదలంటూ నరికేస్తారీ మగ మహానుభావులు.... "చాలా అందగత్తె అని చెప్పడానికి ఆమెని మనం చూడక్కర్లేదు. మహల్ చూస్తే చాలు. సాహిత్యం ఎన్నో సున్నితమైన విషయాల్లో వుగా వ్యవహరిస్తుంది. అని చెప్తే బ్లూ ఫిల్ములు చూసి తెలుసుకునే మైన పురుష పుంగవులకి ఎలా అర్థం అవుతుందీ?

అతనిని నేను మాటలతో రెచ్చగొట్టడం లేదుట. చేష్టలలో చడంలేదట, "శవంలా పడుంటావు" అంటుంటాడు. మరి నా సంగతో నువ్వు ప్రేమగాచూస్తున్నావా? ప్రేమగా సంభాషిస్తున్నావా? రోజులో కలిపి గడిపేకాలం ఉదయం నాలుగు గంటలూ, రాత్రి నాలుగు గంటలు తర్వాత నిద్ర! ఈ ఎనిమిది గంటలపాటు కలిసున్న కాలంలో ఓ ప్రేమపూరితమైన మాటలైనా మాట్లాడుతున్నావా? ఎన్నిసార్లు విసుక్కు న్నావో లెక్కకట్టి చెప్పనా? "నీకేం తెలీదు!" అనేది ప్రపంచంలో భయంకరమైన తిట్టని నా ఉద్దేశం. సగటున ఎన్నిసార్లు ఆలి తేలిగ్గా భార్యని అనెయ్యగలరు!



ఆమె ఇంట్లో లేకపోతే పట్టకారుతో కాఫీ తోడుక్కుండా గిన్నె దించుకోలేరు పిల్లు. ఆతని సహాయం ఏ మాత్రం అడక్కుండా బీజంవేసి అవతలికిపోతే తొమ్మిది నెలలు మోసి నరకం పడి బిడ్డకి జన్మనిచ్చి ఆ విత్తుని మొక్కగా నాటి వృక్షంగా మారుస్తుంది స్త్రీ! అలాంటి ప్రథమ గురువూ....సహనవంతురాలూ, తెలివైనదీ అయిన స్త్రీని సాధ్యమైనంతగా దుంకన చేస్తాడు పురుషుడు!

"ఓ స్త్రీ నువ్వు నా తల్లివి, చెల్లివి, కల్పవల్లివి, జాబిల్లివి...." అని రాసే మహా రచయితలు సైతం "నీకేం తెలియదు....నీ మొహం" అని భార్యలని గడ్డిపోచల్లా తీసి అవతల పారేస్తుంటారు. ఆమెకు తెలీని విషయమైతే నొప్పించకుండా నెమ్మదిగా, "నీకు ఈ విషయం తెలీదు" అనాలి. "నీకేం తెలీదు" అనడం అన్యాయం!

ఆమె మనసు గాయపడుతుంది. నేను ఏమీ తెలీని పనికిరాని జీవినా, నా బతుకంత నిరర్థకమా అన్న ఆలోచన ఆమెని నిరాశక్తతలోకి నెడుతుంది.

అతని చిరాకూ....హేళనా....విసుగూ....ఛీత్కారం....రాత్రిపూట పక్కమీద జ్ఞాపకం వచ్చి ఆమెని జడత్వంలోకి నెడతాయి.

వీణ పలకకముందే శృతి చేసేవారిదే తప్పు! వీణది కాదు.... ముగ్ధమైన వీణ మెట్లు శృతిపక్వంగా నొక్కితే పులకించి గమకాలు పలుకు తుంది.

జయంత్‌ది చాలా అందమైన శరీరం! మగాళ్ళల్లో కూడా అందగా ళ్ళుంటారని నాకు జయంత్‌ని చూశాకే తెలిసింది. కానీ అతనికి ముద్దు పెట్టుకోవడం కూడా సరిగ్గా చాతకాదని మొదటిసారే తెలిసింది. హనీ మూన్‌లో శృంగారం నా జీవితంలో గడగడాతిప్పేసే పేజీనే కానీ నెమరు వేసుకునేపుట కాదని అర్థమైంది.

అతను నా దగ్గర నేర్చుకోడు. మేల్ ఇగో! అతనికి సున్నితత్వం నేర్పే గురువులెవరూ దొరకరు. ఈ సమస్య అతను మరొక స్త్రీ దగ్గరకి వెళితే ఆమెకి ఎదురు కాదు....ఎందుకంటే మరో స్త్రీ ఇతనినుండి నాలా ప్రేమనీ, సున్నితత్వాన్నీ, మమతనీ ఆశించదు. ఇతనేం ఆశిస్తాడో అదే

ఇచ్చి పంపిస్తుంది. బహుశా ఇదే సమస్య చాలామంది భార్యలకి ఎ...
వుంటుంది. కానీ వాళ్ళు దీని గురించి ఆలోచించటమే మహా పా...
చవ్వున ఇంకొక దానిమీదకి దృష్టి తిప్పుకుని భక్తిలోనో, చీరలు...
మీద అనురక్తితోనో మునిగిపోతుంటారు.

అతను గుర్రుపెట్టి తృప్తిగా నిద్రపోతుంటే నాకు నిద్రపట్ట...
చిస్తుంటాను.

వయసు వచ్చి ఓణీ వేసుకున్న నాటి నుండీ మగాడ్ని చూస్తే...
అతన్ని తాకితే, మాట్లాడితే కలిగే స్పందనా.... పెళ్ళయిన కొన్...
సమాప్తం అయిపోతుందా? శృంగారం....పిల్లల్ని కనడానికేనా? ...
హీనమైన, మనసులేని చర్య లేకుండా నేను వుండగలను....అతను...
లేదు! ప్రొద్దుటినుంచీ రాత్రి దూము వరకూ నాతో ఇన్నిరకాల అ...
కల ఇతను నాతో ఇంత కటువుగా వుంటాడేవిటీ? ఇతనితో నిజాని...
అవసరం....తిండీ, బట్టా, ఇల్లూ....ఇవన్నీ సమకూరుస్తున్నాడన...
నేను చదివిన చదువుతో సంపాదించుకోలేకపోయేదాన్నా? "జెన్...
గకపోయినా నేనూ బతికేదాన్ని. సంగీతం మీదున్న అభిరుచి పెం...
తద్వారా ఒక గుర్తింపు పెంచుకునేదాన్ని. నా జీవితం గడిచిపోయే...
పిల్లలూ....ఔను! గాయాలు చేసినా రాగాలే పలుకుతున్నట్లు ...
నెప్పుల్నీ, వాటి ఫలితంగా పుట్టే బిడ్డల్నీ అపురూప వరాలనుకు...
ఈ పాశం ఆమె మెదడునిండా నింపిన దేవుడు తెలివైనవాడు.

అర్ధరాత్రి దాటింది. నడుముకి బామ్ రాసుకుని లేచి నిం...
బయటికి వెళ్ళి పౌర్ణమినాటి చంద్రుడ్ని చూడాలని మనసు వువ్వి...
ళ్తోంది. ఇలాంటి చిన్న చిన్న ఆనందాలు చాలా రహస్యంగా తీ...
టాను. సడెన్‌గా జయంత్‌కి మెలకువొస్తే "ఏం చేస్తున్నా...
అంటాడు.

"చంద్రుడ్ని చూస్తున్నాను."

"నీకేమైనా పిచ్చా? రా వచ్చి పడుకో....రేపు ప్రొద్దుట...
నిమ్మ చేసిందంటూ 'పుసుక్కు పుసుక్కు తుమ్ముతావ్....' రా...
పాళా లేదు వెర్రికి" అంటాడు.



అతనికి నేనంటే చాలా ప్రేమ! నాకు జలుబు చేస్తుందని భయం.... ...ఇంత అందమైన విషయం? ఇంత అసహ్యంగా వ్యక్తపరచాలా? అందుకే ...ద్దం కాకుండా లేచి బయటికొచ్చాను.

పిల్లల గదిముందు నుండి వెళుతున్నప్పుడల్లా వాళ్ళని తృప్తిగా చూసుకుంటాను.

ఈ క్షణాలకోసమే ఇరవై నాలుగు గంటలూ బండచాకిరీ చేసేది.... ఈ క్షణాలు నాతో నేను గడిపే ఒంటరి క్షణాలు.

నా ఆలోచనలు నాకు తోడొచ్చే ఆనందక్షణాలు!

వీధి తలుపు తీసుకుని వరండా మెట్లమీద కూర్చుంటే, వెన్నెల ...హారాని కడుగుతూ మిలమిలా మెరుస్తోంది. చల్లగా, ఆప్యాయంగా పాకే ...చంద్రకిరణం బుగ్గని నిమురుతోంది. ఎంతోమంది కావ్య నాయికలని విరహాలపాలు చేసిన శేఫాలికా పుష్పాలు ఈనాడు నాకు ఉపశమనాన్ని అందిస్తున్నాయి. మనసంతా భగవద్గీత చదువుతున్నంత ప్రశాంతంగా మారింది.

ఆ చల్లనివేళ.... ఒక మూర్తి...పిల్లలతో గాలిపటాలు ఎగుర వేస్తూ, వృద్ధులకి సేవ చేస్తూ, లీలగా కనిపిస్తున్నాడు. దగ్గరకెళ్ళేకొద్దీ దూరం అవుతున్నాడు. ఇంకా దగ్గరగా వెళ్ళాలని పరిగెత్తి పట్టుకుంటే మాయమౌతున్నాడు.

శాస్త్రిగారు ఈరోజు మాట్లాడినప్పుడు నా గురించి అతనితో చెప్పి వుంటారా? అతను ఏమని వుంటాడూ? తీసిపారేసినట్లు మాట్లాడివుంటాడు. ఎందుకూ? భయమా....అసహ్యమా? అహంకారమా....వేదాంతమా?

శాస్త్రిగారి ఆశ్రమం, మహాత్ముడి ఆలయం, వందేమాతరం గీతం... కొత్తకుండలో నీరూ, వట్టి వేళ్ళ తడకల చల్లదనం....ఖర్జూరపు తియ్యదనం....అన్నీ గుర్తుకొస్తుంటే అద్వితీయంగా అనిపించింది.

జీవితంలో ఒకరోజు యాంత్రికత నుండి విముక్తి పొంది స్వాతంత్ర్యం సిద్ధించుకున్నట్లుగా అనిపించింది. ఎంతో తృప్తిగా వుంది! వందేమాతరం!

• • • •

మీనాక్షి పెద్దమ్మ వచ్చింది. ఎవరో బీద పిల్లకి పెళ్ళట.
వసూలు చెయ్యడానికి.

"ఓ వెయ్యి రూపాయలన్నా ఇవ్వవే....పాపం మంగళ
కూడా కొనుక్కోలేరూ...." అంది.

"మంగళసూత్రం లేకుండానే పెళ్ళి చెయ్యండి పెద్దమ్మా.
తుంది?" నవ్వుతూ అన్నాను.

"నీ అసాధ్యం కూలో....అదేమిటే....అది పెళ్ళెలా అవు
అందావిడ.

"అసలు పెళ్ళంటే ఏమిటి పెద్దమ్మా! ఓ ఆడా, మగా వ్య
అవసరాలు ఒకరు తీర్చే కాంట్రాక్టేగా? అది కాయితాలమీద రా
కలిసుంటే మంచిది. ఇలా మెడలో పుస్తెలు వేసుకుని తిరిగేకన్నా
అన్నాను.

మీనాక్షి పెద్దమ్మ దగ్గరగా వచ్చి "ఎనీ ప్రాబ్లం? జయంత్
సరిగ్గా చూసుకోవడంలేదా?" అడిగింది.

నా ఇల్లూ, ఫర్నిచరూ, కారూ, కాన్వెంట్‌లో చదివే పి
నా స్టేటస్....ఇవన్నీ అతను నన్నెంత ప్రేమగా చూసుకుంటు
అనడానికి నిదర్శనాలైతే, చాలా బాగా చూసుకుంటున్నట్టే లెక్క.
లెక్క ప్రకారం....అతను నన్ను సున్నితమైన విషయాల్లో గాయ
న్నాడు. తిరిగి నేను ఏదైనాఅంటే 'నువ్వు అన్నింట్లో నాకన్నా ఈ
అని పరిహసిస్తున్నాడు.

"లేదు పెద్దమ్మా! బాగానే చూసుకుంటున్నాడు. జనరల్‌గా
ప్రాయం చెప్పాను అంతే!" అన్నాను.

"వెయ్యిరూపాయలు ఇవ్వలేకపోతే ఐదువందలు ఇవ్వ
అంది పెద్దమ్మ.

"మా మేరేజ్ ఏనివర్సరీకి చీర కొనుక్కోమని ఐదువే
పెద్దమ్మా నాకు చాలా చీరలున్నాయి. వాళ్ళ మేరేజ్‌కి సూత్రం కొని
ద్వారా సెలబ్రేట్ చేసుకుంటాను. ఐదువేలూ తీసుకెళ్ళు...."
లేచాను.



"మైత్రీ...." ఆవిడకి ఆనందంతో కన్నీళ్ళు వచ్చాయి.
నాకూ వచ్చాయి. ఎందుకో తెలియదు కానీ పెద్దమ్మ పెళ్ళికి రావా
లని మరీ మరీ చెప్పి వెళ్ళిపోయింది.

సాయంత్రం వంటకి పనిపిల్ల ఏం కూరలు తరగనూ అని అడగ
డానికి వచ్చి నిలబడింది.

కిటికీ కర్టెన్ పక్కకి తొలగించి చూస్తే అందమయిన సంధ్య
కెంజాయిరంగుతో ఆకాశాల్ని ఆలింగనం చేసుకుంటోంది.

"నీ ఇష్టం వచ్చినవి తరిగిపెట్టు" అంటూ లేచి మొహం కడుక్కుని
నాకు ఇష్టమైన లేత కనకాంబరం రంగు చీర తీసి కట్టుకున్నాను. ఫ్రిజ్‌లో
కట్టిపెట్టుకున్న కనకాంబరాల మాల తీసిపెట్టుకున్నాను.

జయంత్ సెల్‌కి రింగ్ చేసాను.

"హలో" మొనాటనస్‌గా అతని వాయిస్ పలికింది.

"నేనండీ....త్వరగా ఇంటికొస్తారా, ఎక్కడికైనా బయటికి వెళ్దాం"
అన్నాను.

"డిన్నర్‌కా?" అడిగాడు.

"కాదు....ఊరికే. ఈ సాయంత్రం బయట తిరగాలని వుంది. చీకటి
పడ్డాక కాదు" అన్నాను.

"సారీ! నేను పనిలో వున్నాను. నీకు రాను రాను పిచ్చి ముదురు
తోంది" అంటానూ ...అన్నైనా అనకుండా జయంత్ ఫోన్ పెట్టేశాడు.

అలా అనకుండా, అతను వెంటనే వచ్చేస్తా అనుంటే నేను షాక్
అయి వుండేదాన్ని.

అలా చల్లగాలిలోకి లేచి బయలుదేరాను. మళ్ళీ....అదే ఇంటి
ముందుకొచ్చాను కుమార్ ఇల్లది. ఈ చల్లని వేళలో అతనేం చేస్తు
న్నాడో అనిపించింది. పైన బారులుగా కొంగలు ఎగురుతున్నాయి. పక్షులన్నీ
రావిచెట్టుమీద వాటి పెళ్ళి వారిల్లా హడావుడి చేస్తున్నాయి. కనకమహా
లక్ష్మి కోవెలలో నుండి పంచరత్నాలు వినిపిస్తున్నాయి. ఇలాంటప్పుడు అత
నితో మాట్లాడితే ఎంత బావుండో అనిపించింది.

అయినా గేటు తెరుచుకుని లోపలికి వెళ్ళే ధైర్యం చెయ్య
ఇంటికొచ్చేసాను.

శ్రీయ ఫ్రెండ్స్‌ని తెచ్చినట్లుంది. దాని రూంలోం
నవ్వులు వినిపిస్తున్నాయి.

పనిపిల్ల "ఎవరో శాస్త్రిగారంటమ్మా. ఫోన్ చేసారు" అ
వెళ్ళిపోయింది.

నా హృదయ స్పందన వేగం పెరిగింది.

ఏమిటిది? ఎందుకీ భయం? తడబాటా! కుమార్ ఏమన్నారో
గారు చెప్తారనేనా?' అతనంటే నాకు ఆసక్తేనా? లేక కొంపదీసి
ఏదైనా ఛీ....అవతల గదిలో పదిహేనేళ్ళ కూతురు వివేక్
గురించి వర్ణించి నవ్వుతోంది. పెళ్ళయి పదిహేను వసంతాలు
దిగ్విజయంగా నిండబోతున్నాయి. ఇప్పుడు ఓ తెలీని వ్యక్తి
ఏమిటి ఆసక్తి? ఏం చెప్తేనేం....అనుకుంటూ ఫోన్ చేతిలోకి
ఆయన నెంబర్ రిఫర్ చేసాను.

డయల్ చేసి ఉద్వేగంగా నిరీక్షించాను.

"హలో!" ఎవరో కుర్రాడు తీసాడు.

"శాస్త్రిగారు! దాదా కావాలి" అన్నాను.

"మీ పేరూ?"

"మైత్రి!"

"ఒక్క నిమిషం ..."

ఆ నిమిషం చాలా కాలంలా అనిపించింది.

"హలో....మైత్రీ....ఆప్ కైసాహై....హా....హా....హా
న్నావా తల్లీ?" ఆయన సహజ ధోరణిలో నవ్వుతూ అడిగారు.

"బావున్నానండీ....మీరిందాక ఫోన్ చేసినప్పుడు నే
కుమార్ ఇంటిముందు నిలబడి వున్నానని చెప్పలేక ఆగాను.
కెళ్ళాను. అందుకే చేశాను.

"అదేనమ్మా! కుమార్‌కి నీ నెంబర్ యిచ్చి నువ్వు ఆ
చెప్పాను. ఆవిడకి నాతో ఏం అవసరం? ఏదైనా సాయం కా



ర్ధాం దాదా అన్నాడు. "అదేం కాదురా అబ్బాయ్....నువ్వు అనవసరంగా
టరిగా వెరేసుకుంటున్నావని ఆ అమ్మాయి బాధపడుతోంది. ఎంతయినా
ల్లల్ని కన్నతల్లికదా....సుకుమారమైన హృదయంతో ఆలోచిస్తోందీ
ని చెప్పాను."

"ఏం అన్నారు?" ఆతృతగా అడిగాను.

"ఆవిడకి నా సాయం అవసరం లేదన్నారు. ఆవిడ ఎల్లప్పుడూ
లాగే వుండాలి. అదే కోరికని చెప్పండి. దూరంగా వున్నప్పుడే
ర్యుడు బావుంటాడు. అలాగే సృష్టిలో ఎన్నో దూరం నుండే ఆనం
దాలి. ఈ అనుబంధాలూ, ఆప్యాయతలూ సాలెగూళ్ళలాంటివి. వాటిలో
క్కుకోకూడదు. ఆమెని భగవంతుడు ఆశీర్వదిస్తాడని నా మాటగా
ప్పండి. అని పెట్టేసాడమ్మా!"

"నేను అనుకున్నట్లే మాట్లాడటానికి నిరాకరించారన్నమాట!"
రాశగా అన్నాను.

"నేను చెప్పానుగా....అతనంతే! ఎక్కువగా ఆలోచించకు. ఎప్పు
నా ఈ దాదాని చూడ్డానికి రామ్మా. గాంధీజయంతికి పిల్లలంతా పండుగ
స్తారు. ఆరోజు పిల్లల్ని తీసుకుని రా తల్లీ! సుఖీభవ....వుంటాను" అని
యన ఫోన్ పెట్టేసారు.

"నేను అలాగే చాలా సేపు అక్కడే కూర్చుని పోయాను.

మొదటిసారి ప్రేమలేఖ రాసి ప్రియుడు మొహాన కొట్టే ప్రియురాలు
యినట్లుగా ఫీలవుతున్నానా? అని డౌట్ వచ్చింది. రిజెక్షన్ తట్టుకోవటం
ష్టమే అనిపించింది.

సినిమా ఏక్టర్లూ, క్రికెట్ ప్లేయర్స్ మీద క్రేజ్, ఆరాధనా పెంచు
ని ఆత్మత్యాగాలు చేసే వాళ్ళని చూసి ఎంత అసహ్యించుకునేదాన్నో.
ప్పుడే అర్థమవుతోంది ఒక వ్యక్తిని ప్రేమించకపోయినా....మనకి ఆసక్తి
లిగాక అతను అదే స్థాయిలో ప్రతిస్పందించకపోతే ఎంత బాధగా
వుంటుందో.

పదో తరగతిలో రాధారాణి అనే నా ఫ్రెండ్‌కి ఒక నటుడంటే విప
తమైన అభిమానం వుండేది. అతన్నే జీవిత భాగస్వామిగా కూడా

వూహించుకుని కలలు కంటూ గంటలు గంటలు గడిపేవాన్ని అప
అలాంటి నటుడు ఒకసారి మా ఊళ్ళో ఏదో ఫంక్షన్‌కొస్తున్నా
అది ఏనుగెక్కినంత సంబరపడిపోయింది. వాళ్ళ నాన్నగారి
చేసి అతన్ని కలపడానికి వెళుతున్నట్లుగా వూరువూరంతటికీ
అందుకు వాళ్ళ పిన్నిచేత ఊత పాయల జడ వేయించుకుని
చెప్పులు కొనుక్కుని, వాళ్ళమ్మ బనారస్ సిల్కు చీర కట్టుకుని
పువ్వులు పెట్టుకుని జగన్మోహనంగా అది తయారయ్యి వెళ్ళడం
నోళ్ళు తెరుచుకుని చూశాము.

మర్నాడు అది స్కూలుకొచ్చి చెప్పే విశేషాలకోసం చెవ
బెట్టుకుని ఎదురుచూశాము. అది తారాజువ్వలా వెళ్ళి ఆరిపోయి
తిరిగొచ్చింది. చాలా నిరాశగా కనిపించింది.

"ఏమే....అతను మాట్లాడలేదా?" అడిగాను.

"మాట్లాడాడు. ముట్టుకున్నాడు కూడా."

"ఇంకేం మరీ....ఇంకా ఆ డల్ ఫేస్ ఎందుకూ? ఏవన్నా

"పాపా....ఏం చదువుకుంటున్నావ్? అంటూ నా దగ్గ
అతను నన్ను పసిపాపలా ట్రీట్ చేశాడు. "ఛీ! మీరంటే నాకెంతో
అంటే....నవ్వి "బాగా చదువుకో తల్లీ!" అన్నాడు. మా
నన్ను ట్రీట్ చేసాడు. ఛీ....ఇప్పుడు ఊహల్లో కూడా అను
పోతున్నానే" అని ఏడ్చింది.

ఆ చిన్నపిల్ల ఏడుపు అప్పుడు ఎంత నిరర్థకంగా అని
ఇప్పుడు అంత అర్థవంతంగా అనిపిస్తోంది.

ఉస్సూరని నిట్టూర్చి రాత్రి వంటలో మునిగిపోయాను.

రాత్రి జయంత్ ఇంటికొస్తూనే "పద పద....డిన్నర్!
అన్నావుగా" అని తొందరచేసాడు.

"వంట చేసేసానండీ అయినా నేను బయటకెళదామన్న
త్రం....ఇప్పుడు కాదు" అన్నాను.

"నాకు ఇప్పుడే కుదురుతుంది. పద....బేబీ....లేవా....రె
అన్నాడు.



వంట టిక్కా మొహం వేసుకుని టేబుల్‌మీద చూస్తుండిపోయింది.
ం తయారయ్యి బయటకి వెళ్ళిపోయాం. ఎప్పుడు ఏం జరుగుతుందో
లేము....అదే జీవితం అంటే!

•  •  •  •

"మీకేదో ఉత్తరం వచ్చిందమ్మా. పక్కింటివాళ్ళ పోస్ట్‌బాక్స్‌లో
పారపాటున పోస్ట్‌మేన్. ఇదిగోండి" అంటూ పనిమనిషి వచ్చి
కవర్ నా చేతికి ఇచ్చింది.

పక్కింట్లో ఆవిడ పేరు మైత్రేయి. ఆవిడకొచ్చిన ఉత్తరాలు ఒక్కో
పేరు చూసి మా గేట్లో పడేసి పోతాడు. ఇంటినెంబర్లు కూడా మా
ళ్ళ మధ్యనున్న కామన్ వాల్‌కి అటూ ఇటూ రాయడంతో అతను
కన్‌ఫ్యూజ్ అవుతున్నాడు పాపం.

అయినా నాకు ఉత్తరాలు రాసేవాళ్ళెవరూ లేరు. నాన్నగారు ఏదైనా
ంటే ఫోన్ చేస్తారు. జయంత్ తరఫువాళ్ళు చాలా మటుకు ఇ-
యిల్ కానీ, చాటింగ్ కానీ చేస్తారు. చాలా ఓల్డ్, ప్రిమిటివ్ లైవ్
మ్యూనికేషన్ అని భావించబడే ఉత్తరం అంటే మాత్రం నాకు చాలా
ం. ఎస్ఎమ్ఎస్‌లో 'ఐ లవ్ యూ' చెప్పడంకన్నా ఓ రెండు మూడు
ల అందమైన ప్రేమలేఖ ఎంత పులకింతని కలిగిస్తుందీ?

చేతిలో వున్న కవర్ వైపు చూశాను. జేగురు రంగుకి తిరిగి వున్న
కవర్‌మీద నా పేరే వుంది "మిసెస్ మైత్రి జయంత్" అని. వెనక్కి
ఫ్రం ఎడ్రెస్ చూసాను. మిసెస్ పరాంజపే, ముంబై. మేము కొంత
ం శ్రీయ పుట్టిన కొత్తల్లో ముంబైలో వున్నాము. అప్పుడు పక్కింట్లో
పరాంజపే వాళ్ళు వుండేవారు. అయినా ఆవిడకీ నాకూ 'హలో' అంటే
'హలో' అనే స్నేహమే తప్ప అది ఉత్తరాలు రాసుకునే అంతగా ఎదగ
ు.

ఆత్రంగా కవర్ చింపి చూసాను. చిన్న చీటీ ఒక పెద్ద తెల్ల
కాగితానికి అటాచ్ చేసి వుంది. ఇంగ్లీషులో వున్న ఆ స్లిప్‌లో ఇలా
ంది.

"మిసెస్ జయంత్! మీరు ఇక్కడనుండి వెళ్ళిపోయిన కొద్ది నెలలకే

ఈ ఉత్తరం వచ్చింది. ఇది తెలుగులో వుండటంతో నాకు అర్థ
అయినా దీనిని చింపకుండా మీ ఎడ్రెస్ తెలుసుకుని ఇద్దా
వుంచాను. దాదాపు పదేళ్ళ తర్వాత నిన్న పార్టీలో మిసెస్ సు
కనిపించి మీరు హైదరాబాదులో వుంటున్నారనీ, మీ ఎడ్రెస్ తెలి
వాళ్ళ ఇంటికి ఫోన్ చేసి తెలుసుకుని ఇది మీకు పోస్ట్ చేస్తున్నాను.
మీ కోసం దాచబడిన ఉత్తరం....మీ కుటుంబం అంతా క్షేమం అ
ప్తాను....నమస్తే."

ఆ లేగురు రంగు కాయితం వైపు చూసాను.

"నా ప్రియ మైత్రీ! ఎలా వున్నావ్? కొత్తగా పెళ్ళి
వత్సరంలో మొదటిసారి తల్లియిన మధురానుభూతిలో నీ మధు
గుర్తుకురాలేదా?"

"మధూ!" ఆ ఉత్తరాన్ని నా చెంపకి ఆన్చుకున్నాను.
మెత్తని బుగ్గలాగే చల్లగా అనిపించింది. సన్నగా సంపెంగ వా
నట్లయింది. నా చెంపల మీదనుంచి కన్నీరు జాలువారింది. మ
కళ్ళని తుడుచుకుని మళ్ళీ ఉత్తరంవైపు చూసాను.

"ఈ మూడేళ్ళలో మూడు యుగాలు మారాను. ఆనందం,
వసంగా స్వీకరించగలను అనుకున్న నా అహంమీద ఆ భగవంతు
సారి కొరడా ఝుళిపించాడు. వంశీని నాకు దూరం చేస్తే, మొం
అతన్ని మనసులో మోసుకుని బ్రతికేస్తున్నాను. అందుకే ఈసారి
నా నుండి లాక్కుపోయాడు."

చదువుతున్న నేను ఉలిక్కిపడ్డాను.

విక్రం....సన్న జాజిపూలని ఏంచక్కా మాల కట్టి మా
పెట్టిన విక్రం....అరచేతుల్లో రకరకాల డిజైన్లలో గోరింటాకు
మా చేతులు ఖాళీ లేనప్పుడు మాకు మీసాలు పెట్టి ఫోటోలు తీసి
విక్రం....ఎప్పుడూ అల్లరి చేస్తూ నవ్వుతూ మధు ఏ పని
వున్నానుగా అనే విక్రం....ఇంక లేదా? ఆ భగవంతుడెంత
మరి సత్య....అతని భార్య....అమె ఎలా బ్రతుకువెళ్ళదీస్తోందో!

"మైత్రీ! విక్రం పోయాడన్న వార్త నేనింకా నమ్మలేకపోతు



ని ఆదివారాలు శలవని నా దగ్గరకి వచ్చారు. రాత్రంతా దగ్గుతుంటే
"ఎందుకలా దగ్గుతున్నావు. డాక్టర్‌కి చూపించుకోలేదా? పద....వెళ్దాం"
అని గొడవ చేసాను.

"ఏమీ లేదు. నీ చేత్తో కొన్త మిరియాల కషాయం పెట్టివ్వు"
అన్నాడు.

ఇద్దరం రోడ్డుమీద తిరుగుతూ ఎప్పటిలా పిడతకింద పప్పు,
చప్పుడలూ, పీచు మిఠాయీ తింటూ పిల్లల్లా అల్లరి చేసాం. ఆ రాత్రి
"మధూ....నీ ఒళ్ళో తల పెట్టుకుని కాసేపు పడుకోవచ్చా?" అని అడి
గాడు.

ఆశ్చర్యం అనిపించినా కాదనలేదు. అలా తలపెట్టుకునే సత్య
గురించి మాట్లాడాడు. "ఒట్టి అమాయకురాలు. నీలా గుండెదిటవు లేనిది,
నేను లేకపోతే ఏమైపోతుందో" అన్నాడు.

"అవేం మాటలు? పైత్యం చేసిందా?" అని తలమీద మొట్టికాయ
వేసాను.

"సత్యని చూసుకుంటావా?" చెయ్యిజాపి అడిగాడు.

"ఎందుకు విక్కీ....ఇలా నన్ను ఏడిపిస్తున్నావు?" ఏడుపనేది రాని
నా కళ్ళనుండి కూడా ఆ రోజు కన్నీరు కారింది.

"ఏడవకూడదు. వంశీ నన్ను తంతాడు" అని నవ్వాడు.

అర్ధరాత్రి మగతలో 'ఐ లవ్ యూ' అని కలవరించాడు. నేను
వెళ్ళి దుప్పటి సరిచేస్తుంటే "మధూ....ఐ లవ్ యూ" అన్నాడు.

నేను గబుక్కున దూరం జరిగి వేరే గదిలోకి వెళ్ళి తలుపేసుకుని
పడుకున్నాను.

మర్నాడు సత్యకి చీరలు కొనాలంటూ బజారుకి బయల్దేరదీసాడు.
నాకు ఎరుపుమీద తెల్ల చుక్కలున్న చీర కొన్నాడు. సత్య కోసం నేను
తెలుపుమీద నల్ల చుక్కలున్న చీర సెలెక్ట్ చేస్తే "వద్దు....తెల్ల చీరొద్దు"
అన్నాడు.

ఆ రాత్రి విక్రం "కాసేపు నా మంచంమీద కూర్చో మధూ!"
అంటే, ఇదివరకులా కూర్చోలేకపోయాను. అతను నన్ను ప్రేమిస్తున్నా

డన్న విషయం నాకు తెలియక కాదు. సత్యని కూడా గాఢంగా ప్రే
న్నాడు కాబట్టి. ఇప్పటికే ఆమెవైన చాలా క్షణాలు నేను దొంగతన
పట్లు ఫీలవుతున్నాను. అసలామె మా గురించి ఏం భావిస్తోందో
నాకు తెలీదు. విక్రం మాటల్లో తప్ప సత్యని నేను ఫొటోలో కూడా
లేదు.

నావల్ల మరో స్త్రీకి ఇంకా అన్యాయం జరక్కూడదు.
విక్రం పక్కన కూర్చోలేకపోయాను. నాకు నిద్రొస్తోందంటూ
వెళ్ళి గడియ పెట్టుకున్నాను.

తెల్లవారి లేచి చూస్తే విక్రం లేడు. అతని పక్కమీద
వుంది. "నన్ను క్షమించు మధూ! నువ్వు గడియపెట్టుకుని పడుకు
అభద్రతా భావాన్ని నీకు కలిగించినందుకు...." అని వుంది. ఎం
పడ్డాను అలా చేసినందుకు. కానీ కాలం ఒకసారి జారిపోయా
వెనక్కి తిప్పే శక్తి ఎవరికీ లేదు. విక్రంకి ఫోన్ చేసాను. అత
సుకి రావడంలేదని తెలిసింది. నాలుగైదుసార్లు ట్రై చేసాక
చేసాను. ఫోన్ తీసింది సత్య.... ఎలా పరిచయం చేసుకోవాలో
చాలా ఇబ్బందిపడ్డాను. "నేను.... మధుని. విక్రంతో మాట్లా
అన్నాను.

ఆమె జవాబు ఇవ్వలేదు. ఆ మౌనం నామీదున్న విము
అనుకున్నాను. సన్నగా వెక్కిళ్ళు పెట్టి ఏడుస్తున్న ధ్వని కానేవ
పించింది.

"ఆయనతో మీరు ఎప్పటికీ మాట్లాడలేరు. వారంరోజుల
యాతన పడి మొన్న రాత్రి చనిపోయారు...." అంది.

"నో...." అని నేను అరిచిన అరుపుకి, ఆమె ఎంతో నెమ్మ
"ఆయన సంవత్సరకాలంగా కాన్సర్ తో బాధపడుతున్నారని మీకు తె
అంది.

ఇది నా తలమీద పడిన మరో పిడుగు! విక్రం.... నా ప్రి
ఏ లోకంలో వున్నావయ్యా.... నువ్వు నాకు అందించిన ప్రే
పంచిన ఆత్మీయతకి, మిగిల్చిన మధురానుభూతులకీ ప్రతిగా నేను



ఎంతగా అవమానించానూ. ఏ దెయ్యం నా తలమీద కూర్చుని ఆ పని చేయించిందో గానీ నువ్వు ఎంతగా బాధపడి వుంటావు.... ఛీ! నేనెంత పాపిష్ఠిదాన్ని. జీవిత చరమాంకంలో నా సామీప్యం.... రవ్వంత ప్రేమా కోరి వచ్చిన నిన్ను గాయపరిచి దూరం చేసుకున్నాను. నన్ను క్షమించకు. ...... నువ్వు క్షమించినా నేను భరించలేను. అని ఏడవాలనిపించింది. కానీ 'వంశీ నన్ను తిడతాడు' అన్న విక్రం మాటలు గుర్తొచ్చాయి.

వంశీ దగ్గరకి త్వరలో వెళుతున్నానని చెప్పకనే చెప్పాడు. నేనే అర్థంచేసుకోలేకపోయాను. మందభాగ్యురాలిని.

సత్య ఇంకా ఏడుస్తోంది. ఆ ఏడుపు తరగదని నాకు తెలుసు.

'నీలా గుండె దిటవు లేనిది... నేను లేకపోతే ఏమైపోతుందో....' అన్న విక్రం మాటలు నాకు గుర్తొచ్చాయి. ఫోన్ పెట్టేసాను. సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కి హైద్రాబాదొచ్చాను. సత్య తల్లిదండ్రుల దగ్గర వుంటుందనుకున్నాను. కానీ తన ఇంట్లోనే వుంది. సత్య ఎంత ముగ్ధ మోహనంగా వుందో.... ఎలా వర్ణించమంటావు మైత్రీ!

నాకు మొదటిసారిగా ఆ భగవంతుడిమీద చాలా ఎక్కువ మోతాదులో కోపం వచ్చింది.

పాలరాతి శిల్పంలా.... పారిజాత పుష్పంలా వున్న సత్య నేనెవరో తెలిసి నన్ను చుట్టుకుని కుమిలి కుమిలి ఏడుస్తుంటే ఆమె దేనికోసం ఏడుస్తోందో ఆ వస్తువుని ఎలాగైనా తెచ్చి ఆమె ఒడిలో పడెయ్యాలనిపించింది.

"ఈ సమయంలో మీరు రావడం నాకెంతో బావుంది" అంది.

ఆమెని అక్కడ వదలాలనిపించలేదు. నా కూడా తీసుకొచ్చేసాను. సత్యలో నాకిప్పుడు విక్రం కనిపిస్తున్నాడు. ప్రతి పనీ శ్రద్ధగా, దీక్షగా అతనిలాగే ఎంతో నేర్పుగా, ఓర్పుగా చేస్తుంది.

నెలలు గడుస్తున్నకొద్దీ సత్యకి ఏం తక్కువైందో నాకు అర్థం అవుతూ వచ్చింది. ఒకరోజున చెప్పాను. "సత్యా! నువ్వు మిగతా ఆడ

పిల్లల్లా హాయిగా బ్రతకాలి. నువ్వు ఆనందంగా వుండాలి. అప్పుడే
నిన్ను క్షమిస్తాడు."

"నేను ఆనందంగానే వున్నాను అక్కా!" అంది అమా

"ఇలా కాదు. పిల్లా పాపలతో ఆనందంగా వుండాలి"

"అక్కా!" అంటూ దిగ్గ్రుమ చెందింది. "నువ్వు మాత్ర
యినా కాకుండానే, అతని స్పర్శ అయినా తెలియకుండానే, అత
ప్రేమించినందుకు ఫలితంగా జీవితం అంతా అంకితం చేసి అతని
ఆనవాళ్ళతో వైధవ్యం అనుభవిస్తున్నావు. నన్ను.... విక్రమ్‌తో
కాపురం చేసిన నన్ను మరో పెళ్ళి చేసుకోమని ఎంత నిర్దయ
సావూ?" అని ఏడ్చింది.

"నువ్వు మరో పెళ్ళి చేసుకోవాలి. ఈ అందమైన జీవిత
చిరిగి చింకి కాయితం అయి గాలికి కొట్టుకుపోకూడదు. నా విక్రం
శిలాఫలకంలా చెక్కు చెదరక నిలవాలి. నీకు పిల్లలు పుట్టాలి. నీ
సౌందర్యంలో వాళ్ళు సంఘానికి పసికిరావాలి. నీ వంశం వృద్ధిచెంది
పైనుంచి విక్కీ చూసి నేను మాట నిలబెట్టుకున్నందుకు 'శ
మెచ్చుకోవాలి" అన్నాను.

"మేం ఎంత గాఢంగా ప్రేమించుకున్నామో.... ఎంతగా
ఒకళ్ళం అర్థంచేసుకుని కాపురం చేసామో.... మమ్మల్ని ఎరిగి
వాళ్ళకీ తెలుసు.... అలాంటి సత్య ఇలాంటి పని చేసిందే అని
నన్ను తప్పుపడితే విక్కీ సంతోషిస్తాడా?" అడిగింది.

"పిచ్చిదానా! ఈ సంఘంలో మనుషుల గురించి నాకు తెలి
ఎవరికీ తెలీదు. ఇదే మనం తలెగరేసి మాకేం తక్కువా....
కితే.... అపనింద వేసి ఆనందిస్తుంది. మాకు దిక్కేదీ.... మేం
కులం అని ఏడిస్తే సానుభూతి చూపి కన్నీళ్ళు తుడుస్తుంది. ఇప్పు
పని చేస్తే తప్పుబట్టే ఈ సంఘం.... ఇంకో నాలుగేళ్ళు పోయా
అప్పుడే వయసులో ఎవరినైనా పెళ్ళాడినా బావుండేది. జీవిత
గాచిన వెన్నెల చేసుకుంది' అని సానుభూతి చూపిస్తుంది. పెళ్ళి
దానికి పర్మిషన్ ఇచ్చినప్పుడు వెంటనే అబుతేనేం అనుకోక



జీవితాల కొంతకాలం విషాదంలో కృంగి.... చీకటిలో నాని....
తతో మగ్గిపోయాకా.... అప్పుడు పెళ్ళిచేసుకోమని మన దగ్గర
బాగా సలహా ఇస్తారు. ఎంత శాడిజమో చూసావా? నా జీవితంతో
పోల్చుకోవద్దు. నేను బహుశా ప్రేమించడానికి తప్ప ప్రేమింపబడ
అర్హురాలిని కాదేమో.... లేక ఆ శక్తి నాకు లేదేమో.... నువ్వు
కాదు. ప్రేమింపబడడానికి నీకు అన్ని అర్హతలూ వున్నాయి....
సత్యని ఒప్పించి అదే ఆమె విక్రం కిచ్చే అపురూపమైన బహు
గా వాదించి, సత్యకి పెళ్ళి సంబంధాలు చూసాను.

అతుల్ అనే బెంగాలీ కుర్రాడు అన్నీ తెలిసే ముందుకొచ్చి సత్యని
హమాడాడు. వాళ్ళిద్దరికీ ఏడాది తిరిగేసరికి ఒక బాబు పుట్టాడు. వాడి
టో తెలుసా? విక్రమ వంశీ.... అతులే పెట్టాడు. నన్ను 'దీదీ'
ప్రేమగా మాట్లాడ్తాడు. ప్రస్తుతం జర్మనీలో వున్నారు. వెళ్ళే
సత్య నన్ను వదలలేక ఏడుస్తుంటే నవమాసాలూ మోసి ఈమెని
కన్నానేమో అనిపించింది. కానీ తర్వాత తెలిసింది.... విక్రం
నా మనసులో చాలా సంవత్సరాలే మోయించాడు.

సత్య మళ్ళీ గర్భవతైందట. ఇంక ఈ మధ్య ఫోన్‌లూ, ఉత్త
టైం లేక మానేసింది. మొన్న మన వూరు వెళ్ళినప్పుడు మీ నాన్న
అమ్మనీ కలిసాను. నానమ్మ పోయిందని చెప్పారు. నీ చిరునామా
న్నాను.

మైత్రీ.... నీ పాప ఎలా వుంటుంది? నా చిన్నారి మైత్రిలా
టుందా? ఆ రోజులు ఎంత బాగుండేవి.... నేనూ, విక్కీ.... నువ్వూ
రాత్రులు డాబామీద పెరుగన్నంలో నిమ్మకాయ పచ్చడి నంజుకు
ఎన్నెన్ని కబుర్లు చెప్పుకునేవాళ్ళం. చాలా ఒంటరినై పోయాను
.... వంశీ పోయినప్పుడూ అనిపించలేదు. విక్రం పోయినప్పుడూ
పించలేదు.... సత్యా పిల్లలూ దూరం అయినప్పుడు బెంగగా అని
ది. జీవితం ఎంత విచిత్రమైందీ.... ఈ ప్రయాణంలో ఎన్నెన్ని
రిబూ.... ఏవిటీ అనుబంధాలూ?

సత్యకి కష్టపడి నేనే ఓ జీవితాన్ని అమర్చాను. ఇప్పుడు తను అ

జీవితంలో ఒదిగిపోయి నన్ను మర్చిపోతే.... బాధపడవ్వా? ప్రేమ విజ్ఞత పీక నొక్కేస్తూ వుంటుంది. మైత్రీ స్నేహం ఎడారిలా వుంది. ఓ వానచినుకు లాంటి నీ చల్లని పలకరింపు పెద్ద ఆలంబన. పలకరిస్తావు కదూ.... నీ మధుమతి.

కింద ఆమె ఎడ్రెసు రాసివుంది.

ఆ ఉత్తరం రాసిన డేట్ చూసాను. దాదాపు పదకొండు ఏళ్ళు పూర్తికావొస్తున్నాయి, ఆ ఉత్తరం రాసి. 'మధూ.... నేను జవాబివ్వకపోయినందుకు ఎంతగా బాధపడి వుంటావో ఆ బాధని నేనెలా తియ్యగలనూ....' కళ్ళు తుడుచుకుని ఆమె ఎడ్రెస్ మరోసారి చదివాను. అది రాజమండ్రి చిరునామా. అక్షరాలు చేయించుకుంటుంది. అక్కడే వుంటుందని ఏమిటి నమ్మకం?

ఫోన్ దగ్గరికి నడిచి డైరెక్టరీ తీసి రాజమండ్రి కాను. ఇంకో పదినిమిషాల తర్వాత రాజమండ్రిలో వున్న బ్రదర్‌తో మాట్లాడుతున్నాను.

"డాడీ! నేనురా మైత్రిని. హైదరాబాదు నుండి. గుర్తు

"ఓ....ఏవిటే....ఇంత ఆశ్చర్యం? అందరూ బావున్నారా" అని కంగారుపడ్డాడు డాడీ.

"ఆ....అందరూ బావున్నారు. ఓ సహాయం చెయ్యాలి ఎడ్రెస్ చెపుతాను. దాని ఫోన్ నెంబర్ సంపాదించి మధుమతి ఫ్రెండ్ ఆ ఎడ్రస్‌లో వుందో లేదో తెలుసుకుని నాకు చెప్పాలి అర్జెంట్" అన్నాను.

"చెప్పు. రాసుకుంటాను" అన్నాడు.

వాడు ఎడ్రెస్ రాసుకుని ఓ అరగంటలో ఫోన్ చేస్తాననే చాలా టెన్షన్‌గా గడిపాను.

"ఏంటమ్మా! అలా వున్నావేం?" అడిగింది శ్రీయ.

నేను ఆనందంగా దాని చేతిని పట్టుకుని "శ్రీయా....మధుమతి రాసిన ఉత్తరం ఇది" అన్నాను.

"ఎక్కడుందిటా?" ఆశ్చర్యంగా అడిగింది.



"తెలీదు."

"అదేం....ఎడ్రస్ రాయలేదా?"

"రాసింది. కానీ రాసి పదేళ్ళు దాటింది. ఈ ఉత్తరం నీ చిన్న రాపింది. ఇప్పుడు అందింది.

"మైగాడ్! పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇంత బాగా పనిచేస్తోందా? మేరా మహాన్" అంది నోరంతా తెరిచి.

"నీ మొహం. వాళ్ళ తప్పులేదు. మధు రాసిన ఉత్తరం ముంబైలో వుండేవాళ్ళం చూడు....ఆ ఎడ్రస్‌కి వెళ్ళింది. వరాంట్ పేగారికి నా ఎడ్రస్ తెలిసి, నన్ను పట్టుకునేసరికి ఇంతకాలం పట్టింది" అని ఎక్స్‌ప్లెయిన్ చేసాను.

"హా! ఇది ఇప్పుడే అందినంత ఆనందపడతావేం? ఆ పదేళ్ళలో ఎన్ని జరిగాయో! అసలా మధుమతి అన్నావిడ బ్రతికుందో లేదో" అనేసింది.

"నోర్ముయ్!" కోపంగా అన్నాను.

ఈ కాలం పిల్లలకి చావనేది చాలా చిన్న విషయం. సినిమాలకి, టీవీ వాళ్ళకీ ఈ పుణ్యం దక్కుతుంది. మా చిన్నప్పుడు చావనేది పిల్లలకి తెలియకుండా పెద్దవాళ్ళు జాగ్రత్తపడేవారు. మా పెదనాన్న పోయినప్పుడు శవాన్ని చూసి నేను వారంరోజులు జ్వరం పడ్డాను.

మా శేఖరగారు "బామ్మ ఇంకా ఎప్పుడు చచ్చిపోతుందీ.... ఓల్డ్ అయిపోయిందికదా! ఆవిడ ఫోటో మరి పెద్దది చేయించారా? అప్పుడు నేనే దండ వేస్తాను" అని ఆవిడముందే తన సినిమా విజ్ఞానమంతా ఉపయోగించి మా అత్తగారిని ఓసారి మురిపించాలని చూసాడు.

పిల్లలకి సినిమాల్లోలా గుండె పట్టుకుని పడిపోవడమే చనిపోవడం అని నమ్మకం.

"మధుకి ఏం కాదు" నాలో ఏదో నమ్మకం.

శ్రీయ నవ్వుతూ "మమ్మీ! ఇప్పుడు నువ్వే ఇంత పెద్దయిపోయావు. ఆవిడ వయసు ఎంతుంటుందీ?" అని అడిగింది.

"యాభైకి దగ్గరగా వుంటుంది. అయినా శ్రీయా....ఆ....హాండా

తనం, గ్లామర్ నేను చెప్తేకాదు, నువ్వే చూడాలి. కాటన్ చీ
మెడమీదకి ముడి వేసుకుని, దానిచుట్టూ మల్లెపూలదండ పెట్టుకు
విరబూసిన మల్లెచెండులా వుండేది" మధుని నా ఎదురుగా
కుంటూ అన్నాను

ఇంతలో ఫోన్ గణగణ మోగింది.

"అదిగో....డాడీగారే! మధు ఫోన్ నెంబర్ చెప్తారు"
ఆత్రుతగా ఫోన్ తీసాను.

డాడీ అటునుంచి చెప్తున్నాడు "ఆ ఎడ్రస్‌కి ఫోన్ నెం
కుని చేసానే."

"మధు దొరికిందా? త్వరగా చెప్పు" అరిచాను.

"నన్ను చెప్పనీవే బాబూ! ఆ ఎడ్రస్‌లో సెవెన్
వుంటున్నావిడ ఆ మధుమతి అన్నావిడ వరంగల్ ట్రాన్
పోయాక వాళ్ళు ఆ ఇంట్లోకి వచ్చినట్లు చెప్పింది" అన్నారు.

"ఎడ్రస్ ఏవన్నా చెప్పిందా?" నీరసంగా అడిగాను.

"లేదు....వాళ్ళకేం తెలీదుట" అని వేగంగా పెట్టేసార

నేను నిస్పృహగా ఫోన్ పెట్టేసాను.

"దొరకలేదుటా?" శ్రీయ అడిగింది.

"రాజమండ్రి నుండి వరంగల్ వెళ్ళిపోయిందిట. ఎడ్
ఇచ్చి వెళ్ళలేదుట" బాధగా చెప్పాను.

"ఓ.కె. ఓ పని చెయ్యి" చేతులు తిప్పుతూ అంది.

"ఏమిటీ?"

"ఫర్‌గెట్ ఇట్....పదిహేనేళ్ళుగా గుర్తుకురాలేదుగా.
అలాగే అనుకో. పద, ఆకలేస్తోంది. టిఫిన్ పెట్టు అంది"

నేను కోపంగా "శ్రీయా! నీ ఫ్రెండ్ నీరూ ఒక్కరోజ
పోతేనే....ఎంతో బాధపడిపోయి పది ఫోన్‌లు చేస్తావు కదే.
ఈజీగా ఎలా మరిచిపోమంటున్నావ్?" అనడిగాను.

శ్రీయ పెద్దగా నవ్వింది.

"పిచ్చి మమ్మీ! ఇప్పుడు ఒకే క్లాసు కాబట్టి మాకు



అవసరం పడుతోంది. అంతేగానీ మీలాగా "మా మధు ఇలా అనేది,
ఇలా చేసేది.అంటూ జీవితమంతా తలుచుకుంటూ ఎమోషనల్ అయిపోం.
కార్టూన్స్‌లో కేరక్టర్స్ మిస్సుల్ని చూసే తయారుచేసుంటాడు వాల్ట్ డిస్నీ"
అని నవ్వింది.

"ఇదేమిటీ! ఈ జనరేషన్ స్నేహాన్ని కూడా ఇంత అవసరం
కోసం వాడుకుంటారా? కళ్ళల్లో మెరుపూ, హృదయంలో స్పందనా, ఈ
కాలంవాళ్ళకి కార్టూన్స్‌లో కేరక్టరైజేషన్‌లా కనపడుతోందా?" అని
పోయి కళ్ళు తుడుచుకుని పిల్లలకి టిఫిన్ పెట్టటానికి వెళ్ళాను.

"ఫర్‌గెట్ ఇట్" అని ఎంత తేలిగ్గా అనేసిందీ. పదిహేనేళ్ళుగా
నేను మధుని మరిచిపోయానా? లేదే....నాకు ఆనందం వచ్చినా, బాధ కలి
గినా ఒంటరిగా బాల్కనీలో కూర్చుని మధునే తల్చుకునేదాన్ని. కానీ, ఆమె
ఎక్కడ వుందో తెలుసుకోవాలనే ప్రయత్నం ఎప్పుడూ చేయలేదు.

ఇప్పుడు మధు తనూ నా కోసం ఇలాగే బాధపడుతోందని తెలి
సాక ఎలా వూరుకోనూ?

"మమ్మీ ఐడియా" పకోడీలు తింటూ తేజ అరిచాడు. వాడికీ శ్రీయ
సంగతి చెప్పినట్లుంది. ఇంక ఐడియాలమీద ఐడియాలు ఇస్తారు.

"ఏమిటీ" విసుగ్గా అడిగాను.

"టీవీలో ఫ్రెండ్స్‌ని కలుసుకోడానికి ఒక ప్రోగ్రామ్ వస్తుంది.
దానికి నీ ఎడ్రస్ రాసి, ఆవిడ్ని వెంటనే కలుసుకోమను" అన్నాడు.

నాకు ఆశ కలిగింది. తేజ నాలాగే ఆలోచిస్తాడు.

"ఆ ప్రోగ్రామ్ పేరేమిట్రా?" అడిగాను.

తేజ చెప్పాడు.

"ఆ ప్రోగ్రామ్ ఆవిడ చూస్తుందని గ్యారంటీ ఏమిటీ? అసలు
ఇప్పటిదాకా ఆ ప్రోగ్రామ్ వస్తుందని మమ్మీకే తెలీదు" అంది శ్రీయ.

దానికి అన్నీ వాళ్ళ నాన్న బుద్ధులు. నెగిటివ్ థింకింగ్ ఎక్కువ.

తేజా మళ్ళీ "అంటే చూడకపోవచ్చు. కానీ ఆవిడకి తెలిసిన వాళ్ళెవ
రైనా చూసి చెప్తారుగా" అన్నాడు.

నేను వారివైపు ఆనందంగా చూసాను.

వాడిలో వున్న ఈ పాజిటివ్ థింకింగ్ ఎప్పటికీ ఇలాగే వు
ఆశావాదం జీవితాల్ని వెలిగించి దారి చూపుతుంది.

తేజ తలని దగ్గరకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాను.

ఆ రాత్రి ఈ విషయం జయంత్‌తో చెప్పాలని ఎంతో ప్ర
చాను.

"మీకు గుర్తుందా? నాకు మధు అనే ఫ్రెండ్ వుండేది?"

"ఇంత రాత్రి బెడ్‌మీద భర్తతో వున్నప్పుడు బాయ్‌ఫ్రె
గుర్తుకురావాలి కానీ గర్ల్‌ఫ్రెండ్స్ గుర్తురావడం ఏమిటే?" నన్ను ప
నీయకుండా చేస్తూ అన్నాడు.

"అది కాదండీ....మనం ముంబైలో వుండగా తను ఉత్తరం
దిట. అది ఆ పక్కింటావిడ మన ఎడ్రస్ తెలుసుకుని ఇప్పుడ
చేసింది.

"ఎందుకూ? ఈ రాత్రి నా మూడ్ పాడు చెయ్యడానికా?"
అడిగాడు.

"ప్లీజ్! ఆమె పనిచేసిన ఆఫీసు పేరు చెప్తాను. కాస్త ప్ర
స్తారా?"

"ఊ....చూద్దాం. ముందు నా సంగతి ఆలోచించు. తన
చిన్నప్పటి ఫ్రెండ్ గురించి పగలంతా తీరిగ్గా ఆలోచిద్దువుగాని"
అన్నాడు.

నేనింక ఏం మాట్లాడలేదు.

• • • •

జయంత్ హడావుడిగా ఆఫీస్‌కి తయారవుతూ పిలిచిన
రాత్రి నేను చెప్పిన విషయం గురించి ప్రస్తావిస్తాడేమోనని ఎదురుచూ

"నా బ్రీఫ్‌కేస్ పట్రా."

"మళ్ళీ ఉప్మా చేసావా?"

"తేజగాడి కేన్‌వాస్ పాడయ్యాయిట. వెళ్ళి కొనుక్కురా."

"మైత్రీ! చెప్పడం మరిచేపోయాను."

నేను ఆశగా చూసాను.



"నీకు కళ్ళమీద బ్లాక్ సర్కిల్స్ వస్తున్నాయి. ఆ వనజాక్షి బ్యూటీ
ర్లర్‌కి ఓసారి వెళ్ళి రావచ్చుగా. పొద్దస్తమానం నీకు ఖాళీయేగా....ఆ
టీవీలో పనికిరాని ప్రోగ్రామ్‌లు చూడకపోతేనేం?"

నాకు నీరసం ముంచుకొచ్చింది.

"టీవీలో పనికివచ్చే ప్రోగ్రామ్స్ కూడా వస్తాయి. కానీ అందరిళ్ళ
మగాళ్ళు ఇలాగే కామెంట్ చేస్తారు. తాము మాత్రం అర్ధరాత్రి
రిమోట్ చేతిలోకి తీసుకొని ఛానెల్స్ మార్చి మార్చి చూస్తారు.
ల్లో వుండే ఆడదానికి ఆ మాత్రం ఎంటర్‌టైన్‌మెంట్ కూడా వుండడం
కి ఇష్టంలేదా అనిపించింది. నాకు తేజా చెప్పిన 'మనసుకో స్నేహం'
ప్రోగ్రామ్ గుర్తొచ్చింది. దానివల్ల నా మధు నా దగ్గరకి వస్తే ఎంత బావుం
టుంది! ఒకవేళ వాళ్ళింట్లో కూడా ఇలాగే అనుకుని టీవీ చూడనివ్వక
పోతేనో....మధు ఇంట్లో ఎవరుంటారనీ? పాపం మధుకి ఎవరూ లేరు....

"మమ్మీ....! నా వైట్ చున్నీ ఐరన్ చేశావా?" శ్రియ
అరిచింది.

"మమ్మీ! నాకు న్యూడిల్స్ కావాలి. టిఫిన్‌లో ఇదొద్దు" తేజ అరి
చాడు.

"మైత్రీ....ఇప్పటికి రెండుసార్లు పిలిచాను. వినపడడంలేదా? నా
కర్చీఫ్ కావాలి. ఈ మధ్య నీకు పరధ్యానం ఎక్కువైంది" చిరాకుపడ్డాడు
జయంత్.

కర్చీఫ్ ఇస్తూ అన్నాను "రాత్రి చెప్పిన విషయం కాస్త గుర్తుంచు
కోండి."

జయంత్ కారు డోర్ తీస్తూ కన్‌ఫ్యూజ్డ్‌గా చూసాడు.

"రాత్రా! ఏం చెప్పావ్?"

నాకు ఉక్రోషం వచ్చింది. తను ఏ అర్ధరాత్రో మెలకువొచ్చినప్పుడు
"రేపు సుధీర్‌కి ఫోన్ చెయ్యాలి గుర్తుచెయ్యి" అంటే ఒకవేళ నేను
ప్రొద్దుటే మరిచిపోతేనే పెద్ద హడావిడైపోయింది.

"అయినా....మైత్రీ! చీరలూ, నగలూ అలాంటివి మీ ఆడవాళ్ళు
షాపింగ్ చెయ్యాలి. అందుకే హయ్యర్ సర్కిల్స్‌లో ఫ్రెండ్షిప్ చేసుకో

పని చెప్తాను. మనకి నచ్చదుగా. దానిలో కష్టాలు. ఎక్కడికెళ్ళి
దాని మీరే మోసుకెళతారు." ఒక దండకం చదివి కారెక్కేసారు.

"షాపింగ్ గురించి కాదు. నా ఫ్రెండ్ మధుమతి ఎడ్రెస్ [illegible]
కోమని చెప్పానుగా."

"అవతల బిజినెస్.....పెద్ద కాంట్రాక్ట్....దాని గురించి [illegible]
ఇప్పుడు కొరియర్ బాయ్‌లా నువ్వు చెప్పే కొంత గుర్తులతో అది [illegible]
పట్టాలా? అయినా ఇప్పుడు ఆవిడతో నీకేం పని?" అడిగాడు.

'నాకు బతకాలని లేదు. జీవించాలని వుంది. ఆనందంగా....
తోడు కావాలి' ఈ మాటలు మనసులో అనుకున్నాను.

"బై!" అతని కారు వెళ్ళిపోయింది.

అప్రయత్నంగా చెయ్యి వూపాను.

ఆ రోజు మధ్యాహ్నం అందరూ ఇంట్లోంచి వెళ్ళిపోయా[illegible]
ఫోన్ డైరెక్టరీ దగ్గర పెట్టుకుని మధు పనిచేసే ఆఫీస్ పేరు[illegible]
వున్న పేర్లన్నింటికీ ట్రై చేసి 'జయా ఫుడ్ ప్రోడక్ట్స్' అన్న[illegible]
అడ్రెసు గురించి ఎంక్వయిరీ చేసాను.

"ప్రస్తుతం ఆ కంపెనీ పేరుమీద మార్కెట్‌లో కొ[illegible]
ప్రోడక్ట్స్ రావడం లేదండీ. మూసేసినట్లున్నారు" అన్నారు కొం[illegible]
ఇంకొంతమంది తెలీదన్నారు.

ఎక్స్చేంజ్‌కి ఫోన్‌చేసి ఎడ్రెస్ అడిగితే, ఆ పేరుమీద ఏ[illegible]
లేదంది. నాకు మధ్యాహ్నానికల్లా తలవెంట్రుక కట్టి కొండని లాగ[illegible]
నని అర్థమైంది.

చాలా నీరసంగా అనిపించి సోఫాలో పడుకునిపోయాను.

డోర్‌బెల్ గట్టిగా మోగుతుంటే కళ్ళు తెరిచాను. టైం రెండు[illegible]
లేచి తలుపు తెరిచాను.

"ఏంటమ్మా! ఎంతసేపు బెల్‌కొట్టినా తలుపు తెరవనే లే[illegible]
అంటూ పనిమనిషి లోపలికి వచ్చింది.

కిచెన్‌లోకెళ్ళి గిన్నెలు సర్దుతూ....



"అమ్మా! నువ్వు అన్నం తినలేదా?" అంది నా కంచం దానికి
[illegible]స్తే.

అలా అడిగినందుకు దానిమీద బోలెడు అపేక్ష కలిగింది.

"లేదే. మా ఫ్రెండ్ దగ్గరనుండి ఉత్తరం వచ్చింది నిన్న" అంటూ
మొత్తం చరిత్ర దానికి వివరించాను.

"పోనీ వాళ్ళమ్మగారి వూరో, వాళ్ళ బంధువులెవరైనా పనిచేసే
ఆఫీసో...మీకు తెలీదా?" అంది.

నాకు మధు ఒకటి రెండుసార్లు వాళ్ళ ఊరు రాజమండ్రి దగ్గర పల్లె
టూరని చెప్పినట్లు గుర్తు. రాజగోపాలంగారని ఒక రిటైర్డ్ హెడ్‌మాస్టర్
నాకు ఒకటి రెండుసార్లు వస్తే తనకి మావయ్య అని చెప్పింది. ఆయన
కొడుకు పనిచేసే బ్యాంక్ పేరు కూడా ఆయన చెప్పారు. అతన్ని కష్ట
పడి పట్టుకుంటేనో....అనిపించింది. ఆ నిమిషంలో వరాలు అంట్లగిన్నెలు
పట్టుకుని నిలబడ్డా, నాకు మాత్రం గీతాబోధ చేసిన శ్రీకృష్ణ పరమాత్మలా
కనిపించింది.

"అవును! థాంక్స్ వరాలూ" అన్నాను.

హాల్లో ఫోన్ మోగుతోంది. గబగబా పరిగెత్తి కార్డ్‌లెస్ తీసు
కున్నాను.

వైజాగ్‌నుండి ఆడబిడ్డ మాట్లాడుతోంది.

"మైత్రీ! నేను రాజేశ్వరిని....." అంది.

"వదినా! ఎలా వున్నారూ?" అడిగాను.

"ఆ....ఆ....మా బావగారి అమ్మాయి పద్మ తెలుసా? అదే నిన్ను
'[illegible]' అంటే అంటుంది. అదీ....రేపు బయల్దేరి హైదరాబాదు వస్తోంది.
ఏదో ప్రాజెక్ట్ పనట. ఒక నెల రోజులుంటుంది. జాగ్రత్తగా చూసుకో.
నాకు మా వాళ్ళ దగ్గర మాట రానీకు, తమ్ముడితో మాట్లాడాలే మొన్న.
వాళ్ళ హాస్టల్ వుందట. కానీ మా వాడు 'అదేమిటక్కా! మా ఇంట్లోనే
వుంటుంది. మైత్రికి ఎటూ తోచడంలేదంటోంది. ఒక్కపిల్ల మాకు భారమా
ఏమన్నానా?" అన్నాడు.

గుక్క తిప్పుకోకుండా మాట్లాడేంది. నాకు చాలా బాధకలిగిన విష

యం. నాకు పనీపాటా లేక తోచదన్నందుకు కాదు. మొన్న వా
ఫోన్ చేసి ఈ విషయం చెప్తే జయంత్ నాకు చెప్పకపోవడం. ఇం
మనిషి రావడం నాకు ఇష్టంలేక కాదు. ఇల్లాలిగా నాకో గౌరవం
"నీకు కుదుర్తుందా?" అని ఆవిడైనా అడగకపోవడం.

"నాకు పరీక్షల సీజన్ కదా. చచ్చే బిజీగా వున్నాను. అవ
ఆడబిడ్డ కొడుకు దిగబడ్డాడు. ఆ అబ్బాయిది ఎడ్జస్టింగ్ నేచర్
కాదు. భరిస్తున్నాననుకో...." అంది రాజేశ్వరి.

ఆవిడ సెంట్రల్ స్కూల్ టీచర్. తన ఆడబిడ్డ కొడుకే
బరువైతే, తన బావగారి కూతుర్ని నాకేం దగ్గర చుట్టరికం అ
స్తోందీ....?

"మా పద్మ వచ్చేటప్పుడు నా శారీ ఒకటి పంపిస్తాను.
సంక్రాంతికి శ్రీయ డ్రెస్‌మీద చేసావే అలా మిర్రర్ వర్
పంపించు...." అంది.

తనకి బావడానికి కూడా టైం లేదనీ, నేను మాత్రం చచ్చే
తీరిగ్గా వున్నాననీ ఆవిడ నమ్మకం.

"కాత్యాయనీ వాళ్ళకి ఈ విషయం చెప్పకు. పోటీగా
దాని చుట్టం ఎవర్నో ఒకళ్ళని పంపిస్తుంది. మొన్న వాళ్ళ పింకీ పె
షైతే ఫంక్షనే చెయ్యలేదు. మా స్వప్న మాటొస్తే చీర పెట్టాను.
వాళ్ళమ్మాయి అయినప్పుడు పెట్టాల్సొస్తుందని చెప్పలేదు" అంటూ
చెల్లెలిమీద పితూరీలు చెప్పింది.

"నాకసలే టైంలేదు. ఇక్కడ మీకులా పనిమనుషులు కూడా
కరు. కాస్త పిండివడియాలు పెట్టి పంపించు. దానికి యిష్టం" అంటూ
అరగంట మాట్లాడి ఫోన్ పెట్టేసింది.

ఫ్యాషన్ షో నుండి అప్పుడే వస్తున్నట్లుండే ఆ పద్మని అం
పప్పీ అంటారు. ఆ పప్పీ మా ఇంట్లో ఎట్లా ఇమడుతుందా అన్న
చనలో పడ్డాను.

సాయంత్రం తేజ స్కూల్ నుండి వచ్చి "మీ ఫ్రెండ్ గురించి
వాళ్ళకి రాశావా?" అన్నాడు.



"లేదురా!" అన్నాను.

వాడు తల కొట్టుకుని కాయితం పెన్నూ తెచ్చిచ్చి "రాయి....మన
ఫోన్ నెంబరూ, నీ పేరూ, ఎడ్రెసూ రాయి" అన్నాడు.

ఉత్తరం రాయడం మరిచిపోయిన నాకు పెన్ను చేతిలోకి తీసుకుంటే
సాధన లేని వైణికుడు వీణ చేతిలోకి తీసుకున్నట్లు అనిపించింది.

"ఏమని రాయనూ?" అడిగాను.

తింటూ పచార్లు చేస్తూ ఆలోచించాడు తేజ.

ఆ తర్వాత "ఊ....రాయి...." అంటూ—

"మధూ....నీకు గుర్తుందా....మనని చిన్నప్పుడు మేథ్స్ టీచర్
కొట్టినప్పుడు అతను న్యుమోనియా వచ్చి స్కూల్‌కి రాకూడదని రాయి
మీద రాయి పెట్టి కొడ్తూ కోరుకున్నాం" అన్నాడు.

నేను నోరు తెరిచి "అదేవిట్రా....అలా ఎప్పుడు చెప్పానూ?"
అన్నాను.

"చెప్పలేదా....అయితేనేం....రాయచ్చు" అన్నాడు.

"అబ్బా! మేం స్కూల్‌మేట్స్ కాదు. తను నాకన్నా పదమూడేళ్ళ
పెద్దది" అన్నాను.

"అబ్బా! అయితే తనకి బాగా గుర్తున్న ఇన్సిడెంట్ ఒకటి నువ్వే
రాసి గుర్తుచేసి నిన్ను వెంటనే చూడాలనుంది. నేనిక్కడున్నాను....
నువ్వు ఎక్కడున్నా వెంటనే తెలియజెయ్యి అని రాసెయ్యి" అన్నాడు.

నేను మధూకీ నాకూ బాగా గుర్తున్న ఇన్సిడెంట్ గురించి ఆలో
చించాను.

మధూ, నేనూ వంశీ బర్త్‌డేకి తెల్లవారుఝామునే లేచి పులిహోరా,
దద్దోజనం, రవ్వకేసరీ చేసి ప్యాకెట్లు కట్టుకుని బస్ స్టాపుల్లోనూ, రైల్వే
స్టేషన్‌లోనూ పడుకున్న ముష్టివాళ్ళని లేపి ప్యాకెట్లు పంచేవాళ్ళం. పిల్ల
లకి బిస్కెట్ ప్యాకెట్లు యిస్తూ మధు "వంశీకి పిల్లలంటే ఎంతిష్టమో
తెలుసా?" అనేది.

ఒక్కోసారి వర్షంలో నడుస్తున్నప్పుడు చేతిలో గొడుగు మూసేసి
"వంశీకి వర్షంలో తడవడం ఇష్టం. బావుందా వంశీ?" అనేది.

"నాకు తేగలంటే ఇష్టంలేదు. కానీ వంశీకి యిష్టం" అని
తనలోనే వంశీ కూడా వున్నాడని ఆమె నమ్మేది. ఉత్త
నా కళ్ళనీళ్ళతో పేపర్ ముద్దయింది. కష్టం కుదు
రాసాను.

"మధూ! నీ మైత్రిని....ఎన్నాళ్ళకి నీ ఉత్తరం నాకు చే
తెలుసా? అక్షరాలా పదకొండేళ్ళకి.... మధూ ... సున్నితమైన
అందంగా నాకు జీవితంలో మాధుర్యం అనుభవించడం నేర్పించిన
వని నువ్వు....ఇన్ని సంవత్సరాలలో నేను నిన్ను ప్రతి అనుభ
యంలోనూ గుర్తుచేసుకుంటూనే వున్నాను. నీకిష్టమైన మెహదీహ
గజల్స్, వెన్నెల్లో ఆరుబయట పడుకుని చందమామని చూడడం,
నేర్పించిన ముగ్గులూ, అల్లికలూ, వంటలూ, స్నేహం....అనుబంధ
అన్నీ గుర్తుచేసుకుంటూనే వున్నాను. మా వారికి నీమీద అసూయ
అమ్మాయికి నీ పేరు చెప్తే తన్మయం చెందుతానని నామీద అల
తేజాకి నిన్ను చూడాలని కుతూహలం. నాకు నీ ఒళ్ళో పడుకుని న
మధురంగా నువ్వు చెప్పే కబుర్లు వినాలనే తహతహ. త్వరగా నీ అ
తెలియజేస్తావు కదూ. ఒకవేళ నా మధుమతి, జయా పూర్స్ లో వచ
మా గుంటూరు, పట్టాభిరామాపురంలో ఒకప్పుడున్న మధుమతి
ప్రోగ్రామ్ చూడకపోయినా ఆమె తాలూకు వాళ్ళయినా ఆమె ఎడ్రెస్ న
తెలియజేసి పుణ్యం కట్టుకోండి. నమస్తే!" క్రింద నా ఎడ్రెస్ రాసి
మళ్ళీ చదువుకున్నాను.

కను కొలకుల్లో కన్నీటి బొట్టొకటి వచ్చి నిలిచింది.

'నీ జ్ఞాపకం నా పెదవి మీద దరహాసమై నిలుస్తుంది. కంటిలో
ముత్యపు బిందువై ఆవిరౌతుంది....'

• • • •

ఆ రాత్రి జయంత్ తో ఫ్రెండ్స్ పార్టీకి వెళ్ళాం.

జయంత్ కొంత మితిమీరి డ్రింక్ చేశాడు.

ఇంటికొస్తుంటే కార్ లోనే రొమాన్స్ మొదలుపెట్టాడు.

"వదలండి" సున్నితంగా తప్పించుకుంటూ అన్నాను.



"హై....ఐయామ్ యువర్ హజ్బెండ్" అని మళ్ళీ లాక్కుని పెదవి మీద గట్టిగా పంటితో కొరికాడు.

"అబ్బా!" అని దూరంగా జరిగాను.

హుషారుగా విజిల్ వేస్తూ. "ఈరోజు నాకెంతో సంతోషంగా వుంది. పెద్ద కాంట్రాక్ట్ సంపాదించాను" అన్నాడు.

నేను బయట వెన్నెలని చూస్తూ కూర్చున్నాను.

"మాట్లాడవేం?" ఒక చేత్తో దగ్గరకి తీసుకుంటూ అన్నాడు.

"అలా కాసేపు వెన్నెల్లో నడుద్దామా?" అడిగాను.

"వద్దు....టైం వేస్ట్....నాకు త్వరగా ఇంటికెళ్ళి బెడ్ మీదకెళ్ళాలని ఉంది" అన్నాడు.

"మీకెప్పుడూ....డబ్బు సంపాదనలో పడి జీవితంలో ముఖ్యమైన సందర్భాలెన్నో మిస్ చేసుకుంటున్నాను అనిపించలేదా?" అడిగాను.

జయంత్ తల వెనక్కివాల్చి నవ్వాడు.

"డబ్బుంటే....ఏ ఆనందమైనా నిమిషాల మీద దొరుకుతుంది. అది లేకపోతే అసలు మూడే రాదు నాకు. మొదట సంపాదన....తర్వాతే అన్నీ" అన్నాడు.

అలా ఫిక్స్ అయిపోయాడు.

అందుకే అంత ఆనందంగా వుండగలడు.

"నాతో కలిసి వెన్నెల్లో నడవాలనీ, బోటుషికారు చేయాలనీ, మధురమైన సంగీతం వినాలనీ, నాతో కబుర్లు చెప్పుకోవాలనీ మీకుండదా?" అడిగాను.

జయంత్ కి నిషా బాగానే ఎక్కింది.

"లుక్.. నాకు ఇల్లూ, కారూ, నువ్వూ. పిల్లలూ అన్నీ సౌక ర్యాలిస్తాయి. అందుకే బాగా ఖర్చుపెట్టి మెయిన్‌టెయిన్ చేస్తున్నాను. కబుర్లు భార్యతో చెప్పేకన్నా మా కంపెనీలో చేరే యంగ్ గర్ల్స్‌తో చెప్తేనే ఎంజాయ్‌మెంట్....నీకు కోపం రావచ్చు....అయినా నేను ఫాక్ట్స్ చెప్తున్నాను. నీ అంత భావుకత్వం, తెలివితేటలూ వాళ్ళకి లేకపోవచ్చు. వాళ్ళు చెప్పేదంతా చెత్తే కావచ్చు....అయినా వాళ్ళతోనే బావుంటుంది.

ఎందుకంటే నువ్వు చెప్పే కబుర్లు నాకు తెలుసు. మనిషికి కొత్త
తెలియని వింతలన్నా విపరీతమైన ఆసక్తి. నువ్వు నా స్వంతం. ఎ
పోవు. ఎక్కడొదిలి పెట్టిపోయానో అక్కడే వుంటావు. అందు
ఎట్రాక్ట్ చేసి హోల్డ్ చెయ్యాల్సిన అవసరం నాకు లేదు. గర్ల్
ఫ్రెండ్‌ని హోల్డ్ చెయ్యడానికి కష్టపడాలి. మీరు లేకపోతే అంతా
అన్నట్లు యాక్ట్ చెయ్యాలి. ఇవన్నీ థ్రిల్స్!" అన్నాడు.

"మీకు గర్ల్‌ఫ్రెండ్ వున్నట్లే....నాకు బోయ్‌ఫ్రెండ్ వుంటే
ఒప్పుకుంటారా?" అడిగాను.

"నో! నీకు గర్ల్‌ఫ్రెండ్స్ వున్నా వాళ్ళతో ఎక్కువస్
ఫ్రెండ్‌చేస్తే భరించను. యూ ఆర్ మైన్...." అన్నాడు ...
పెట్టుకుంటూ.

నేను విడిపించుకుని "అలాగే నాకూ మీరు పరిపూర్ణంగా ...
పిస్తుంది. ఈ గర్ల్‌ఫ్రెండ్స్ లేకుండా" అన్నాను.

"నేను నీకేగా....ఈ ఇల్లూ, మిగతా ప్రాపర్టీ, నగలూ, ...
అన్నీ నీకే....వాళ్ళకి ఏవీ ఇవ్వనుగా" అన్నాడు.

పరిపూర్ణంగా స్వంతం అవడం అంటే....నగలూ, ...
పిల్లలూ ఇవ్వడమూ....ఇవన్నీ నాకిచ్చి, జీవితంలో మధురమై
లన్నీ ఎవరో అపరిచితులకిస్తాడా? ఇదేం ఫిలాసఫీ?"

మధూ! నువ్వేం చెప్తావ్? అతనూ, నేనూ....మా చల్ల
ప్రపంచం మరచిపోయి ఒకరి కళ్ళల్లో ఒకళ్ళు....ఒకరి ఊపిరి
ఒకరి తలపుల్లో ఒకరు....ప్రతినిత్యం కాపురం చెయ్యాలని చెప్పా
ఇదేవిటీ? ఇతను నాతో డబ్బు, పక్క....తప్ప ఏవీ పంచుకోనం

"పద...." కారు డోర్ తెరుస్తూ అన్నాడు జయంత్.

దార్లో వచ్చేటప్పుడు కామ్‌గా "నాకు ఓ బోయ్‌ఫ్రెండ్ ...
అతనితో భలే థ్రిల్లింగ్‌గా వుంది తెలుసా?" అని చెప్పేసి ...
"పదండి బెడ్రూంలోకి" అంటే ఇంత మామూలుగా నా వెంట ...
ఇతను?

కానీ....నేను నడవాలి. లేకపోతే రభస!



పిల్లలు నిద్రపోతున్నారు.
నిశ్శబ్దంగా లోపలికి నడిచాము.
మూస్ విప్పకుండానే నా కొంగుపట్టి బలంగా లాగి మంచంమీదకి
...డు. అతని ఒళ్ళంతా బ్రాందీ వాసనే అనిపించింది.
"కిటికీ తెరుస్తాను....వుండండి" అన్నాను.
"ఏం ఎవరినైనా అక్కడ నిలబడి రొమాన్స్ చూడమన్నావా?"
"కాదు, పారిజాతం సువాసనలు లోపలికి వస్తాయని" అన్నాను.
"ఏ....నీ గాలి బయటికి పోతుంది. ఒద్దు" అన్నాడు నన్ను
...క్కు వెదుతూ.
నడుము కలుక్కుమంది.

• • • •

పప్పీ వస్తున్న విషయం జయంత్ నాతో మర్నాడు కూడా చెప్ప
...డు.

ఇలాంటి విషయాలు ఆడవాళ్ళని చాలా బాధిస్తాయని అతనికి తెలీదు.
...పే అడిగినా 'అంటే నీ పర్మిషన్ తీసుకుని మా వాళ్ళని రమ్మనాలా?'
...ని రాద్ధాంతం చేస్తాడు.
ఎందుకో ఏ పనీ మనసుపెటి చెయ్యలేకపోయాను.
మాయా విశ్వనాథ్ ఫోన్ చేసింది. వాళ్ళింట్లో కిట్టీ పార్టీట. ఒంట్లో
...లేదని అబద్ధమాడాను.
కృత్రిమమైన నవ్వులూ, మాటలూ, మొహానికీ, మనసుకీ పూతలూ
...అంతా అసహజమైన వాతావరణంలా వుంటుంది. బయట వర్షం పడుతోంది.
...స్తుండగానే బయటంతా చిత్తడిగా మారింది నా మనసులా. 'నీ
స్నేహం' కార్యక్రమం ఎప్పుడొస్తుందో....అందులో తన ఉత్తరం చది
...తే.... అది మధు వింటే బావుండు.... మధు కనపడగానే ఆమె ఒళ్ళో
...తల పెట్టుకుని పడుకుని చిన్ననాటి కబుర్లు చెప్పుకోవాలి. ఎంత బావుండేది
అప్పుడూ? సాయంత్రాలు మల్లెపూలు కట్టుకోవడం, ప్రొద్దుటే పోటీలుపడి
వాకిళ్ళలో ముగ్గులు పెట్టడం, కాలనీలో శ్రీరామనవమి కళ్యాణం జరుగు

తుంటే పడపప్పు, ప్రసాదం పంచిపెట్టడం.... మా చుట్టూ ప... వున్న మగపిల్లలు భక్తి నటిస్తూ తెగ తిరగడం, మేం ఓణీ కొంగు... ముకి దోపి హారతిపళ్ళెం పట్టుకెళితే, భక్తులెక్కువై చిల్లర... విందేది. అదే ముసలమ్మలు తీసుకెళితే పళ్ళేలు బోసిగా వెళ్ళ... ఆ అనుభూతులు నెమరువేసుకోడానికి ఓ చక్కని నేస్తం వుంటే... స్నేహం తోడుంటే గడ్డపెరుగంత కమ్మగా వుండదూ జీవితం!

ఫోన్ మోగుతోంది.

నాకెందుకో దానిమీద చెప్పలేనంత విసుగ్గా వుంది.

అది ఆగకుండా మోగుతూనే వుంటే తప్పదని చేతి... న్నాను.

"తల్లీ! మైత్రేనా....?" ఆ ఆప్యాయమైన కంఠధ్వని... పట్టాను. శాస్త్రిగారు....

"నేనమ్మా దాదా...."

"బావున్నారా?" ఆనందంగా అడిగాను.

"ఆ....నువ్వే మీ ముసలి దాదాని మరిచిపోయావు. కుమార్... గుర్తుచేసుకున్నాడు ఆ మధ్య.... దానికేంగానీ....ముఖ్యమైన ప... గాంధీ జయంతి రేపు. నువ్వు రావాలి. పిల్లలంతా రంగు కాగి... అప్పుడే నా హవేలీకి ముస్తాబు చేసేసారు...." ఆయన భక్తిప...

నాకా చల్లని లోగిలీ....మట్టికుండలో తియ్యని నీరూ... తడకలూ....తబలా, సారంగుల గమకాలూ కళ్ళముందు ఆడా...

"దాదా! నేను తప్పకుండా వస్తాను" అన్నాను.

"పెందరాళే రావాలి. భోజనం యిక్కడే. పేదవారి ఆతి... అన్నాడు.

"నా అదృష్టం అనుకుంటాను" అన్నాను.

"ఉంటాను తల్లీ....సుఖీభవ!" ఆయన ఫోన్ పెట్టేసా...

'అయ్యో! కుమార్ మొన్నీమధ్య తలుచుకున్నాడు ... సారు. ఏమన్నాడో అడగనేలేదు....' అని ఉసూరుమన్నాను.

'ఆ పిచ్చిది ఇంకా ఫోన్లు చేస్తోందా?' అని అడిగి ఫ...



"ఛీ!" అతని సంస్కారం అలా అననివ్వదు. "దాదా....ఆమెకి ...అందరి సంగతులూ?" అని చిరాకుపడి వుంటాడు. అంతే అయి ...ంది. అందుకే దాదా విడమర్చి చెప్పలేదు.

వేడి అన్నం వండించి కుక్కలకి పెట్టిస్తూ, పిల్లలతో కలిసి గాలి ...టాలు ఎగురవేస్తూ, వృద్ధులకి సేవచేసే అతనికి....నేను స్పెసిమెన్‌లా ...పించివుంటే విచిత్రం ఏమీలేదు.

రేపు అతను వస్తాడా?

'వస్తాడూ', 'రాడూ' అని బొమ్మా బొరుసు వేసి చూసుకున్నాను. 'రాడు' అనే వచ్చింది.

"ఛీ" అనుకుని మళ్ళీ వేసి చూసాను. "వస్తాడు" అని వచ్చింది. మనసుకి నచ్చిందే ఆలోచిస్తాం. అదేచేస్తాం....మధ్యలో ఈ అదృష్ట ...రెందుకో?

• • • •

"అమ్మా! గుమ్మానికి మామిడాకులు కట్టావెందుకూ?" శ్రేయ ఆశ్చ ర్యంగా అడిగింది.

"పండుగ....గాంధీ జయంతి" అన్నాను.

"ఇదేవిటీ కొత్తగా?" అన్నాడు విసుగ్గా జయంత్.

"ఇవే మనం చేసుకోవాల్సిన ముఖ్యమైన పండుగలు. ఆగస్టు పది ...హేనూ, జనవరి ఇరవై ఆరూ, గాంధీ జయంతి" అన్నాను.

"నీ పిచ్చివాగుడుకేంగానీ? పప్పీ వస్తోందని అక్క ఫోన్ చేసింది. ...క్కడికి వెళ్ళకు" అన్నాడు.

"కుదరదు....వెళ్ళాలి" ఒళ్ళు మండిపోతుంటే అన్నాను.

"మమ్మీ! నేను కొత్తబట్టలు వేసుకోనా అయితే సాయంత్రం?" ...జ పరమాన్నం నాకుతూ వచ్చి అడిగాడు.

"ఛీ....ఛీ.... మూతంతా అసహ్యంగా అంటించుకున్నాడు. ...డుక్కోమను" జయంత్ ఇరిటేటింగ్‌గా అరిచాడు.

నాకైతే బాలకృష్ణుడిలా తేజ ఎంతో ముద్దుగా అనిపించాడు. ...కొంగుతో మూతి తుడిచి ముద్దు పెట్టుకున్నాను.

"పిల్లలకైనా డిసిప్లీన్ నేర్పించు" అన్నాడు.

నాకు రాత్రి అతను గదిలో తాగి చేసిన గొడవ, వాగుడు
వ్చాయి. డిసిప్లీన్ గురించి నాకు చెప్తున్నాడు.

"పిల్లలు కాస్త అల్లరిగా వుండేనే సహజంగా వున్నట్లు
లేకపోతే సైకియాట్రిస్ట్‌లకి ఖర్చుపెట్టాల్సొస్తుంది" అన్నాను.

"సరే. నీతో టైం వేస్టు చేసుకోలేనుగానీ ఇవాళ ఎక్కడికి
అన్నాడు.

"నిన్న చెప్పి వుండాల్సింది" అన్నాను.

"ఇవాళ చెప్తే ఏమో?" నావైపు అదోరకంగా చూస్తూ
"ఒక ముఖ్యమైన అకేషన్. గాంధీ జయంతికదా....
వెళ్ళాలి" అన్నాను.

"సెంట్రల్ జైలువాళ్ళు చీఫ్ గెస్ట్‌గా పిలిచారా?" అన్నాడు.

"ఏమో....ఆరోజు కూడా వస్తుందేమో. ఎవరు చెప్పగలరు"
అతని వ్యంగ్యానికి కోపం తెచ్చుకోకుండానే అన్నాను.

"ఎక్కడికో సరిగ్గా చెప్పు" అన్నాడు.

"గుడికి" అన్నాను.

"ఇంకోరోజు వెళ్ళొచ్చులే" తేలిగ్గా అన్నాడు.

"ఇవాళే గాంధీ జయంతి. రేపెలా వెళ్తాను?" మొండిగా
"షటప్.... గుడీ.... గాంధీ జయంతీ.... ఏవిటా పిచ్చి
అన్నాడు.

"మొదటిసారిగా మంచిమాటలు వినిపిస్తే కొత్తగా....
వుంటుంది. ప్రవాహానికి ఎదురీదడం సాహసమేలెండి. ఇవాళ
వ్యక్తిని ఒకసారన్నా గుర్తుకు తెచ్చుకోనందుకు సిగ్గుపడక
నందుకు నన్ను తప్పుపడ్తున్నారు" అన్నాను.

"నీకు ఈమధ్య పిచ్చెక్కుతోంది" అరిచాడు.

పనిమనిషి అదిరిపడి చూసి తలతిప్పుకుంది.

"ఇవాళ ఇంట్లో వుండడం కుదరదండీ.... పప్పీ వస్తే



న్నావే తెలుసు. అయినా నాకు చెప్పలేదు. చెప్పివుంటే వేరేరకంగా
వుండేది" అన్నాను.

"అంటే....నన్ను సాధిస్తున్నావా....?" మొహం ఎర్రగా చేసుకుని
అరిచాడు.

"ఎవర్నీ సాధించడంలేదు. నాకు వేరే పనివుంది అంటున్నాను...."
అని గదిలోంచి వచ్చేశాను.

"మైత్రీ....మైత్రీ...." అని అతను పిలవడం వినిపించింది.

డైనింగ్ టేబుల్ దగ్గరకి వచ్చి కూర్చున్నాను. కాళ్ళు వణుకుతు
న్నాయి. గుండె దడదడలాడుతోంది. మొదటిసారి జయంత్‌ని ఎదిరించి
నందుకేమో!

జయంత్ మౌనంగానే తన పనులన్నీ చేసుకుని ఆఫీస్‌కి వెళ్ళాడు.
పప్పీ గురించి ఏమీ మాట్లాడలేదు.

అల్మారాలోంచి తెల్లని గద్వాల్ సిల్క్ చీర తీసాను. దానికి ఆరెంజ్
కలర్ అంచు వుంది.

ఇష్టమైనచోటుకి వెళుతున్నందుకేమో మనసంతా దూదిపింజలా
తేలిపోసాగింది.

మల్లెపూలదండ గాంధీతాత ఫోటోకి వేస్తూ అనుకున్నాను.

'నిత్య జీవితంలోని అల్పవిషయాలనుంచి నా మనసుని తప్పించే
శక్తునివ్వు.'

'తండ్రి ఆగ్రహించిన రోజున తల్లి కన్నీటిచూపు వంటి నీ అను
గ్రహ మేఘాన్ని పైనుంచి నా మీదకు వంగనీ....'

• • • •

'వెలుగుని చీకటి తరిమేచోట.... గ్రీష్మం తరమగా వర్షం వమీ
పించే చోట.... వాగ్దాన పరిమళాలు నేను కూర్చున్న చోటనంతా మైమర
పించేవేళ....సడిలేని అతని అడుగుల కోసం ఎదురుచూస్తూ....నిరంతరం
ఎదురుచూస్తూనే వుంటాను. ప్రతి క్షణం.... ప్రతి యుగం.... ప్రతి
పగలూ.... ప్రతి రాత్రీ అతను వొస్తున్నాడు.... నిరంతరం వొస్తూనే

వున్నాడు....' అని గీతాంజలిలో రవీంద్రుడు అన్నట్లు నాకు ఆ ఆ... ఎక్కడవిన్నా వినిపిస్తోంది. ఎటుచూసినా అతనే నిలబడినట్లు క...

"మైత్రీ! ఈ పాలకోవా బిళ్ళలు పిల్లలకి పంచిపెట్టు" ... పళ్ళెం యిచ్చి వెళ్ళిపోయారు.

నేను వరుసగా కూర్చుని భజన చేస్తున్న పిల్లలకి కోవా... పంచుతూ ముందుకి వెళ్ళాను.

నా కాళ్ళు సంకెలలు వేసినట్లు ఒకచోట ఆగిపోయాయి.

కుమార్ తన కుడిచేతికింద ఎడమ చేతి నుంచుకుని రోసి...

కోవాబిళ్ళలు అందిస్తూనే అడిగాను "బావున్నారా?"

అతను ఆ కొత్త ప్రశ్నకి తలెత్తి ఆశ్చర్యంగా చూసా...

"చాలా...." అని ముక్తసరిగా పెద్ద జవాబునిచ్చారు.

"చాలా బావున్నాడుట."

ఎవరు చెప్పగలరంత ధైర్యంగా జవాబు?

అతనే చెప్పగలడు.

"నా పేరు మైత్రి" అన్నాను.

అతను తలెత్తి కళ్ళలోకి చూసి, వెంటనే తల దించు... నేను మరో మాట మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా కళ్ళు... కున్నాడు.

తన చుట్టూ మౌనం అనే ఒక రాతి కట్టడాన్ని నిర్మించేసు... దానిని ఛేదించడం ఎవరి తరం?

శాస్త్రిగారు సులభంగా అర్థమయ్యేటట్లు చక్కని మాటల...

"నీ మనసు నీ మాట విన్నంతకాలం నువ్వు ఒంటరి... దానిని ఎట్టి పరిస్థితుల్లో కష్టపెట్టకు. నీ మనోధైర్యమే నీ సైన్యం."

ఆ వృద్ధుడి నుదుటి మీదున్న చారల్లో ఆయన జీవితానుభ... వుంది. వైరాగ్యం తొంగిచూసింది. ఒక్కగానొక్క కొడుకు... అంకితమిచ్చి ఎంత మొక్కవోని ధైర్యంతో మాట్లాడుతున్నా...!

ఎంతోమంది చిన్న చిన్న సమస్యలకే ప్రళయం వచ్చి ...



...జరి అన్నట్లుగా దిగులుపడుతూ, ఆయాసపడుతూ, అరిచి మాట్లా... ...తూ వుంటారు. ఈయన మొహంలో ఎంత ప్రశాంతత!

"జీవన శక్తి ప్రదాతా....పాడెద నీ మనోగీతా....జై జై జై ...తహతా" గంభీరంగా ఆయన పాడుతూంటే మిగిలినవాళ్ళు అనుసరిస్తు...

చిన్నా పెద్దా, బీదా బిక్కీ తారతమ్యం లేకుండా ఈ గాంధీ ఆల...లో ఆశ్రయం పొందుతున్నారు.

ఒక ఖద్దరు పంచే, కడుపుకి పట్టెడన్నం తప్ప తనకి ఇంకేం అవ...ం లేదని వున్నదంతా పరులకోసం త్యాగం చేసే ఇటువంటి దేశభక్తుల ...వి పదవుల కోసం కొట్లాడుకునే నాయకులు ఎంత సిగ్గుపడాలి? సాటి ...టిపీద ప్రేమ చూపడానికీ, సాయం చెయ్యడానికి పదవులే కావాలా? ...మనసుంటే చాలు.

"మైత్రీ! భోజనానికి రామ్మా" ఆయన ఆప్యాయంగా పిలిచారు.

నేను పంక్తి చివర కూర్చున్నాను. ఆకులో పప్పు, కూరా వడ్డిం...క అన్నం వడ్డించడానికి వచ్చాడు కుమార్.

"చాలు చాలు...." చెయ్యి అడ్డుపెట్టాను.

"తినండి. ఈ ప్రసాదం మీకు చాలా బలాన్నిస్తుంది" గంభీరంగా ...వడ్డించాడు.

ఈ రోజు నాకు కడుపు నిండినట్లయింది.

శాస్త్రిగారు కళ్ళు మూసుకుని యోగ నిద్రలో వున్నట్లు కని...పించారు.

"దాదా" అని పిలిచాను.

ఆయన కళ్ళు తెరిచారు.

"వెళ్ళొస్తాను దాదా" అన్నాను.

ఆయన కుడిచెయ్యి నా నెత్తిమీదుంచి "సుఖీభవ!" అన్నారు.

"దాదా!" కుమార్ వచ్చాడు.

"రా కుమార్! భోంచేసావా?"

"చేసాను దాదా. ఖర్చులకి డబ్బేమైనా వుంచనా?" అడిగాడు.

ఆయన తల అడ్డంగా వూపారు.

"డబ్బు ఏమీ అక్కర్లేదు. కానీ చిన్న సాయం చెయ్యాలి

"ఏం కావాలి దాదా?" కుమార్ ఆతృతగా అడిగాడు.

"చాలా దూరంనుండి ప్రయాసకోర్చి నేను పిలిచానని నా
రొచ్చింది. ఆమెని ఇంటివద్ద దింపివెళ్ళు" ఆజ్ఞాపిస్తున్నట్లు అన్నా

"మీ కూతురా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఇదిగో.... పేరు మైత్రి" నావైపు చూపించారు.

"అక్కర్లేదు దాదా! నేను వెళ్ళిపోగలను" కంగారుగా అ

"రండి" ఆయన ఆజ్ఞకి బద్ధుడైనట్టు ముందుకి నడిచాడు

"ఒరేయ్....రాత్రికోసారి ఫోన్ చెయ్యి. దాదా ఉన్నాడీ, గు
కనుక్కుంటూ వుండు" అన్నారాయన వెనకనుండి.

కుమార్ జవాబియ్యలేదు. తిన్నగా కారు దగ్గరికి నడిచి డో
పట్టుకుని "ఎక్కడికెళ్తారూ?" అడిగాడు.

"సన్ ఫ్లవర్ కాలనీ....మీ ఇంటికి వెనకవైపున ఫ
అన్నాను.

"ఎక్కండి."

నేను ముందువైపు ఎక్కి కూర్చున్నాను.

అతను డ్రైవ్ చేస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు.

"మీతో మాట్లాడాలని దాదాని అడిగాను" అన్నాను.

"మీరేనా ఆవిడా?" ఏ భావమూ లేకుండా అన్నాడు.

"మీరెందుకు అలా ప్రవర్తిస్తారూ? మనుషులంటే భయమా
చేసింది ఎవరైనదీ అడగకుండా రాంగ్ నెంబర్ అనడ్డా? ఏదైనా
మైన విషయంగా ఫోన్ వస్తేనో?"

అతను నావైపు ఒకసారి చూసి తల తిప్పేసుకున్నాడు.

"మాట్లాడడం ఇష్టంలేదా?" అడిగాను.

"మాటలు సమయాన్ని వ్యర్థం చేస్తాయి" అన్నాడు.

"ఒక్కోసారి మనసుని తేలిక చేస్తాయి" అన్నాను.

"నా మనసెప్పుడూ తేలిగ్గానే వుంటుంది" భావరహితంగా అ



ట్రాఫిక్ మధ్యన చిక్కుపడ్డాం.

నాకు విచిత్రంగా అనిపించింది.

నిన్నటిదాకా ఇతని గురించి తల బద్దలు కొట్టుకున్నాను. ఈ రోజున
అతను పక్కనున్నా మాట్లాడటానికి మాటలు లేనట్లు కూర్చున్నాను.
చక్కని ఆసనం. ట్రాఫిక్ జామ్‌వల్ల ఏర్పడిన అసహనం. మధ్య ఒంటరిగా
అతను.

అతని మనసే అతని సైన్యమా? నవ్వొచ్చింది.

నెమ్మదిగా ట్రాఫిక్ సర్దుకుంది.

మా ఇల్లు సమీపిస్తుండగా అడిగాడు– "ఎంతమంది పిల్లలు మీకూ?"

"ఇద్దరు. ఒక పాప, బాబూ."

వాళ్ళకి ఇవ్వండి" చాక్లెట్స్ తీసిస్తూ అన్నాడు.

"థాంక్స్ మీకూ."

"దిగండి. నేను రివర్స్ చేసుకుంటాను" అతను డోర్ తెరుస్తూ
అన్నాడు.

నేను దిగి చేతులు జోడించాను.

అతను కూడా చేతులు జోడించాడు.

"అవతల వాళ్ళకి మీ ఆనందాన్ని పంచివ్వగలగడమే సేవ. వాళ్ళ
స్వార్థాని మీ ఖజాన వేసుకోకండి. అది జాలి. వస్తా" అతను వెళ్ళి
పోయాడు.

అతని మాటలు మననం చేసుకుంటూ ఇంట్లోకి నడిచాను.

సోఫాలో తెరిచిపెట్టిన సూట్‌కేసు కనిపించింది. కొద్దిదూరంలో ఒక
స్లిప్పర్....ఇంకొకటి గడప అవతల వుంది..

"పప్పీ! అక్కొచ్చింది" అన్నాడు తేజ.

"ఏదీ?"

"నిద్రపోతోంది" అన్నాడు.

శ్రీయ బెడ్‌మీద పడి నిద్రపోతోంది పప్పీ.

"ఫోంచేసిందా?" అడిగాను.

"ఆ....నీ షికార్లు అయ్యేదాకా మేం వస్తుఉండలేంగా" వ్య
అంటూ కిచెన్‌లోకి వచ్చాడు జయంత్.

అతని చేతిలో కాఫీ కప్పుంది. నేను లేకపోతే కాఫీ కలుపు
దన్నమాట. గుడ్....అనుకున్నాను.

"డాడీ హోటల్ నుండి ఫుడ్ తెచ్చారు. ఎంత బావుందో తెలు
అంది శ్రీయ.

దానికి వాళ్ళ నాన్నలానే బయటవన్నీ బావుంటాయి.

నేను డ్రెస్ ఛేంజ్ చేసుకోడానికి గదిలోకి నడిచాను.

"ఎవరతనూ?" జయంత్ వెనకాలే వస్తూ అడిగాడు.

బీరువాలోంచి చీర తీసుకుంటున్న నేను ఆశ్చర్యంగా చూసా

"ఎవరూ?" అడిగాను.

"నిన్న కార్లో తీసుకొచ్చి ఇంటిదగ్గర దింపిన అతన
చూసాను రోడ్డుమీద" అన్నాడు.

"కుమార్...."

"అంటే?"

"కుమార్ అని తెలుసు. ఇంకే వివరాలూ తెలీదు. గాంధీ
మంలో పరిచయం. దాదాగారు ఆయనతో నన్ను పంపించారు" అన్నా

"అంతకు మించి ఏ పరిచయమూ మీ మధ్యన లేదా?" ఆ
అరాగా.

"తేజాతో చంద్రసదన్ రిసార్ట్స్‌కి వెళ్ళినప్పుడు అక్కడ చూ
సోషల్ వర్కర్" అన్నాను.

"పాపం! వేరే పనేం లేదా?" వ్యంగ్యంగా అన్నాడు జ

"లేదుట!" అన్నాను.

"హలో!" పప్పీ నన్ను పలకరిస్తూ లోపలికి తల పెట్టింది.

"హలో.... బావున్నావా?" పలకరించి, "ఇప్పుడే వస్తా" అ
టాయ్‌లెట్‌లోకి చీరతో సహా వెళ్ళాను.

జయంత్ పప్పీని "నిద్ర బాగా పట్టిందా?" అని అడగటం
పిస్తోంది.



కావాలనే షవర్ విప్పి ఎక్కువసేపు నిలబడ్డాను.

మనసు ఇందాకటి చోటును వదిలి రానని మొరాయిస్తోంది.

పప్పీ ఎందుకో విరగబడి నవ్వుతోంది.

జయంత్ జోకులు కూడా వేస్తాడన్నమాట. కుమార్ గురించి
దా అడిగాడు. తనకి నామీద ఇంత పొసెసివ్‌నెస్.... మరి తన ఆఫీ
లో అందమైన అమ్మాయిలతో క్లోజ్‌గా వుంటే నేనెంత అసూయ
పడకూడదు.... అది ఎటికెసీ కాదు!

• • • •

పప్పీ ఆపకుండా మాట్లాడ్తూ వుంటే నాకు అమ్మవారి జాతరలో
ఇంచే డోలూ, సన్నాయి మేళం గుర్తొస్తూ, ఏమీ తోచకుండా వుంది.

"మా! ములక్కాడ సాంబారు కావాలి" అంది.

నేను వడ్డించేలోగానే గిన్నె జయంత్ అందుకుని వడ్డించాడు.

'మా' అంటే మావయ్యకి షార్ట్‌కట్ అట. ఈ రోజుల్లో పిల్లలకి
న్నింటికీ షార్ట్‌కట్‌లే. వేసుకునే బట్టలు కూడా షార్ట్‌లే. పప్పీ స్లీవ్‌లెస్
కట్ బనీన్ వేసుకుంది. జుట్టు విరబోసుకుని, చెవులకి, చేతులకి ఏమీ
కుండా నుదుట బొట్టయినా లేకుండా.... తెలుగు పిల్ల అని ఎవరైనా
నా నమ్మేటట్లు లేదు.

చీరల్లో సౌకర్యం లేదంటారు. ఈ టైట్ ప్యాంటుల్లో వుందా?
కూర్చుంటే, నిలబడితే నాకు ఇబ్బందిగా వుంది. ముందుకి వంగితే....
దమేస్తోంది.

జయంత్ చాలా హుషారుగా ఆఫీస్ సంగతులు ఆమెకి వివరిస్తు
న్నాడు.

నాతో ఎన్నడూ ఇలా చెప్పలేదు. మొన్న చెప్పాడుగా....
తో మాట్లాడి టైం వేస్టు చేసుకోనని. దాన్ని తన తెలివితేటలతో,
వాక్చాతుర్యంతో ఇంప్రెస్ చెయ్యక్కర్లేదు. పెరటి చెట్టుగా, ఏమీ చెయ్యక
పోయినా పడుంటుంది.

నాకు మళ్ళీ చలం గుర్తొచ్చారు. "స్త్రీల దేహాన్ని చేతుల గదుల్లో

బంధించి, ఆమె మనసుని యే మాత్రమూ పదిలపరచలేక బరువు
పావం... ఈ మగాళ్ళు" అన్నారు.

వాళ్ళ భోజనాలయ్యాక టేబుల్ సర్దుతూంటే నేను ఆ
చేసిన మధ్యాహ్న భోజనం గుర్తొచ్చింది. అరటి ఆకులో కంద
మరువలేను.

దాదా ఆశ్రమంలో కుమార్ వడ్డించిన భోజనం అది! "ఈ
ఈ ప్రసాదం మీకు చాలా బలాన్నిస్తుంది" అన్న కుమార్ మాట
కొచ్చాయి.

ఆకలి లేక అన్నీ మూతలు పెట్టి సర్దేసి బయటకొచ్చేసా.

చంద్రకాంతలు వికసిస్తున్నాయి. చంద్రకిరణాలు వాటి
రిస్తున్నాయి. అదో రకం మత్తైన సుగంధం. చెక్కతలుపు తీ
లకి వస్తుంటే ఓ కవి అన్నట్లు 'వసంత కాలంలో చెక్కబల్లల
లకి కూడా చిగుర్చాలనిపిస్తుందేమో.... పూర్వ జ్ఞాపకం వా
అనిపించింది.

తలెత్తి విశాలమైన ఆకాశం చూస్తుంటే అక్కడక్కగా
నక్షత్రాలు ఎంతో విషాదంగా కనిపించాయి.

ఒకదానికి ఒకటి తగలకుండా దూరదూరంగా వున్నాయి.

నాకు మధు జ్ఞాపకం వచ్చింది.

మనసులో ఏదో వెలితి. శాస్త్రిగారి ఆశ్రమాన్ని వది
ఎందుకనో.... మొదటిసారిగా పుట్టిల్లు వదిలి వస్తున్నప్పుడు క
కలిగింది. కుమార్ పక్కన వున్నప్పుడు కూడా అతనితో
పోవడం గుర్తొస్తే.... గర్భగుడిదాకా వెళ్ళి దేవుడ్ని చూసి క
కోవడంలా అనిపిస్తోంది.

'అవతలి వాళ్ళకి మీ ఆనందాన్ని పంచివ్వడం ప్రేమ
కష్టాలని మీ భుజాన వేసుకోకండి.... అది జాలి!" అన్నాడు.

ఆ మాటలకి అర్థం ఆలోచిస్తూ మెట్లమీద కూర్చున్నా.

పప్పీ, జయంత్‌ల నవ్వులు వినిపిస్తున్నాయి. వాళ్ళ
స్పీడులో ఒకరి మాటలు ఒకరు వినడం కనిపించడంలేదు.



'మాటలు సమయాన్ని వ్యర్థం చేస్తాయి' కుమార్ మాటలు మళ్ళీ
గుర్తొచ్చాయి.

ఎక్కడో దూరంగా కీచురాయి గాన సాధన చేస్తోంది. గాలి హాయిగా
వీస్తోంది. ఆ నిశబ్దంలో నాకేసి తేలి వస్తున్న కీచురాయి ధ్వని.... నా
పూర్వజన్మ స్నేహితులెవరో ఈ రూపంలో పిలుస్తున్నట్లుంది.

"ఆంటీ! మై ఆంటీ.... ఇక్కడేం చేస్తున్నావు?" పప్పీ హైహీల్స్
టక్ టక్ వినిపించింది.

తల తిప్పి చూశాను.

సన్నగా పొడుగ్గా గీత గీసినట్లుంది. దేవుడు పెట్టిన రెండు ఒంపులు
అవి అందంగా చూపెడ్తున్నాయి.

"మా పిలుస్తున్నాడు" అంది. వెంటనే హడావిడిగా వెళ్ళిపోయింది.

ఈ వయసులో నానమ్మల వెంట దొడ్లో పాదుల వెంట తిరుగుతూ
ప్రతి పిందెకీ, పువ్వుకీ పరవశించిపోవడం, సందె గొబ్బెమ్మలూ, ప్రాతః
కాలపు కీర్తనలూ, ముగ్గులూ, బంధువుల సందడీ లేకపోతే పోనీగాక ఈ
కాలం పిల్లలకి మనసులకి కాస్త ప్రశాంతతైనా వుండా అనిపించింది.

వెంటనే చర్నాకోలాలో కొట్టినట్లు నా కాలంలో అమ్మ నన్ను
చూసి 'ఈ పిల్ల ఈ హాట్సూ, పెట్సూ, కబుర్లూ, గెంతులూ ఏమిటని బాధపడే
దుంది' అనిపించింది.

మార్పు మంచి పరిణామమే. జీవితంలో శాంతిని శాంతంగా అనుభ
వించగలిగితే అంతే చాలు.

ఆ రాత్రి జయంత్ అడిగాడు. "నీకు పప్పీ రావడం ఇష్టంలేదా?"
చాలా ఆలస్యంగా అడుగుతున్నాడు.

"ఎందుకూ? ఏం చేసాననీ?" అన్నాను.

"ఇందాక మేం మాట్లాడ్తూంటే ఒంటరిగా బయటికెళ్ళి కూర్చు
న్నావేం?" అన్నాడు.

"మీరు మాట్లాడేది నాకు అర్థం అవలేదు" అన్నాను.

"బయట ఆ కీచురాళ్ళ ధ్వని అర్థం అయిందా?" కోపంగా అడి
గాడు.

కోపంగా అన్నా సరిగ్గానే అన్నాడు.

అవును.... ఎంతో అప్తుల్లా అవి కబుర్లు చెప్తున్నాయి.

"పప్పీ! చాలా పెద్దదైపోయింది. ఎప్పుడో చూసాను. పట్టె
లేదు" అన్నాడు.

"మన శ్రీయ కూడా ఇంకో నాలుగేళ్ళలో అలాగే వుంటుం
పిల్లలు ఇట్టే పెద్దయిపోతారు" అన్నాను.

"పప్పీ! ఫిగర్ బావుంది!" నామీద చెయ్యేసి నిమురుతూ అ

అతని వేళ్ళు కొంపదీసి పప్పీని తలుచుకోవడం లేదు
పించింది.

"షి ఈజ్ వెరీ షార్ప్" అన్నాడు నా కాలిమీద తన కా
కాళ్ళను రాస్తూ.

అతను పప్పీనే తలుచుకుంటున్నట్లుగా అనిపించి దూరంగా
పోవాలనిపించి కాస్త జరిగాను.

విసుగ్గా చూశాడు.

"ఉండండి, మంచినీళ్ళు తాగి వస్తాను" లేవబోయాను.

లేవనీయకుండా మీదకి ఒంగి అదిమిపెట్టాడు.

"ముందు నా దాహం తీరనీ" అన్నాడు.

ఇది రసికత్వమా.... వాంఛా?

అతని పెదవులు నా మొహానికి దగ్గరగా వస్తుంటే అప్రయత్నంగా
మెడ పక్కకి తిప్పేసుకున్నాను.

"ఆ కుమార్ గుర్తొస్తున్నాడా?" అడిగాడు.

నాకు షాక్ కొట్టినట్లయింది. తను తన కూతుర్లాంటి
ఊహించుకుని నన్ను తాకుతూ నెపం నామీద వేస్తాడేమిటి?"

"ఆయన పేరెందుకు మధ్యలో?" కోపంగా అన్నాను.

"కార్లో పక్కన కూర్చున్నప్పుడు ముద్దుపెట్టుకున్నాడా....
చెప్పు?" అన్నాడు.

నేను భరించలేనట్లు తల విదిల్చి....

"పాపిష్టి పనులు నేను కాదు చేసేది" అన్నాను.



"మరి....మొండికేస్తున్నావేం?" అడిగాడు.

శరీరాల్ని పక్కలమీదకి లాగి బంధించి, ఎంగిలిచేసి అవతల పారేసి
అనుభవించేసామని గొప్పగా తృప్తి పడిపోయే మనుషుల్ని చూస్తే నాకు
జాలేస్తుంది.

అతను పక్కకితిరిగి నిద్రపోయాకా నేను ఇంకో పక్కకి తిరిగి
పడుకున్నాను. ఇద్దరం ఉత్తర దక్షిణధృవాల్లా వున్నాం.

పప్పీని జయంత్ ఆ దృష్టితో చూడడం నాకు బాధ కలిగించింది.
అది అర్థం చేసుకోదు. 'మా' అంటూ మీదకి ఎగబడి మాట్లాడేస్తోంది.
దానికేం తెలుసూ....మగవాడు తన స్వంత చెల్లికీ, తల్లికీ, బిడ్డకీ తప్ప
మిగతావాళ్ళందరికీ కేవలం మగవాడే. ఆ దృష్టితోనే చూస్తాడు.

జయంత్ విశ్రాంతిగా నిద్రపోతున్నాడు.

అతని గురక వినిపిస్తోంది.

అప్పుడు గుర్తుతెచ్చుకున్నాను కుమార్‌తో గడిపిన ఆ కొద్ది క్షణా
లనీ....మళ్ళీ....మళ్ళీ

• • • •

"మమ్మీ....మమ్మీ! మనసుకో స్నేహం ప్రోగ్రాం వస్తోంది"
పప్పీ అరుస్తూ వచ్చి చెప్పాడు.

మల్లెపూలు కడుతున్న నేను వాటిని అలాగే వదిలేసి పరుగెత్తు
కెళ్ళాను.

ఒక చిన్న అమ్మాయి వచ్చీరాని తెలుగులో ఉత్తరాలు చదువు
తోంది. 'ళ' అక్షరం బదులుగా 'ల' అక్షరం పలకలేకకాదు ఫ్యాషనట. ఈ
విషయం నాకు శ్రీయ చెప్పింది. "సిల్లూ....పెల్లీ....గుల్లో" అని ఏంకర్
పర్సన్ అంటూంటే చెవుల్లో సీసం పోస్తున్నట్లు వుంటుంది. కానీ అలానే
అనడం స్టైలుట.

ఎక్కువగా ప్రేమలేఖలే వున్నాయి.

"నిన్ను లైఫ్ ఇన్‌స్టిట్యూట్‌లో చూసినది లగాయితూ...." అని
ప్రారంభం అయి చివర్న "ఈ ప్రోగ్రామ్ చూస్తే రేపు అంబికా హోటల్

దగ్గర వెయిట్ చెయ్యి అనో ఇందిరాపార్కు దగ్గర వెయిట్ చెయ్య
ముగుస్తున్నాయి.

వాకు చాలా అసహనంగా వుంది. మధ్య మధ్యలో పాటల

"ప్రియమైన మధూ అంటూ తన చిన్ననాటి స్నేహితురాలి

జయంత్‌గారు ఇలా రాస్తున్నారు."

నేను ఊపిరి బిగపట్టి వింటున్నాను

తేజా ఆనందంగా నావైపే చూస్తున్నాడు.

"మధుమతిగారూ మీరు ఎక్కడ వున్నా, మీ స్నేహితుర
చిరునామా రాయండి. మైత్రిగారి చిరునామా."

ఆమె చెపుతోంది. ఫోన్ నెంబరుతో సహా.

"నాకెందుకో ధైర్యంగా అనిపించింది. తప్పకుండా మ
చూస్తుంది లేదా ఆమె తెలిసిన వాళ్ళెవరయినా సరే చూస్తే చెప్తార

ప్రోగ్రాం అయిపోయింది.

నేను ఒంగి తేజాగాడ్ని ముద్దు పెట్టుకుని "థాంక్స్‌రా కన్న
అన్నాను.

"మరి క్యాడ్‌బరిసో?" అన్నాడు.

"లంచమా?" కోపంగా అన్నాను.

"కాదు....ప్రెజెంటేషన్" అన్నాడు.

వీడికి మంచి బతకనేర్చినతనం వుంది అనిపించింది.

మళ్ళీ మల్లెపూలు కడదామని వెళ్ళేసరికి అవి విచ్చిపోయి
కనపడ్డాయి.

విచ్చుకుపోయాకా వాటిని బంధించడం కష్టం. వెనక్కివెళ్ళే
నవ్వుతూచూసే వాటిని చేతిలోకి తీసుకుంటే చెయ్యంతా ప
వట్టాయి. ఆ సాయంత్రం వేళ చల్లని పరిమళం గదంతా నింపి
గుర్తుచేస్తున్నాయి.

వాటిని సూదులతో బాధించడం ఎందుకూ? గాజు పాత్రలో
వేసి టేబుల్‌మీద పెట్టాను.



కవి అన్నట్లు "మల్లెపూలు ధరించడానికీ, కుక్కల్ని పెంచడానికీ
అధికారం కొందరికే ఇస్తే బావుండు."

• • • •

దీనాకి పెద్దమ్మ వచ్చింది. ఎప్పుడూ పెద్దగొంతుతో గలగలా
మాట్లాడే పెద్దమ్మ నెమ్మదిగా లో గొంతుకతో మాట్లాడింది.

"కాసిని మంచినీళ్ళియ్యి" అంది.

మంచినీళ్ళతోపాటు కాఫీ కూడా తీసుకొచ్చాను.

"రాజారావుగారు పోయారు" అంది.

"అయ్యో!" నేను ఓదార్పుగా ఆవిడ భుజంమీద చెయ్యి వేసాను.

ఆవిడకీ రాజారావుగారికీ ఏ బంధుత్వమూలేదు స్నేహబంధం తప్ప.
భర్తపోయాక పెద్దమ్మ ఒంటరిదయిపోయింది. ఇంట్లోకి బజార్నుంది ఏదైనా
తెప్పించాలన్నా, రిపేర్లు చేయించాలన్నా ఆయన చటుక్కున చేయించే
వారు. ఏ ఆలంబనాలేని ఆవిడకి పెద్ద వయసులో ఆయన ఓ తోడు.
అలాంటి తోడు కాస్తా పోయింది పాపం!

"ఎలా పోయారూ?" అడిగాను.

"వాళ్ళ అబ్బాయి ఈసారి తనతో అమెరికా రావల్సిందేనని పట్టు
పట్టాడు. ఈయనకేమో ఇష్టంలేదు. అతను బలవంతంగా ఇల్లు అమ్మకానికి
పెట్టాడు. దాంతో కాస్త నలిగారు. స్ట్రోక్ వచ్చిందట. అవ్వాళ్టికి తీసుకెళ్ళే
లోగానేపోయారు. పుణ్యాత్ముడు" అంది.

ఆవిడ కళ్ళల్లో కొడుకుతో గొడవపడి విడిపోయినప్పుడు కూడా
కనిపించని దైన్యం కనపడింది.

"రోజూ ఉదయమే ఇంగ్లీషు పేపర్‌తో వచ్చేవారు. నేను తెలుగు
పేపర్ తెప్పించేదాన్ని. ఇద్దరం ఎక్స్‌చేంజ్ చేసుకుని చదువుకునేవాళ్ళం.
సాయంత్రం కాగి మార్నింగ్‌వాక్‌కి వెళ్ళేవాళ్ళం. తెల్లారితే బెంగగా వుంటోంది"
ఆవిడ గొంతు పూడుకుపోయి మాట్లాడటానికి సహకరించలేదు.

ఆ వెలితి కొన్నాళ్ళుంటుంది.

స్నేహానికీ ఇష్టపడడానికీ ఏ వయసూ అతీతం కాదు.

"నీ బోయ్‌ఫ్రెండ్ ఏమంటున్నాడు? సంగీత్‌లో పిక్చర్
మంటున్నాడా?" అని నేను ఆటపట్టించేదాన్ని.

ఒకసారి ఇంగ్లీషు పిక్చర్‌కి తీసుకెళితే సగంలో వచ్చేసా
చెప్పింది.

"ఇంగ్లీష్ పిక్చర్ స్వర్గంలో రంభతో కలిసి చూస్తారులే"
నవ్వించాలని అన్నాను.

"అవును. యూనో?" అంటూ మాట మొదలుపెట్తాడాయన.

"నాకు తెలుసు" అనేదాన్ని చిరాగ్గా.

ఇప్పుడు దేవుడు కనపడగానే 'యూనో?' అంటూ మొద
తాడు అంది ఆవిడ కూడా చిరునవ్వుతో.

నాకు మళ్ళీ మధు మాటలు జ్ఞాపకం వచ్చాయి.

"ఒకవేళ బతికినంత కాలం దగ్గరగా లేకపోయినా మనకి
వాళ్ళు చచ్చిపోయాకా మన స్వంతం అయిపోతారు. బతికి
కన్నా సన్నిహితులైపోతారు" అనేది.

"నాలుగురోజులు నా దగ్గర వుండు పెద్దమ్మా!" అన్నాను.

"రేపటినుండీ అసోసియేషన్‌వాళ్ళు వయోజనవిద్యా కేం
ప్రారంభిస్తున్నారు. రాజారావుగారు కంప్యూటర్స్ కూడా
చారు. ఎప్పుడూ "నేను లేకపోతే మీరేదీ సక్రమంగా చేయరు"
ఇప్పుడు ఆయన మాటలు నిజం చేయమంటావా? ఒద్దు....నన్ను వె
అంది.

ఆవిడ లేచి బ్యాగ్ భుజానికి వేసుకుని వెళుతుంటే చాలా
పైబడ్డట్లు అనిపించింది. రేపు ఉదయం గుడ్‌మార్నింగ్ చెప్పడానికి,
త్రాలు కబుర్లకీ ఆవిడ ఫ్రెండ్ లేదుకదా.

స్నేహితుల్ని పోగొట్టుకున్నవాళ్ళకే ఆ బాధ తెలుస్తుంది.

Life is a habit....మళ్ళీ కొత్త పరిచయాలూ, కొత్త
బతికేస్తుంటాం.

పప్పీని ఆఫీసునుండి తీసుకొచ్చాడు జయంత్. ఇంత
ఆఫీసునుండి అతను రావడం ఈమధ్యలో జరగలేదు.



తేజ పరిగెత్తుకెళ్ళి అడిగాడు. "డాడ్! షటిల్ ఆడదాం త్వరగా
ప్రెష్ అయి రా."

వాడికి డాడీతో షటిల్ ఆడాలని పక్కింటి పిల్లల్ని చూసినప్పు
కోరిక. పక్కింటాయన రోజూ పిల్లలతో షటిల్ ఆడ్తాడు.

"నో....ఈరోజుకాదు, పప్పీ అక్కని షాపింగ్‌కి తీసుకెళ్ళాలిట"
న్నాడు.

ప్లేట్లలో ఫలహారాలు పెడుతున్న నాకు మొన్నీమధ్య నాతో "ఆడ
ళ్ళు ఇలాంటి వాటికి మగాళ్ళమీద ఆధారపడకూడదు" అని అతనన్నదం
జ్ఞాపకం వచ్చింది.

"పోనీ....పప్పీ నేనూ వెళతాంలెండి" కావాలనే అన్నాను.

"నో....'మై' ఆంటీ! 'మా'తోనే వెళతాను. ఈ ట్రాఫిక్‌లో మనం
లో వెళ్ళడం కష్టం" అంది పప్పీ.

"పిచ్చిమొహమా! నీకు ఎలా చెప్పాలే?" బాధగా అనుకున్నాను.

"అయితే నేనూ వస్తాను" తేజ పేచీపెట్టాడు.

"అవును! వాడికి షూస్ కొనాలిట. వాడ్ని తీసుకెళ్ళండి" అన్నాను.

జయంత్ కాల్చేసేటట్లుగా నా వంక చూసాడు.

"నేను రెడీ అయి వచ్చేస్తాను వుండండి" అంటూ తేజ లోపలికి
పరిగెత్తాడు.

పన్ని పనిమనిషి వంట గదిలోంచి పిలవడంతో నేను లోపలికి
వెళ్ళాను.

కాసేపటికి వచ్చి చూస్తే బయట లాన్‌లో జయంత్, పప్పీ,
ప్రియా, తేజా షటిల్ ఆడుతున్నారు.

పప్పీ ఎగిరి ఎగిరి ఆడుతుంటే జయంత్ ఎంజాయ్ చేస్తున్నాడు. ఆమె
గుండెలు ఎగిరెగిరి పడుతున్నాయి. మరి! నేను దగ్గరికి వెళ్ళి "షాపింగ్‌కి
వెళ్ళడేం?" అన్నాను.

"ఇంకోరోజు వెళ్ళచ్చులే. పాపం పిల్లాడు అడిగాడుగా" అన్నాడు
జయంత్.

నాకు వంటింట్లోకి వెళ్ళి అట్లకాడ కాల్చి తీసుకొచ్చి వాత పెట్టాలి

అన్నంత కోపం వచ్చింది అతని మీద. వాడొస్తాడనే నరకి గ్రే కేన్సిల్.

"మా! రోజూ మార్నింగ్ ఆడదాం. నీకు బొజ్జ పెరగు వుంటుంది" ఆయాసంతో రొప్పుతూ అంది పప్పీ.

ఆయన బొజ్జతో దానికేవిటీ బాధ?

"ఓ....నీకు బొజ్జ ఇష్టం లేకపోతే అలాగే కానీ. ఏం పై జోకులా నవ్వుతూ నావైపు చూసాడు.

నాకు తలలో సన్నగా నొప్పి మొదలైంది. ఈ మధ్య వ్యక్తుల మధ్యనున్నా, ఇష్టం లేని మాటలు విన్నా, అలాగే నొప్పి రెండు మూడు రోజులుంటోంది.

ఈ పప్పీ గొడవేంట్రా బాబూ! పిల్లల కళ్ళముందు ఇంకా జరుగుతాయో! అని భయం వేసింది.

ఇంట్లో ఈడొచ్చిన పిల్లని పెట్టుకుని నేను కూరలకి వెళ్ళా భయంగా వుంది. ఈ కావలా బతుకు చాలా ఘోరం. నాకు అలా వని ఎవరితో చెప్పుకుంటానూ? ఎవరు అర్థం చేసుకుంటారూ?

వెన్నెల గచ్చుమీద పడి మెరుస్తోంది. చల్లని గాలి నా గుని పట్టి ఆకతాయిలా లాగుతోంది. ఆ అల్లరి ఇష్టమే అయి కొంగుని నిండా కప్పుకుంటున్నట్లు నటిస్తున్నాను.

ఎక్కడా శబ్దం లేదు!

ఇంట్లో పిల్లలూ, పక్క గదిలో టీవీ నిద్రపోతున్నాయి. ఎన్నెన్ని శబ్దాలు? తుపాకీ మోతలు, వెయ్యి గిటార్ల గింగిరాలు, పులు, పెడబొబ్బలు, నవ్వులు....మాటలు....మాటలు....

ఇప్పుడంతా నిశ్శబ్దం. నేనూ రాధా మనోహరంలాగే ఒక్కతి ఆకాశంలో పోట్లాడుకున్న తోడికోడళ్ళలా నిలబడ్డ నక్షత్రాలూ.... ఒంటరి చందమామా....ఆ నిశ్శబ్దంలో అడుగుల శబ్దం వినపడింది.

తలెత్తితే....కుమార్!

నేను లేవబోతే చెయ్యి చూపించాడు.

"వద్దు కూర్చోండి....మీతో మాట్లాడాలి" అన్నాడు.



అతను నా పక్కనే కూర్చున్నాడు.

"ఎందుకీ బాధ?" అడిగాడు.

"బాధా! లేదే!" మొహం మీద పడ్డ ముంగురులని పైకి తోసు టూ అన్నాను.

"ఇష్టమైన పూలనీ, గాలినీ, వెన్నెలనీ అనుభవించకుండా ఎవరి హి ఆరాటపడటం బాధగాక ఏవిటి?" అన్నాడు.

"నేనా....బాధా?" ఆశ్చర్యంగా చూస్తూనే వున్నాను.

"ఏవిటీ వెలితి?" అడిగాడు.

"ఔను. ఏవిటీ వెలితి? ప్రశ్నించుకున్నాను. చెప్పలేకపోతున్నాను. డం పాటలో అపశృతినీ, కొమ్మల్లో దాక్కుని పాడడాన్నీ భరించలేక పోతున్నాను. నిర్భయంగా కనిపించేలా నిలబడి అరిచే కాకులు నయమని స్తున్నాయి.

"ం కావాలో కళ్ళముందున్నప్పుడు అనుభవించలేక ఏవిటీ స్తి?" అతను మళ్ళీ అడుగుతున్నాడు.

అతను ముందుకు జరిగాడు. అతని చేతిని నా చేతివైపు చాపాడు. "కావాలంటే పట్టుకుని పైకి లేవచ్చు. కానీ ఆలంబన అవసరమా....ఆలో కోండి?" అన్నాడు.

ఆ చెయ్యి, నాకు అందేటంత దూరంలో వుంది.

"మీరు....మీరు ఎందుకిలా ప్రవర్తిస్తారూ? మనుషులకి దూరంగా టుకుంటారూ? మీరే....మీరే....నా బాధకి కారణం!" అరిచాను.

అతను నవ్వుతున్నాడు.

"ఎందుకా నవ్వు?"

"ఆత్మని బాధపెట్టుకుని ఎవరోన్ని కారణభూతుల్ని చేస్తుంటే నవ్వొ స్తోంది" అతను లేచి నిలబడ్డాడు.

"ఆగండి!"

అతను ఆగలేదు. జేబుల్లో చేతులు దాచుకుని వెళ్తుంటే వెన్నెల్లో హాటుగా పొడవాటి నీడ పడ్తోంది.

"అదేవిటీ....వెనక కూడా నీడల్ని చూడచ్చా?

ఎక్కడో గంటలు....సైరన్ మోత!

నా మీద బరువుగా ఏదో పడింది. ఉలిక్కిపడి కళ్ళు తెరిచా

జయంత్ పక్కకి తిరిగి నామీద చేతిని వేశారు.

నేను ఉలిక్కిపడి కళ్ళు తెరిచి....కలని పోగొట్టుకున్నందుకి పడ్డాను. ఇంక కాసేపు ఉలిక్కిపడకుండా వుంటే కల అలాగే కం అయ్యేది కదా!

అయినా కుమార్ ఎందుకొచ్చారూ? వచ్చి ఏమన్నారూ? ఎం వెళితే? ఎందుకీ బాధ? నీ బాధలకి ఎవర్నో కారణభూతుల్ని చేస్తా అని అడిగాడు.

బాధ! అవును బాధే. ఇష్టమైనవాటిని అనుభవించలేకపోవ స్వేచ్ఛ లేకపోవడమే. ఖైదు బాధగాక ఏవిటి?

జయంత్ మొహంలోకి చూసాను.

ఎంతో నిశ్చింతగా వుంది.

నా మొహం నిద్రలో అయినా అంత నిశ్చింతగా వుంటుందా!

డోర్‌బెల్ మోగుతోంది. పాలవాడనుకుంట.

పాలు పోయించబోతుంటే....ఆ పాల ధారల్లో....వెన్నె మెట్లమీద కుమార్ జ్ఞాపకం వచ్చారు. కలలెందుకొస్తాయి?

ఎందుకొచ్చినా సరే. కలలు కనపడని గాయాలకి ఆయిం మెంట్లు!

మధ్యాహ్నం మూడు గంటలప్పుడు ఫోన్ మోగుతోంది. చీ రమీద అద్దాలు కుడుతున్నాను. చీర పక్కనపెట్టి లేచొచ్చి తీసేసరి పోయింది. ఎవరో....ఒకవేళ జయంత్ అయితే 'ఎక్కడికెళ్ళా' అలుగుతాడు. కార్డ్‌లెస్ తీసుకుని వచ్చాను.

అతను ఫోన్ చేస్తే నేను పలకాలి. అతను ఇంటికొస్తే కని అతనికి ఇష్టమైనవి నేను వండాలి. కోరిక కలిగితే తీర్చాలి. నాకు బాగుంటాయి. నా ధర్మాలే కాదు....నా ఇష్టాలు కూడా అవే! అలాగే అతనితో ఎక్కడికైనా నాకు ఇష్టమైనప్పుడు వెళ్ళాలనీ, చనువు



సం పెంగ గుబుర్లో బంగారు పిచ్చుక గుడ్లుపెట్టిందని అనో....తేజా బుక్‌లో టీచర్ 'వెరీగుడ్' అని రాసిందనో....చెప్పాలనిపిస్తుంది.

వెంటనే "అమ్మా....ఇప్పుడు అది ఫోన్ చేసి చెప్పాలా? అంత అర్జెంటా?" అంటాడు.

తెగిన దారాన్ని పుటుక్కున తుంచేస్తాడు. అతను ముద్దు పెట్టుకో వస్తే నేను మొహం తిప్పుకుంటే అతను పడ్డ బాధ....నేను ప్రతి క్షణం పడుతున్నాను. అతను నన్ను తేలిగ్గా తీసి పారేసినప్పుడల్లా పడ్తున్నాను.

నేను వచ్చి కూర్చోగానే మళ్ళీ ఫోన్ మోగింది.

"హలో...." అన్నాను.

"మైత్రిగారా?"

"అవునండి....మీరెవరూ?"

ఫోన్ పెట్టేసిన ధ్వని.

అది ఆడగొంతు. ఆ గొంతుని బట్టి వయసు అంచనా వెయ్యాలని ప్రయత్నించాను. కొద్దిగా వణుకూ, బొంగురుతనం కలిసి వున్నాయి.

ఎవరో, ఏవిటో, రాంగ్ నెంబర్ కాదు. నా పేరే అడిగారు.

మళ్ళీ కుట్టుకుంటూ కూర్చున్నాను.

ఉరికూరికే ఫోన్ వైపే చూస్తున్నాను. నాకు నిన్న మనసుకో స్నేహం ప్రోగ్రాంలో నా ఫోన్ నెంబర్ చదవటం జ్ఞాపకం వచ్చింది. అతను మధునేమో!!! నో....మధు కంఠం ఎన్నేళ్ళయినా నేను గుర్తు పట్టేస్తాను. ఇది మధు గొంతు కాదు. మొదటిసారిగా 'అయ్యో....ఈ ఫోన్‌కి కాలర్ ఐడీలేదే అని బాధపడ్డాను. రేపే పెట్టించాలి అని కూడా అనుకున్నాను.

ఆరోజు చదివేసిన పుస్తకాలు మార్చడానికి లైబ్రరీకి కూడా వెళ్ళ లేదు. ఫోన్ మళ్ళీ వస్తుందేమో అన్న ఆశ!

పిల్లలు స్కూలునుండి వచ్చాక తేజాకి చెప్పాను. "మధు ఫోన్ చెయ్యలేదురా. కానీ ఒక ఫోన్ వచ్చి నా పేరు చెప్పగానే కట్ అయింది."

శ్రీయ చేతులు తిప్పుతూ అంది. "అమ్మా....ఐయామ్ గెట్టింగ్

పిక్....లీవిట్ మమ్మీ. ఆ మధుమతి బతికి వుంటే చేసేది. వచ్చే
వస్తుందా? మీ పేరెంట్స్ ఎడ్రెస్ ఆవిడకి తెలుసుగా?"

ఔను....లాటికే! ఒకవేళ శ్రీయ అన్నట్లు మధు....ఆలోచిం
పించలేదు. మనసంతా చేదుబారింది.

ఫోన్ మోగింది.

ఒక్క ఉదుటున వెళ్ళి తీసాను.

"హలో ఆంటీ! నేను సాకేత్‌ని. శ్రీయని పిలుస్తారా?"

"ఆ!"

నేను కార్డ్‌లెస్ తీసుకెళ్ళి శ్రీయకిచ్చాను.

అది విరగబడి నవ్వుతూ మాట్లాడ్తోంది. నాకు విసుగ్గా అనిపిం
రోజూ ఏవుంటాయి అన్ని నవ్వొచ్చే కబుర్లు? నా ఫ్రెండ్‌షిప్
ఇంతే విసుగు అని గుర్తొచ్చింది.

నేనూ మధూ ఇలా గంటలు గంటలు వేస్టుచేసే వాళ్ళమా? లే
ఎన్నెన్నో పనికొచ్చే పనులు చేసేవాళ్ళం.

"మైత్రీ! ఈ పనికి రావనుకున్న పౌడర్ టిన్నులతో పెన్‌స్టాం
చెయ్యచ్చు తెలుసా? ఈ ఊలుతో గులాబీ పువ్వులు చెయ్యచ్చు తెలు
ఎప్పుడూ ఏదీ పనికిరాదని ఒప్పుకునేది కాదు.

నేను చేతిలో పత్రిక పట్టుకుని చదువుతుంటే తను కొత్తరకం
వంటలు చేసేది. ఎవరు ముందు రుచి చూస్తారు? పిట్టగోడ దగ్గర
ఎవరో ఒకర్ని పిలిచి "పాపా....నీ లంగా భలే బావుందే.
ఇది తిని ఎలా వుందో చెప్పు?" అనేదాన్ని.

మధు పకపకా నవ్వేది.

ఆ పిల్ల తిని బావుంది అనేదాకా ఆతృతగా చూసేవాళ్ళం.

ఒక్కోసారి బావుండేవి కావు.

"మీ నానమ్మకి పెట్టు" అని నవ్వేది.

నానమ్మ మధుని అస్తమానం ఏదో ఒకటి అనేది. అయినా
ఆవిడకి మాత్రం కర్జూరం ఇష్టం అని కొనితెచ్చేది.

"మునలిదానికెందుకు తెస్తావు?" కోపంగా అనేదాన్ని.



"నాకు మంచి ఫ్రెండ్‌నిచ్చిందిగా...." నా బుగ్గలు సాగదీస్తూ
...ది.

ఎవరిమీదా కోపం వుండేది కాదు. ఎవరిదీ తప్పు అనేది కాదు.
...ఆనందం....సాయంత్రాలు కొంగల బారుల్ని చూసినా, నీటిలో పడి
...పైకెత్తే గేదెల్ని చూసినా....వానలో తేలే కాయితపు పడవల్ని
...ఎంత ఆనందం?

మధూ! నేనూ నీలాగా ఆనందాన్ని వికాలం చేసుకుంటాను. నా
...అంతా ఈ ఇరుకు గోడల మధ్య జయంత్ మూడ్స్‌తో ముడి
...వుండకుండా చూసుకుంటాను అనుకున్నాను.

కుమార్ గుర్తొచ్చాడు. ఏదీ నిన్నటి స్వప్నం?

మళ్ళీ వస్తే చెప్తాను. నా వెలితి ఏవిటో తెలిసింది. స్నేహం లేక
...తం.

• • • •

పప్పితో అన్నీ గొడవలే. ఏవీ నచ్చవు. ఏ కూరైనా 'నేను
తినాను' అనదు. "ఇదా! అబ్బా....ఆంటీ బోర్' అంటుంది.

జయంత్ వుంటే "మైత్రీ! నీకీమధ్య వంటమీద కూడా శ్రద్ధ వుండ
లేదు. తనకిష్టమైనవి చెయ్యచ్చుగా" అంటాడు.

"ఆ అమ్మాయి ఏ కూర వండినా అందులో ఫాట్ వుందనో,
...లో కారం ఎక్కువనో తినదు. "నాన్‌వెజ్ నేను చెయ్యను" ఖచ్చి
తంగా చెప్పేసాను.

"పప్పీ! ఈ పూటకి తినేసెయ్. సాయంత్రం డిన్నర్‌కి తీసుకెళ
తాను" అన్నాడు.

నాకు ఒళ్ళు మండిపోయింది.

"ఎన్నిరోజులు డిన్నర్లకి తీసుకెళతారూ?" అడిగాను.

"వీక్లీ టూ, త్రీ టైమ్స్....ఓకే?" ఆమె బుగ్గ పట్టుకుని అన్నాడు.

"హా....యూ ఆర్ స్వీట్" ఆయన మెడచుట్టూ చేతులేసి వేళ్ళా
డింది.

"పప్పీ! ఇంకా చిన్నపిల్ల చేష్టలేవిటి? పెద్దదానివయ్యా
మావయ్య మీద పడకూడదు" చిరాగ్గా చెప్పాను.

"ఏయ్....ఏమిటా బుర్ర తిరుగుడు మాటలు? నాకిం
పిల్లే" నన్ను కోపంగా చూస్తూ అన్నాడు జయంత్.

"మై ఆంటీవన్నీ పాతకాలం మాటలు. జస్ట్ లైక్ మై
మదర్" పప్పీ నవ్వింది.

శ్రీయ కాలేజ్‌కి తయ్యారయి వచ్చింది. టైట్స్‌మీద పే
షర్ట్ పిటపిటలాడుతోంది. దాన్ని చూడగానే నేను కంట్రోల్
పోయాను.

"ఏవిటే ఆ బట్టలూ? సిగ్గులేదూ? పైట వేసుకోకపోతే
య్యింది. ఇలా ఎగ్జిబిట్ చేస్తూ తిరగాలా. ముందు విప్పి పేరేవి
వున్నవి వేసుకో" అని అరిచాను.

"దాడీ! చూడు మమ్మీ!" అది గారాంగా తండ్రికి కంప్లయి
చేసింది.

"మైత్రీ! నీకు దెయ్యం పట్టిందా? ఏమైందిప్పుడు దాని డ్రె
అడిగాడు జయంత్.

"మీరు వూర్కోండి. కనీసం నా కూతురికైనా నన్ను బు
కోనీయండి. లేకపోతే అదీ ఇలాగే ఇంగితం లేకుండా నడుచుకో
ర్తిస్తే తల్లి చెప్పలేదని నన్నే అంటుంది లోకం" అన్నాను.

"నోర్ముయ్!" జయంత్ తన ముందున్న ప్లేట్ నా మీ
రేస్తూ అరిచాడు.

పప్పీ ఏడుస్తూ గదిలోకి పరిగెత్తింది.

శ్రీయ బిత్తరపోయి చూస్తోంది.

జయంత్ లేచి నా దగ్గరకొచ్చి "ఏమైంది నీ సభ్యత? ఇంటి
వాళ్ళని ఇలాగేనా అవమానించడం. ఇంగితం నీకుందా?" అన్నాడు

"దాని ప్రవర్తన నాకు నచ్చడంలేదు. బుద్ధి చెప్పే హక్కు నా
కనీసం నా పిల్లకైనా చెప్పుకోనీరా? నేను ఒళ్ళంతా కనబడే డ్రె
వేసుకుని తిరిగితే మీరు వూరుకుంటారా?" వెనక్కి తగ్గకుండా



"యూ....మేనర్‌లెస్ బ్రూట్" జయంత్ చెయ్యి ఎత్తబోయాడు.
"పెళ్ళాం మీద చెయ్యెత్తేవాడు. మేనర్స్ వున్నవాడా? నేను
నా?" కోపంగా అడిగాను.

అతను కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ శ్రీయవైపు చూసాడు.
"ఛీ....పప్పీ కూడా శ్రీయలాంటి పిల్లే. దానిమీద నీకిలాంటి దురు
లా?" అన్నాడు.

"నావి దురుద్దేశాలా? మీరు గుండెలమీద చెయ్యేసుకుని చెప్పండి.
డని కూరలు నచ్చలేదంటే వారానికి మూడుసార్లు డిన్నర్‌కి బయటికి
ఎతారా?" అడిగాను.

"ష్....పప్పీ వింటుంది...." నా నోటిమీద తన చేతిని వుంచి
న్నాడు.

"అందుకే అన్నారు. పార్ట్‌నర్స్‌కి టేస్‌లెంత్ కలవాలి, లేదా
స్టేటస్ వుండాలి" అన్నాడు.

"ఎందులో?" నిలదీసాను.

"సంస్కారంలోనా? మీరు పరాయి పిల్లముందు నామీద చెయ్యి
తారు. నేను మిమ్మల్ని నా వాళ్ళముందు తేలికచేసి మాటైనా మాట్లాడ
నా? నేను కళ్ళారా మీ ప్రవర్తన చూసినా అనుమానించకూడదు. మీరు
నా ఎవరైనా లిఫ్ట్ ఇచ్చినా నామీద నిందలెయ్యవచ్చు. ఇదేనా ఈక్వల్
టస్ అంటే?" అడిగాను.

"ఏయ్....ఆపు. పిల్లలు వింటారనికూడా లేదా నీకు?" కళ్ళు ఎర్ర
స్తూ అన్నాడు.

"కొన్ని విషయాలు ఎదిగే వయసులో తెలుసుకోవడమే మంచిది.
మా నానమ్మలూ, అమ్మలూ కూర్చోబెట్టి పరాయి మగాళ్ళ ముందు ఇలా
ప్రవర్తించకూడదూ, అలా మాట్లాడకూడదూ అని చెప్పలేదు. వాళ్ళ
మ ముందు దాపరికం లేకుండా మాట్లాడుకోవడం వినే ప్రపంచం గురించి
తెలుసుకున్నాను" అన్నాను.

"ఉద్ధరించావు. ఇంక ఆపు. శ్రీయ ఏమనుకుంటుంది? రేపు మా

అక్కకి పప్పీ ఈ విషయం చెప్తే ఏమనుకుంటుంది? నన్నో వాచ్
జమకర్తారు మా బావగారు" అన్నాడు.

"వాళ్ళు ఏమనుకుంటారో తర్వాత....ముందు మీ గురించి
పగలూ, రాత్రీ కలిసి వుండి కాపురం చేసే భార్య ఏమనుకుంటుందో
తెలుసుకోండి" వెటకారంగా అన్నాను.

"ఛీ....నిన్నూ...." అనేసి "పప్పీ!" అని పిలుస్తూ పైకి వెళ్ళ

నేను శ్రీయకోసం చూస్తే అది అక్కడలేదు.

కాసేపటికి బట్టలు మార్చుకుని వచ్చింది.

"వెళ్ళొస్తావమ్మా!" అంది భయంగా.

లూజ్ కాటన్ షర్ట్‌లో శ్రీయని చూసేసరికి నాకెంతో ఆనం
అనిపించింది. నామీద నాకు కాన్ఫిడెన్స్ వచ్చింది.

ఆ నిమిషాన జయంత్, పప్పీల ముందు నాకు అమ్మగా ఒక
గౌరవం ఇచ్చినట్లనిపించింది.

"థాంక్యూ శ్రీయా!" అన్నాను.

జయంత్, పప్పీని ప్రతిమాలీ, బామాలీ తనతో తీసుకెళ్ళ
శ్రీయని డ్రెస్ మార్చుకుని వుండడంతో ఒక రకంగా చూసింది పప్పీ

అధికారాలు సుపయోగించుకోకపోవడం కూడా ఒక రకంగా
అనుకున్నాను.

• • • •

తేజా స్కూలు నుండి వచ్చి బట్టలు కూడా మార్చుకోకుండా
గదిలో కూర్చుని ఏదో చేస్తూ కనిపించాడు.

"రా నాన్నా! టిఫిన్ తిందువుగానీ" పిలిచాను.

"మమ్మీ!" తలెత్తి నవ్వుతూ పిలిచాడు.

వాడి మొహంనిండా ఆయిల్ పెయింట్స్ అంటుకుని వున్నా
చుట్టూ బ్రష్షులూ, ఫెవికాల్, కాయితాలూ పేర్చుకున్నాడు. గదంతా
తీగా వుంది.

"ఎలా వుందో చూడు" అన్నాడు తను చేస్తున్నదాన్ని చూపి
చార్ట్‌మీద పురివిప్పిన నెమలి! దాని పింఛానికి నన్నని కొంత



అవర్చి రంగులేసాడు. ఇంకా కళ్ళు పెట్టడానికి కాయితాలు కత్తి
వున్నాయి.

"ఏదైనా ప్రోజెక్ట్ వర్కా...." ఆశ్చర్యంగా చూస్తూ ముందుకి

"అవును" అన్నాడు.

"ఏం ప్రోజెక్ట్?" అడిగాను.

"మదర్స్ ప్రోజెక్ట్" నవ్వాడు.

"అంటే?" కళ్ళు చిట్లించాను.

"మా మమ్మీ బర్త్‌డే గ్రీటింగ్ కార్డ్ తయారుచేస్తున్నాను"
న్నాడు.

అవును....రేపు నా పుట్టినరోజు.

"వావ్....ఎంత బావుందో" ఆనందంగా అని వాడి బుగ్గలమీద
ముద్దు పెట్టుకున్నాను.

ఎప్పుడు వచ్చిందోగానీ శ్రీయ నా వెనకాల నిలబడి "అది
? ఏడిసినట్లుంది. అయినా పది రూపాయలు పెట్టి కొనిస్తే పోయే
ఇలా రూం అంతా పాడు చెయ్యాలా?" అంది.

తేజా అక్కకేసి కోపంగా చూసి వూరుకున్నాడు. నేనక్కడ లేక
పరిస్థితిలో తీవ్రత పెరిగేది. దాని జుట్టు వాడి చేతిలోకొచ్చేది.

"శ్రీయా....వాడు టిఫిన్ కూడా తినకుండా అమ్మకోసం ఇంత
గా, ప్రేమగా తయారుచేసిన దానిముందు ఎన్ని వదిపాయాల గ్రీటింగు
లైనా తీసికట్టే! ఇవన్నీ మీ నాన్నలా నీకు అర్థం కావులే" అన్నాను.

"మీ ఇద్దరికీ కాస్త పిచ్చి" హేళనగా అనేసి వెళ్ళిపోయింది.

'అవును' తేజకి నా పోలికే వచ్చింది. ఇంత సున్నితత్వం, భావు
అర్థం చేసుకునే పార్టనర్ దొరుకుతుందా? వాడి భవిష్యత్తుపట్ల
గా నాకు బాధేసింది. వాడి తలని దగ్గరగా తీసుకున్నాను.

"నిజంగా బావుందా అమ్మా" బొమ్మని అన్ని ఏంగిల్స్‌లో చూసు
టూ అడిగాడు.

"నీ మనసంత అందంగా వుందిరా కన్నా! నువ్వు
కాళ్ళూ, చేతులూ కడుక్కో. నేను టిఫిన్ తెచ్చి తినిపిస్తాను" అ

"నేను డాడీని అడిగి ఫైవ్ హండ్రెడ్ రుపీస్ తీసుకున్నా
జ్యూయలరీ బాక్స్ కొందామనీ. కాంప్లిమెంట్స్ అన్నీ వాటే
వెయ్యకు" శ్రీయ ఇది విని అరిచింది.

నవ్వుతున్నాను. పిల్లలకి నా బర్త్‌డే గుర్తుంది సరే....వాళ్ళ
గుర్తుందా అనీ....

తేజా బాత్‌రూంలోకి వెళ్ళగానే శ్రీయ అరుపులు
"గదంతా అసహ్యం చేసి వెళ్ళాడు! నువ్వు వాడ్నేమీ అనవు.
ఒక చున్నీ మంచంమీద పారేసినా అరుస్తావు. నీకు పార్షియాలిటీ
టేనే ప్రేమ."

దాని అరుపులన్నీ నా ప్రేమ కోసమా. అయితే
ఎందుకూ? వాడిలా ప్రేమగా అదీ దగ్గర చేరచ్చుగా. రాదు....
దాని మనసులో ఏముందో తెలుసుకుని దగ్గరగా తీసుకోవాలి.
అనకమ్‌ఫర్ట్....అభద్రతాభావం భరించలేక వాడ్ని తిడుతూనే

నేను శ్రీయని దగ్గరగా తీసుకున్నాను. టక్కున అరుపు
పింది. ఎడమచేత్తో నన్ను దూరంగా నెట్టింది. చాలా చిన్నగా....
చిన్న ఈగో. నేను దాని భావం అర్థం చేసుకున్నందుకు సిగ్గు

"శ్రీయా! తమ్ముడ్ని తిట్టకు. వాడు అల్లరిచెయ్యాలి.
నీ అల్లరి నాకు ఇబ్బందిగా వుంది. కాస్త దూరంగా వెళ్ళి చెయ్య
చెప్పాలి. కానీ చెయ్యద్దనే హక్కు మనకి లేదు. మనం ఆ
చెయ్యలేదూ!" అన్నాను.

"అని భరించమంటావా?" కోపంగా అంది.

"నేను రేడియోలో పాత పాటలు వినడం, నువ్వు నీ ఫ్రె
పెద్దగా కబుర్లు చెప్పడం వాడికీ ఇబ్బందిగానే వుంటాయి. వాడు
ఎస్ ఛానెల్ చూస్తానంటే నువ్వు స్టార్‌మూవీస్ పెట్టినప్పుడు
ఊరుకోవడం లేదూ? అందరికీ ఇంట్లో ఈక్వెల్ ఇంపార్టెన్స్
నచ్చచెప్పాను.



శ్రీయ తన మొహాన్ని నా భుజానికి ఒత్తి కళ్ళు మూసుకుంది.
ఆ చర్యలో 'నేను వాడిలా వుండలేకపోతున్నాను. అదే నా బాధ'
అర్థం కనిపించింది.

శ్రీయని విడిపించుకుని కిందపరిచిన చార్ట్ చేతిలోకి తీసుకున్నాను.
నెమలి పింఛం అరబోసుకుంటోంది. ఎందుకు విప్పుతుందో....
పూగుతుందో ఎంతమందికి తెలుసు? ఆడ నెమలిని ఆకర్షించడాని
నిజమేనా? అయితే సృష్టికి ప్రతిసృష్టి చేసే ప్రతి చర్యా
....శృంగారమే పెద్ద కళ. ఆవు గడ్డి మేసినంత హడావిడిగా
ఎందుకు వాడతారో?

గుర్తొచ్చాడు. ఎప్పుడూ ఆనందంగా వుంటాడు. ఆఫీస్‌లో
పనితో చుట్టూ వున్న అమ్మాయిల్లో ఆనందం వెతుక్కుం
ఇంట్లో వున్నప్పుడు ఇష్టమైతే నాతో, లేదా పిల్లలతో వుల్లాసంగా
మూడ్ బాలేకపోతే హాయిగా మా మీద ఎగిరి, తిట్టి, అలిసి
నిద్రపోతాడు.

"వస్తుంటే దార్లో కారు కింద ఎవడో పడబోయాడు. కలలు కంటూ
న్నట్లున్నాడు. నీలాంటి వాడే! పిచ్చి వెధవ. మీరంతా భావుకులం
టారు. ట్రాన్స్‌లో వుంటారు. పిచ్చి వాళ్ళు....అంతా నీ వల్లే"
నా మీద నాకు సంబంధం లేని వాటికి అరవగలడు.

ఎంత గొప్ప వరం! నిజంగానే నా భావుకత్వం అతన్ని నిశ్చింతగా
దు. పాపం ఎక్కడో చదివాను.

"When a woman is perfectly sano, head screwed
tight full of culture and art, and has a vote, and
that, it is impossible to de with her."

ప్రొద్దుటే దేవుడికి హారతిస్తూంటే అతను గుర్తొచ్చారు. తం
కళ్ళు మూసుకుని పాట పాడుతున్నాను. "తల్లి తండ్రి గురు దైవము
...తల్లి తండ్రి గురు....దైవము నీవనీ తలచి" అంటూ పాడు
మళ్ళీ గుర్తొచ్చారు.

నైవేద్యం పెడుతుంటే ఎందుకో ఆ రూపం మళ్ళీ క
ళ్ళింది.

"మైత్రీ!" జయంత్ పిలుస్తున్నాడు.

"ఆ....వస్తున్నా" టపటపా చెంపలు వేసుకుని బయటికి వె

"ఇదిగో....విన్న నేనూ పప్పీ బజారుకి వెళ్ళినప్పుడు
కొన్నాము" నా చేతికి ప్యాకెట్ అందించాడు.

ఆ నిముషందాకా నాకు వాళ్ళిద్దరూ కలిసి బజారుకి వెళ్ళ
నాకు పప్పీని చూస్తుంటే ఈర్ష్యలేదు. భయం మాత్రమే. ఎందుకం
అతపిల్లందిగా.

"ఎలా వుందీ?" పప్పీ అడిగింది.

"బావుంది" అన్నాను. ఒళ్ళంతా కనబడేట్లు పల్చి
చీర.

శ్రీయ వెంటనే "మమ్మీ ఇలాంటివి కట్టదు" అంది.

"చాలా లేటెస్ట్ డిజైన్ తెలుసా?" పప్పీ అంది.

"ఇంత ట్రాన్స్పరెంట్ శారీ మమ్మీ కట్టదు" అంది శ్రీ

"అవును....మీ అమ్మవన్నీ ముసలమ్మ చేస్టలు"
జయంత్.

"మమ్మీ బర్త్‌డే. మమ్మీకి ఇష్టమైన శారీ మమ్మీని తీసు
వ్వచ్చుగా!" అంది శ్రీయ.

నేను ఆశ్చర్యంగా చూసాను.

"ఇప్పటికైనా ఏమైంది. ఈరోజు సాయంత్రం మళ్ళీ
అన్నాడు విర్లక్ష్యంగా జయంత్.

"ఇది పప్పీనే కట్టుకోమను పాపం. ఇష్టపడి కొనుక్కుం
ప్యాకెట్ పప్పీ ఒళ్ళో పడేసింది.

"శ్రీయా!" నేను కోపంగా పిలిచాను.

పప్పీ కోపంగా జయంత్‌తో "మా! నేను చెప్పలేదూ. నే
'మై' అంటీకి ఇష్టం వుండదనీ. 'శ్రీ' కూడా వాళ్ళమ్మలాగే టర్
అంది.



"మరి 'తే' సంగతో?" తేజాగాడు అడిగాడు.

"నీకు రెండక్షరాల పేర్లు పలకాలంటే కూడా బద్ధకమేనా 'పా'
ళ్ళా?" వెక్కిరించాడు.

శ్రీయ పకపకా నవ్వింది. నాకూ నవ్వొచ్చింది.

జయంత్ విసుక్కున్నాడు. "ఏవిటా నవ్వు? మైత్రీ, వెళ్ళి టిఫిన్
ట్టు."

"సాయంత్రం మనం బయటికి వెళుతున్నామా?" శ్రీయ జయంత్‌ని
డిగింది.

"డిన్నర్‌కా? పప్పీకి ఈరోజు ఆలస్యం అవుతుందనుకుంటా"
న్నాడు.

"సింప్లీ ఇంపాజిబుల్" పప్పీ తలెగరేసి చెప్పింది.

అది వినటోనుకుని తిరగడం కాదు గానీ డైనింగ్‌టేబుల్ మీద
ప్పి గిన్నెల్లో తల పెంట్రుకలే.

"నేను మన ఫ్యామిలీ గురించి అడుగుతున్నాను" శ్రీయ అసహ
నంగా అంది.

"పప్పీని వదిలేసా?" జయంత్ మందలింపుగా అన్నాడు.

"మరి మమ్మీ బర్త్‌డే పప్పీ ఆఫ్‌రోజు పెట్టుకోవాలా?" తేజా అడి
గాడు.

"ఎక్కడికీ వద్దు. గొడవ చెయ్యకండి" అన్నాను.

"వెళ్ళాల్సిందే" శ్రీయ పంతంగా అంది.

"మరి పప్పీ ఏం తింటుందీ?" అడిగాడు జయంత్.

"ప్రొద్దుటివి వుంటాయిగా" అన్నాడు తేజ.

"వండుకోమను" అంది శ్రీయ.

జయంత్ నావైపు చూశాడు. ఆ చూపులో 'బాగా నేర్పిస్తున్నావ్'
అన్న భావం వుంది. నాకెంతో గిల్టీగా అనిపించింది.

"శ్రీయా! ఇంకోరోజు వెళదాం సరేనా?" అన్నాను.

"పోనీ డేడీకి కుదరకపోతే మనం వెళ్దాం" అంది.

"దట్స్ గుడ్. వెళ్ళండి" రిలీఫ్‌గా అన్నాడు జయంత్.

అతనికి డిన్నర్‌కి మాతో రావడం అంటే కేవలం గ చెయ్యడం అని మాత్రమే. అదే వేరే కంపెనీతో అయితే భోజ మిగతావి ఎంజాయ్ చేస్తాడు.

కుమార్ మళ్ళీ గుర్తుకువచ్చాడు.

"కార్లో నిన్ను ముద్దు పెట్టుకున్నాడా? నిజం చెప్పు!" అడిగాడు ఆ రాత్రి.

కార్లో డ్రైవ్ చేసేటప్పుడు ఎడమచెయ్యి నా భుజాలచుట్టూ నన్ను తనవైపు లాక్కుని ముద్దుపెట్టుకుంటాడు జయంత్. ఇన్నిసార్లు తీసుకెళ్ళాడు.... శ్రీరామచంద్రా.... అలాంటి స్వామీ! అనుకున్నాను.

"మమ్మీ! నోరు తెరు" తేజా నోట్లో చక్కెరపొంగలి పె

వాడు అలా నోట్లో పెట్టాలనుకోవడమే చక్కెర పొంగలి తియ్యగా వుంది!

"నేనూ వస్తున్నాను డేడీ.... వెయిట్ చెయ్యండి" శ్రీయ జారీ చేస్తున్నట్లు అని గబగబా తింటోంది.

పప్పీ అసహనంగా వాచ్ చూసుకుంటూ నిలబడింది.

ఆ అమ్మాయి కళ్ళల్లో విసుగు చూస్తుంటే అసలు జయంత్! మధ్య వీళ్ళందరూ ఎవరు? అన్నట్లుగా వుంది.

జయంత్ వెళ్ళేముందు నా దగ్గరికొచ్చి నా గెడ్డం ఎత్తి "వి హేపీ బర్త్‌డే" అని చటుక్కున బుగ్గమీద ముద్దుపెట్టాడు.

అందరూ చూస్తుండగా నాకెంతో సిగ్గేసింది. అంతలోనే అనిపించింది.

"థాంక్యూ!" అన్నాను.

"హే!" తేజా చప్పట్లు కొట్టి అరిచాడు.

శ్రీయ నవ్వు ఆపుకుంటూ "ష్!" అని తమ్ముడ్ని మంద

"మా.... వస్తావా.... నన్ను ఆటోలో వెళ్ళమంటావా?" చింది.



ఆ అమ్మాయి కనుబొమలు ఒంపు తిరిగిన తీరు నన్ను అయో లో పడేసాయి. ఈ పిల్ల కొంపదీసి జయంత్ మీద లేనిపోని ఊహలు గోవడంలేదు గదా అనిపించింది.

"బై!" జయంత్ కదిలాడు.

జయంత్‌కివన్నీ సరదా. ఆ అమ్మాయి అలిగితే సరదా.... నేను పడితే సరదా.... కానీ ఆ పిల్ల పరిస్థితేమిటి? మగాడి సరదాల ఎప్పుడు తెలుసుకుంటుంది?

"ఈరోజు నువ్వు చేసిన స్వీటు చాలా బావుంది మమ్మీ!" తేజ బు చెతుతూ చెప్పాడు.

నా వంట అందరికీ ఇష్టమే. కానీ తేజ ఒక్కడే బావుంటే వెంటనే తాడు. అలా చెప్తే ఎంత ఉత్సాహం? ఉద్యోగిని అతని అధికారి మెచ్చుకోడు.... అతనికి కొమ్ములొస్తాయని. అత్తగారు కోడలు మైనదని ఎప్పుడూ అనదు.... పొగరు పెరుగుతుందని. పనిమనిషి కలదని యజమానురాలు ఎన్నడూ అనదు.... జీతం పెంచమంటుం చిన్న గుర్తింపు.... ఒక అభినందన జీవితాన్ని ఎంత శక్తివంతంగా దిద్దుతాయి? ముఖ్యంగా ఎన్నో గంటలు వంట ఇంట్లో మగ్గి వంటచేసే కి.... భర్త మెచ్చుకోలు చూపు చాలు. ఈ మాట వింటే చలం పడేవారు.... మాంసంకొట్టు ముందు ఆశగా చూసే కుక్కలా ఈ వాళ్ళు.... అంటూ!

ఎవరో తిని ఆనందిస్తారని కాదు.... నీకు ఎవరు తింటే ఆనం వాళ్ళకే ఇవ్వరాదూ? అంటాడు.

కాళ్ళకి పసుపు రాసుకున్నాను. పట్టీలు పసుపు రాసిన పాదాల ధగధగలాడుతున్నాయి.

ఇన్నేళ్ళూ నన్ను ఆనందంలో, అమరత్వంలో, బాధల్లో, దుఃఖాల్లో, ల్లో కరకుగా, మృదువుగా, నెప్పిగా తిప్పిన పాదాలు..... ఇంకా ఈ ఎక్కడెక్కడికి మోసుకుపోయి తిప్పుతాయో? అమాయకంగా చేసిన ఈ చిన్ని ముస్తాబుకే పులకిస్తున్నాయి. నా పాదాలు తాకి కళ్ళకి కున్నాను.

కొత్తచీర కట్టుకున్నాను. మీనాక్షి పెద్దమ్మ వెళ్ళిపోతూ [illegible] పంపించిన కోటకొమ్మచ్చు మదిర చీర. మామిడిపండు రంగు [illegible] అంచు. జయంత్ భాషలో అమ్మమ్మ చీర. ఒంటికి మెత్తగా [illegible] అత్తులు కావలించుకున్నట్లు ఎంత హాయిగా వుందనీ?

ఆడవాళ్ళు చీర స్పర్శని అనుభవించి పారవశ్యం [illegible] ఎంతమందికి తెలుసు?

వంటింట్లోకి వెళ్ళి మూతవున్న స్టీలు పాత్రలో చక్కెర [illegible] తీసుకున్నాను. నేతిలో తేలుతూ జీడిపప్పు, కిస్మిస్ పచ్చ [illegible] ముక్కలు వేసిన చక్కెర పొంగలి.

అతనికి ఇవ్వాలి. అతను తింటే గొప్ప సంతృప్తి. ఆ [illegible] మైన బలహీనతే అన్ని విషయాల్లోనూ ఆ రేఖని ఎక్కువ [illegible] తోంది. అయినా తప్పదు. చిలక ముక్కుతో పొడుస్తుందేమో [illegible] పండు ముక్కలు అందించే ఆనందం వదులుకుంటామా?

నేను అతనుండే ఇంటివైపు నడుస్తుంటే ఆశ్చర్యం. అత [illegible] దని నాకేమిటి నమ్మకం? ఇలా అనుకుంటే ఎవరూ దేనికి [illegible] కష్టపడి మనసారా చెయ్యలేరు.

ఎందుకు అతనంటే ఇష్టం?

బహుశా అతనూ నాలాగా మానవారణ్యంలో తప్పిపోయిన [illegible] రిలా కనిపించడమా? లేక దయా, జాలీ, ప్రేమా మనసులో [illegible] అవి గొప్పగా ప్రదర్శించుకోలేని అతని నిరాడంబరతా? ఇవన్నీ [illegible] ఫ్రీగా నన్ను అతనివైపు ఆకర్షించిన మరో బలమైన కా [illegible] ఏమైనానా?

జవాబులు లేవు!

గేటు తెరుచుకుని లోపలికి వెళుతుంటే కాళ్ళు [illegible] మొట్టమొదటిసారి కాలేజీలో స్టేజెక్కి ఉపన్యాసం ఇచ్చినప్పు [illegible] అయింది.

బెల్ మోగినా తలుపు తియ్యడేమో.... అసలెవరైనా [illegible] మోగిస్తారా!

మళ్ళీ మళ్ళీ మోగించాక తలుపు గ్లాసులోంచి చూసి తీసినట్లున్నాడు. [illegible] తెల్లని పైజమా లాల్చీతో మత్తుగా వున్న కళ్ళతో బద్ధకంగా కని [illegible]

అతని కళ్ళలో నన్ను చూడగానే ఆశ్చర్యం.

"మీరా?" అన్నాడు.

ఎందుకొచ్చారూ అన్నట్లుగా.

"మీకు ఇష్టం వుండదని తెలుసు. అయినా ఈరోజు నాకు రావా [illegible] లనిపించింది. ఇది తీసుకోండి" చేతిలో గిన్నె చూపించాను.

ఏమనుకున్నాడో "లోపలికి రండి" అంటూ వెనక్కి తిరిగాడు.

నేను లివింగ్ రూంలోకి అడుగుపెట్టి చుట్టూ చూసాను.

మనుషుల్ని తిని వాళ్ళ మాంసాలూ, బొమికలూ గుట్టలుగా వదేసి [illegible] వాడేమో అని. ఆ ఊహకి నవ్వొచ్చింది.

ఓ మూల అద్దాల పెట్టెలో పెట్టిన వీణ మౌనంగా పిలిస్తేపలికేట్టు [illegible] కనిపించింది. దానమీద గులాబీ పూలు తాజావి పెట్టున్నాయి.

హాలు మధ్యలో ఒక గుండ్రని డైనింగ్ టేబుల్, దానిముందు ఒకే [illegible] చైర్.

చెప్పులు వదిలి వచ్చిన నా పాదాలక్రింద పిల్లి పిల్లంత మెత్తని [illegible] తివాచీ. ఎదురుగా గోడకి ఒకే ఒక్క పెయింటింగ్....ముడతలు [illegible] మొహంతో కళ్ళకి చెయ్యి అడ్డుపెట్టుకుని ఎవరికోసమో ఆశగా [illegible] గొంతుకి కూర్చున్నట్టున్న వృద్ధుడి చిత్రం. పక్కనే అతని చేతి [illegible]

హాల్లో ఇంకోపక్క గుంపులు గుంపులుగా ఇతని ఒంటరితనాన్ని [illegible] మిత్రులు.... పుస్తకాలు! పుస్తకాలనిమించిన అలంకరణ [illegible] ఏముందీ?

"తీసుకోండి" అతనికి భరిణ అందించాను.

"ఏముంది ఇందులో?" అడిగాను.

"చక్కెరపొంగలి....నా పుట్టిన రోజు."

అతను మౌనంగా తీసుకున్నాడు.

అనేశాక చాలా బాధపడ్డాను. ఏం గొప్ప పనని మీద పట్టు జరుపుకుంటున్నారు అని అడుగుతాడని.

అతను ఆ పాత్రతో లోపలికెళుతూ "కూర్చోండి" అన్నాడు.

నేను అక్కడున్న దివాన్ మీద కూర్చున్నాను. ఆ దిండ్ల మెత్తల మీద ఎంబ్రాయిడరీ పువ్వులున్నాయి. 'విత్ లవ్ ఫ్రం ప్ర అని ఒకవక్క చక్కగా అక్షరాలు కుట్టి వున్నాయి.

'ప్రణతి' భార్యేమో అనుకున్నాను.

అతను కిచెన్‌లోకెళ్ళి స్పూన్ తెచ్చుకున్నాడు. నా పక్క కూర్చుంటాడేమో అనుకున్నాను. ఎదురుగా మోడా జరుపుకుని కూర్చు న్నాడు.

స్పూన్‌తో చక్కెర పొంగలి తీసుకుని తింటున్నాడు.

అతనితో ఏం మాట్లాడాలి? ఎన్నెన్నో మాట్లాడాలి అనుకున్నా ఏవీ గుర్తురావటం లేదు. పోనీ అతనే మాట్లాడచ్చుగా....

అతను నావైపు చూడడం కూడా లేదు. మొత్తం తిన్నాడు. క మర్యాదకైనా 'తింటారా?' అని అడగలేదు.

మొత్తం పూర్తయ్యాకా గిన్నె మూతపెట్టి నాకిచ్చేశాడు. బా బావుందీ అన్నైనా అనలేదు.

"ఇక వెళ్ళండి" అన్నాడు.

చెంపదెబ్బ తిన్నట్లు చూసాను.

అతను లేచాడు. ఇంక చెప్పేదేం లేనట్లు.

నేనూ లేచి నిలబడి అన్నాను.

"ఎందుకిలా విచిత్రంగా ప్రవర్తిస్తారు? మీ ప్రత్యేకత నిలబె దానికా?" అక్కసుగా వుంది నా కంఠం.

అతను వింతగా చూశాడు.

"ఏం విచిత్రంగా చేసాను? మీరు తినమనేగా తెచ్చారు. నే తింటే మీకు సంతృప్తి అనుకున్నానే. పావురాలకి గింజలు జల్లి మ ఆనందిస్తాం. అవి కృతజ్ఞతలు చెప్తాయా?" అడిగాడు చాలా సీరి

"తిన్నందుకు థాంక్స్" వ్యంగ్యంగా అన్నాను



"ఇట్స్ ఓకే" పెద్ద ఉపకారం చేసినట్లు అనేశాడు.

"సహజంగా బ్రతకండి....సాటి మనుషులంటే అసహ్యం, భయం, ఇష్టం వుండనప్పుడు ఎందుకీ కారాగార జీవితం?" నాలో మొండి ధైర్యం ప్రవేశించింది.

అతని కనుబొమలు చిరాగ్గా ముడుచుకున్నాయి.

"నాకు తెలుసు. మీకు కోపం వస్తోందని. కానీ మీరు అనాథల గురించి బాధపడుతున్నారు. ఏ హక్కుతో? అలాగే నేను మీ గురించి ఆలోచించి బాధపడుతున్నాను. ఇందులో తప్పేమిటి?"

అతను ప్రశాంతంగా చూశాడు.

"కూర్చోండి" అని తనూ కూర్చున్నాడు.

నేను కూర్చుని మాట్లాడడం కొనసాగించాను....

"ఉదయాన్నే మన ముంగిళ్ళలో పువ్వులూ, శీతాకాలం చిలకల పలుకులా....నీళ్ళు మిలమిలా మెరవడం....ఇవన్నీ ఎంత ఆనందాన్ని ఇస్తాయో....ఒక మనిషి నేను నిన్ను తలుచుకున్నాను....పలకరిస్తాను....నీ పట్ల శ్రద్ధ వహిస్తాను అంటే ఆ భావన ఎంత బాగుంటుందో చూడండి."

మత బోధకురాల్లా చెప్తున్నానని నాకే అనిపిస్తోంది.

"సౌందర్యం....స్నేహం....ఆనందం....కళా వదిలి ఎంత త్యాగం చేసినా వృథా! ఎంత పరుగులు పెట్టినా గమ్యం ఏమిటో మనకే తెలీ నప్పుడు ఏమిటీ లాభం? ఏ ప్రోత్సాహమూ కలగకపోతే మృగాలు మానవు లుగా, మానవుడు నాగరీకుడుగా మారేవాడే కాదు. నేనిలా దారినపోయే ప్రతి వాళ్ళకీ ఇవి చెప్పను. మీలో ఒంటరితనపు నిస్సహాయత్వం నాకు కనిపించింది. మీరు కాదన్నా దాన్ని వదలగొట్టాలనిపిస్తోంది. అందుకే ఇంత కష్టపడుతున్నాను."

"మీకేం వస్తుంది?" అడిగాడు.

"నాకు...." ఆగాను. తడుముకోవడం వల్ల కాదు. చెప్పాలా వద్దా అని. చెప్దామనే నిర్ణయించుకుని తలెత్తి చూశాను.

"నాకు స్నేహితుడు దొరుకుతాడు. మా శేఖాగారి ఫ్రెండ్ వారి

ప్రతి పిచ్చి ఆలోచనా ఎలా పంచుకుని, పార్టిసిపేట్ చేసి అనుష్ఠ
అలాంటి స్నేహితుడు కావాలి. మీలో వున్నాడు."

"మీరు సెలెక్ట్ చేసుకుంటే చాలా?" అతని కళ్ళల్లో నా పెం
స్టాటస్ గురించిన అనుమానం కనపడింది.

"మీ అంగీకారం కూడా అవసరమే! కానీ....లోకంలో
ప్రియుడ్ని లేక ప్రియురాల్ని సెలెక్ట్ చేసుకున్నట్టే అందరికీ స్నేహి
ఎంచుకునే హక్కుంది ఎవరూ కాదనలేరు కూడా. మీ విషయంలో
అనుమానం కాదు....కాదంటారనే ప్రబలమైన నమ్మకం. అందుకే
వచ్చేశాను. ఫోన్లో మాట్లాడడం ఇష్టంలేని మీరు నాతో ఫ్రెండ్షిప్ చే
మంటే అస్సలు ఒప్పుకోరని తెలుసు. కానీ నాకు కావల్సింది మీ
భావాలు పంచుకోవడం మాత్రమే. నన్ను పార్టీలకి తీసుకెళ్ళక్క
సినిమాలు చూడక్కర్లేదు....పేకాట ఆడక్కర్లేదు....ఏపీ అక్క
ఇన్ఫాక్ట్ అక్కర్లేదు కాదు....చెయ్యకూడదు. నేను చెప్పేది
అంతే! ఇదీ చాలు. నాకు కావలసిన స్నేహితుడు మీలో వున్నారు.
వ్వుడు నాకో గొప్ప స్నేహితురాలుండేది. నేను కొత్త జీవిత
అడుగుపెట్టి, ఆ పరవడిలో వేగానికి ఆమెని నిర్లక్ష్యం చేసి పోగొ
కున్నాను. ఇప్పుడు చిన్న ఆధారంతో రాత్రింబవళ్ళు ఆమెకోసం
పడి వెదుక్కుంటున్నాను. ఈ బాధకి సాంత్వనగా మీ స్నేహాన్ని
న్నాను. ఏమంటారు?" చాలా ఎమోషనల్‌గా మాట్లాడి ఆగి అడిగాడు.

"చెప్పండి."

అతను ఆలస్యం చెయ్యలేదు. చెప్పాడు....

"సింప్లీ నో. ఐయామ్ సారీ."

ఇంక 'వై' అని అడగడం కూడా దండగ అనిపించింది.

లేచి చేతులు జోడించాడు.

"మీ జైలు గదిలోకి ఒకసారి నన్ను రానిచ్చినందుకు థాం
వస్తాను" వెనక్కి తిరిగాను.

"ఒక్క నిముషం" అతను పిలిచాడు.

ఆశగా చూశాను.

"మీ బొక్స్" అందిస్తూ చెప్పాడు.

తీసుకున్నాను. మనసులో పొద్దుటినుంచీ వర్ధ ఆనందం అంతా
బెలూన్‌కి సూది గుచ్చి తీసేసిన భావనతో బయటపడ్డాను.

'ఏం మనిషి? ఛీ....' అనుకున్నాను.

ఒకవేళ అతనికి నలుగురికీ తెలీకూడని రోగం ఏమైనా వుందేమో.
ఎవరితోనూ మాట్లాడడేమో. లేక సైకోపాతేమో. మాట్లాడుతూ
పిచ్చి ముదిరి ఎదుటి వాళ్ళని....ఆ ఊహకే భయం వేసింది.
నన్ను గదిలోకి తోసి తలుపువేసి మంచంమీద తోసి తాళ్ళతో
"చెప్తే విన్నావా?" అంటూ చాకు తీసుకుని చిన్న చిన్న ముక్క
తింటే....ఎవరికి తెలిసేదీ? గేటు తోసుకుని ఇవతలికొచ్చాను.

"బాబుగారున్నారా అమ్మా?" అన్న ప్రశ్నకి తలెత్తి చూశాను.
ఎదురుగా పనిమనిషి నిలబడి వుంది. ఆరోజు కుక్కలకి అన్నం
అమ్మాయే. ఆ అమ్మాయికి పద్దెనిమిది ఇరవై ఏళ్ళు వుండిచ్చు.
చూస్తుంటే నాలో గొప్ప కుతూహలం రేకెత్తించి నిలవనీయలేదు.

"ఆ....ఉన్నారు. నువ్వేం పనులు చేస్తావు?" అడిగాను.

"అన్నీ....బట్టలూ, గిన్నెలూ, ఇంటిబయటా లోపల అంతా ఊడ
బట్టిపెట్టి తుడవడం, ఒక్కోసారి కుక్కర్ పెట్టటం....అన్నీనూ."

ఆమె సన్నగా, పుష్టిగా అమాయకంగా వుంది. అతనికి పిచ్చో
వుంటే ఈమెకి తెలీకుండా వుండదు. ఉండే ఛాన్స్ లేదు.

"మీ బాబుగారు మంచివారేనా?"

"ఆ....దేవుడమ్మా! మా పిల్లాడికి లక్షరూపాయలు ఖర్చుపెట్టి
ఆపరేషను చేయించారు. మా ఇంటాయనకి ఫ్యాక్టరీలో కాలుపోతే చెక్క
పెట్టించారు. అందుకే ఈ ఇల్లు వదలను. చాలా చాలా మంచోరు."

"మీ అమ్మాయికి ఎంత వయసూ?"

"మీ అమ్మగారెక్కడా లేరా?"

"రెండేళ్ళ మూడొచ్చిందమ్మా"

ఆమె మొహం విషాదంగా మారిపోయింది. "తెలీదమ్మా! కానీ
అమ్మగారి పేరు ప్రణతి. అయ్యగారు ఎప్పుడైనా మాటల్లో 'ప్రణతి వీఱ

# దీ నిన్నటీ స్వప్నం

బలభద్రపాత్రుని రమణి



మీద గులాబీలు మార్చలేదే....ప్రణతమ్మ గదిలో అగరొత్తులు
లేదేం? అంటారు. అమ్మగారి ఫోటో కూడా పెట్టలేదు. అందుకే
కన్నా నాకేం తెలీదు. ఎక్కువ మాట్లాడితే అయ్యగారికి ఇష్టం
వస్తాను."

"ఒక్కమాట.... పేదన్నం పెట్టావే ఎందుకూ?"

"అదా....రోజూ వాటికోసమే వండుతాను. అయ్యగారు
పెంచుకోకపోయినా ఆయనకి ఇష్టంలా వుంది. అందుకే
అన్నం వండించి పెట్టిస్తారు. వస్తానమ్మా...." ఆమె హడావిడిగా
పోయింది.

ఆమె వచ్చే టైం నోట్ చేసుకున్నాను. మనసు ఎందుకో
అనిపించింది. నేను అనుకునే అవలక్షణాలేం అతనిలో లేవు.

ఇంటికి వచ్చేసరికి పనిమనిషి నాకోసం చెప్పి వెళ్ళదామని
చూస్తోంది.

"ఎక్కడికెళ్ళారమ్మా....గుడికా?" అడిగింది.

"ఔను"

"మీకోసం ఎవరో ఫోన్ చేశారమ్మా!"

"ఎవరూ?" ఆత్రంగా అడిగాను.

"చెప్పలేదమ్మా! మైత్రిగారున్నారా అని అడిగారు.
పెట్టేశారు" అంది.

"నేను వెంటనే వెళ్ళి రిసీవ్డ్ కాల్స్‌లో నెంబర్ చూశాను
పెట్టించిన పర్సన్ ఇదే.

ఆ నెంబర్ కొత్తది. మునుపెన్నడూ నేను చూడలేదు.
అనుకున్నాను.

"ఆడవాళ్ళా?" అడిగాను.

"ఔనమ్మా" అని హడావిడిగా "వెళ్ళొస్తానమ్మా...."
పోయింది.

నేను ఆలోచించకుండా ఆ నెంబర్‌కి ఫోన్ చేశాను.

రింగ్ అవుతోంది. నా గుండెలు దడదడలాడుతున్నాయి.



ఎవరో లిఫ్ట్ చేశారు.

"హలో....నా పేరు మైత్రి. ఇందాక ఎవరో ఇక్కడి నుండి నాకు
చేశారు. ఎవరూ?" అన్నాను.

"మైత్రీ నువ్వా అమ్మా! నేను ఇందిరా ఆంటీని. మీ పెద్దమ్మ
వచ్చారు. శేజాగాడి స్కూల్లో ఏదో క్విజ్ జరిగిందని చెప్తే, సెలెక్ట్
అని అడగడానికి మీనాక్షి చేసింది. ఇప్పుడు లేదు. వెళ్ళిపో
పిల్లలూ మీ ఆయనా బావున్నారా?

"ఆ....ఆ....అంతా బావున్నాం. వుంటాను" పెట్టేశాను.

ఆ ఫోన్‌కాల్ మధు గురించి కాదు. మళ్ళీ ఆ స్త్రీ చేస్తుందో

సాయంత్రం జయంత్ ఫోన్ చేశాడు.

"మై....రెడీగా వుండు. డిన్నర్‌కి వెళ్దాం"

"మీ పప్పీ కూడా వస్తోందా?"

"డోంట్ బీ సిల్లీ. షీ ఈజ్ నాట్ కమింగ్"

"ఓకే" ఆనందంగా అన్నాను.

అతను మంచి మూడ్‌లో వున్నట్లు వున్నాడు.

ముద్దు ఒకటి నా మొహాన పారేసి ఫోన్ పెట్టేశాడు.

బొట్టు పెట్టుకుంటుంటే ఫోన్ మోగింది. నా గదిలోంచి వేగంగా
వచ్చాను. కార్డ్‌లెస్ ఎప్పుడూ సమయానికి కనిపించదు.

సోఫా కాలికి కొట్టుకొని దెబ్బ తగిలింది.

"హలో...." ఫోన్ పట్టుకుని ఆత్రంగా అన్నాను.

"హలో....నేను మైత్రీ....నేను మధుమతిని."

నా గుండె ఒక్క సెకనుపాటు ఆగిపోయింది.

"మధూ....మధూనా?" ఏడుపొచ్చేసింది.

"నిజంగా" ఆత్రంగా అడిగాను.

"ఆ మధుమతిని డియర్. హాపీ బర్త్‌డే టూయూ! ఎలా వున్నావ్?"

నేను షాక్ కొట్టినట్టుగా అయిపోయాను. మధు ఇంత మామూలుగా

ఎందుకు మాట్లాడ్తుంది? అసలు మధు నా కంఠం వినగానే ఇంత క...
సర్దుకోగలదా?

నాకు తెలివొచ్చింది. ఆ కంఠం మధుది కాదు. శ్రీయది.

"శ్రీయా!" కోపంగా అన్నాను.

పకపకా నవ్వు వినిపించింది.

"ఎలా వుంది మామ్ బర్త్‌డే గిఫ్ట్?" ఇంకా నవ్వుతూనే అ...

ఒక్క సెకనుపాటు కలిగిన ఆశకీ అంతలోనే కలిగిన ఆశా...
నికీ మనసు తట్టుకోలేకపోతోంది. సన్నగా నాకే తెలీకుండా ఏడుపు ...
పడింది. రిసీవర్ అలాగే వదిలేసి ఏడుస్తూ వెళ్ళి మంచంమీద ...
పోయాను.

శ్రీయకి ఏం తెలుసు? ఇక్కడ ఈ హృదయం పడే ఆరా...
దానికన్నీ ఆటలే. ఏవన్నా అంటే నేను సెంటిమెంట్ ఫూల్‌గా ...
స్తాను. అలాంటి స్నేహితురాలు దానికి తెలీదు. అందుకే దానికి ఈ ...
తెలీదు. దానిచుట్టూ వున్న ప్రపంచంలో ఒంటరితనం అన్నా ...
తెలీదు.

స్నేహంలో గాఢతన్నా దానికి తెలీదు.

కుమార్ తన స్నేహాన్ని నిరాకరించడం కన్నా ఈ ఆశా...
ఎక్కువ బాధని కలిగించింది.

అలా చాలాసేపు ఏడుస్తూ వుండిపోయాను. ఉదయం లేచి...
నుండి అతన్ని కలవాలని పడిన ఆరాటం.... అతని తృణీకారం...
ఫోన్ చేసిందన్న భ్రమా....అంతలోనే నేను ఫూల్ అయ్యానన్న ...
ఎంతో నెప్పిగా అనిపించింది తలలో. దిండు తడిసిపోయేలా ఏడ్చి...
వున్నాను.

మళ్ళీ ఫోన్ మోగుతోంది. శ్రీయే అయ్యుంటుంది. "సారీ ...
అంటుంది.

దాన్ని తిట్టి లాభంలేదు. ఈ బాధ దానికి వివరించలేను. అ...
ఫోన్ తియ్యకూడదనుకున్నాను.



కానీ ఫోన్ మోగుతూనే వుంది. ఒకవేళ జయంతేమో....కళ్ళు
...తుడుచుకుని ఆన్ చేశాను.

"హలో" ముక్కలు ఎగదీలుస్తూ అన్నాను.

"హలో!" శ్రీయ కాదు, మగ గొంతు.

"ఎవరూ?" ఆ మగ కంఠం వినగానే నేను నిటారు అయ్యాను.

"నేను కుమార్‌ని. మిమ్మల్ని ఉదయం బాధపెట్టినందుకు సారీ....
...స్నేహాన్ని మీరు అడుగుతున్నారు. స్నేహం....నాకు అచ్చిరాదు....
...అందుకే అలా అన్నాను. మీరు అర్హులు కారని కాదు. నాకా అర్హత
...లేదు. మైత్రి....హ్యాపీ బర్త్‌డే టూ యూ!"

నా ఒంట్లో సర్వశక్తులూ నిశ్చేష్టమైపోయాను. ఈ కాల్ నేను
...ఊహించలేదు. ఏం మాట్లాడను?

"మీరు కావాలనుకుంటున్న స్నేహం మీకు దొరకాలని నేను మన
...స్ఫూర్తిగా విష్ చేస్తున్నాను. వుంటానూ....".

"ఆగండి...." చప్పున అన్నాను.

"చెప్పండి" అన్నాడు.

"నాకు....నాకు నిజంగా పెద్ద సర్‌ప్రైజ్ ఇది. అయినా.... ఇది
...గిఫ్ట్....థాంక్యూ....థాంక్యూ సోమచ్!"

"డోన్ట్ మెన్షన్....బై!" అతను ఫోన్ క్రెడిల్ చేసేసాడు.

నేను ఆశించిన ఫోన్ రాలేదని ఏడ్చాను. కానీ ఈ ఫోన్ నేను
...ఆశించలేదు. కలనైనా వూహించలేదు. అందుకని ఆనందించనా?

ఉత్సాహంగా లేచి తల దువ్వుకుని మల్లెపూల దండ తీసి తల్లో
పెట్టుకున్నాను.

కాలింగ్‌బెల్ మోగింది.

వెళ్ళి తీస్తే శ్రీయ భయం భయంగా లోపలికి వస్తూ అంది "సారీ
...నిన్ను హర్ట్ చేసాను."

"ఓ....ఫర్‌గెట్ ఇట్" దాని బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాను.
అది నమ్మలేనట్లు చూసింది.

"నిజంగానా? మరి ఫోన్‌తో ఏడ్చావుగా!" అడిగింది.

"అప్పుడు అలా అనిపించింది అంతే. పద రెడీ అవ్వు. ఫోన్
చేసారు. డిన్నర్‌కెళ్ళాలి."

అదింకా విస్మయంగా చూస్తోంది.

బహుశా సంతోషం నా మొహంలో దాగడంలేదనుకుంటా.
నేను సాధించిన విజయంలా వుంది. దాదా అన్నట్లు అతను సముద్ర
పర్వతమో కాదు....మనలాంటి మనిషే. ఎటొచ్చీ రాయిలా
కొద్ది కొద్దిగా కదుల్తున్నాడు ఇప్పుడిప్పుడే.

తలలో మల్లెపూలు చల్లని సుగంధాలు విరజిమ్ముతున్నా
పొరఖాల్లా.

ఆ రాత్రి కిటికీ తెరిచే వుంచాను.

జయంత్ ఏమీ అనలేదు. కిటికీలోంచి పావురాల అరుపుల
కొచ్చేస్తున్నాయి. వన్నని మల్లెపూల గాలికూడా. దక్షిణం పైన
ఏవేవో సందేశాలు మోసుకొస్తున్నట్లు చెవిలో ఒకటే గుసగుస
రోజుల తర్వాత ప్రియురాలి గట్టి కౌగిలి, పెదవుల అల్లరీ ఎలా
తెలిసింది జయంత్‌కి.

"ఒళ్ళు నెప్పులకి రేపు లీవు పెట్టాలేమో" అన్నాడు.

సాయంత్రం చెట్లకి నీళ్ళు పెడుతున్నాను. తేజా ఫ్రెండ్స్‌తో
గెత్తుకొచ్చి "అమ్మా! ఇవిగో" అన్నాడు.

వాడి చిన్ని చేతుల్లో తెచ్చిన సంపెగపూలని ఆనందంగా
"ఎక్కడివి?" అడిగాను.

"పార్క్ అంకుల్ ఇచ్చారు. నువ్వు అడిగావుటగా" అన్నా

"పార్క్ అంకులా?"

"అదేనమ్మా కుమార్ అంకుల్" అన్నాడు వాడు.

ఒక్కనిమిషం నమ్మబుద్ధికాలేదు. వెంటనే "థాంక్స్ చెప్ప
అన్నాను.

పూవులు ఎందుకిస్తారూ? పైగా నేనడిగాననా? ఇది స్నేహ
కారం చెప్పడమా?

కాసేపు ఆ చల్లనివేళ అతని గురించి ఆలోచించాను.



పెద్ద ఇంట్లో వుండటం ఎంత దుర్భరం? అసలు నా అనే వాళ్ళే
లేకపోవడం మరీ నరకం. అతనికి కాలం ఎలా గడుస్తుంది? ఇన్ని పను
లున్నా నాకు ఒక్కోరోజు బోర్‌గా వుంటుంది.

లోపలికొస్తుంటే మీనాక్షి పెద్దమ్మ ఆటో దిగింది.

"రా పెద్దమ్మా" ఆప్యాయంగా పిలిచాను.

"ఎరామపల్లిలో ఒక మానసిక రోగుల కేంద్రం పెట్టారు.
అక్కడ వాళ్ళ పరిస్థితేమిటో తెలుసుకుందామని వెళితే.... మనసు వికలం
అయిపోయిందే మైత్రి! అసలు కొంతమందికి అక్కడ పిచ్చేలేదు. స్వంత
పిల్లలూ కూతుళ్ళే పెద్ద వయసులో వదిలించుకోడానికి అక్కడ దిగ
బెట్టేసారు."

ఆవిడ సంభాషణ అలా మధ్యలోనే ప్రారంభిస్తుంది.

"ఎంత అమానుషం?" అన్నాను.

"ఒకావిడ ఎంత బాగా పాడుతోందనుకున్నావూ? సంగీతం టీచర్
భర్తపోయాకా పిల్లలతో ఈ గతైంది పావం. ఇంకొకావిడ రచ
యిత. కథలు అచ్చయ్యాయిట కూడానూ. దగ్గుతూ వుంటే ఇంట్లో డిస్ట
ర్బ్ అనీ అల్లుడూ కూతురూ వైద్యం చేయిస్తామని పిచ్చాసుపత్రిలో
పడేసారుట. ఛీ....ఛీ....ఇవన్నీ వింటుంటే అసలు పిల్లలు లేనివాళ్ళు
ఏడుస్తారా? ఈ సంతాన సాఫల్యకేంద్రాలు ఇన్ని ఎందుకా అని
అనిపిస్తోందే."

ఆవిడ ఆయాసపడుతూ సోఫాలో కూలబడింది.

"పులిహోర చేసాను తీసుకురానా పెద్దమ్మా?" అడిగాను.

ఆవిడకి పులిహోరంటే ఇష్టం.

"పట్రా" అంది.

"అచ్చు మీ అమ్మలా చేశావే! ఎంత దాగా చేసేదో వంట. ఈ
మధ్య వెళ్ళొచ్చావా?" అడిగింది.

"గుంటూరు మనకి పెద్ద దూరం కాదు అయినా ఆర్నెల్లకో, ఏడా
దికో కానీ వెళ్ళలేకపోతున్నాను. కుదరడంలేదు" అన్నాను.

"సంసారం అంటేనే బంధనం. మనమే విడిపించుకుని వెళ్ళిరావాలి.

చూడు ఏ వయసులో నేనూ, పిల్లలూ, మొగుడూ అంటూ తేలానాం అంటూ వుండేదాన్ని. ఇప్పుడు వాళ్ళెవరికీ నేను పనికిరాని వస్తువునయిపోయాను. మీ పెదనాన్న హాయిగా కూర్చున్నారు" అంది.

"ఇంతకీ శివరామపల్లి ఆసుపత్రిలో మీరేం చేసొచ్చారూ....!" గాను.

"అందరికీ బట్టలవీ తీసుకెళ్ళి పంచిపెట్టాం. ఒకరోజు గడిపి నెలనెలా వస్తామని ధైర్యం చెప్పి వచ్చాం. పెద్ద వయసులో సింది కాస్తంత సానుభూతీ, ఓదార్పేగా" అంది.

"డాక్టర్స్ వున్నారా?" అడిగాను.

"ఆ....వున్నారు. వార్డ్‌బోయ్స్, నర్సులూ మాత్రం వున్నారు. చూస్తుంటేనే దడ పుడుతోంది" అంది.

కాఫీ తెచ్చి యిచ్చాను. అక్కడున్న నిర్భాగ్యుల్ని బాధపిపించింది. పిల్లలు ఇలా చేయచ్చా? ఈ రోజుల్లోనే ఇలా తున్నారని జనరేషన్‌ని బ్లేమ్ చేయకూడదు. మా చిన్నప్పుడు నానమ్మకి పిచ్చని వానకీ, ఎండకీ వదిలేశారు పెరట్లో. ఆవిడకి పిచ్చీలేదు. మధ్యాహ్నాలు మాతో చింతపిక్కలు ఆడేది. కథలు కానీ కోడలు మాత్రం బొచ్చెలో అన్నం పైనించి పారేసి "ఆ స్తుందర్రా పిచ్చిది. దూరంగా పోండి" అనేది. మేం ఎన్నోసార్లు వాళ్ళమ్మనీ నాన్ననీ జైల్లో పెట్టించాలని కలలు కందేంటువాళ్ళం.

రాధారాణితో అంటే "ఆవిడ మా అమ్మని ఎప్పుడూ అందుకే అలా" అనేది.

పిచ్చిలేని వాళ్ళని పిచ్చంటే కోపంరాదా మరి. అందుకే కాటోలు.

మీనాక్షి పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ "ఒసేయ్ గాజులూ, చంద్రహారం నువ్వు ఇప్పుడే తీసేసుకో. మళ్ళీ నేను నా కొడుకులూ, కోడళ్ళు వచ్చి అప్పుడు మాత్రం బాధ్యతగా కుంటాడు" అంది.



"ఛ! నాకెందుకు పెద్దమ్మా?" అన్నాను.

"నా ఒంట్లో ఎలా వుందో, ఏం చేస్తున్నానో బాధ్యత వదు ల్నాపుగా. నీకే ఇవ్వాలి మరి" అంది.

ఆవిడ శివరామపల్లి వెళ్ళి బాగా కలతపడింది.

"నాలుగురోజులు నా దగ్గర వుండకూడదా పెద్దమ్మా? అడిగాను.

"ఇప్పుడుకాదు నిజంగా లేవలేనప్పుడు వచ్చి వుంటాను. సరేనా?" ంది.

"అడగాలా పెద్దమ్మా" అన్నాను.

"నీ ఇష్టమేం వుందే? మీ ఆయన ఒప్పుకోవాలిగా?" అంది.

"ఆయనకేం చెప్పి? ఒప్పుకుంటారు" భరోసాగా అన్నాను.

"నా తల్లే. అంతమాటన్నావు చాలు. శాంతా వాళ్ళింట్లో రేపు గెట్ టుగెదర్. ఇంకా వంటమనిషి కుదరలేదు. నాకే ఆ పని అప్పచెప్పింది. స్వగృహనుంచి కొనుక్కెళ్ళాలి" అంటూ లేచిందావిడ.

ఆవిడ బ్రతికినన్నాళ్ళు ఇలాగే ఓపిగ్గా తిరగాలని దేవుడ్ని కోరు కున్నాను.

"ఎండ మండిపోతోంది. గొడుగు పుల్లలు వేయించకుండానే పోయారు రాజారావు. అంతా తొందరే...." ఆవిడ సణుక్కుంటూ వెళ్ళింది.

పెద్దమ్మ అనుక్షణం రాజారావుగార్ని తలుచుకుంటూనే వుంటుంది. ఆయన కొడుకులు కూడా తలుచుకుంటారో లేదోగానీ, ఆయన వున్నప్పుడు ఇలా దీలగా మాట్లాడేదికాదు. మంచి ధైర్యంగా కనపడేది. ఇద్దరూ గుడిగేసుకుని వెళుతుంటే మా శ్రీయ "ప్యార్ హువా.... ఇక్ రార్ హువా" అని పాట పాడుతూ వెక్కిరించింది ఒకసారి. పెద్దమ్మ కోపం తెచ్చుకునేదికాదు....మురిపెంగా నవ్వేది.

లోపలికొస్తుంటే మమ్మల్ని మర్చిపోయావుసుమా! అన్నట్లు సంపెంగలు గుబాళించాయి. వాటిని తీసుకెళ్ళి తడగడకింద పోసాను.

కుమార్ చేతులు కట్టుకుని గంభీరంగా నిలబడి నావైపే చూస్తున్నట్లు అన్పించింది.

అతని చూపులో అర్థంకానితనం, తీర్థంలో తప్పిపోయిన పిల్లలా అన్పించింది.

దాదా దగ్గరకి వెళ్ళిరావాలి. ఆయనకి ఇవన్నీ జరిగినట్లు చెపితే ఎంత ఆశ్చర్యపోతారో అనిపించింది.

పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకోవడం గుర్తొచ్చింది. అమ్మా నాన్నల్ని వెంటనే చూసిరావాలి అని నిశ్చయించుకున్నాను.

• • • •

"ఎందుకింత అర్జెంటుగా ప్రయాణం? మీ అమ్మా నాన్న బాగానే వున్నారుగా. ఫోన్‌లు చేస్తూనే వున్నారుగా" అన్నాడు జయంత్.

"అమ్మ చేతివంట తినాలనుంది" అన్నాను.

అతను వింతగా చూశాడు.

భోజనం కడుపు నిండటానికేకాదు, ఒక్కోసారి మనసు నిండటానికి కూడా అని అతనికి తెలీదు.

"శ్రీయా! వరాలు వంటకూడా చేస్తుంది. తేజని కొట్టకు. వాడు అక్కతో పోట్లాడకు. త్వరగా ఇంటికి వచ్చెయ్యి. రెండు రోజులు జాగ్రత్తగా చూసుకో."

సూట్‌కేస్ సర్దుకుంటూ శ్రీయకి జాగ్రత్తలు చెప్పాను.

చెవిలో వాక్‌మెన్ పెట్టుకుని డాన్స్ చేస్తూ తల వూపింది. వినిందో లేదో.

"నాకు ఎగ్జామ్స్ లేకపోతే నేనూ నీకు తోడు వచ్చేవాణ్ని" అన్నాడు తేజ.

నాకు నవ్వొచ్చింది. పిల్లలు పెళ్ళనే చాప్టర్‌లోని అందమైన స్టోర్ అని ఆ చాప్టర్ తిప్పడం మానేస్తే ఈ సుందర కథలో పాత్రలు అవుతాం.

"అ....మరిచిపోయాను. ఒకవేళ ఏదైనా ఇంపార్టెంట్ ఫోన్ వస్తే వాళ్ళ నెంబరూ, ఏం పనిమీద చేసారో అదీ తెలుసుకోండి."



"అదీ మీ మధుమతి ఆంటీ తాలూకైతే మన ఇంటి ఎడ్రెస్ చెప్పి వెంటనే రమ్మని" తేజ పూర్తి చేసాడు.

నేను తల వూపాను.

పనిమనిషిని పిలిచి ఆటో తెమ్మని చెప్పాను.

ఫోన్‌వైపు చూస్తుంటే ఒక్క ఫోన్ చెయ్యాలనిపించింది. ఒద్దు... సర్ది చెప్పుకుని అమ్మకీ నాన్నకీ కొన్న బట్టల పాకెట్లూ, స్వీట్లూ మరోసారి చెక్ చేసుకున్నాను. మళ్ళీ ఫోన్ మీదకే మళ్ళింది దృష్టి. తప్పు లేదు అనుకుని ఫోన్ తీసుకుని ఆ నెంబర్ నొక్కాను.

షరా మామూలే. చాలాసార్లు రింగ్ అయింది కానీ ఈ సారి రాంగ్ నెంబర్" అనలేదు.

"నేను ఇంట్లోలేను. మీ పేరూ, మెసేజ్ వదిలిపెట్టండి" అని వినిపించింది.

కొంతలో కొంత బెటర్ అని నవ్వుకుని "మైత్రిని. రెండు రోజులు వెళ్తున్నాను. అమ్మా నాన్నల దగ్గరకి....చెప్పి వెళదామనిపించింది" చెప్పాను.

ఎందుకు అతనికి చెప్పి వెళ్ళాలి? అతనేమైనా నన్ను మిస్ అయిపోతాడా? ఏమో....కొన్ని ఫీలింగ్స్‌కి లాజిక్స్ వుండవు. జయంత్‌కి కూడా బయల్దేరుతున్నాను అని చెప్పాను.

నాకు జయంత్‌నీ, పప్పీనీ వదిలి వెళ్ళడం భయంగానే వుంది. ఎన్నాళ్ళని కాపలా కాస్తాను? పనిమనిషి ఆటో తీసుకొచ్చానని చెప్పింది.

"వెళ్ళొస్తాను. ఇల్లూ, పిల్లలూ జాగ్రత్త. శ్రీయా....తేజా....బై" అంటూ బయలుదేరాను.

"మమ్మీ. అమ్మమ్మని చేగోడీలు ఇవ్వమని చెప్పు" అరిచాడు తేజ.

"అలాగే" నవ్వాను. అమ్మమ్మలూ, నానమ్మలూ ఇచ్చే చేగోడీలూ, ఆ రుచి ఈ షాపులవాళ్ళు ఎంత ఇంట్లోలా చేసినా వస్తాయా? చిన్నప్పుడు ఏనైనా నచ్చలేదంటే మీ అమ్మమ్మ పంపించిందే...."

అనేది. వెంటనే అది నచ్చిపోయేది.

శలవుల్లో తాతగారి ఊరెళ్ళాలని ఎంతగా ఎదురు చూసే [illegible]
అప్పుడేగా, పెద్దమ్మ పిల్లలూ, చిన్నమ్మ పిల్లలూ అందరం కలి[illegible]
నేది. అంతా ఒకే ఇంట్లో వుండడం, పోట్లాడుకోవడం, మాట్లాడు[illegible]
కలిసి తినడం, కలిసి ఆడడంవల్ల ప్రేమలు పెరిగేవి. ఇప్పుడు ఒక[illegible]
ఒకరికి సరిగ్గా తెలీనే తెలీదు.

ఇప్పుడు శ్రీయకి ఇవన్నీ పట్టవు. అక్కడ కంప్యూటర్ [illegible]
రాసు. ఇంటర్‌నెట్ లేకపోతే నాకు తోచదు" అనేయగలదు.

మా చిన్నతనంలో కనీసం బాత్రూమ్స్ వుండేవి కావు. [illegible]
అప్పుడు మేం పొందిన సరదా, సంతోషాలు ఇప్పటి పిల్లలకి తెలి[illegible]
పొద్దైనా కాలువలో స్నానం చేస్తే, ఒట్టి కాళ్ళతో తిరునాళ్ళలో [illegible]
నవ్వుల్తూ తిరిగితే....అప్పుడు తెలుస్తుంది ఆనందం అంటే.

• • • •

సీటు నెంబర్ చూసుకుని సూట్‌కేస్‌తో అటు నడిచాను.

ఎదురు బెర్త్ మీద నుండి బ్రీఫ్‌కేస్ తీస్తున్న వ్యక్తిని చూ[illegible]
ర్యంగా ఆగిపోయాను.

అతనూ నన్ను చూసి అంతే ఆశ్చర్యపోయాడు. నవ్వి గబ[illegible]
తల తిప్పుకున్నాడు.

"నేను మిమ్మల్ని ఫాలోచెయ్యడం లేదు. అమ్మానాన్నల్ని [illegible]
టానికి గుంటూరెళుతున్నాను. కావాలంటే మీ ఆన్సరింగ్ మెషి[illegible]
మెసేజ్ వుంటుంది. వెళ్ళాకా వినండి" అన్నాను.

అతను చిరునవ్వుతో నా ఎదురుగా కూర్చున్నాడు.

కంపార్ట్‌మెంట్‌లో ఇద్దరమే వున్నాం. ఏసీ కాబట్టి చల్లగా [illegible]

"ఆన్సరింగ్ మెషిన్ ఎప్పట్నించీ పెట్టారూ?" అడిగాను.

"ఈ మధ్యే. మీరు మా ఇంటికొచ్చి వెళ్ళాకా?" అన్నాడు.

ఆ ప్రత్యేకతకి కాస్త గర్వంగా "ఏం?" అన్నాడు.

"వేరే ఇంకెవరికైనా కూడా నా రాంగ్‌నెంబర్ జవాబ! [illegible]
కుతూహలం పెరిగిపోతే కష్టం అనిపించింది" అన్నాడు.



[illegible]వ్యంగ్యానికి నాకు కాస్త కోపం వచ్చింది.

"అందరూ నాలాగా పట్టించుకోరు" అన్నాను.

"కరెక్ట్....అందరూ వాళ్ళ వాళ్ళ పనుల్లో బిజీగా వుంటారు"
[illegible]

"నాకేం పనిలేదనా మీ భావం?"

అతను మాట్లాడలేదు. బ్రీఫ్‌కేస్‌లో నుండి ఒక పుస్తకం తీసి
[illegible]

"ఫౌంటెన్ హెడ్" తనోటి తీసుకున్నాడు. ఐయన్ రాండ్ రాసి

[illegible] "మాట్లాడవద్దనా?" అడిగాను.

"కాదు....మెటీరియలిస్టులు కూడా హాయిగా బతుకుతారని తెలుసు
[illegible]."

"కావచ్చు. తాగుబోతులకి భజన చెయ్యండి ఆనందం దొరుకుతుంది
[illegible]? అలాగే భజన చేసేవాళ్ళు కూడా ఒద్దంటే వింటారా?
[illegible] వాళ్ళకి ఆనందం" అన్నాను.

అతను తల వూపి "అందరూ మనలా వుండాలి అనుకోవటంతోనే
[illegible]" అన్నాడు.

ఆశ్చర్యంగా చూసాను.

"అడవుల్లో తుపాకీ పట్టుకు తిరుగుతూ నవసమాజం నిర్మిస్తాననే
[illegible] గొప్ప నమ్మకాలున్నాయి. సత్యాగ్రహంతో స్వాతంత్ర్యం తెప్పిస్తా
[illegible] గాంధీ గారికీ గొప్ప సిద్ధాంతాలున్నాయి. ఎండలో చెప్పులు లేకుండా
[illegible]వాడికి చెట్టునీడ హాయినిస్తుంది. ఇంట్లో చల్లగా ఫ్యాన్ వేసుకుని
[illegible] ఏసీ వుంటే బావుండును అనుకుంటాడు ఇంకోడు. ఎవరి
[illegible] వారివి. ఎవరి నమ్మకాలు వారివి. బీచ్ ఒడ్డున బఠానీలు తింటూ
[illegible] పోటీవారు పడవలో వెళుతున్న బెస్తవాడ్ని చూసి "అబ్బా....
[illegible] హాయి ఆ నీళ్ళల్లో....ఎంత సౌందర్యం?" అనుకుంటాడు.

ఆ బెస్తవాడు "ఇంకా ఎన్నాళ్ళు ఈ జీవనసమరం. పొట్టకోసం ఈ
[illegible] ఆరాటపడడం?" అని విసుక్కుంటాను. అవే నీళ్ళు....అదే
[illegible]....ఆలోచనల్లో, పరిస్థితుల్లో తేడాలు. మనలాగా ఆలోచించని వాడు

సామాజిక స్పృహ లేనివాడు అనుకోకూడదు. వారి స్పృహ నా
వదిలెయ్యాలి" అన్నాడు.

"ఈ ఉపన్యాసం అంతా మిమ్మల్ని మీ దారిన వదిలెయ్యకపో
అన్నాను.

అతను మాట్లాడలేదు. పుస్తకంలో తల దూర్చాడు.

అలా అంత దగ్గరగా, ఎదురెదురుగా కూర్చుని వుంటే
కాలంగానో పరిచయం ...ఎంతో దగ్గర అనిపించాడు. ఈ అవకాశ
లెయ్యకూడదు. మాట్లాడాలి. మనసు విప్పి మాట్లాడాలి. మళ్ళీ
ఇలాంటి సమయం.

"మీ ఇంట్లో వీణ ఎవరు వాయిస్తారూ?"

"ప్రణతి వాయించేది."

"ఇప్పుడు ఎక్కడున్నారు."

"ఇక్కడ...." తన గుండెల మీద చెయ్యిపెట్టి చూపించాడు.

"అయ్యో....సారీ" బాధగా అన్నాను.

"ఏం నా గుండెల్లో ఆమె వుండటం మీకు ఇష్టంలేదా?"

"అది కాదు. ఆవిడ పోయారనీ."

"ఎక్కడికి పోతుంది? ఎక్కడికీ పోలేదు. ఇక్కడే వుంది.
వుంటుంది" కాస్త విసుగ్గానే చెప్పాడు.

ఈ మాటలు ఎప్పుడో విన్నాను.

"వంశీ ఎక్కడికీ పోలేదు. నాలోనే ఉన్నాడు. అతనికి
తడపటం అంటే ఇష్టం" అని వానలో నస్తూ గొడుగు మూసేసి "
మైత్రీ?" అనే మధు కనిపించింది అతని కళ్ళలో.

"మా మధు ఇలాగే మాట్లాడేది" అన్నాను.

అతను మధు ఎవరని అడగలేదు.

"మీకు మా మధుమతిని గురించి చెప్పాలి....చెప్తాను."

"వద్దు."

"ఎందుకు? అసైనా అడగకుండా వద్దు అన్నారు.



తప్పదు. తనూ మీలాగే ఆలోచించేది. తనంటే నాకెంతో ఇష్టం."
కళ్ళల్లో పిలవని పేరంటాల్లా కన్నీళ్ళు.

అతను పుస్తకం పక్కనపెట్టి నా కళ్ళలోకి చూసాడు.

"నేను మిమ్మల్ని చాలా ఇబ్బంది పెడ్తున్నానని తెలుసు. కానీ ఈ
వ్యథ ఎవరికి చెప్పుకోనూ?"

అతను వెంటనే బుద్ధిమంతుడైన విద్యార్థిలా చేతులు కట్టుకుని
"చెప్పండి....వింటాను" అన్నాడు.

"ఆ 'వినడం' నాకు ఆనందాన్నిస్తే తనెందుకు కాదనాలి అనే ధోర
ణితో.

"మధుమతి నాకన్నా పదమూడేళ్ళు పెద్దది. కానీ నాకు ప్రాణ
స్నేహితురాలు."

అతను మధ్యలో మాట్లాడకుండా నాకేసి చూస్తూ వింటున్నాడు.

మధు గురించి ఏమని చెప్పను? ఎంతని చెప్పను? అసలెలా ఆమెని
పరిచయం చెయ్యను? ఈ ఇరుకు మనుషుల మధ్య, ఇరుకు ఇళ్ళలో విశాల
హృదయాలని మోసుకు తిరిగిన దేవతా స్త్రీ అని చెప్పనా? మదర్ థెరి
సాలా మానవతా మూర్తి అని చెప్పనా?

ఎంత చెప్పినా తనివి తీరదే?

మధు నా సుందర స్వప్నం! ఎలా వర్ణించను?

మనసుని మధించి మాటలు బయటికితీసి జాగ్రత్తగా ఆ అమృతాన్ని
అందించే ప్రయత్నం చేసాను.

మా స్నేహం....ఆమె స్మృతులు....విక్రం....అతని మరణం....
సత్యని కలవడం....సత్యకి పెళ్ళిచేసి అతుల్‌తో పంపించడం....నాకు
ఉత్తరం రాయడం....అది నాకు పదేళ్ళ తర్వాత అందడం....అన్నీ
చెప్పాను.

చెప్పేసాక 'అమ్మయ్య' అనిపించింది. ఇదంతా వినేందుకు ఓ మనిషి
దొరికాడన్న రిలీఫ్‌తో.

అతను చాలా ఓపిగ్గా విన్నాడు.

నేను ఏడుస్తుంటే అడ్డుపడకుండా, ఓదార్చకుండా, నా మైత్రుని తీరేదాకా ఏడవనిచ్చాడు.

ఆ తర్వాత నేను స్థిమితపడ్డాక "కాఫీ తాగుదామా...." అ గాడు.

"ఆ...." అన్నాను.

"స్టేషన్ వస్తోంది. ఇప్పుడు కిందికి దిగి తాగుదాం పదండి..." అన్నాడు లేస్తూ.

"ట్రైన్ కదుల్తోందిగా?"

"బావుంటుంది" అన్నాడు నడుస్తూ.

నేను లేచి నిలబడగానే ముందు నన్ను నడవమని చెయ్యి చూ చాడు. అతని ముందు నడుస్తున్నాను. సడెన్‌గా బాలెన్స్ తప్పి ప బోయాను. అతను పట్టుకున్నాడు.

"సారీ!...." నేను వెంటనే పైనున్న ఆధారాన్ని పట్టుకు అన్నాను.

అతని పెదవులమీద పలుచని చిరునవ్వు. ఇదేమిటీ....ఎక్క చూసినట్లుందే?

ట్రైన్ ఆగింది.

అమ్ముకునే వాళ్ళ అరుపులతో, చల్లగాలితో ఫ్లాట్‌ఫామ్ గ హలంగా వుంది.

కిటికీల దగ్గర నిలబడ్డ భర్తలు భార్యలకి కూల్‌డ్రింక్స్ అ న్నారు. పిల్లలు ఎందుకో కేరింతలు కొడుతున్నారు. తన చిన్న గుండెలు భరించలేనంత ఉద్వేగంతో ఈ రైలుబండి అందరికీ ఇంత ఎందుకిస్తుందో?

"కాఫీ" అతను అందించాడు.

దూరంగా ఏవో క్వార్టర్స్‌లాంటివి చిన్న చిన్న బొమ్మరిళ్ళలా పిస్తున్నాయి.

ఒక స్త్రీ బట్టలు ఆరేస్తోంది. ఇంటిముందు కోళ్ళు తిరుగుతున్నా ఒక కుక్క పడుకుని వుంది. చిన్నపిల్లవాడు మూడు చక్రాల సైక



...తన చక్రాలమీదే ప్రపంచం నడుస్తోందన్నంత కాన్ఫిడెన్స్‌తో ...న్నాడు.

"ఆ జీవన చిత్రం బావుందా మైత్రీ?" కుమార్ అడిగాడు.

"ఆ!" అతనూ అదే చూడడం, నా ఆలోచనలకి అతనివి దగ్గరగా ...నాకు ఆశ్చర్యం కలిగించింది.

"ఒకప్పుడు నా జీవితం కూడా అలాగే అందంగా వుండేది...." ...

"ఏమైంది?" ఆసక్తిగా అడిగాను.

"ఇంకోసారి ....పదండి" కాయితం గ్లాసుని చెత్తకొట్టిలో పారేస్తూ ...

నేను రైలు కమ్మి పట్టుకుని ఎక్కుతుంటే, తను వెనకనుంచి రెండు ...నన్ను తాకీ తాకకుండా సపోర్ట్ పెట్టాడు.

ట్రైన్ కదిలింది. అతని ముందు నేను ఇందాకటిలాగే నడుస్తు ...కానీ ఇందాకటికన్నా ఎక్కువ జాగ్రత్తతో.

"అంత జాగ్రత్తగా నడవకపోతేనేం....ఒకసారి పడచ్చుగా."

చటుక్కున తల తిప్పి చూసాను.

అతను ఇందాకటికన్నా ప్రకాశవంతంగా నవ్వుతున్నాడు. మా ...లోకి వచ్చి కూర్చున్నాం.

నేనింకా ఆ మాటల గురించి ఆలోచిస్తూనే వున్నాను.

"ఏదు ఇలా మాట్లాడదేమిటి అని ఆలోచిస్తున్నావా?" అన్నాడు.

"కాదు....ఎక్కడో విన్నాను, ఇలాంటి అనుభవం. ఎప్పుడో జరి ...నా స్మృతులు చెప్తున్నాయి."

"భగవంతుణ్ని మించిన ఫిక్షన్ రైటర్ లేడు. ఆరోజు నువ్వు ...కిటికీలోంచి నీ పేరూ, చిరునామా రాసిన హేండ్‌కర్చీఫ్ బయట ...విసిరేయకుండా వుంటే జీవితం ఇంకోలా వుండేదేమో మైత్రీ!"

• • • •

ఆ నిమిషంలో నేను పొందిన వుద్వేగం....సంభ్రమం....ఆనందం ...ఎప్పుడూ పొందనిది.

"మీరు....మీరు...." నా గుండె ఆగిపోతుందేమో అన్నట్టు కొట్టుకుంటోంది.

"కార్తీక్ కుమార్ ని."

"మీరు నన్ను గుర్తుపట్టే ఇన్నాళ్ళూ...." అన్నాను ఆశ్చర్యంగా.

మొదటిసారి చంద్రవదన్ వాళ్ళ రిసార్ట్స్‌లో చూసినప్పుడే అనుమానం వచ్చింది. ఆ తర్వాత దాదా మీ పేరు నాతో చెప్పినప్పుడు "నిజమేనేమో! అనిపించింది. కానీ....నేను ఆ విషయాంకి ఇప్పుడలచుకోలేదు. ఆ చిన్నపాటి పరిచయాన్ని నేను భద్రంగా నా కాల అరల్లో గుర్తుపెట్టుకున్నానని చెప్పడం....ఈగో అని కాదు కానీ అవసరం అనిపించింది.

ఇట్ ఈజ్ టూ ఫూలిష్! ఇందాక రైల్లో పరిచయం ఆయన దీని గురించి మధు అన్నమాటలు చెప్పినప్పుడు కన్‌ఫర్మ్ అయింది.

"నేను గుర్తు పెట్టుకున్నాను....కానీ"

"భర్తా, పిల్లలూ, బాధ్యతలూ మిగతా ప్రపంచం ప్రీకి దూరం నిస్తాయి. అదే మంచిది కూడా. అసలే అలజడిలో వున్న నిన్ను నన్ను నేను గుర్తుపట్టాను తెలుసా....అంటూ ఇంకా ఆ అంజిని దలచుకోలేదు."

"కార్తీక్....అంత అల్లరి....అంత ఉత్సాహం....నాకు రైల్లో పించిన కుర్రాడు ఎందుకిలా మారాడూ? ఏమైంది? ఇటువంటి కుర్రాడు తోడుంటే రైలు ప్రయాణమే కాదు. జీవన ప్రయాణం సరదాగా సాగిపోతుంది అనుకున్నానే....ఆ తర్వాత ఎడ్రెస్ ఇవ్వని నన్ను నేను తిట్టుకున్నాను."

"నో! జీవితంలో చెయ్యకూడనిదే అది. ఎన్నడూ జరిగినదానికి బాధపడకూడదు. నువ్వు ఆ రోజు ఏం అన్నావో గుర్తుందా?"

"ఆ! కర్చీఫ్ కిటికీలోంచి పారేస్తూ ప్రాప్తం వుంటే తప్పక కలుసుకుంటాం అన్నాను. కళ్ళనీళ్ళతో నిండిపోతుండగా అన్నాను.

"డెస్టినీ రిపైడ్....చూశావా?" చిరునవ్వు నవ్వాడు. ప్రాప్తం వుందన్నమాట.



"నీవు నన్ను గుర్తుపెట్టుకున్నందుకు థాంక్స్."

"నువ్వు గుర్తు పెట్టుకున్నావుగా."

ఇద్దరం నవ్వుకున్నాం.

"ఇందాక మధుమతి కోసం బాధతో ఏడ్చావు. ఇప్పుడు ఈ స్నేహితుడు కనిపినందుకు ఆనందంతో ఏడుస్తున్నావా?" అడిగాడు.

నేను కళ్ళు తుడుచుకుంటుండే.

"ఆ కళ్ళు....అవే ఇంతకాలంగా నాకు లీలామాత్రంగా గుర్తున్నవి. వాటిని అలా ఇంకెప్పుడూ ఏడిపించకు ప్లీజ్!" అన్నాడు.

నేను కొద్దిగా గర్వించాను. ఇన్నాళ్ళూ అతను నన్ను గుర్తించాలని ఎలా తపించానూ? పిచ్చిదాన్ని. గుర్తింపు కాదు. అక్కడ నాకు శాశ్వతంగా నిర్మించిన సింహాసనమే వుంది. అప్పుడు చటుక్కున గుర్తొచ్చింది నాకు.

"మరి ప్రణతి...."

"నీకు మొత్తం చెప్పాల్సిందేనా?"

"ఆ!"

టైం చూసుకుని అన్నాడు.

"సరే....ఇంత సావకాశం కూడా మనకి జీవితంలో కలగక పోవచ్చు...విను. నేను ఆర్మీలోకి వెళ్ళిపోయాను. ట్రైనింగ్ పూర్తవగానే కాశ్మీర్ వెళ్ళాను. అక్కడ ఆఫీసర్‌గా వుండగానే బోర్డర్‌లో ఉద్రిక్తంగా వున్న తరుణంలో అక్కడికి పంపించారు.

ప్రతిరోజూ మన సైనికులు పిట్టల్లా రాలిపోవడం నేను కళ్ళారా చూసేవాణ్ని. మేజర్ శివాజీని అక్కడే కలిసాను.

ఒకనాడు ఎదురు కాల్పుల్లో మేం ఇద్దరం ఒకవైపున్నాం. మేజర్ నన్ను ఉత్సాహపరుస్తూనే తను ముందు ముందుకి వెళ్ళాడు.

నేను ప్రమాదాన్ని చూసి హెచ్చరించేలోగానే ఆయన తుపాకీ గుండుకి నేలకి ఒరుగుతూ "జైహింద్!" అన్నారు.

నేను ఆయన్ని ఎలాగైనా కాపాడుకోవాలన్న మొండి ధైర్యంతో ఆయన్ని భుజంమీద వేసుకుని పరిగెత్తడం మొదలుపెట్టాను. ఆయన

కొన ఊపిరితో నన్ను వద్దని వారిస్తూనే వున్నారు. నేను వద్దు
ఇంతలో నా వెన్నులోంచి ఏదో మంట మొదలైంది. నేను మండుతూ కొలిమిలాగా నేలకూలాను. అంతవరకూ నాకు జ్ఞాపకం వుంది. ఆతర్వా స్పృహ తప్పింది.

అతను చెపుతూనే కళ్ళు మూసుకుని ఆగాడు. బహాశ స్మృతులు సజీవంగా కళ్ళముందు ఆడుతున్నట్లున్నాయి. కాసేపటికి తెరిచాడు. ఇప్పుడతని మొహం ప్రశాంతంగా వుంది.

మళ్ళీ చెప్పడం మొదలుపెట్టాడు.

• • • •

నాకు స్పృహ మెలుకువా కాని స్థితిలో చెవిలో "నువ్వు చచ్చి కూడదు.... లే.... లే...." అని అస్సామీ భాషలో వినిపించింది. కళ్ళు తెరవలేకపోయాను.

నేను డెలీరియంలోంచి బయటికి వస్తుంటే నాకో దేవత తెల్ల బట్టల్లో కనిపించింది. నా ఒళ్ళంతా తాకి "యూ డోంట్ వాంట్ టు డై డూ యూ?" అని అడిగింది.

ఆ తర్వాత నన్ను ఎక్కడికో స్ట్రెచ్చర్ మీద తీసుకెళ్ళారు.

చేతికి ఇంజెక్షన్ చేసినట్లు గుర్తు.

"హలో.... హలో.... డూ యూ హియర్ మీ?"

"మేజర్ .... ఓపెన్ యువర్ ఐస్.... మేజర్ శివాజీ.... డోంట్ లీవ్ అజ్" చెయ్యి పట్టుకుంటూ అన్నాను.

"ఓ.కె!" కోమలమైన స్వరం.

"హీ గాట్ హార్డ్లీ టెన్ పర్సెంట్ ఛాన్సెస్" డాక్టర్ కంఠం.

"మన వాళ్ళకి ఆర్డర్స్ ఇవ్వండి.... ఫైర్.... ఫైర్...." అన్ వాడిన్ని.

"యా.... ఐ విల్!" మెత్తటి కంఠం బదులిచ్చేది.

• • • •

మూడురోజుల తర్వాత పోస్ట్ ఆపరేషన్ వార్డునుంచి స్పె స్పెషల్ రూంలోకి తీసుకొచ్చారు.



నా శరీరానికి ఏమైందో కూడా తెలీదంలేదు. గుండెల దగ్గర బేండేజ్. ముక్కుకి లేకుండా మూడు ఐ.వీ. ట్యూబులు.

ఆమె ఎదురుగా వచ్చి మొహంలోకి తొంగిచూసింది.

"ఓ.... ఏంజిల్!"

తెల్లని బట్టల్లో వున్న ఆమె నవ్వింది.

"అయితే ఇన్నాళ్ళూ నేను కల కనలేదా? నువ్వు నిజంగా నా కోసం వున్నావా?" ఇంగ్లీషులో అడిగాను.

"అవును. కలకాదు. కానీ నువ్వు బ్రతకడం మాత్రం నా కల. డాక్టర్స్ నా భ్రమని కూడా అన్నారు."

నేను ఆమె చెయ్యి పట్టుకుని అన్నాను. "నేను చచ్చిపోయి దేవ లోకానికి వెళ్ళాను. అక్కడ నువ్వు కనిపించావు అనుకున్నాను."

ఆమె సీరియస్‌గా నా కళ్ళల్లోకి చూస్తూ చెప్పింది.

"నువ్వు వెళ్ళుంటే వెంట వచ్చి చంపేసేదాన్ని."

నేను నవ్వాను ఎంతో హాయిగా.

"నేను ఎక్కడున్నాను?"

"తిస్‌పూర్, ఆర్టిలరీ సెంటర్ హాస్పిటల్‌లో."

"ఎన్ని రోజులనుండీ?"

"సిక్స్ డేస్."

"మేజర్ శివాజీ?"

"ఐయామ్ సారీ!"

నేను బాధగా కళ్ళు మూసుకున్నాను. నాకు వాళ్ళ నాన్నగారు గుర్తొచ్చారు. శాస్త్రిగార్ని చూస్తే బాపూని చూసినట్లే వుంటుంది. ఆయనకి తగ్గ కొడుకు. అమరవీరుడు శివాజీ. ఛీ.... దానికీ ప్రాప్తం వుండాలి అను కున్నాను.

ఆమె పేరు ప్రణతి. అస్సామీ అమ్మాయి. డాక్టర్స్ చెప్పారు. పగలూ, రాత్రీ నన్ను కనిపెట్టుకుని వుందిట. గాయపడ్డ నన్ను నా పోస్ట్‌కి దగ్గర్లో వుంచిపంపేటప్పటికీ రక్తం చాలా పోయి ఏమాత్రం హోప్ లేదని తేల్చేసారు. ప్రణతి తన రక్తం ఇచ్చి ప్రత్యేకంగా కనిపెట్టుకుని వుందిట.

నేను స్పృహలో లేనప్పుడు నా తలవైపు కూర్చుని ప్రార్థన చేస్తుం నేను కళ్ళు తెరవడానికి ఆమే కారణం అన్నారు.

ఆరోజు నాకు సూప్ తాగించడానికి వచ్చిన ప్రణతి చెయ్యిపట్టు అడిగాను. "ఎందుకు నామీద నీకింత శ్రద్ధ?"

"యుద్ధంలో అమరుడైన నా అన్నయ్యని తలుచుకుని.... ఇం వీరుడ్ని బలి ఇవ్వకూడదని" చెప్పింది.

ప్రణతిది అక్కడ ఒక చిన్న పల్లెటూరు అజల్‌గురేట. వాళ్ళ ఈ ఏడాదే కొడుకు మరణవార్త విని గుండెనెప్పితో పోయిందట.

"నాకెవరూ లేరు.... నేను ఒంటరిని" అంది.

"నీకు నేనున్నాను. నువ్వు ఒప్పుకుంటే ఒక అమ్మని కూడా ఇ గలను. ఇంకా ఒప్పుకుంటే ఏడు ఎనిమిదిమంది పిల్లల్ని కూడా ఇ గలను" అన్నాను.

ఆమె షాక్ అయి చూసింది.

అంతలోనే పకపకా నవ్వింది.

ఆమె అచ్చు దానిమ్మ మొగ్గలా వుండేది. సిగ్గొచ్చినా, కో వచ్చినా, ఆనందం వచ్చినా ఎర్రగా అయిపోయేది. అనర్గళ మాట.

మెత్తని చేతులు, చిన్న చిన్న కళ్ళు, అందమైన ముక్కు, గులా పెదవులు. నా కళ్ళకి ఏంజెల్‌లాగే కనపడేది.

"సోల్జర్! మీరు మద్రాసీలు. నేను అస్సామీని. మీ అమ్మగా ఒప్పుకుంటారా?" అంది.

"మేము తెలుగువాళ్ళం. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చాను. నీ అస్సా రక్తం నాకు కలిసిందిగా. నా బాడీ రిజెక్ట్ చెయ్యలేదే? మరి పెళ్ళెందు చేసుకోకూడదూ?" అడిగాను.

ఆమె ఆనందంగా చూసింది.

"నీకు నేను నచ్చితేనే సుమా!" అన్నాను.

"ఇంత గ్రేట్ బాడీని వేరే నర్సులకి వదలలేకే కదా, నేను ఇక్క వడిగాపులు పడ్డది" అన్నది కొంటెగా.



ప్రణతికి సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎక్కువ. విపరీతమైన దయా, ఆమెని నేను 'ఏంజిల్' అని ముద్దుగా పిలుచుకునేవాడిని. నాకు అస్సామీ వచ్చు.

ఆమె 'సోల్జర్' అనేది.

మా అమ్మ నేను తిరిగి వచ్చినందుకు సంతోషంతో పొంగిపోయింది. కౌగిలించుకుని కడుపులో బాధంతా తీరేవరకూ ఏడుస్తూనే వుంది. ఆ తర్వాత "నాకీ బహుమతినిచ్చింది ఈ దేవతేనమ్మా!" అని చూపించాను.

అమ్మ ప్రణతిని కౌగిలించుకుంది. ఆమెది ఏ భాషా, ఏ మతం అమ్మ అడగలేదు. ఆమెను పెళ్ళి చేసుకుంటానన్నప్పుడు ఏ పద్ధతిలో కుంటావు అని అడిగింది.

ఆర్య సమాజ పద్ధతిలో నేను ఆమెని పెళ్ళిచేసుకున్నాను. ప్రతి మంత్రానికీ మాకు అర్థం చెప్పారు.

ప్రణతి అమ్మదగ్గర మన తెలుగు వంటలూ, తెలుగు మాట్లాడడం నేర్చుకునేది. నేను ఆరునెలలు శలవు మీదున్నాను. ఆరు రోజులుగా గడిచి పోయాయి.

ప్రణతికి మనుషుల్ని ప్రేమించడం మాత్రమే చాతనవును. ఎవరి మీదా సీరియస్‌గా కోపం తెచ్చుకునేది కాదు.

నా షూస్‌లో, డ్రెస్సింగ్ టేబుల్‌లో చిన్న చిన్న లవ్ నోట్స్ పెట్టేది.

"బడ్డూ. నిన్ను ప్రేమిస్తున్నాను. చచ్చేదాకా ప్రేమిస్తూనే ఉంటాను."

నేను బట్టలకోసం అల్మారా తెరిస్తే- "నీ పెళ్ళాం రాక్షసి.... వచ్చే జన్మలో కూడా నిన్ను వదులుకోదు" అని షర్ట్‌కి స్లిప్ వేలాడుతూ కని పించేది.

తనకి పూలంటే పిచ్చి! చీరలూ, నగలూ అడిగేది కాదు. పూలు మాత్రం కొనివ్వమనేది. ఫ్లవర్ బొకేలు ఇంటినిండా అమర్చి ఆనంద పడేది.

అమ్మతో కలిసి ఒకనాడు బంధువుల ఇంటికి వెళ్ళొచ్చింది. అక్క...
ఓ అమ్మాయి వీణ వాయించటం చూసిందట. సంగీతం నేర్చుకుం...
పట్టుబట్టింది.

అమ్మ ఆనందంగా మాస్టారుని ఇంటికి పిలిపించి వీణ నేర్పి...
మొదలుపెట్టింది.

ప్రణతి పట్టుచీర కట్టుకుని, జడనిండా పూలు పెట్టుకొ...
బొట్టుతో వీణ వాయిస్తూ వుంటే అమ్మ మురిసిపోయేది. 'సాక్షాత్తు స...
దేవి నా కోడలు' అనేది.

అస్సామీ ఫీచర్స్‌తో తెలుగు సంప్రదాయంతో ప్రణతి అపురూ...
కనిపించేది.

నన్ను డెహ్రాడూన్‌కి పోస్టు చేశారు. నేను వెళ్ళి క్వార్టర్స్...
చేస్తానని చెప్పి బయలుదేరాను.

ప్రణతి నన్ను విడిచి వుండలేనని ఏడ్చింది. ఆమెని వది...
తుంటే నాకూ నా శరీరంలో భాగమేదో కోసి వదిలేసి వెళుతున్న...
పించింది.

అయినా తప్పదుగా.... రైలెక్కాను.

ప్రణతి ఉత్తరాలే నాకు గొప్ప ఆలంబనగా వుండేవి. చాలా...
వాటిల్లో చిన్న చిన్న పొయిట్రీ కూడా వుండేది. దేశభక్తి...
తుండేది.

ఒకనాడు అమ్మకు బాగాలేదని టెలిగ్రాం వచ్చింది.

నేను వచ్చేసరికే అమ్మ పెరాలిసిస్‌తో మంచాన పడివుంది.

ప్రణతిచేత సేవ చేయించుకుంటూ ఆమె కంటతడి పెట్టే...
పస పుట్టిన కూతుళ్ళున్నా ఇలా చేసేవారు కారురా" అనేది అమ్మ.

ఆ స్థితిలో అమ్మని చూసి నాకూ ఏడుపు ఆగలేదు. "...
నాతో వచ్చెయ్యమంది, క్వార్టర్స్ ఇచ్చారు" అన్నాను.

"నేనింక అట్టే కాలం బతకను. ఈ ఊళ్ళో మీ నాన్నగారు...
చిన ఇంట్లోనే ఈ జీవిని పోనీ" అంది అమ్మ.



"ఈ పరిస్థితిలో అమ్మని కదపడం మంచిది కాదు. నేను చూసు...
...మీరు వెళ్ళండి" అంది ప్రణతి.

"మళ్ళీ ఎడబాటా?" బాధగా అన్నాను.

ఆమె నవ్వింది. "సేవలో ఆనందాన్ని అనుభవించనీయండి.
...నేను చేసిన నర్సింగ్ నిరర్థకమైపోతోంది" అంది.

నేను విధిలేక మళ్ళీ ఒక్కడినే వెళ్ళాను.

నేను వెళ్ళిన ఆరు నెలలకి అమ్మ పోయింది. చుట్టుప్రక్కలవాళ్ళు,
...హితులూ, బంధువులూ ప్రణతిని దేవతన్నారు. అమ్మ అదృష్టాన్ని
...రారు.

నాకు ట్రాన్స్‌ఫర్ అయింది. అక్కడ అల్లర్లు ముమ్మరంగా
...న్నాయి.

ఇక్కడ ప్రణతిని ఒక్కతినీ ఒంటరిగా వదిలి వెళ్ళలేను. అప్పుడు
...తో చెప్పాను ప్రణతిని చూసుకోమని.

దాదా ఆనందంగా ఒప్పుకున్నారు. మళ్ళీ శలవు మీదొచ్చినప్పుడు
...రాబాదులో నేను ఈ ఇల్లు కొన్నాను. ఈ ఇంటి డెకరేషన్ అంతా
...నే దగ్గరుండి చేసింది. ఆమె ఎక్కడ వుంటే అక్కడ సందడిగా
...దేది.

దాదాని కూడా ఏడిపించకుండా వదిలేది కాదు. నామీద అలిగాననీ
...ళ్ళిపోతాననీ ఆయనతో చెప్పి ఒకనాడు అక్కడే వుండి
...యింది.

నేను ఇదంతా తెలీక ప్రణతి చెప్పినట్లు డిన్నర్ బయటనుండి
...చేయించుకుని వెళ్ళేసరికి దాదా నన్ను కోప్పడటం ప్రారంభించారు.
...టికి పరిస్థితి అర్థమై లోపలికి వెళ్ళేసరికి ప్రణతి నవ్వుతుంటూ థోం
... "ఏప్రిల్ ఫూల్స్" అని ఎగతాళి చేసింది.

ఇంకొకసారి ప్రణతి దాదాతో పాము కరిచిందని చేతిమీద గాటు
...కుని నానా హడావిడీ చేసింది. నేనూ కంగారుపడ్డాను.

చివరికి ఇద్దరి గాభరా చూసి, నవ్వుతూ అంతా అర్థం
చెప్పింది.

ఆ రోజు దాదా కోప్పడ్డారు.

"శివాజీని పోగొట్టుకున్న నాకు తెలుసు. అప్తుల్ని పోగొట్టుకో
ఎంత బాధో? ఇంకోసారి ఈ దాదాని ఇలాంటి ఆటలతో హడల
నీకు ఇంక కనిపించడు" అని వార్నింగ్ ఇచ్చాడు.

ఆమె దాదా పాదాల్ని తాకి "ఇంకెప్పుడూ ఏడిపించనని" ప్రమా
చేసింది. అయినా ప్రణతి అల్లరి మానలేదు.

మా పెళ్ళిరోజున ఇల్లంతా పెయింట్‌తో మా ఇద్దరి పేర్లు
సింది. చెట్ల మీద కూడా ప్రణతీ, కుమార్ ఇన్ లవ్' అని లైట్లతో
పెట్టి ఫ్రెండ్స్‌ని డిన్నర్‌కి పిలిచింది.

అర్ధరాత్రి నిద్రలేపి "కాసేపు బయట వెన్నెల్లో నడిచొద్దాం.
వేస్ట్ అయిపోతోంది" అని గోలపెట్టేది. ఆ వెన్నెల మొహం చూస్తే
లేకపోయేవాడ్ని.

వీధి కుక్కలంటే దయ. వాటికి కూడా వైద్యం చేయిం
చూసేది. రోజూ అన్నం పెట్టేది. ఇంటినిండా పిల్లిపిల్లల్ని చేర్చేది.

నేను వెళ్ళిపోతే చెట్లతోనే మాట్లాడుకుంటానని చెప్పేది. ఆ
ముద్దుపేర్లు కూడా పెట్టింది.

దాదాకి ఆమె అల్లరంటే ఇష్టం. రకరకాల స్వీట్లు చేసి
ఆయన చేత బొబ్బట్లు చేయించుకుతినేది.

"తృప్తి అమోర్....ప్రేమ్ అమోర్...." అంటూ రవీం
సంగీతం కూడా పాడేది. త్యాగరాజకృతులు పర్‌ఫెక్ట్‌గా వాయించే
మీద.

నేను శలవు అయిపోయి ఇంక నాలుగు రోజుల్లో వెళ్ళా
ప్రణతి బట్టలు ఆరేస్తూ కళ్ళు తిరిగి పడిపోయింది.

దాదా కూడా ఇక్కడే వున్నారు. ఇద్దరం ఆమెకేమైందోనని
భయపడ్డాం.



డాక్టర్ దగ్గరకి తీసుకువెళుతుంటే దోవలోనే అడిగింది ప్రణతి.
పుట్టేవాళ్ళకి గౌను కొంటావా? షర్టు కొంటావా?" అని.

ఏం ఇద్దరం ఆ వార్త విని ఒకళ్ళనొకళ్ళం రోడ్డుమీదే కౌగిలించు
ం.

డాక్టర్ ఎన్నో జాగ్రత్తలు చెప్పింది.

"నేను నర్సుని. నాకన్నీ తెలుసు" అనేసింది.

ఆమె పనిచేయకుండా ఒక్క నిముషం వుండలేదు. ఆ స్థితిలో నా
ళ్ళు, ముఖ్యంగా ఆడతోడు లేకుండానే ప్రణతిని వదిలి పిలుపు
నే బయలుదేరి వెళ్ళిపోయాను కాశ్మీర్‌కి.

"వెళ్ళు సోల్జర్....ఏం ఫరవాలేదు. నాకిప్పుడో తోడు దొరికింది"
ధైర్యంగా వీడ్కోలిచ్చింది.

నేను నాతో ఏం తీసుకెళ్ళానో తెలుసా? ప్రణతి నవ్వులు. ఆమె
ంటా, నవ్వులూ ఆమెకి తెలీకుండా టేప్‌చేసి పట్టుకెళ్ళాను.

ఒంటరిగా వున్నప్పుడు చలిలో వణుకుతూ, ప్రణతి నవ్వులు
ంటే ధైర్యం వచ్చేది. పుట్టబోయే బిడ్డని తల్చుకుంటే ఎంత కష్టం
నా సుఖంగానే తోచేది.

భయంకరమైన వాతావరణంలో ఎప్పుడు ఏ ఇంటిలో తీవ్రవాదు
న్నారో తెలీదు. ఎప్పుడు కాల్పులు జరుపుతారో తెలీదు. అలా కాలం
స్తూ ప్రణతి నెలలు లెక్కపెట్టుకునేవాడ్ని.

"తుపాకీ గుండు తింటే తిన్నావుగానీ భలే బహుమానం దొరికింది
ఫౌజీ" అనేవారు వాళ్ళు.

తీవ్రవాదం పెచ్చు పెరిగిపోయింది. బజార్లలో, హోటళ్ళలో, దేవా
లల్లో బాంబులు పెట్టడం ఎక్కువైంది. సామాన్య ప్రజలు ప్రాణాలు
చేతుల్లో పెట్టుకుని బతుకుతున్నారు.

వీధుల్లో తుపాకులతో మేము కాపాడుతున్నాం. కాపాడతాం అని
ధైర్యంగా వుండేది.

నెలలు గడిచాయి. తరచూ ప్రణతికి ప్రసవం అయినట్లూ, బాబు
పుట్టినట్లూ కలలొచ్చేవి.

ఉత్తరాల కోసం ఆశగా చూస్తున్నాను.

దాదానుండి ఏ వర్తమానం అందలేదు.

నాతోటి సైనిక సోదరులందరూ కూడా "ఇంకా శుభవార్త రాలే అని అడిగేవారు.

నేను లీవ్ అప్లయ్ చేశాను.

ఎట్టి పరిస్థితుల్లో కుదరదన్నారు. కేన్సిల్ అయిపోయింది.

దాదాపు ఏడు నెలలు ప్రణతి కబురు తెలీక, ఫోన్లు చెయ్యా వీలులేక అవస్థపడ్డాను.

చివరికి పరిస్థితుల్లో కాస్త ఉద్రిక్తత తగ్గాక నా లీవ్ గ్రా చేశారు. తీవ్రవాదుల్ని పట్టుకోవడంలో మా సేవలకి గుర్తింపు క ఇచ్చారు.

నేను దారి పొడుగునా చిన్నపిల్లలకి సంబంధించిన బొమ్మల బట్టలూ కొనుక్కొని ఆనందంగా ఇంటికి వచ్చాను.

మా ఇంటికి తాళం కప్ప వేళ్ళాడుతూ కనిపించింది.

దాదా ఇంట్లో వుంది వుంటుంది అని అదే టాక్సీలో ఆశ్ర వెళ్ళాను.

నేను వెళ్ళేసరికి భజనలో వున్నారు.

"దాదా....దాదా...." అని ఉత్సాహంగా ఆశ్రమంలోకి అడు పెట్టిన నాకు ప్రణతి ఫోటో పూలదండ వేసి కనిపించింది.

నిశ్చేష్టుడనై పోయాను.

దాదా నన్ను దగ్గరకి తీసుకుని "ప్రణతి శివాజీలా అమరు పోయింది" అన్నారు.

"ఎలా....ఇదెలా జరిగింది?" నేను నమ్మలేక ఆవేశంగా అరి

దాదా చెప్పారు.

"ప్రణతికి ఏడోనెల నుండే కాంప్లికేషన్స్ ప్రారంభమయ్యా నెప్పులు రాకముందే డేట్ యిచ్చి డాక్టర్ తీసుకురమ్మంది. ఆరోజు యమే లేచి, తలంటుకుని, బాపూకి ప్రసాదం చేసి నైవేద్యం పెట్టి ప్రణతి బయలుదేరింది. సరిగ్గా ఆసుపత్రికి బయలుదేరే సమయాని



లో అల్లరి రేగి బంద్ ప్రకటించారు. మా ఆటోని అడుగు కూడా కదలనివ్వకుండా కర్రలతో, రాళ్ళతో దాడి చేశారు. ప్రణతి అధికం అయ్యాయి. ఓర్చుకోలేక మెలికలు తిరిగిపోతోంది. నేను ప్రతివారికీ చేతులు జోడించి 'నా బిడ్డకి నెప్పులొస్తున్నాయి. గా ఆస్పత్రికి వెళ్ళాలి. దారి విడవండి" అని బ్రతిమాలాను.

నా తలమీద కర్రలతో దెబ్బలు పడ్డాయి. బుర్ర చిట్లి రక్తం ఆటో అతను పారిపోయాడు. దుష్కరులకి జాలి మాత్రం కలగ చూసి 'దాదా' అని అరుస్తూ ప్రణతి ఆటోలోంచి బయట

అల్లరిమూకలు బస్సులు తగలపెడుతూ, కనిపించిన వాళ్ళను రాళ్ళ బెదరగొడుతూ నానా బీభత్సం సృష్టించారు.

ఆ మతోన్మాదుల మధ్య స్పృహ కోల్పోయిన నేనూ....అసహాయ రోడ్డు మీద నెప్పులుపడుతూ ప్రణతి మిగిలిపోయాం.

ఎప్పటికో పోలీసులొచ్చి మా స్థితి చూసి అంబులెన్స్ పిలిపించి, కి తరలించేలోగా జరగాల్సింది జరిగిపోయింది.

ప్రణతికి వాతం వచ్చింది. అందమైన పువ్వులాంటి ప్రణతి, వాతం నోటినుండి నురగలు కక్కుతూ కర్రలా బిగుసుకుపోయింది. బిడ్డ రక్షించాలని డాక్టర్లు పడ్డ శ్రమ నిరర్థకమైంది. కాస్త త్వరగా తీసు వుండేదన్నారు. మతోన్మాదరాక్షసి కోరలతో మరో యిద్దరి బలైపోయాయి."

కుమార్ మొహం అరుణ వర్ణం దాల్చింది. ఆవేశంతో పిడికిళ్ళు సుకున్నాయి.

"మైత్రీ! హిందూ....ముస్లింల పోట్లాటలకీ, అమాయకమైన నా కీ యింకా ప్రపంచంలోకి రానైనారాని నా బిడ్డకీ ఏమిటి సంబంధం? బలవ్వాలి?

మేము చలిలో, వేడిలో తుపాకీలు చేతపట్టుకుని ఏ పక్కనుండి వర్షం కురుస్తుందో తెలీని స్థితిలో రాత్రింబవళ్ళు బయట శత్రువు దేశాన్ని రక్షిస్తుంటే....వీళ్ళేం చేస్తున్నారు. మనవాళ్ళలో మనవాళ్ళే

ఎప్పుడో దేశం విడిచిపోయిన పూర్వీకుల్ని తలుచుకునో....పరాజా సుష్టిగా ఆశచూపించే సొమ్ముకో కక్కుర్తిపడి మన అరపిం తల్లుల్ని, తండ్రుల్ని, పసిబిడ్డల్ని చంపుకుంటున్నారు. ఎందుక వీళ్ళకి సేవ చెయ్యాలి? సియాచిన్‌లో దెబ్బ తగిలితే రక్తం కూడా కుండా గడ్డకడ్తుందే....నీళ్ళు తాగుదామంటే మంచుముక్కలు తప్ప కవే....రోజుల తరబడీ స్నానాలూ, భోజనాలూ, బయట లోకంతో దాలూ వుండవే....ఎందరో నా సాటి సోదరులు అక్కడ వాళ్ళ కోసం. రక్షణకోసం తుపాకులు పట్టి 'జై భారత్ మాతా' అంటూ కాస్తుంటే....ఇక్కడ సమస్త సుఖాలూ అనుభవించే ఈ ఉన్మాదులే న్నారూ?

మేం నిశ్చింతగా వదిలి వెళ్ళిన మా బిడ్డల్ని, భార్యల్ని, తండ్రుల్ని కాపాడుతున్నారా? లేదే....అల్లర్లు చేసి కబళిస్తున్నారు. కోసం చెయ్యాలి మేం ఈ సర్వీస్? నా కసలు మానవాళి మీదే నమ్మ పోయింది. ప్రణతి లేని జీవితం వృధా అనుకుని నిద్రమాత్రలు కొ క్కని జీవితాన్ని పరిసమాప్తి చేసుకుందామనుకున్నాను. కానీ....ప్రణతి తన వీణ మీద ఆఖరి లవ్ నోట్ పెట్టింది....

"సోల్జర్! నువ్వూ నేను వేరు కాదు....మనిద్దరం ఎప్పుడో మయినాము. నాలో నువ్వున్నావు. నీలో నేనున్నాను. ఐ లవ్ యు డియర్.

నీకేమైనా అయితే నిన్ను నాలో బ్రతికించుకుంటాను. నాకేమై అయితే నన్ను నీలో బ్రతికించు....ప్లీజ్.

ఎందుకంటే....నాకీలోకం మీద వ్యామోహం పోలేదు. మను న్నా, ఇతర జీవాలన్నా నాకు ప్రేమ....ఎంతంటే....స్వర్గం రమ్మని నా వదిలి వెళ్ళలేనంత ప్రేమ."

ఆ లవ్ నోట్ చదివాక చావలేకపోయాను. ఈ జీవితం ను....ప్రణతిది. రక్తం యిచ్చి బ్రతికించుకున్న ప్రణతిది. హృదయం ఆమెది. ఆమెకి ఇష్టమైనట్లు నేను జీవించాలి. ఆనందంగా వించాలి.



స్లీపింగ్‌పిల్స్ విసిరేసాను. దాదా దుఃఖం నేను ఉపశమింపజేయాల్సి

నా పాదాలంటి ప్రమాణం చేసి కూడా నా బిడ్డ నన్ను మోసం ఇంక ఎన్నడూ ఏడిపించనని మాటిచ్చి మరీ మోసం చేసింది" దాదా ఏడిచేవాడు.

"ప్రణతిని చూస్తావా దాదా....ఇదిగో....ఇక్కడ వుంది...." నా తెరిచి చూపించి ఆయన్ని ఓదార్చాను.

రిటైరయి వచ్చాక ప్రణతి దగ్గరుండి ముస్తాబు చేసిన ఈ ఇంట్లోనే న్నాను. ఆమె వెళ్తూ....వెళ్తూ....ఏడ్వడానికి కూడా నాకు స్వేచ్ఛ ఆ వరాన్ని తనతో పట్టుకెళ్ళిపోయింది."

అతను కన్నీళ్ళు బయటికి రాకుండా తుడుచుకుని గుండెలనిండా బాధని గుటకేస్తూ అన్నాడు.

"మైత్రీ! నేను ఎవర్ని ఎక్కువగా ప్రేమించినా, స్నేహం చేసినా నాకు దూరం అవుతున్నారు. శివాజీ....అమ్మా....ప్రణతీ, నా ....అందుకే నాకు భయం. చివరికి ఒంటరి ప్రాణానికి తోడుగా పిల్లని పెంచుకోవాలన్నా నాకు భయమే. అదీ దూరం అయి తుందని. అందుకే దాదాకి దూరంగా వుంటాను. ఆయన్ని నా దగ్గరకి రమ్మని పొరపాటునైనా అనను. నాకు ఈలోకంలో మిగిలిన ఒకే ఆత్మబంధువు ఆయన. ఇప్పుడు చెప్పు....నేను ఇంకెవరితోనైనా స్నేహం చెయ్యగలనా? ఇన్నిసార్లు ప్రేమవల్ల మోసపోయాక యింకో ...గానికిగాని, ఎడబాటుకి గాని....ఈ మనసు తట్టుకోగలదా? అందుకే నాకోసం జైలు సృష్టించుకున్నాను. మనుషులంటే అసహ్యంతో ....భయంతో....వాళ్ళవల్ల నాకేదైనా జరుగుతుందని కాదు....నా స్నేహంవల్ల వాళ్ళకి ఏ దురదృష్టమైనా అంటుకుంటుందేమోనని. దానం, ....అన్నీ దాదా ద్వారానే చేయిస్తాను."

అతని కథ విన్నాక నిజమైన కష్టమంటే ఏమిటో తెలిసినట్లయింది. ...లాంటి ప్రణయ దేవతని పోగొట్టుకోవడం, అదీ తను దగ్గరలేని సమ ...లో అనాధలా... వైద్యసహాయం సమయానికి అందక ఆమె పోవడం.

తొమ్మిది నెలలు పూరించిన బిడ్డ విశ్వప్రయత్నం చేసినా ఈ విశ్వంలో
రాకుండా కొందరు మతోన్మాదులు అడ్డుపడి చంపడం....ఇవన్నీ తలచు
కుని అతను ఎంతగా కుమిలిపోతున్నాడో....అయినా కూడా ప్రణతిగో…
మానవాళిని ప్రేమిస్తూ, సేవచేస్తూ నిర్లిప్తంగా ఎలా జీవిస్తున్నాడో తెలి…
అతనిమీద జాలికన్నా ఎక్కువ గౌరవమే కలిగింది.

"మీమీద జాలిపడి మీ గొప్పతనాన్ని తగ్గించలేను. ప్రణతిలాంటి
భార్యతో కొన్నాళ్ళే సహజీవనం చేసినా....మీరు గొప్ప అదృష్టవంతులు
అని నా ఫీలింగ్!" మనస్ఫూర్తిగా అన్నాను.

"అవును...ప్రణతిని గురించి చెప్పే అవకాశం ఇచ్చినందుకు
థాంక్స్. నిజానికి పరాయి స్త్రీలకి భార్యల గురించి గొప్పగా చెప్పకూడదు
కానీ ఐ కాంట్ హెల్ప్!" అన్నాడు.

"ప్రణతిని పొందిన మీరే కాదు, మిమ్మల్ని మీ అనురాగాన్ని
పొందిన ప్రణతి కూడా గొప్ప అదృష్టవంతురాలే!"

'A womon wants to be motherly to a man and protect his weak side, but he must have a strong side too, which she can respect అన్నాడు షెల్లీ.

"నేను ఎవర్నో రక్షించే సమయంలో ఇక్కడ నా దేవత …
లేకుండాపోయింది. నా సేవలకి ప్రభుత్వం గుండెలకో మెడల్ తగిలించి
వదిలింది. నా బాధల్లా ఇలా ఎందరి గుండెల్లో కనిపించని గాయాలు…
తున్నాయో ఈ తీవ్రవాదులవల్ల? భారతమాత గర్వాన్ని బలవంతంగా
విచ్ఛిన్నం చేస్తున్నాయి ఈ దుష్టశక్తులు! ఈ అంతర్గత శత్రువుల్ని ఏ…
హద్దు రేఖ ఆపగలదు?"

అతని కళ్ళల్లో అనంతమైన ఆవేదన కనిపించింది.

అంతలోనే సర్దుకుని "జయంత్‌గారు నిన్ను బాగా చూసుకుంటు
న్నారా?" అడిగాడు.

"ఆ! ఇల్లూ, పిల్లలూ, సౌకర్యవంతమైన జీవితం, సమాజంలో
హోదా....అన్నీ ఇచ్చాడు" నవ్వుతూ అన్నాను.

"ఆర్ యూ హేపీ?" అడిగాడు.



నేను బయటకి చూస్తూ "మనం మాటల్లోపడి గమనించనేలేదు.
…జారొచ్చేశాం. కుమార్! మళ్ళీ మీ షెల్‌లోకి వెళ్ళిపోకుండా నాతో
…గా వుంటారా? ప్లీజ్" అన్నాను.

"మైత్రీ....నువ్వు మంచిపని చేశావు ఆ రోజు నీ అడ్రస్ ఇవ్వ
…" నవ్వుతూ అన్నాడు.

"ఏం....ప్రణతిని మిస్ అయ్యేవారనా?" కాస్త చివుక్కుమనిపించి
…గాను.

"కాదు....ప్రాప్తం వుంటే కలుస్తామన్న నీ మాట నిజమైనందుకు
…కలుగుతున్న థ్రిల్‌ని మిస్సయ్యేవాళ్ళం. అవునా?"

నాకు కలుగుతున్న థ్రిల్లే అతనికీ కలిగినందుకు చాలా సంతోషం
…సింది.

"మీరన్నట్టు ఆపైవాడిచ్చే మించిన మలుపులు ఏ రచయిత ఇవ్వ
…!" నవ్వాను.

"రైలు స్నేహాలన్నీ రైల్లోంచి దిగాక మటుమాయమవుతాయన్న
…అర్థమయింది" అన్నాడు.

చేరాల్సిన గమ్యం ఈసారి అంత ఉత్సాహాన్ని ఇవ్వలేదు.

"ఎప్పుడూ సిగ్నల్‌కోసం గంటసేపు ఆపేస్తారు. ఈసారి ఆప
…" నిరాశోపణగా అన్నాను.

కుమార్ నవ్వాడు.

అతనలా కళ్ళు చికిలించి నవ్వుతుంటే, ఇరవై ఏళ్ళ క్రితం
…రైలో....

"ఆ ముసలావిడ ఏమని తిట్టిందో తెలుసా? నీకు అల్లరి పిల్లతో
…నే పెళ్ళయిపోవాలి. గంపెడుమంది పిల్లలు పుట్టాలి! వాళ్ళు అది
…, ఇది కావాలి అని నిన్ను పీక్కుతినాలి....ఇంకా ఏమో....నీ
…పడుతున్న ఆ పిల్లలాంటి నీ పెళ్ళాం నీ బట్టతలకి రోజూ నూనె
…."

"మీకు బట్టతల లేదుగా?" అమాయకంగా నేను అడగడం.

"గంపెడుమంది పిల్లలు పుట్టాక రాదా?"

నేను మూతి తిప్పి వచ్చేస్తుంటే, అతను వెనకాలే వచ్చి "రాస్తూనే రాయను అననందుకు" అనడం గుర్తొచ్చి నవ్వొచ్చింది.

అతను తల సవరించుకుంటూ "బట్టతల రాలేదని నవ్వుతున్నావా?" అన్నాడు.

అతనికి ఆ విషయమే గుర్తురావడం నాకు సంభ్రమాన్ని కలిగించింది.

•    •    •    •

అమ్మా నాన్నా నన్ను చూసి చాలా ఆనందించారు.

పిల్లలు అల్లరి చేస్తారని చిన్నప్పుడు తల్లిదండ్రులు వాళ్ళని తప్పించుకుంటుంటారు. పెద్దయ్యాక పిల్లలు వాళ్ళకి టైం లేదని తల్లిదండ్రుల్ని తప్పించుకుంటుంటారు.

"అమ్మడికి ఇష్టం పెసరట్టు చెయ్యి. మైసూర్‌పాక్ చెయ్యి...." అంటూ నాన్నగారు హడావుడి చేశారు.

అమ్మ నేనొచ్చానని చూడడానికి వచ్చిన ఇరుగు పొరుగులతో జయంత్ హోదా గురించీ, నా పిల్లల తెలివితేటల గురించీ, మా ఇంటి అందం గురించీ నా ముందే చెప్పి ఇబ్బంది పెట్టేసింది.

నేను తెచ్చిన బట్టలు వాళ్ళకి నచ్చాయి.

రేపు నా పిల్లలు పెద్దయ్యాక నాకోసం ఏం తెచ్చినా ఇలాగే నచ్చుతాయి నాకూనూ!

మధ్యాహ్నం అమ్మతో బాటు చిక్కుడుకాయలు వలుస్తూ "అమ్మా! మధు గురించి ఏమైనా తెలిసిందా?" అడిగాను.

అమ్మ ఆశ్చర్యంగా "ఎప్పటి మధుమతి....? ఇప్పుడెందుకు గుర్తొచ్చిందీ?" అంది.

"మేము బొంబేలో ఉన్నప్పుడు రాజమండ్రి నుంచి ఉత్తరం రాసింది" అన్నాను.

"అలాగా....ఎప్పుడూ నాతో నువ్వు అన్నట్టు గుర్తులేదే!" అంది.

"నాకు ఈమధ్యే ఆ ఉత్తరం అందింది."

"ఆ!!!" అమ్మ నోటిమీద వేలేసుకుని ఆశ్చర్యపోయింది.



"ఏవమ్మా....పక్కింటావిడకి ఈమధ్యే నా అడ్రస్ తెలిసి పంపిం... ఇప్పుడు ఎక్కడుందో తెలీడంలేదు. రాజమండ్రిలో లేదు. ఆ ఆఫీస్... పనిచెయ్యడంలేదు" అన్నాను బాధగా.

"ఏం వ్రాసిందీ? పెళ్ళి చేసుకుంటుందిటా?" అడిగింది అమ్మ.

"లేదు!" అమ్మకి మధు గతం తెలీదు.

"ఏదైనా భలే లోతైన మనిషి! తనకో తమ్ముడున్నాడని కూడా ... తెలీదు, అతనోసారి వచ్చి మధుమతి గురించి అడిగితే అప్పుడు ...ది" అంది.

నేను వెంటనే అమ్మ భుజం పట్టి ఊపుతూ "తమ్ముడా? ఎక్కడ ...న్నాడు? అడ్రస్ ఏమైనా చెప్పాడా?" అన్నాను.

అమ్మ తెల్లబోతూ చూసి "నేను అడగలేదు! కానీ అతను 'మా ... వెంటనే కలవాలండీ, ఏ ఊరు బదిలీ చేయించుకుందో చెప్పండి!' ... అది మొండిది. మాకెవరికీ తన గురించి ఏమీ చెప్పదు....!" ... అయినా సోదర్యంకానీ, పుట్టింటితో తెగతెంపులు చేసుకోడానికి ...వడున్నారనీ....పిల్లలా జెల్లలా? ఆ తమ్ముడికి పెళ్ళయి పిల్లలున్నా ...తో బాపంటే ఆ పిల్లలే పెరిగి పెద్దయి దానికి ఆసరా అయ్యే...! అమ్మ పాతకాలం మాటలు చెప్తోంది.

మధు వ్యక్తిత్వం, సిద్ధాంతాలు ఆమెకి వివరించడం వ్యర్థం!

"అమ్మా....రాజగోపాలం గారని మధుకోసం వచ్చేవారు గుర్తుందా? ... అడ్రస్ ఏమైనా నాన్నకి తెలుసేమో అడుగు" అన్నాను.

"నిద్రలేవాక నువ్వే అడుగు. నీ పిచ్చిగానీ ఆయనకి ఒక్కోసారి ...కే గుర్తురావడంలేదు. నీ పేరు రాజ్యలక్ష్మి? రాజేశ్వరా? అంటు...?" అంది.

"నేను నవ్వేశాను. కానీ ఏ మూలో నాన్నకి ఆయన అడ్రస్ తెలు...లకగా ఉంది!

ఆ తర్వాత మీనాక్షి పెద్దమ్మ గురించి మాట్లాడుకున్నాం.

"ఆ సూర్యంగారు అసలు పట్టించుకోవడంలేదుట కదా! వాడి... మొన్న ఓ పెళ్ళిలో కలిసింది. మీ అక్కగారికి ఇంత వయ...

సొచ్చినా తిరుగుడు తగ్గలేదండీ! ఆ ముసలాయన ఒకర్ని వేసుకుని తి... తిరిగేది....ఇప్పుడు ఆయన చచ్చారని ఏడుస్తూ కూర్చుంది. ఛీ...ఛీ... ఇవన్నీ చెప్పుకోడానికి ఎంత అసహ్యం? మీ అబ్బాయి ఏవీ పట్టించుకోడు, మీరూ, మావయ్యగారూ ఎంత పద్ధతిగా వుంటారు! మీరైనా చెప్పచ్చుగా అంది."

"మరి నువ్వు వూరుకున్నావా? నువ్వూ మీ ఆయనా సరిగ్గా ఉంటే ఊళ్ళో వాళ్ళమీద ఎందుకు ఆధారపడుతుంది మీ అక్క? అవిటని అం... టంత దానివయ్యావా? మొగుణ్ణి కన్న తల్లినే చూడవు నువ్వు....అది ఊళ్ళో ఎవరికి కష్టం వచ్చినా సాయం చేస్తుంది. అని కడిగెయ్యాల్సింది" అన్నాను ఉక్రోషంగా.

అమ్మ అక్కగారిని తలచుకుని కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"కొడుకులు....కొడుకులు అంటారుగానీ కొడుకులుండీ ఏం ప్రయోజనమే!" అంది.

ఇంతలో నాన్న నిద్రలేచొచ్చారు.

"ఏవిటీ ఎవరి గురించి మాట్లాడుకుంటున్నారూ?" అన్నారు.

"మీనాక్షి పెద్దమ్మ గురించి కానీ.... నాన్నా ముందు అమ్మ పేరు ఏమిటో చెప్పండి" అన్నాను.

"మాకేమైనా కొత్తగా పెళ్ళయిందా ఏమన్నాన! ఇప్పుడు దాని పేరు చెప్పిస్తున్నావు...." అన్నారు.

"ఇందాక అమ్మ మీకు ఎవరి పేర్లూ గుర్తుండవనీ, అసలు తననే సరిగ్గా తెలీదనీ అంది" నవ్వుతూ అన్నాను.

"తెలీకేం....రాజేశ్వరీ!" అన్నారు.

"చూశావా.... చూశావా? నా పేరు రాజ్యలక్ష్మి అని కూడా మర్చిపోయారూ...." అంది నుదురు కొట్టుకుంటూ విసుగ్గా అమ్మ.

"తెలుసులేవోయ్.... ఏం రాజ్యాలున్నాయని రాజ్యలక్ష్మి అని పేరు?" తన పొరపాటుని కప్పిపుచ్చుకోవడానికి నాన్న హేళన చేశారు.

నాన్నని రాజగోపాలం గారి గురించి అడగడం శుద్ధ వేస్టు అనిపించింది నాకు. అయినా ప్రయత్నం చేశాను.



"మధుమతి అని నా ఫ్రెండు వుండేది గుర్తుందా నాన్నా?"

"మధుమతా....ఆ....ఆ గోపాలం గారి అమ్మాయికిచ్చారు కదూ" ...న్నారు.

"నే చెప్పలేదూ...." అన్నట్లు అమ్మ మూతి తిప్పింది.

"అబ్బా... మధు నాన్నా.... నానమ్మ అస్తమానం దానితో తిరగ... లంబూ నన్ను తిట్టేదీ....మధుమతి...." అన్నాను.

ఆ అమ్మాయా? ఆ గుర్తులేకేం? ఎక్కడుంది పాపం? మంచి ...మ్మాయి" అన్నారు.

మధుమతి మంచితనం నాన్న ఇప్పటికైనా గుర్తించినందుకు నాకు ...తోషం వేసింది.

"తెలీదు నాన్నా! తెలుసుకోవాలనే ఈ ప్రయత్నం. రాజగోపాలం ...వాళ్ళ మేనమామ ఒసారొచ్చినప్పుడు మన ఇంటికి వచ్చారు కద ...న్నా...వాళ్ళ అబ్బాయి ఇక్కడే ఏదో బ్యాంక్‌లో పనిచేస్తాడన్నారు. అ...యి పేరు....బ్యాంక్ పేరూ ఏమైనా గుర్తున్నాయా నీకు?" అడిగాను.

అమ్మ పకపకా నవ్వింది.

నాన్న మొహం ఫ్రెంచి సినిమా చూస్తున్నట్టుగా పెట్టారు.

"రాజగోపాలమా....ఈ పేరు ఎక్కడో విన్నానే....మీ ఫ్రెండ్ ...కేమౌతాడూ?"

"ఏమీ కాదు. మీరు అనవసరంగా అవిడి పడకండి. అమ్మ చేగో... చేసింది తినండి! అమ్మా నాన్నకి కాఫీ కలిపి తీసుకురా" అన్నాను.

అమ్మ కొంగు అడ్డం పెట్టుకుని నవ్వుతూ లోపలికి వెళ్ళింది.

"ఏసంత వయసు మించిపోయిందని నాన్నా....మీకింత మతి ...మపు. అక్కినేని నాగేశ్వరరావు....దేవానంద్ చూడండి....ఇంకా ...కుర్రాళ్ళలా ఉషారుగా వున్నారు. స్టెప్పులు కూడా వేస్తున్నారు. ...వాళ్ళకన్నా వృద్ధులా? తిప్పికొడ్తే అరవైఏళ్ళు లేవు!" అన్నాను.

"అమ్మా....ఈ బ్రెయిన్ ఒక యంత్రంలాంటిదే. పనికుండా ఏ ...కైనా ఐదేళ్ళకో నువ్వు రిటైరయ్యావు అని మూలకూర్చోపెడితే ఇలాగే ...పట్టి పాడైపోతుంది" అన్నారు.

ఏదైనా అంతే! చెడగొట్టుకున్నాక రిపేర్లు కష్టం.

మధుప మరిచిపోయే పరిస్థితులు అసలు పెళ్ళవగానే వచ్చాయా?

పదో తరగతిలో ఇంటిమీద లైట్లు పెట్టుకొని కంబైన్డు స్టడీ చేసి ఒకే కాలేజీలో సీట్లు దొరక్కపోతే ఏడ్చిన ఫ్రెండు కూడా కొత్తగా కాలేజీలో చేరిన నెలలో పాత స్నేహితుల్ని మరిచిపోతారు....కొత్తకి దానికి భూతంలా పాతని మరిపించే గుణం వుంది!

జయంత్‌తో కాపురానికి వెళ్ళిన కొత్తలో అతని ఇష్టాలు తెలుసుకోవడం, అతనికి ఇష్టమైనట్టు తయారవడం, అతని కోసం ఎదురుచూడడం, పది నిముషాలు ఆలస్యమైతే తపించిపోవడం....ఇంట్లో వున్నంతసేపూ అతని కనుసన్నల్లో మెలగడం....ఆ పారవశ్యంలో అందర్నీ మరిచిపోయాను! అవే పెళ్ళయిన పదహారేళ్ళ తర్వాత యిప్పుడు నేను చేసే తప్పులనిపిస్తున్నాయి! అతను భార్య అంటే నాకోసం మాత్రమే జీవించే అన్న అభిప్రాయానికి వచ్చేశాడు! నాకూ కొన్ని ఇష్టాలున్నాయి అని గొంతుచించుకుని అరిచినా పరభాష వింటున్నట్లు అయోమయంగా చూస్తున్నాడు.

నా ప్రేమని అతను గౌరవించలేదు! అలవాటు పడ్డారు, గ్రాంటెడ్‌గా తీసుకున్నాడు.

నాకు ప్రణతి, కుమార్ గుర్తొచ్చారు.

ఆమెని ఎంతగా గౌరవిస్తాడు కుమార్!

భార్యాభర్తల్లో ఆ పరస్పర గౌరవ మర్యాదలూ, అర్థం చేసుకోడాలూ లేకపోతే కొన్నాళ్ళకి అవతలి వాళ్ళకోసం చేసే ప్రతి పనీ అనవసరంగా మారుతుంది.

అతని మాటలు గుర్తొచ్చాయి.

"అర్ధరాత్రి నిద్రలేపి వెన్నెల్లో నడిచొద్దాం. వేస్ట్ అయిపోతోందని గొడవ పెట్టేది. ఆమె కళ్ళల్లో వెన్నెలని చూసి కాదనలేకపోయేవాణ్ని."

ఎంత అదృష్టవంతురాలు ప్రణతి?

అంత మంచి భర్తని పొందింది.



ఎంత దురదృష్టవంతురాలు ప్రణతి?

అతన్ని అంత త్వరగా వదిలి వెళ్ళిపోయింది!

నాకు కళ్ళు మూసుకుంటే వెన్నెలంత చల్లనైన, మల్లెపూవంత తెల్లనైన, పాలకోవా అంత తియ్యనైన గుణాలతో ఒక అందాల బొమ్మ కనిపిస్తోంది....ప్రణతిని నా దృష్టిలో అలా నిలబెట్టిన కార్తీక్....కాదు కుమార్ ఎంత గొప్పవాడు?

ఆరోజు కిటికీలో నుండి నా అడ్రస్‌రాసిన కర్చీఫ్ బయట పడెయ్యకుండా వుండి వుంటే....ఛ! తప్పు....తల విదిలించేశాను.

మనసెంత చెడ్డదీ?

• • • •

"ఇంటికి వెళ్ళగానే ఫోన్ చెయ్యి తల్లీ!" రైలు కదలబోయేముందు కిటికీలోంచి అమ్మ చెప్పింది.

"అలాగేనమ్మా" అన్నాను.

"తేజాగాడికి చేగోడీలూ, సున్నుండలూ ఇవ్వు. శ్రీయకి నేను కొనిచ్చిన గాజులు చేతికి వేసుకోమని చెప్పు....అల్లుడుగార్ని సంక్రాంతికి తప్పనిసరిగా రమ్మని చెప్పు" అమ్మ చెప్తూనే వుంది.

"అబ్బా....నన్ను మాట్లాడనీవే....!" అమ్మని వెనక్కి లాగుతూ నాన్న ముందుకి వచ్చారు.

ఆఖరి నిమిషంలో చెప్పుకోవడానికి కబుర్లు జలలా వూరొస్తుంటాయి. మనిషి పోయేముందు మాట్లాడగలదా? నాకు ఆలోచనలు ముప్పేటగా వస్తున్నాయి.

"ఆ....గుర్తొచ్చింది! ఆ మధుమతి తాలూకు చుట్టం పేరు రాజశేఖరం గారన్నావు కదూ... వాళ్ళబ్బాయి యూనియన్ బ్యాంక్‌లో పనిచేస్తాడు" నాన్న చెప్పారు.

"రాజశేఖరం కాదు.... రాజగోపాలం...." అమ్మ వెనుకనుండి నాన్న వీపుమీద చిన్నగా చరిచి చెప్పింది.

"ఆ....అదే....చిన్న పొరపాటేగా.... బ్యాంక్‌కి వాళ్ళ అబ్బాయి

దగ్గరకు నేను వెళ్ళేవాడినిగా! నాకు తెలుసు!" నాన్న అంటూ వుండగా నేను ఆత్రంగా—

"అతని పేరేమిటి నాన్నా? ఏ బ్రాంచ్‌లో పనిచేసేవాడు?" అతడి చెయ్యి పట్టుకుని ఆశగా అడిగాను.

"ఇక్కడే బ్రాడీపేటలో పనిచేసేవాడు. అతని పేరూ...."

రైలు కూత పెట్టేసింది.

"త్వరగా చెప్పండి నాన్నా...."

రైలుకి చిన్నగా కదలిక ప్రారంభం అయింది.

"జాగ్రత్తమ్మా" అమ్మ అరిచింది.

"అతని పేరు....సుగుణాకరరావా, కాదు.... సద్గుణరావా! అలాంటిదే...."

ట్రైన్ వేగం అందుకుంది.

"ఏ రావైనా....ఒకసారి మధు గురించి కనుక్కోండి నాన్నా...." నా మాట గాల్లో కలిసిపోయింది. 'కూ' అన్న కూతతో రైలు ముందుకి దూసుకుపోయింది.

నేను కనిపించినంత దూరం అమ్మా నాన్నల్ని చూస్తూనే వున్నాను. నాన్నకి గుర్తొస్తే బావుండు!

నాన్న ఇంకా ఆలోచిస్తూనే కనిపించారు.

• • • •

"మా....చూశావా అది నా బట్టలన్నీ స్టాండ్ మీదనుండి తీసి విసిరేసింది!" పప్పీ అరుస్తోంది.

"మంచం మీదకే విసిరేశాను. అసలు బయట విసిరేయాల్సింది.... పీడా పోయేది!" అంటోంది.

"బుద్ధిలేదూ! గెస్టులతో ఇలాగేనా మాట్లాడటం?" జయంత్ కోపంగా అన్నాడు.

"గెస్టులు గెస్టుల్లా వుంటున్నారా? తనకెందుకు నా ఫోన్ల సంగతి? నీకు కంప్లయింట్స్ ఇస్తోంది! మొత్తం ఎక్కడ చూసినా తన వస్తువులే వేస్తుంది. ఇది నా రూమా....తన రూమా?"



"నోర్మూయ్" జయంత్ చెయ్యి ఎత్తాడు.

"డాడీ....చెయ్యి ఎత్తితే బావుండదు చెప్తున్నాను."

"మా....దీనికి నేను మీ ఇంట్లో వుండడం అసలు యిష్టంలేదు. ...కూడా! నేను హాస్టల్‌కి వెళ్ళిపోతాను!" పప్పీ ఏడుపు.

"ఛ! వూరుకో.... నేను చెప్తాగా దానికి.... ఊరుకో...." పప్పీని ...కు తీసుకున్నాడు.

"డాడీ! ఏడుస్తోందని నువ్వు మరీ అంతగా ఓదార్చనక్కరలేదు! ...రూం ఎక్కువరోజులు ఎవరితోనూ షేర్ చేసుకోను."

"అయితే మెట్లకింద గదిలో వుండు."

"మమ్మీ రానీండి, ఎవరు ఎక్కడ వుండాలో తేలుతుంది."

"ఏమిటి మీ మమ్మీ తేల్చేది.... నేనెంత చెప్తే అంత....! ఇది నా ...!"

"అయితే దాన్నే ఇంట్లో వుండమను. నేనే ఇంట్లోంచి వెళ్ళి...తాను" శ్రీయ ఏడుపు.

శేజాగాడు అభినయంతో నాకు జరిగినదంతా చెప్తున్నాడు.

నా గుండెలు దడదడలాడాయి.

"మరి....మరి....అక్క ఎక్కడికి వెళ్ళింది?"

"రాత్రి....చాలా....చీకటిపడేవరకు రాలేదు. డాడీ కార్లో వెళ్ళి వెతి...."

"మరి ఎక్కడ కనిపించింది?"

"ఎక్కడా కనిపించలేదు. పోలీస్ కంప్లయింట్ కూడా ఇద్దామను...న్నారు. విన్ను బాగా కోప్పడ్డారు."

తర్వాత ఎలా వచ్చిందో చెప్పు?"

"రాత్రి పదకొండింటికి సాకేత్ తీసుకొచ్చి బైక్ మీద దింపారు."

"మీ నాన్న ఏమీ అనలేదా?"

"అన్నారు.... ఎక్కడికెళ్ళావ్? ఈసారి చెయ్యి లేపడం కాదు.... ...స్తాను...." అని మీదకి వెళ్ళారు. అక్క "అసలు చచ్చిపోదామనే

వెళ్ళాను. సాకేత్ నచ్చజెప్పి తీసుకొచ్చాడు" అని కోపంగా గదిలోకి వెళ్ళి తలుపేసుకుంది."

"ఇదంతా జరుగుతుంటే పప్పీ ఏం చేస్తోంది?"

"నాన్నకి అక్కమీద కోపం పెరిగేటట్లు మాటలు చెప్పింది. 'హ దీనికి ఇప్పటినుండే బోయ్‌ఫ్రెండ్సా? ఆంటీ ఏమీ అనదా? నువ్వు లో నానికి రమ్మని బలవంతం చెయ్యడం, బతిమాలడం చెయ్యకు.. కడుపులో కాలితే అదే వస్తుంది' అంది. ఇంకా ఏమో....పరాల్ని పదిలోంచి పొమ్మని తిట్టింది. అది 'నువ్వెవరు చెప్పడానికి? అమ్మగారొచ్చేదాకా అసలు రా రాను' అని వెళ్ళిపోయింది."

"మరి వంటెవరు చేశారు?"

"డాడీ, పప్పీ వెళ్ళి బయటనుండి తీసుకొచ్చారు. నాకూ, శ్రీయకి మాత్రమే తీసుకొచ్చారు. పప్పీ అక్క గదిలో పడుకోనంది!"

"ఆ తర్వాత.... రాత్రి....రాత్రి.... పప్పీ శ్రీయ గదిలో పడుకో లేదా?" అడక్కూడని ప్రశ్న పసివాడ్ని.... అడగకుండా వదిలెయ్యలే పోయాను.

"ఏమో!....అమ్మమ్మ చేగోడీలు పంపించిందా?" వాడు సూట్‌కేస్ లాగుతూ అడిగాడు.

నాకు బుర్ర తిరిగిపోతోంది.

"అసలు పప్పీ ఇంత గొడవ చేసినా జయంత్ ఏమీ అనకపోవటం ఏమిటీ? ఒకవేళ అది శ్రీయ గదిలో పడుకోనని హఠం చేస్తే....జయంత్. అమ్మో!....చాలా భయంగా అనిపించింది. ఎక్కడ పడుకుంది?"

తలలో నెప్పి మొదలయింది.

శ్రీయ రాత్రి పదకొండింటివరకూ సాకేత్‌తో ఏం చేసి వచ్చింది! ఈ వయసులో ఆడపిల్ల అంత సామీప్యంగా వుంటే మగపిల్లలు వూరుకుంటారా?

నాకు టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో వాడు....అమ్మ చుట్టం వాసుగారు.. ఎదురింటి బ్యాచ్‌లర్ హిమవంతరావు....అందరూ అవకాశం వచ్చినప్పుడు నాతో చేసిన వెధవ చేష్టలు గుర్తొచ్చాయి. ఆ వయసులో వున్న ఆడపిల్ల



...రిన జామకాయ లాంటిది!

"మమ్మీ! నువ్వు ఇంకెప్పుడూ నన్ను వదిలిపెట్టి వెళ్ళకు" శ్రీయ ...నుంచి వస్తూనే నన్ను చుట్టుకుపోయి ఏడ్చింది.

"రెండు రోజులు నేను ఊరెళితే....ఇంట్లో ఇన్ని గొడవలు జర...?" కోప్పడ్డాను.

"డాడీ చాలా మారిపోయారు మమ్మీ! అన్నమానం ఆ డెవిల్ ఏం ...దే చేస్తున్నారు. అది హోటల్‌కెళ్దాం అంటే వెళ్దాం అంటారు.... ...వచ్చెయ్యమంటే త్వరగా వచ్చేస్తున్నారు నన్ను కాలేజీ దగ్గర ...దిగబెట్టొద్దంటే మానేస్తారు! అది ఆడించినట్టల్లా ఆడుతున్నారు...." ...కోపంగా అంది.

"తప్పు....ఏం మాటలవి? పప్పీ ఆయనకి మేనకోడలవుతుంది ...!" మందలించాను.

"అయితే నామీద నేరాలు చెప్పడం ఎందుకు?"

"నువ్వు గంటలు గంటలు ఫోన్లలో మాట్లాడటం తప్పేగా?"

శ్రీయ కోపంగా తేజావైపు చూసింది.

వాడు కార్టూన్ నెట్‌వర్క్ చూస్తూ చేగోడీలు తింటున్నాడు.

"డాడీ, అదీ కబుర్లు చెప్పుకుంటూ అసలు మమ్మల్ని పట్టించుకోనే ...నాలు డాడీ గదిలోకి ఊడవడానికి వెళితే, 'అయ్యగారు వుండగా ...?' అంటూ అరిచి దాన్ని పని మానిపించేసింది. ముందు ఆ సంగతి ...చించుకో!"

శ్రీయ ఇన్‌డైరెక్ట్‌గా నా జీవితం సంగతి కాదు....మైటావిక్ ...వున్న నీ జీవితం సంగతి ఆలోచించుకో" అని చెప్తోంది.

అయినా పిల్లల ముందు నేను పట్టుబడకూడదు!

"నువ్వు అర్ధరాత్రి వరకూ సాకేత్‌తో ఎందుకున్నావ్....అది ...?" నిలదీశాను.

"డాడీ నామీద చెయ్యెత్తారు తెలుసా? అలా ఎన్నడైనా జరిగిందా? ...నాకన్నా అదెక్కువైపోయిందా? ఆ డిప్రెషన్‌లో అసలు సాకేత్ ...వున్నాడు కాబట్టి నేను తట్టుకున్నాను. అతనికి నువ్వు థాంక్‌ఫుల్‌గా

వుండాలి."

"అదే....సాకేత్ దగ్గరకే ఎందుకు వెళ్ళావు? స్వప్నా....
టింటూ, మున్నీ....ఆడపిల్లలంతా ఏమైపోయారు?"

"యూనో మమ్మీ....మనం ప్రాబ్లెం గురించి చెప్పుకోవాలి
అవతలవాళ్ళకో మెచ్యూరిటీ వుండాలి. అవతలి వాళ్ళు అర్థం చేసుకో
గాలి. హీ ఈజ్ ఎ వండర్ ఫుల్ కంపేనియన్!"

"ఏం....మనసు విప్పి చెప్పుకోవడానికి ఆపోజిట్ జెండర్
ల్నెచ్చాం...." వాక్యం పూర్తి చేయలేక టోన్ కిందికి దించే
పోయాను. ఐ యామ్ గిల్టీ! మొన్న నేను చేసిన పనే అది చేసి
దానికి బుద్ధి చెప్పే అర్హత నాకేం వుంది?

"డాడీ పప్పితో అంత క్లోజ్‌గా వుంటే తప్పులేదు కానీ...
సాకేత్‌తో కబుర్లు చెపితే తప్పా?"

సాకేత్ కేవలం కబుర్లే చెప్పాడా?

నువ్వు ఏడుస్తుంటే దగ్గరికి తీసుకోలేదూ....కౌగిలించుకుని నీ
మెత్తదనాన్ని అనుభవించలేదూ....నీ గెడ్డం పట్టుకుని పైకెత్తి కన్నీ
నాలిక కొసతో అద్దుకున్నట్లు నిన్ను పెదవుల మీద గాఢంగా
పెట్టుకోలేదూ....నువ్వు కంగారుపడి దూరం జరిగితే.... 'ఇంతవ
తప్పులేదు! ఈ వయసులో ఇలాంటివి చెయ్యకపోతేనే అబ్‌నార్మల్'
లేదూ! అనుకున్నాను.

"నో మమ్మీ....పప్పి హాస్టల్‌కి వెళితేనే మంచిది! డాడీతో మాట్లా
వినకపోతే పోట్లాడు!" శ్రీయ కోపంగా చెప్తోంది.

"నెలరోజుల్లో ఇరవై రోజులు అయిపోనే అయిపోయాయి
గొడవ చేస్తే బంధువుల్లో మాటొస్తుంది."

"అసలు....నీకు దాని సంగతి తెలిస్తే ఇలా మాట్లాడవు!" శ్రీ
అరిచింది.

"ఏం సంగతి?" భయపడుతూనే అడిగాను.

"డాడీ వచ్చారు" తేజ కారు హారన్ విని గేటు తెరవడాని
గెత్తాడు.



"ఏమిటి? ఏం చేసింది?" నేను శ్రీయని అడిగాను.

"తర్వాత చెప్తాన్లే!" అది జయంత్‌తోపాటు పప్పీ కూడా వస్తుం
...కోపంగా గదిలోకి వెళ్ళిపోయింది.

"ఎప్పుడొచ్చావ్?" తెరిచివున్న నా సూట్‌కేస్ వైపు చూస్తూ అడి
...యంత్.

"హాయ్ ఆంటీ!" పప్పీ అలసటగా సోఫాలో వాలుతూ అంది.

...క్క పెకను వీళ్ళు రావడం ఆలస్యమైతే శ్రీయ నాకు ఏం

...గవాన్! వినకూడనివేవీ నా కూతురి నోటినుండి రాకుండా చూడు.
...వే ప్రార్థించాను.

ఆరాత్రి జయంత్ పక్కమీదకి వచ్చాక అడిగాను.

"ఇంట్లో ఏమిటో గొడవలు జరిగాయటా?"

"నీ పెంపకం అలా ఏడ్చింది" ఒక్కమాటలో నెపం నా మీదకి
...తోసారు.

"చూడండీ! నేను మీరు అనుకున్నంత అజ్ఞానంలో లేను. ఆ పప్పీ
...ప్పటినుండీ చూస్తున్నాను. మీరు చాలా సరదాపడిపోతూ దానితో
...వుంటున్నారు. నా సంగతి తర్వాత మాట్లాడద్దాం. పిల్లలు మీ
...ఏమనుకుంటున్నారో ఆలోచించారా? శ్రీయ ఇంకా చిన్నపిల్ల
...అన్నీ అర్థం చేసుకుంటోంది. పరోక్షంగా మనం దాన్ని పాడు
...స్తాం."

"అయిందా నీ ఉపన్యాసం?" కోపంగా అడిగాడు.

"ఇంకా లేదు....మన సంతోషాలు కొన్ని పిల్లల భవిష్యత్తుకి అడ్డు
...తే త్యాగం చెయ్యాలి. లేకపోతే రేపు మనకి భవిష్యత్తే మిగ
...

"ఇంటికి నావైపు చుట్టం వస్తే అది ఆడపిల్ల కాబట్టి మీరంతా ఇంత
...రించి అవమానం చెయ్యాల్సిన పనిలేదు. చూడు మిసెస్
...స్....మగాడు ఏమైనా చెయ్యాలంటే ఇంట్లోనే చెయ్యనక్కరలేదు"
...గా అన్నాడు.

"మగాడే కాదు జయంత్! ఆడది కూడా అంతే. స్వంసలా
సంతోషాలూ ఇద్దరికీ సమానమే. ఆమె త్యాగం చేస్తేనే సంసారం స
వుగా సాగుతుంది."

"అంత త్యాగాలు చెయ్యాల్సిన పరిస్థితులేవిటో? మగాడు సం
దించి పోస్తుంటే తినలేకా? ఏం తక్కువైందని ఆమె కష్టాలు పడు
పోజూ?" అతనికి కోపం పెరిగిపోతోంది.

"మీకు ఇల్లాలుగా నేనేం తక్కువ చేస్తున్నానని మీ సరదాలు
తీర్చుకుంటున్నారూ? భర్తగా మీరు డ్యూటీ చేసి ఇద్దరు పిల్లల్ని కన్నా
నామీద ప్రేమవల్ల కాదు" శాంతంగా అన్నాను.

"బుల్‌షిట్....ఇట్స్ బుల్‌షిట్ ఐసే! భర్తగా డ్యూటీ చే
న్నానూ....నువ్వంటే ప్రేమలేదూ....ఇవన్నీ అనడానికి నీకు అర్హత
ఏ విషయంలోనూ నువ్వు నాకు సమానం కాదు. ఈక్వెల్‌గా రెస్ప్
చెయ్యలేవు. ఇంత గొప్ప ఇంట్లో పడ్తావని మీ అమ్మానాన్నలు క
నయినా వూహించి వుండరు. ఇంత హోదా, ఆస్తి, సుఖం, ఒ
అన్నీ యిస్తే ఒళ్ళు తీపరమా. ఏదో త్యాగం చేస్తున్నట్టు మాట్లాడున్నా
అతను రెచ్చిపోయి అరుస్తున్నాడు.

నేను చిన్నగా అన్నాను. "తను చెప్పేదాంట్లో తనకే నమ్మ
లేనివాడే గొంతు పెంచుతాడు."

"నా కేరెక్టర్ మంచిదికాదు. సరే....ఏం చేస్తావు? పిల్లల్ని తీసు
ఇల్లు వదిలిపెట్టి పోతావా?" సిగరెట్ వెలిగించుకుంటూ అడిగాడు.

నా నోట్లోంచి వెలువడే ఒక్క శబ్దంచాలు....మా పంతొమ్మిదే
కాపురం కుప్పకూలడానికి.

"ఇన్నాళ్ళూ మీరు భార్యగా, పిల్లలకి తల్లిగా నాకు నేనే సంకె
విధించుకుని బెడ్రూమ్‌కీ, కిచెన్‌కీ నా స్వేచ్ఛని పరిమితం చేసుకున్నా
ఇప్పుడు నాకూ కొంత స్వేచ్ఛని ఇవ్వమని అడుగుతున్నాను....అంతే"

"స్వేచ్ఛా? అంటే?" అర్థంకానట్లు అడిగాడు.

"నేను పక్కింతో క్లోజ్‌గా వుండద్దు అంటే మీరు 'నా ఇష్టం' అం
ఇంతసేపూ ఎగిరిపడ్డారే. అలా ఎగిరిపడాల్సిన అవసరం లేకుండా నా



లో గొప్ప ఆనందం లభిస్తోంది. ఇలాగే వుంటాను, అనడం అన్న
"

"అంటే తిరగబడతాననని చెపుతున్నావా?" అడిగాడు.

"మీరు శరీరంతో మాత్రమే ఆనందించగలరు. కానీ నేను నా
మీద మీకున్న హక్కుని గౌరవించి, నీతిసూత్రాల్ని అతిక్రమించ
మనసుతో ఆనందించగలను. నాకు మానసిక స్వేచ్ఛ కావాలి. ఈ
ష్టం వుండే."

అతను పెద్దగా నవ్వాడు. "మానసిక వ్యభిచారం ఇంతవరకూ
న్నట్లూ? మీ ఆడాళ్ళు పతివ్రతల్లా నటిస్తారు."

"మీకు ఆ మూడు నిముషాల సుఖం గురించి తప్ప తెలిసినందుకు
జాలిగా వుంది. నేను నా మనసులోకి స్వేచ్ఛగా నాకు ఆనందాలనిచ్చే
వాళ్ళని ఆహ్వానిస్తానన్నాను. కామపరమైనవే ఆనందమైనవి అని మీరు
అనుకుంటే....ఐ కాంట్ హెల్ప్."

"పిల్లీ!" జయంత్ హేళనగా నవ్వి "ఆలోచించుకో. ఇప్పుడు
మాత్రం నేను చూసానా? ఒద్దంటే మానతావా? నీ ఇష్టం వచ్చినంత మాన
స్వేచ్ఛ తీసుకో. నా దారికి అడ్డు తగలకు" అన్నాడు సిగరెట్ గొప్ప
గా పీలుస్తూ.

నేను నవ్వాను. "మీకేం అభ్యంతరం లేదుకదా."

"నీ శరీరం నాదన్నావు కదా. అక్కడ హద్దులు మీరనంతవరకూ
నాకే బాధా లేదు. 'నీ శరీరం అక్కర్లేదు. మనసు మాత్రం చాలు' అనే
వాడు ఎక్కడా వుండడు."

"మనసులో నేనేం తలుచుకుని ఆనందించినా మీకు అభ్యంతరం
లేకుంటున్నారు. ఇటీజ్ క్లియర్....అవునా?"

"అవ్వా! అవునూ.... అవునూ.... అవునూ....ఏమైనా తగలదు.
నేను హేపీగా వుంటాను" సిగరెట్ పారేసి బ్లాంకెట్ పైకి లాక్కుంటూ
అన్నాడు.

"అదంత ఈజీ కాదులెండి."

అర్థంకానట్లు చూశాడు.

"మీరు హేపీగా వుండడం" నేనూ పడుకుంటూ అన్నాను.

"సరే....ముందు 'గుడ్‌నైట్' చెప్పుకుందాంరా" నన్ను తనవైపు లాక్కుంటూ అన్నాడు.

పెళ్ళయిన కొత్తల్లో అతను ప్రేమించడానికి పెట్టుకున్న పర్యాయపదం 'గుడ్‌నైట్' చెప్పుకోవడం.

చివరికి అది రొటీన్‌గా రాత్రిళ్ళు కొందరు వేసుకునే నిద్రమాత్రలా అలవాటైపోయింది.

నా మానసిక స్వేచ్ఛకి అతను కొంచెం కూడా విలువివ్వలేదు. నా మనసు మీద అతనికి అధికారాలు అక్కరలేదా?

ఈ మాటే అతను నన్ను అడిగివుంటే, నేనీరాత్రి ఇలా ప్రశాంతంగా నిద్రపోయేదాన్నికాదు. మా ఇద్దరిమధ్యా వున్న బంధం పుటుక్కున తెగిపోయినట్లు ఏడ్చేదాన్ని.

ఇంతవరకూ జయంత్ రాసలీలల గురించి స్వయంగా చెప్పినా నేను ఏడవలేదు.

ఎదుటివాళ్ళతో మానసిక బంధం ముఖ్యమా? వాళ్ళ శరీరాల మీద అధికారాలు ముఖ్యమా?

• • • •

ఇంటిముందు ట్రక్కు ఆగింది.

నేను కిటికీలోంచి చూసి బయటికి వెళ్ళేసరికే అందులోంచి పుస్తకాలు పెట్టుకునే ఒక ర్యాక్, ఎత్తుగా వుండి డ్రాయింగ్స్ వేసుకోడానికి వీలయిన టేబిల్ దింపిస్తున్నాడు జయంత్.

నా వెనకాలే శ్రీయా, పప్పీకూడా బయటకొచ్చారు.

"లోపలికి తీసుకురండి...." తను ముందు నడుస్తూ అన్నాడు జయంత్.

వాళ్ళు సామాన్లు లోపలికి తీసుకొస్తుంటే అడిగాను "ఎవరివి అవి?"

"నావే...." పప్పీ జవాబిచ్చింది.

"నీవా?" షాక్ తిన్నట్లు అడిగాను.



ఆమె జవాబివ్వలేదు.

"ఈ గదిలోకి తీసుకురండి" తన స్వంత ఇల్లులా డైరెక్షన్స్ ఇస్తూ ...! చేరేయిస్తోంది.

శ్రీయ వచ్చి నా చెయ్యి లాగుతూ అంది- "పదిరోజుల్లో వెళ్ళి ...న్నావుగా. డేడీతో మాట్లాడలేదా నువ్వు రాత్రి?"

అసలు నాకేమీ అర్థం కాని పరిస్థితిగా వుంది.

జయంత్ పనివాళ్ళకి డబ్బిచ్చి పంపేసాకా అడిగాను "నాలుగు ...భాగ్యానికి ఈ ఫర్నీచర్ అంతా ఎందుకండీ?"

"నాలుగురోజులని నీకు చెప్పిందా?" హర్ట్‌గా అడిగాడు.

"మరి....నెలరోజులు ప్రోజెక్ట్‌వర్క్ అని చెప్పిందిగా" అన్నాను.

పప్పీ వచ్చి జయంత్ పక్కన నిలబడింది.

మాట్లాడడానికి నాకు ఇబ్బందిగా అనిపించి ఆపేసాను.

"పప్పీకి గుల్‌చందానీ కంపెనీలో మేనేజ్‌మెంట్ ట్రైనీగా జాబ్ ...ి. ఒంటరి ఆడపిల్ల ఎక్కడ వుంటుంది చెప్పు? అందుకే గెస్ట్‌రూంలో ...ంతా పైన స్టోర్‌లో పడేయించి రూం ఖాళీచేసింది" అన్నాడు.

నేను లేనప్పుడు జరిగిన ఏర్పాట్లేవీ నాకు తెలీవు. పప్పీ రావడం ...ముందుగా చెప్పలేదో ఆమె మా ఇంట్లో స్థిరపడుతున్నట్లుగా నాకు ...దు.

"మా ఆంటీని నువ్వు అడగలేదా?" అలకగా అంది పప్పీ.

"ఆంటీకి నాకూ ఓ అగ్రిమెంట్ వుంది. ఆవిడ నా మాట కాదనదు" ...వ్వుతో అన్నాడు.

రాత్రి విషయం గుర్తుందన్న మాట.

"మమ్మీ! మాతో కూడా ఇంట్లో జరిగే విషయాలు డిస్కస్ ...! డిస్‌గస్టింగ్" శ్రీయ అరుస్తూ ధనధనమని లోపలికి వెళ్ళి ...ంది

నేను జయంత్ కళ్ళల్లోకి చూసాను.

అతనూ నిర్దయంగా చూసాడు.

పప్పీ గదిలోకి వెళ్ళిపోయి తన సామాన్లు సర్దుకుంది.

"ఎందుకు చేస్తున్నారు ఇలా?" బాధగా అడిగాను.

"కొన్నాళ్ళేగా. ఆడపిల్ల పెళ్ళయితే వెళ్ళిపోదా?" కలకాల ఇక్కడే వుండిపోతుందా?" అన్నాడు.

కలకాలం వుండక్కర్లేదు. కలతలు వచ్చేంతకాల. వుండి వెళ్ళే చాలు. పరిస్థితులు చేజారిపోదానికి అనుకున్నాను.

శ్రీయ ఆరోజు కాలేజీకి ఏమీ తినకుండానే విసురుగా వెళ్ళి పోయింది.

నాకు తెలుసు....తప్పకుండా సాకేత్‌ని కలుస్తుంది. ఇదంతా చెప్పి భోరున ఏడుస్తుంది. అతను దగ్గరికి తీసుకుని కన్‌సోల్ చేస్తాడు. అ స్యంగా ఇంటికొస్తుంది. ప్రమాదాలు ముంచుకొస్తున్నా, చాపకింద నీళ్ళలా నేను తెలీనట్లు నటిస్తూ ఎంతకాలం వుండను?

జయంత్‌తో గొడవపడి....ఇద్దరు పిల్లల్నీ తీసుకుని పుట్టింటి వెళితే నాకు దొరికే సపోర్ట్ ఏమీ లేదక్కడ.

"అమ్మగారూ!" వరాలు పిలిచింది.

"ఆ....బట్టలు ఆరేసావా? పనై పోయిందా?" కళ్ళల్లో వూరిన చెమ్మ దానికి కనిపించకూడదని ప్రయత్నిస్తూ అన్నాను.

"అయిపోయిందమ్మా! నేను ఓ మాట చెపుతాను వింటారా? ఏమీ తప్పుపట్టుకోకూడదు మరి" అంది.

"ఊ!"

"ఆ పిల్ల తీరు బాగాలేదమ్మా! మీరు లేనప్పుడు అయ్యగారి గదిలో! నేను తలుపు తట్టకుండా వచ్చానని నన్ను నానా మాటలూ అంది. అసలు అయ్యగారి గదిలో వయసొచ్చిన పిల్లకి ఏం పనీ? నేను వెళితే ఏం? తప్పు చేయకపోతే ఎందుకు భయం?"

"వరాలూ! అదింకా చిన్నపిల్ల. మాట్లాడటం సరిగారాదు. నువ్వేమీ అనుకోకు. మన శ్రీయ ఎంతో అదీ అంతే. వెళ్ళు. సాయంకాలం త్వరగా రా" అని నా గదిలోకి వెళ్ళిపోయాను.

అక్కడేవుండి వరాలు చూసే చూపులు భరించేశక్తి నాకులేదు.

వచ్చి మంచం మీద పడుకుంటే తల తిరిగిపోతోంది.



"ఏం జరగబోతోందీ? జయంత్‌కి బుద్ధిలేకపోతే పెళ్ళికావలసినపిల్ల అయినా జీవితంపట్ల శ్రద్ధ అవసరంలేదా?"

ఫోన్ రింగ్ అవుతోంది.

వెంటనే లేకలేకపోయాను. అదింకా ఆగకుండా మోగుతుంటే బగ్గా లేచి తీసాను.

"హలో" అన్నాను.

"హలో మైత్రిగారా?"

"అవును మీరెవరూ?"

"టీవీలో మనసుకో స్నేహం ప్రోగ్రాంకి ఉత్తరం రాసారు గా?"

"అవును" ఆత్రంగా అడిగాను.

"మధుమతి మీకు తెలుసా?"

"తెలుసు."

"ఎక్కడుంది....ఎడ్రస్ చెప్పండి. కనీసం ఫోన్ నెంబర్ అయినా ఇవ్వండి. ప్లీజ్" ఆపకుండా గబగబా అడిగేసాను. కానీ అవతలి వైపు నుంచి జవాబు లేదు.

"హలో....హలో....హలో."

ఫోన్ పెట్టేసిన ధ్వని వినిపిస్తోంది.

వెంటనే నెంబర్ చూసి నోట్ చేసుకున్నాను.

హడావిడిగా ఇంతకు ముందొచ్చిన మిస్డ్ ఫోన్ నెంబర్లు చూసాను. ఏదీ కలవలేదు. ఏరియాలే వేరు.

ఇప్పుడు వచ్చిన నెంబర్‌కి ఫోన్ చేసాను. ఎంగేజ్. ఓపిగ్గా పెట్టేసి మళ్ళీ ట్రై చేసాను. ఇంకా ఎంగేజ్. అలా ట్రై చేస్తూనే వున్నాను. చివరికి మోగింది.

"హలో....ఇందాకా నాకు ఈ నెంబర్ నుండి ఫోన్ వచ్చింది. ఎవరు చేసారో చెప్పగలరా?" అడిగాను.

"చెప్పలేను" వెంటనే అన్నాడతను.

"ఆ?"

"ఇది పబ్లిక్ బూత్ తల్లీ....వచ్చిన వాళ్ళ వివరాలూ, అవా! మాకు తెలీదు" విసుగ్గా చెప్పారు.

"కోప్పడకండి. చాలా అర్జెంటు. జస్ట్ ఐదారు నిముషాలయ్యుంటుంది. ఆడగొంతే."

"ఐదారు నిమిషాల్లో ముగ్గురు ఆడవాళ్ళు వచ్చివెళ్ళారు. కష్టమేతం."

అతను ఫోన్ పెట్టేసాడు.

నేను ఉస్సూరని నిట్టూర్చాను. ఈసారి క్లియరయిపోయింది. కచ్చితంగా మధుమతి వివరాలు చెప్పడం కోసమే చేసిన ఫోన్.

ఇంతకుముందు ఓసారి చేసిన స్త్రీ గొంతే ఇది. నా పేరు అడగడంలోనే ఎంతో ఆత్రుత ధ్వనించింది. కానీ మాట్లాడడానికి ఏవిటో అవరోధం! అసలు మధు బతికివుందా అన్న ఒక్కమాట నేను అడిగివుండాల్సింది.... ఛీ! ఎంత తప్పుచేసానూ?

పిచ్చిదానిలా ఫోన్ వైపే ఆశగా చూస్తూ కూర్చున్నాను.

అది మోగలేదు. సాయంకాలందాకా మోగలేదు.

సాయంత్రానికి పది లంఖణాలు చేసినదానిలా తయారయ్యాను. లేస్తుంటే ఒళ్ళు తూలి పడబోయాను.

లేచి ఫోన్ చేతిలోకి తీసుకుని ఒక నెంబర్ డయల్ చేసాను.

ఆన్సరింగ్ మిషిన్ బదులిచ్చింది.

"నేను ఇంట్లో లేను. బీప్ తర్వాత మీ పేరూ, మెస్సేజ్ ఇవ్వండి."

"మైత్రిని కార్తీక్....ఒకసారి మాట్లాడాలి" అని పెట్టేసాను.

• • • •

"చెప్పు మైత్రీ! ఏదో మాట్లాడాలన్నావ్?" నేను కార్లో ఎక్కి డోర్ వెయ్యగానే అడిగాడు కార్తీక్.

నేను కళ్ళు మూసుకుని పెదవి బిగబట్టి వస్తున్న దుఃఖాన్ని ఆపుకున్నాను.

"ఏం జరిగింది?" డ్రైవ్ చేస్తూనే అడిగాడు.

"రెండు రోజుల్లో చాలా చాలా జరిగిపోయాయి" అన్నాను.



అతను చెప్పమన్నట్లు చూసాడు.

నేను, జయంత్, పప్పీల గొడవా, మధు ఫోన్ సంగతీ చెప్పాను.

"మొదటిది నువ్వు తెలివిగా ఇటునుండి కాకుండా అటునుండి డీల్ చేయాల్సిన పరిస్థితి. ఇక రెండోది అంటావా? సీరియస్‌గా తీసుకోకు."

"సీరియస్‌గా తీసుకోవద్దా?" ఆశ్చర్యంగా అడిగాను.

"కాదూ....ఏపీ తోచని వాళ్ళకీ, మనసు సరిగ్గా లేనివాళ్ళకీ లోటు ఈ సమాజంలో. ఎవరో ఆ ప్రోగ్రాం చూసి, స్నేహంపట్ల నీకున్న సిన్సియారిటీ చూసి ఆట పట్టిస్తున్నారు. లేకపోతే ఫోన్ పెట్టేయాల్సిన అవసరం ఏమిటీ? వాళ్ళ దగ్గర ఇక మేటర్ లేదని అర్థం. ఇంక మరిచిపో" అన్నాడు.

ఆలోచిస్తే అతనన్నది సరిగ్గానే అనిపించింది.

"జయంత్ చిన్నపిల్లవాడు కాదు. అతనికేం చెప్పకు. పప్పీ చిన్నది కాబట్టి వాళ్ళ వాళ్ళతో చెప్పు. తెలివిగా మాట్లాడాలి. వాళ్ళు భయపడి వెంటనే వచ్చి వాళ్ళ అమ్మాయిని తీసుకుపోయేట్లు చెయ్యాలి" అన్నాడు.

"తెలివిగానా....నేనా?" నవ్వాను.

"యూ ఆర్ వెరీ వైజ్. నాకేం డౌట్ లేదు అందులో" చెప్పాడు.

ఆ మాట నాకెంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది.

నేనూ తెలివైనదాన్నే. ఎందుకింత బేలగా ఆలోచిస్తున్నానూ?

"అంతేనా?" నెక్లెస్ రోడ్డుమీదుగా వెళుతున్నప్పుడు అడిగాడు.

"ఇంకో విషయం వుంది....పెద్ద సమస్య...." సందేహిస్తూ అన్నాను.

"పర్లేదు చెప్పు."

"శ్రీయకి సాకేత్ అనే కుర్రాడితో స్నేహం పెరుగుతోంది. ఈ వయసులో ఆపోజిట్ జెండర్‌తో. అసలు ఏ వయసైనా ఆ ఆకర్షణే వేరు. అన్నీ తెలిసీ....దాన్ని ఎలా వదిలించాలో తెలీడం లేదు" గిల్టీగా ఫీల్ అవుతూ చెప్పాను.

"సాకేత్‌తో నువ్వు తరచూ మాట్లాడు. అతనిమీద బాగా ఎఫెక్షన్ పెట్టు. శ్రీయని గార్డియన్‌లా చూడమని చెప్పు."

"అదేమిటీ....పరోక్షంగా కలిసి తిరగడానికి ఎంకరేజ్ చేసినట్లు అవదూ."

"విను! అతను కొత్తగా దొరికిన అధికారాలకి మురిసిపోతూ శ్రీయ మీద పెత్తనం చూపెట్టబోతాడు. ఆమెకి ఒళ్ళు మండిపోతుంది. చిన్న వయసులో స్నేహాలు అందుకే త్వరగా కట్ అయిపోతాయి. ఒకళ్ళ డామినేషన్‌ని ఒకళ్ళు భరించలేరు. ఇంకా...."

తర్వాత ప్రాబ్లం చెప్పమన్నట్టుగా అడిగాడు.

"ఫీజ్ ఎంత తీసుకుంటారండీ కౌన్సిలింగ్ చేసినందుకు డాక్టర్ గారూ?" నవ్వుతూ అడిగాను.

"రెండు ఐస్‌క్రీమ్‌లు" కారు సైడ్‌కి తీసి ఆపుతూ చెప్పారు.

"హాయ్....మిస్టర్ కుమార్ హౌ ఆర్ యూ?" సంతోషంగా ఒక మధ్యవయస్కుడు వచ్చి పలకరించాడు.

"ఫైన్ థాంక్యూ మాధుర్....స్మృతీ ఎలా వున్నావ్" కుమార్ నవ్వుతూ అడిగాడు అతని పక్కనున్న పిల్లని.

"ఫైన్ అంకుల్" తెల్లగా బొమ్మలా మిడ్డీలో వున్న శ్రీయ వయసు పిల్ల జవాబిచ్చింది.

"ఈవిడ మిసెస్ జయంత్....ఫ్రెండ్" నా వైపు చూపిస్తూ అన్నాడు.

నేను నమస్కారం పెట్టాను. మాధుర్ కూడా ఆర్మీ మనిషేట.

మాధుర్ స్మృతి చదువు గురించీ, ఆమె అల్లరి గురించీ....ఈ మధ్య డిబేట్లలో వచ్చిన ప్రైజుల గురించీ, జలుబు గురించీ గుక్కతిప్పుకోకుండా మాట్లాడాడు.

స్మృతి మధ్యమధ్యలో ఆపాలని చూసినా ఆయన ఆగలేదు.

అతనికి కూతురు పట్ల వున్న శ్రద్ధ చూస్తుంటే ముచ్చటేసింది.

ఆ అమ్మాయి ఐస్‌క్రీమ్ తినడంపట్ల ఆయన అభ్యంతరం చెప్పాడు. కుమార్ మరీ అలా పెంచకూడదు. ఈ వయసులో తినకపోతే ఇంకెప్పుడు తింటుంది అని సర్దిచెప్పడంతో అయిష్టంగానే ఒప్పుకున్నాడు.

"థాంక్యూ అంకుల్" స్మృతి ఆనందంగా అంది.



"మిసెస్ జయంత్! మా ఇంటికి ఒకసారి రండి. బేబీ వేసిన టింగ్స్ చూద్దురుగాని. మా బేబీకి ఈ మధ్య బోర్న్‌విటా క్విజ్‌లో ప్రైజ్ వచ్చింది" ఆయన గర్వంగా చెప్పారు.

"సోయూ ఆర్ ఎ ప్రౌడ్ ఫాదర్" అన్నాను.

"వెల్ సెడ్" ఆయన గర్వంగా నవ్వాడు.

"ఆవిడకి కూడా ఈ వయసు కూతురుంది" కార్తీక్ చెప్పారు.

"అయితే పాపని తీసుకుని రండి. కుమార్‌కి ఇల్లు తెలుసు" ఆయన రి ఆహ్వానించి, స్మృతిని తీసుకుని వెళ్ళిపోయాడు.

వాళ్ళిద్దరూ ఒకళ్ళ చేతులు ఒకళ్ళు విడవకుండా పట్టుకుని నడు ఎంతో అపురూపంగా అనిపించింది.

జయంత్‌కి కూడా శ్రీయ అంటే చాలా ముద్దు. ఈ మధ్య పట్టించు లేదు. దాని బాధంతా కూడా అదే.

"వాళ్ళ ఆవిడకి బాధలేదు. ఈయన చాలా బాధ్యతాయుతమైన వున్నాడు" నవ్వుతూ అన్నాను.

"వాళ్ళావిడ ఇక్కడ వుండదు. అమెరికాలో వుంటుంది" కారు స్తూ అన్నాడు కార్తీక్.

"వీళ్ళని వదిలి ఒక్కతే వుంటుందా?" ఆశ్చర్యంగా అడిగాను.

"కాదు....హజ్బెండ్‌తో వుంటుంది. ఆమె మాధుర్‌కి డైవోర్స్ చే పెళ్ళి చేసుకుంది."

"అయ్యో!" అన్నాను.

"దే ఆర్ హేపీ. కొన్ని సందర్భాల్లో డైవోర్సే ఆనందదాయకం. ఈ పిల్ల అంటే ప్రాణం. ఇంకో ధ్యాసలేదు" అన్నాడు.

నాకు అతనిమీద ఇంకా గౌరవం పెరిగిపోయింది. భార్య విడాకు ఇంకో పెళ్ళి చేసుకున్నా ఇతను పిల్లని పెంచుకుంటూ ఇంకో పెళ్ళి లేదంటే ఎంత మంచివాడూ, ఇలాంటి మగాళ్ళు కూడా వుంటారన్న అనుకున్నాను.

కటి పడింది, అతను ఇంటిదాకా దింపుతానంటే వద్దని పార్క్ గిపోతూ చెప్పాను" థాంక్స్ ఫర్ ఎవ్రీథింగ్."

"మైత్రీ ఒకటి అడుగుతాను. ఏమీ అనుకోవుగా" సీరియస్‌గా అ...గాడు.

ఏం అడుగుతాడూ....గుండెలు గుబగుబమన్నాయి.

"మీ ఆయనకి జుట్టుందా? బట్టతలా?"

నవ్వొచ్చింది...."చక్కటి క్రాఫ్ వుంది. ఆడపిల్లలు కళ్ళు తిప్ప... లేనంత చక్కటి ఒత్తయిన క్రాఫ్."

"గుడ్" నవ్వాడు.

ఆ నవ్వు....అసలు ఆ పెదవులమీద చూస్తానా అనుకున్నా... ఇప్పుడలా చూస్తుంటే ఎంతో ఆనందంగా వుంది.

• • • •

"అమ్మా! నీకు ఫోనొచ్చింది. మధుమతి గురించట" ఇంటికి రాగా... పరిగెత్తుకొచ్చి గేట్లోనే చెప్పాడు.

"ఎవరు చేసారూ? ఏం చెప్పారూ?" ఆతృతగా అడిగాను.

"మైత్రిగారున్నారా అని అడిగితే లేరు మీరెవరు అన్నాను. ఆ... దేమో ఆ ఆంటీ..... ఊ..... మరేమో!"

"తేజా..... త్వరగా చెప్పు" గట్టిగా అడిగాను.

వాడు బెదిరిపోయి గుక్క తిప్పుకోకుండా చెప్పేశాడు.

"మధుమతి చాలా కష్టాల్లో వుంది. త్వరగా వచ్చి కాపాడుకోండి... ఎక్కువసేపు మాట్లాడే టైం నాకు లేదు" అని చెప్తుండగానే కట్ అ... పోయింది."

"ఫోన్ నెంబర్ చూశావా?" అరిచినట్లు అడిగాను.

"ఆ..... ఇదిగో నోట్‌చేసి పెట్టాను" వాడు భయంగా అం... చాడు.

అది లాక్కున్నట్లు తీసుకుని ఫోన్ చెయ్యబోయి. ఆగి వాడివైపు చూశాను.

వాడు భయం భయంగా చూస్తున్నాడు.

అంతగా అరవాల్సింది కాదు. చాలా తప్పుచేశాను. స్వరం పెంచ... ఇతడుల్ని గాయపరచడమే.



వాడ్ని దగ్గరకు తీసుకుని బుగ్గలమీద ముద్దుపెట్టుకుని థాంక్యూరా" అన్నాను.

ఆ తర్వాత నెంబర్ డయల్‌చేసి ఊపిరి బిగబట్టి అది అవతలి ...లిఫ్ట్ చెయ్యడం కోసం వెయిట్ చేసాను.

"హలో..... మధుమతి అక్కడుందా?"

"హలో....." ఒక మగ కంఠం నిర్లక్ష్యంగా వినిపించింది.

"లేదు" అతను ఫోన్ డిస్‌కనెక్ట్ చేశాడు.

నేను ఉస్సూరుమంటూ మళ్ళీ డయల్ చేశాను.

"హలో....." మళ్ళీ అదే గొంతు. ఈసారి ఇంకా విసుగ్గా విని...ది.

"హలో..... నాకు ఈ నెంబర్ నుండి ఫోన్ వచ్చింది. ఎవరు...ో తెలుసుకోవచ్చా?" గట్టిగా అడిగాను.

"ఇక్కడ్నించి ఎవరూ చెయ్యరు."

"ఎందుకు చెయ్యరూ?"

"ఇది పిచ్చాసుపత్రి..... అందుకూ" అతను కోపంగా అని ఫోన్ ...డు.

నేను మాట రానట్లు వుండిపోయాను.

"ఏమైందమ్మా?" తేజా బిస్కట్స్ తింటూ వచ్చి అడిగాడు.

నేను బ్లాంక్‌గా వాడివైపు చూసాను.

జయంత్ గదిలోకి వచ్చి లైట్ వేశాడు.

నేను అంత వెలుతురు ఒక్కసారిగా మొహంమీద పడేసరికి ...చెయ్యి అడ్డుపెట్టుకున్నాను.

"ఇంకా నిద్రపోలేదా?" జయంత్ షర్ట్ విప్పి మంచం మీదకి వస్తూ ...గాడు.

అతని దగ్గర ఘాటైన పెర్‌ఫ్యూమ్ వాసన!

జయంత్ వాడే స్ప్రే మైల్డ్‌గా వుంటుంది.

నేను మాట్లాడకుండా కళ్ళు మూసుకున్నాను. అతను ఇంతసేపూ

పప్పీ గదిలో ఏం చేసాడో....లేక ఆఫీస్‌లో ఎవరితో స్పెండ్‌చేసి వచ్చాడో ఆలోచించాలనిపించలేదు.

మధుమతి గురించి నాకు ఫోన్ చేసిన స్త్రీ ఎవరా అని ఆలోచిస్తున్నాను. పేరు కూడా చెప్పలేదు.

అది మెంటల్ హాస్పిటల్ అయితే ఆ స్త్రీ? ఎవరూ? పిచ్చిదా అయితే టీవీలో ఆ ప్రోగ్రామ్ చూసి నా ఫోన్ నెంబర్ నోట్ చేసుకుని ఇలా ప్రవర్తిస్తోందా? మరి వేరే వేరే నెంబర్ల నుండి ఎలా చేస్తోంది!

జయంత్ చెయ్యి మీద పడింది.

గదిలో పెద్దలైట్ ఆరిపోయి డిమ్‌గా బ్లూలైట్ వెలిగింది.

అతని చేతివేళ్ళు నన్ను తడుముతుండడాన్ని బట్టి భావం అర్థమై "ఒద్దు.... నిద్రొస్తోంది" అన్నాను.

"అందుకేనా ఇంత అర్ధరాత్రిదాకా కళ్ళు తెరుచుకుని మరీ ఆలోచిస్తున్నావ్?" అడిగాడు.

నేనేం మాట్లాడలేదు.

"ఆ కుమార్ గురించేనా?"

నేను అతనివైపు తిరిగి అతని మొహంలోకి వాడిగా చూశాను.

"నువు ఈరోజు సాయంత్రం అతనితోనే కదూ బయటికి వెళ్ళావ్" అడిగాడు.

"మీరు చూశారా?"

"కాదు.... ఫోన్‌చేస్తే ఇంట్లో లేవన్నాడు తేజా?"

"మీకు నేను మాటిచ్చాను. ఎంతవరకూ హద్దులు దాటనో కూడా మీకు తెలుసు. నేను వెళ్ళినా, ఆలోచించినా మీరు బాధపడకూడదు.

"ఆ ఆలోచనల్లో మునిగిపోయి నన్ను దూరంగా పెట్టినా పట్టించుకోకూడదా?"

"శారీరకంగా తప్ప మానసికంగా నేను అక్కర్లేదని మీకేగా అనుకున్నదీ!"

"తెలివిగా మాట్లాడుతున్నాననుకుంటున్నావా? చెంప పగుల్తుంది."

"ఆ హక్కు మీకుంది. కానివ్వండి"



"ఇంకో హక్కు కూడా వుంది" అతను నన్ను మోటుగా దగ్గరకి ...ని మీదకి ఒంగుతూ అన్నాడు.

ఈసారి నేను ప్రతిఘటించలేదు.

కదలకుండా వుండిపోయాను.

జయంత్ గట్టిగా ముద్దుపెట్టుకుని అన్నాడు. "నాకు తెలుసు. వాడి ...చే ఆలోచిస్తున్నావని. ఏవుంది వాడిలో అంత...."

జయంత్ జెలసీ అర్థం అవుతోంది. అతని గురించి కాదు నేను ...లోచిస్తున్నది అని క్లారిఫై చెయ్యాలనిపించలేదు.

అతని మనసులో దుమారం చెలరేగుతోంది.

చెలరేగనీ.... అనుకున్నాను. ఎన్నిసార్లు నేననుభవించలేదూ ఆ ...?

...ళ్ళీ ఫోన్ కాల్ విషయం ఆలోచించాను.

ఇది మెంటల్ హాస్పిటల్ అయితే.... మరి ఇంతకుముందు పబ్లిక్ ...త్ నుండి ఎలా చేసిందీ? పేషెంట్ అయితే బయటికి ఎలా వెళుతుందీ?

అర్జెంటుగా లేచి పబ్లిక్ బూత్‌కి ఫోన్‌చేసి ఆ చుట్టుపక్కల ...క్కడైనా మెంటల్ హాస్పిటల్స్ వున్నాయేమో అడగాలనిపించింది.

అసలు ఆ ఆస్పత్రి పేరైనా కనుక్కోలేదేమిటో?

"ఛీ! నీ దగ్గరకు రావడానికి నాకసలు బుద్ధిలేదు" జయంత్ చిరాకు ...తూ దూరం జరిగాడు.

పెళ్ళైన కొత్తల్లో అయితే చిన్నపాటి ఛీత్కారానికి కూడా నొచ్చు ...కొన్ని. ఇప్పుడు కాయ కాచిపోయాను. చీర సరిచేసుకున్నాను.

ప్రస్తుతం నా మనసంతా ఎంత త్వరగా తెల్లారుతుందా.... ఫోన్ ...ఆ హాస్పిటల్ పేరూ, బూత్‌లో వివరాలూ కనుక్కుందామా అని వుంది.

కాసేపటికి ఇదేమీ పట్టనంత జయంత్ గుర్రుపెట్టి నిద్రపోవడం ...పించింది.

నాకు మాత్రం ఆ రాత్రి కాళరాత్రే అయింది.

ఎంతకీ తెల్లవారదేం అనిపించింది.

ఒకవేళ నేను సాయంత్రం ఇంట్లో వుండి వుంటే.... ఏం చెప్పేదో నా మధుమతి గురించి?

మధు ప్రమాదంలో వుందా?

ఎటువంటి ప్రమాదమై వుంటుందీ? అనారోగ్యమా? పోలీస్‌కేసా.... ఛీ! మధుకి అలాంటివి రావు. అనారోగ్యం అయితే ఎంత ఖర్చయినా సరే.... జయంత్ కాళ్ళు పట్టుకునైనా సరే వైద్యం చేయిస్తాను.

ఎందుకిలా జరుగుతోందీ? దగ్గరదాకా వచ్చినట్లే వచ్చి దూరమై పోతోంది మధూ?

చిన్నతనంలో నానమ్మ నాన్నతో అన్న మాటలు గుర్తొచ్చాయి.

"నీ కూతురు మధుమతిని ప్రేమిస్తోంది."

నేను ఆ విషయమే మధుని అడిగితే,

"ఇది ప్రేమేకాదు ఆలంబన. ఈ వయసులో ఒక తోడు కావాలని పిస్తుంది" అంది.

ఇప్పుడు కూడా నేను తన గురించి ఇంతగా ఆలోచించడాన్ని ఏమం టుందో?

నా ఏంజిల్.... నా అనురాగ దేవత.... అపురూపమైన ఆత్మ బంధువు.... ఎలాటి ప్రమాదంలో వుందో?

• • • •

"అక్కడ దగ్గర్లో ఏదైనా మెంటల్ హాస్పిటల్ లాంటిది వుందా?" ఆ బూత్ అబ్బాయిని ప్రాధేయ పూర్వకంగా అడిగాను.

"హాస్పిటలా.... దగ్గర్లో కాదు కానీ ఒక వ్యాన్ మాత్రం ఇట నుండి అప్పుడప్పుడూ పిచ్చివాళ్ళతో అటుగా వెళుతుంది. ఆ డ్రైవర్ ఒక్కోసారి ఇక్కడినుంచి ఫోన్ చేసుకోడానికి వస్తుంటాడు."

నా గుండె స్పీడుగా కొట్టుకుంది.

"ఈసారి వస్తే ఆ హాస్పిటల్ పేరు కనుక్కోండి ప్లీజ్. నేనుస్ చేస్తాను. ఎప్పుడు చెయ్యమంటారూ?"

"నెలకి ఒకసారో, రెండు నెలలకి ఒకసారో వస్తాడు. వారం కింద టేగా వచ్చి వెళ్ళాడూ....తర్వాత చెయ్యండి" అతను ఫోన్ పెట్టేసాడు.



పబ్లిక్ బూత్ కదా బహుశా ఎవరో కస్టమర్లు వచ్చి వుంటారు.

నేను నెక్ట్స్ కాల్ హాస్పిటల్‌కి చేశాను.

"హలో...." నిన్నటి మగగొంతే వినిపించింది.

"హలో! మీ హాస్పిటల్ పేరు చెప్తారా? నేను హెల్త్ మినిస్టర్ గారి ...నుంచి మాట్లాడుతున్నాను" ఆమాత్రం బిల్డప్ లేకపోతే అతను ...డ నోరిప్పడని నాకు తెలిసిపోయింది.

"నమస్తే మేడమ్ శ్రీ శివరామపల్లి మానసిక చికిత్సా కేంద్రం."

"అక్కడ మధుమతి అని ఎవరైనా వున్నారా?"

"మీరేనా నిన్న చేసిందీ?"

"అవును."

"లేరు మేడం. ఇక్కడెవరూ ఆ పేరు కలవాళ్ళు లేరు. నిజం.... ...నమ్మండి."

"నా పేరు మైత్రి. ఈ పేరుగల వాళ్ళు ఎవరైనా తెలుసేమో కాస్త ...కి చెప్తారా?"

అటునుండి నవ్వు వినిపించింది.

"అలాగే మేడం. వాళ్ళకి కాస్త పిచ్చి తక్కువగా వున్నప్పుడు ...కి చెప్తాను. మీరేమనుకుంటున్నారసలూ? వీళ్ళు మామూలు మనుషులు ...పిచ్చివాళ్ళు! తనే ఈ దేశానికి ప్రధానమంత్రిననీ ఒకత్తి గోల ...తుంది. మరొకత్తి మిస్‌వరల్డ్ నంటుంది. వీళ్ళతోనే ఛస్తుంటే....బయట ...మీ గోలేవిటి మేడం? చూడబోతే మీరు కూడా...." అతను అర్ధో ...గా ఆపేసాడు.

నేను ఇంకా అతనినుండి "ఆస్పత్రి వివరాలు రాబట్టాలనుకుంటుండ ...నే అతను కట్ చేసాడు.

శ్రీ శివరామపల్లి మానసిక కేంద్రం! ఆ పేరు మరోసారి అను ...కే ఎక్కడో విన్నట్లు అనిపించింది. ఎక్కడ విన్నానూ?

వప్పి గదిలోంచి బయటికొచ్చి చెప్పింది. "నైట్ నేను ఇంట్లో ...ర్ చేయను."

నేను తల వూపి వూరుకున్నాను.

"మా, కూడా నాతో వస్తున్నాడు. పార్టీ వుంది."

నన్ను ఉడికించాలని చెపుతోందా ఈ పిల్ల?

జీన్ మీద పొట్టి జాకెట్టు లాటిది వేసుకుంది. సెల్‌లో ఎవరితోనో మాట్లాడుతూ విరగబడి నవ్వుతూ వెళ్తోంది.

అన్నీ విప్పి కళ్ళముందు ఆరబోస్తుంటే....ఋష్యశృంగుడైనా ఎందుకు చలించకుండా వుంటాడు?

ఈ పప్పీని నేను ఏమీ అనలేకపోవడం వల్ల శ్రీయకి కోపం. అందుకే తను సాకేత్‌తో వెళ్ళినట్లు చెప్పటానికి భయపడటంలేదు. ఫోన్లూ....సెల్లూ అన్ని సౌకర్యాలుండగా వీళ్ళనిపట్టి కంట్రోల్‌లో పెట్టడం ఎవరితరం?

మళ్ళీ శ్రీ శివరామపల్లి మానసిక కేంద్రం గురించి ఆలోచిస్తూ వుండగా ఇస్త్రీ బట్టలకోసం దోబీ వచ్చింది.

వెళ్ళి బట్టలు వేస్తుంటే జయంత్ జేబులోంచి ఒక లేడీస్ హేండ్ కర్చీఫ్ బయటపడింది.

"ఇదిగోండమ్మా. మీదేననుకుంటా" అని ఆమె ఇచ్చింది.

దాన్ని తీసుకుని ముక్కుదగ్గర పెట్టుకున్నాను. ఘాటైన పెర్ఫ్యూమ్ వాసన. కడుపులో తిప్పినట్లయింది. నిన్న రాత్రి అతని నుంచి అదే వాసన రావడం గుర్తొచ్చింది.

చాకలి వెళ్ళిపోయాక పప్పీ గదిలోకి వెళ్ళి అల్మరా తెరిచాను.

వార్డ్‌రోబ్‌లోంచి ఘాటైన వాసన. సందేహంలేదు. జయంత్ దగ్గర ఇదే వాసనొచ్చింది,

ఏపనీ చెయ్యాలనిపించలేదు. వెళ్ళి నీరసంగా బెడ్‌మీద వాలి పడుకున్నాను.

మనసులో రకరకాల ఆలోచనలు సుళ్ళుతిరుగుతున్నాయి. ఎవరితోనైనా చెప్పుకుంటే ఎంత బావుంటుంది?

కుమార్‌ని అస్తమానం విసిగించలేను....అతనికి ఒంటరితనమే ఇష్టం. బాధపెట్టకూడదు.

పోనీ....మీనాక్షి పెద్దమ్మకి చెప్తేనో, పెద్దమ్మ చాల బిజీ....గెట్ టు గెదర్‌లనో, బ్లడ్ డొనేషన్లనో....లేదా మానసిక వికలాంగులకి సేవ



...నాకు ఠక్కున గుర్తొచ్చింది. శ్రీ శివరామపల్లి మానసిక కేంద్రం గురించి మొదటిసారి పెద్దమ్మ నోట్లోంచే విన్నాను.

అవును....ఎక్కడ విన్నానా అనికున్నాను, పెద్దమ్మ ఆరోజు బాధపడుతూ అక్కడ రోగుల దీనస్థితిని గురించి వర్ణించింది.

"కొంతమందికి పిచ్చి లేకపోయినా వదిలించుకోవటానికి పిల్లలు ...అని చెప్పి వదిలిపెట్టిపోయారుట!" అంది.

నాకు ఆవిడ చెప్పినవన్నీ గుర్తొస్తున్నాయి. ఎంతో ఉత్సాహంగా ...చిన్న ఆధారం దొరికింది. దీంతో డొంకని కదిలించాలి.

పెద్దమ్మకి ఫోన్ చెయ్యడానికి లేచాను.

• • • •

మీనాక్షి పెద్దమ్మ ఫోన్ తియ్యలేదు. ఎక్కడికైనా వెళ్ళిందా? ఇంత ...కే ఎక్కడికి వెళుతుందీ?

ఇంటి పనులన్నీ యథాప్రకారం చేసుకుంటున్నాను. మనసు ...జ్ హాస్పిటల్ గురించి ఆలోచిస్తోంది. అందులో మధుమతి బంధువు ...నా వున్నారా? వుంటే వాళ్ళు సుధ గురించి చెప్పేది తను నమ్మ... అసలు తనిప్పుడు ఏం చెయ్యాలి? జరిగినదంతా మరిచిపోయి ...గా వుండాలా? లేక ఈ చిన్న ఆధారంతో శివరామపల్లి వెళ్ళి ...ర్ చెయ్యాలా?

మధ్యాహ్నం, సాయంత్రం కూడా పెద్దమ్మ ఫోన్ లిఫ్ట్ చెయ్య... ఇంక ఆగలేక ఆవిడ దగ్గర స్నేహితురాలు ఇందిరగారికి ఫోన్ చేసి ...మ్మ ఎక్కడికి వెళుతుంటుందో తెలుసా అని అడిగాను.

"అయ్యో! మీకు తెలీనే తెలీదా? ఆవిడ మొన్న ఉదయం ...లో పని చేస్తుండగా స్ట్రోక్ వచ్చిందీ. వాళ్ళ అబ్బాయికి కబురు చేసి ...ల్లో జాయిన్ చేశారు, అతనొచ్చి దగ్గరున్నాడట. ఈరోజు ఉద... నేను హాస్పటల్ వాళ్ళని అడిగితే డిస్‌ఛార్జ్ చేసి పంపించాం ...ని" అందావిడ.

పెద్దమ్మకి అంత జబ్బుచేస్తే నాకు తెలీనే తెలీదు....ఛీ! ఆవిడకి నా ...ఎంత నమ్మకం.

సుధాకర్ వచ్చి ఆవిడ్ని తీసుకెళ్ళడం నాకింకా ఆశ్చర్యంగానే వుంది. వీధి నెంబర్ కోసం డయిరీలో వెదికాను. దొరికింది.

"హలో!" వాళ్ళ ఆవిడ కాబోలు పలికింది.

"నేనే....మైత్రిని....పెద్దమ్మకెలావుందీ?" అడిగాను.

"సువ్వా అమ్మా! ఇప్పుడు కాస్త నయం. అయినా ప్రమాదం దాటిందని చెప్పలేం. డాక్టర్ గారు మంచం దిగకూడదన్నారు. నాకు తప్ప దుగా....చెయ్యడం? ఒంట్లో బలం వున్నంత కాలం మా అంతటివాళ్ళు లేరన్నట్లు తిరుగుతారు. రోగం తెచ్చుకుంటే కొడుకూ కోడలూనే చెయ్యాల్సింది...." ఆవిడ ధోరణిలో మాట్లాడుతోంది.

చాలా సందర్భాల్లో ఆడవాళ్ళకన్నా మగవాళ్ళు తక్కువగానూ సమంజసంగానూ, మాట్లాడతారు అనిపించింది. నేను ఎంత సేపు ఫోన్ పట్టు కున్నా ఆవిడ ఈ ఇరవై ఏళ్ళుగా తనని పెద్దమ్మ ఎన్ని నిందలకి గురి చేసిందీ....ఎంత బాధపెట్టిందీ....ఈవిడ ఎంత అసహనంగా ప్రవర్తించింది చెప్తూనే వుంటుంది. అందుకే "నేను వస్తున్నాను" అని ఫోన్ పెట్టేగాను.

శ్రీనగర్ కాలనీలో ఆ ఫ్లాటు నెంబర్ తెలుసుకుని వెళ్ళడం కష్టం కాలేదు.

కాలింగ్ బెల్ మోగగానే ఎవరూ రాలేదు. మళ్ళీ మళ్ళీ ప్రెస్ చేశాకా, పనిపిల్ల అనుకుంటా వచ్చి తలుపు తీసింది.

"సుధాకర్ గారి మిసెస్ వున్నారా?" అడిగాను.

నాకు ఆవిడ పేరు కూడా ఇన్నేళ్ళలో సరిగ్గా తెలియదు.

ఆ అమ్మాయి "మీరెవరూ?" అంది యాసగా. తైల సంస్కారం లేని అట్టలు కట్టిన జుట్టుతో చింపిరి బట్టలతో అపరిశుభ్రంగా వుందా పిల్ల.

అది ఆ పిల్ల తప్పుకాదు. చదువుకున్నవాళ్ళం మనమే చెప్పాలి హైజీన్ గురించి.

"నా పేరు మైత్రి. పెద్దమ్మగారి గదెక్కడా?" అడిగాను.

"పెద్దమ్మగారంటే?" అడిగింది.

"ఈ ఇంటి యజమాని తల్లి" అన్నాను.

ఆ అమ్మాయి ఒక మూలకి వేలు చూపించింది.



నేను అటు వెళుతుంటే.

"ఎవరే?" అంటూ నలిగిన నైటీతో సుధాకర్ భార్య అదే....మా దిన వచ్చింది.

"పెద్దమ్మని చూడదానికి వచ్చాను" అన్నాను.

"అసలు డాక్టర్ గారు ఎవర్నీ కలవనివ్వద్దని అన్నారు మైత్రి! మీ న్నయ్య కూడా అందుకే బంధువులెవ్వరికీ చెప్పలేదు."

"డాక్టర్లు అలాగే చెప్తారు వదినా! కానీ పెద్దమ్మ ఎవర్నీ కలవ కుండా, మాట్లాడకుండా వుండగలదా? ఆవిడ లైఫ్ స్టయిల్ అది కాదు."

"ఏమో.... మీ అన్నయ్య ఇష్టం. ఈ ఇంట్లో నాదేవుంది చెప్పు. లోకం అంతా నన్ను ఆడిపోసుకుంటుంది. కానీ అసలు ఆ తల్లీ కొడుక్కి పడదు. ఆవిడ ఏనాడైనా తాడొచ్చిన కొడుకే అని ఆయన మాటకి విలువిచ్చిందా?"

"వదినా! మనం తర్వాత మాట్లాడుకుందాం. ముందు పెద్దమ్మని చూడాలి" నేను ఆవిడున్న గదివైపు వేగంగా వెళ్ళాను.

"మైత్రీ! కాళ్ళు కడుక్కొని వెళ్ళు."

నాకు శుభ్రత గురించి చెప్పిన ఇల్లాలు. మిట్టమధ్యాహ్నం అయినా ఇంకా స్నానం చేసిన దాఖలాలు లేవు.

నేను వెళ్ళేసరికి పెద్దమ్మ కళ్ళు మూసుకుని పడుకుని వుంది.

"పెద్దమ్మా!" అన్నాను.

ఆవిడ కళ్ళు తెరిచింది. నన్ను చూడగానే ఆవిడ కళ్ళనిండా నీళ్ళతో "వచ్చావా...." అంది.

"మీరు ఎక్కువగా మాట్లాడకండి" వెనకనుండి నాకు వదిన గొంతు వినిపించింది. పెద్దమ్మ ముందుకు జరిగి, నా చెయ్యి పట్టుకుని "మైత్రీ! ఈ జైలుఖానాలో నేనుండలేనే" అంది బేలగా.

ఒక్కరోజుకే ఎంతో కాలంగా జబ్బుపడి మంచంలో వున్నట్లు ఆవిడ ముఖం పీక్కుపోయింది.

జుట్టు చిందరవందరగా వుంది. ఆవిడ్ని గంజిపెట్టిన జరీ చీరల్లో తప్ప ఇలా నలిగిన చీరలో నేను వూహ వచ్చాక చూడలేదు.

"ఇప్పుడెలా వుంది పెద్దమ్మా?" అడిగాను.

"ఆరోగ్యం బాగానే ఉంది. మనసే బాలేదు. ఇక్కడ.... ఇక్కడ.... నేను ఇమడలేను" అంది.

"పద! నాతో వచ్చేసెయ్" అన్నాను.

ఆవిడ దీనంగా చూసింది. "వీళ్ళు పంపరు. నిన్ననే ఆ సంగతి వాడు స్పష్టంగా చెప్పేశాడు. ఇంక ఎక్కువ కాలం బతకను. కానీ బతికి నంతకాలం ఈ జైల్లోనే వుండాలిట."

"ఎందుకటా?"

"నేను విడిగా వుంటే వాళ్ళకి తల వంపులుట. కానీ అసలు సంగతి నాకు తెలుసు. ఆ ఇల్లు మీ పెద్దనాన్న స్వార్జితం. ఏ అనాథాశ్రమానికైనా రాసేస్తానేమోనని వీళ్ళ భయం. ఆఖరి రోజుల్లో చూసాం అన్న పేరు కోసం ఏడుస్తున్నారు. ఇక్కడ శుభ్రత లేదు. నా అతిగతి కనుక్కునే దిక్కు లేదు. ఆ చింపిరి పిల్ల చేత అన్నం పంపిస్తున్నారు."

"నేను సుధాకర్‌తో మాట్లాడతాను. వినకపోతే మా అమ్మానాన్నల్ని పిలిపించి మాట్లాడిస్తాను. అవసరం అయితే ఫైట్ చేస్తాను. అంతేకానీ నీ ఇష్టం లేనిచోట నిన్ను ఒక్క నిమిషం కూడా వుంచను" అన్నాను.

"పిచ్చిదానా!" పెద్దమ్మ విరక్తిగా నవ్వింది.

"మొగుళ్ళనుండి విడాకుల పేరుతో స్త్రీకి విముక్తి వుంటుందేమో కానీ పిల్లలనుండి కాదు. వాళ్ళు ఒద్దు అని వదిలేసుకుంటే ఎవరూ చూసేట్లు చెయ్యలేరు. వాళ్ళు కావాలనుకుని పట్టుకుంటే ఎవరూ బంధించలేరు. లోకం వాళ్ళకే గొంతు అరువిస్తుంది. 'లోకమో పాడో అని కొడుకు దగ్గరే వుండమ్మా' అని నీతులు చెప్తారు. వాడు అనే శూలాల్లాంటి మాటలూ, కోడలి చీత్కారాలూ వాళ్ళకి తెలీవు" ఆవిడ రుద్ధకంఠంతో అంది.

"ఈ టైంలో నువ్వు ప్రశాంతంగా వుండాలి. ఎక్కువగా ఆలోచించకు" ఆవిడని ఆప్యాయంగా నిమురుతూ అన్నాను.

"ఎందుకూ? ఇంకా చాలారోజులు ఈ దంజన్‌లో బ్రతకడానికా? ఆ స్ట్రోకేదో గట్టిగా వచ్చి రాజారావులా నేనూ పోకూడదూ? అంత పుణ్యం నా ఎకౌంటులో లేనట్లుంది" ఆవిడ బాధగా అంది.



"బాధపడకు. నేను సుధాతో మాట్లాడి చూస్తాను" అన్నాను.

"నా పెద్ద గొలుసూ, గాజులూ తీసుకోమని ఎన్నిసార్లు చెప్పినా కాదు. నీ దగ్గరుంటేనైనా ఏ ధర్మకార్యానికైనా వినియోగపడేవి. వాడు జాగ్రత్తగా తీసి పెళ్ళాం చేతికిచ్చాడు" అంది.

"అవన్నీ నీకన్నా ముఖ్యం కాదు పెద్దమ్మా!" అన్నాను.

"నీ దగ్గరుంటే నేను నాలుగు రోజుల్లో లేచి హాయిగా తిరిగేదాన్ని. ఒక్క రోజుకే ఒంట్లోని శక్తంతా చచ్చిపోయింది. ఎవరూ గదికేసి ఒకవేళ వచ్చినా నానా మాటలూ అంటారని భయంగా వుంది. నిన్న చేతులు జోడించి భరించలేను.... తిట్టద్దురా" అని బతిమాలాల్సి చ్చి" అని ఏడ్చింది.

నాకు వెంటనే వాడి ఆఫీసుకి వెళ్ళి దులిపి పారెయ్యాలనిపించింది.

"అమ్మా వాళ్ళకి ఫోన్ చేస్తాను" అన్నాను.

"ఎక్కువసేపు అక్కడ వుండకమ్మా. నువ్వుంటే ఆవిడ అలాగే స్తూ వుంటుంది. ఎన్ని చెప్పకుంటే తరిగేను కోడలిమీద నేరాలు?" గది గుమ్మం దగ్గరకొచ్చి నిలబడి అంది.

"పెద్దమ్మ నేరాలేం చెప్పడంలేదు" అన్నాను.

"నాకు తెలీదా?" ఆవిడ పరుషంగా అంది.

"నీ గురించి ఏమీ చెప్పడానికి లేదు సువర్చలా. అసలు నాకు తెలిస్తేగా" అంది పెద్దమ్మ.

"విన్నావా.... విన్నావా.... ఆవిడ మాటలు? ఎవరైనా వింటే వెళ్ళవగానే యిలా ఈవిడ్ని గెంటేశానని అనుకోవాలనేగా ఈవిడ" సువర్చల పెద్ద గొంతుతో అరిచింది.

ఆమె అంత కోపంగా మాట్లాడుతుంటే నాకే చాలా భయం వేసింది. అనారోగ్య వరురాలూ, అశక్తురాలూ.... వృద్ధురాలూ పెద్దమ్మకి భయం వేస్తుంది?

"మీరెవరూ ఇన్నేళ్ళుగా నా గడప తొక్కలేదు. ఇప్పుడు వరసలు గావి రానవసరం లేదు. మీ అన్నయ్య కూడా ఆ మాటే చెప్ప డు" సువర్చల గుడ్లు పెద్దవి చేసి బెదిరింపుగా అంది.

నన్ను వెళ్ళిపొమ్మనీ, ఇంకెప్పుడూ రావద్దనీ అంటోంది.

"మనం చదువుకున్నవాళ్ళం. ఈ విధంగా అశక్తులమీదా, అనారోగ్యవంతుల మీదా మన కోపతాపాలు చూపించడం తప్పు. కాస్త నిదానంగా ఆలోచించు. మనకీ మగపిల్లలున్నారు. రేపు మనకీ పెద్ద వయసొస్తుంది"

"చాలు చాల్లే! నేనేం ఈవిడలా ఇల్లు పట్టకుండా పరాయి పంచలు పట్టుకు తిరగడంలేదు నాకీ గతి పట్టడానికి. నువ్వేం భయపెట్టనవసరం లేదు. ముందు నీ తల్లి తండ్రుల్నీ, అత్తమామల్నీ చూసుకో. వెళ్ళు" ఈసడించి పారేసింది.

విజ్ఞతా, వివేకం నన్నని ఉల్లి పొరల్లాంటివి. మనిషివాటిని సుర... తంగా కాపాడుకోవాలే గానీ కాస్త మోటుగా పక్కకి నెట్టినా చిరి... పోతాయి. ఇంక ఆ నోటికి అడ్డూ అపూ వుండవు.

"పెద్దమ్మా! త్వరలోనే వస్తాను. నువ్వు అధైర్యపడకు. ఆరోగ్యం జాగ్రత్త" అని లేచాను.

సువర్చల అక్కడినుండి విసవిసా గదిలోకి వెళ్ళిపోయింది. అతి... వెళుతుంటే సాగనంపే కనీస మర్యాద కూడా పాటించలేదు.

ఈ ఇంట్లో పెద్దమ్మ పాపం ఎలా వుంటుందీ? పక్కవాళ్ళ కళ్ళల్లో నలకపడితే ఈవిడ కళ్ళు మండుతాయి. అది తీసేవరకూ ఆవిడకి స్థిమితం వుండదు. స్వభావాలు కలవనిచోట వుండాల్సి రావడం నరకం.

"నీకు తెలీదే ఆవిడ సంగతి! సువర్చల మాటలే మీకు వినిపిస్తాయి కానీ ఈవిడ చేతలు మీకు తెలీవు. మొన్నటిదాకా ఆ చచ్చిన ముసలా... రాజారావుతో తిరుగుతుంటే ఇంటా బయటా తలెత్తుకోలేకపోయాను. ఇప్పుడైనా నలుగురూ గడ్డి పెట్టకుండా ఆవిడ్ని ఇంట్లోనే వుంచుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆవిడ్ని కాస్త కంట్రోల్‌లో వుంచనీ" అన్నాడు సుధాకర్.

"ఈ వయసులో ఆవిడ్ని కంట్రోల్‌లో పెడ్తావా? ఎందుకురా? మన లైఫ్ పార్టనర్స్‌ని పెట్టుకోలేం; పిల్లల్ని పెట్టలేం, తల్లిదండ్రుల్ని ఎందుకురా కంట్రోల్‌లో పెట్టడం?" నేను అది ఆఫీసు అనైనా చూడకుండా ఆవేశంగా అన్నాను.



"అవును.... కంట్రోల్‌లో పెడ్తాను. ఎక్కడో అనాధ ప్రేతంలా ...తే అప్పుడూ నన్నే తిడ్తారు మీరు. ఉన్న నాలుగు నగలూ, డబ్బూ ...వాళ్ళకో ఇచ్చి ఈవిడా గుడిమెట్ల దగ్గర అడుక్కుంటూ కనిపిస్తే ... అవమానం? అందుకే జాగ్రత్తపడ్తున్నాను" కోపంగా అన్నాడు.

"ఈ ఒంపులూ....అవమానం....ఇరవై ఏళ్ళుగా కేర్ చెయ్యని ... ఇప్పుడెందుకురా వాటికోసం ఈ పాకులాట....? నిర్భయంగా ...ను...ఆస్తికోసమేగా. అది రాయించేసుకో. ఆవిడ్ని నా వెంట ...చెయ్యి. అక్కడ పెద్దమ్మ వుండలేదు" అన్నాను.

సుధాకర్ గుటకలేసాడు. ఇలా మాట్లాడతానని అనుకోలేదు.

"మైత్రీ! ఏ ధైర్యంతో తీసుకెళతానంటున్నావే? ఈ రోజుల్లో కన్న...నే తెచ్చిపెట్టుకునే ధైర్యాలులేవు. ఆడవాళ్ళకి, ఉద్యోగస్తులైన మహి... ఆర్థిక స్వాతంత్ర్యం లేక ఏడుస్తున్నారు. నీలాంటివాళ్ళు పెద్దమ్మల్ని ...తే మీ ఆయన ఒప్పుకుంటాడా? పైగా పనీ పాటా చెయ్యలేని ఈ ...విడ్ని? పిచ్చిగా, మొండిగా చెయ్యకు. వెళ్ళు. ఈ విషయంలో అన...గా జోక్యం చేసుకోకు" అన్నాడు.

"పదిహేడేళ్ళు నా సేవలు వినియోగించిన ఆ ఇంటిలో నాకా ...ర్యం వుంది. ఎవర్నీ అడగక్కరలేదు" అన్నాను.

"అది అంత తేలికకాదు. ఇన్ని వృద్ధాశ్రమాలు ఊరంతా ఎందుకు ...న్నాయనుకుంటున్నావు? నవలలు చదివీ, సినిమాలు చూసీ ఎమోష... మాట్లాడడానికి నువ్వింకా చిన్నపిల్లవికాదు. మెచ్యూరిటీతో ప్రవ...' హేళనగా అన్నాడు.

నేను దెబ్బతిన్నట్లు చూసాను.

"అయితే పంపించవా?"

"పంపించను. నువ్వు అనవసరంగా ఇంటికి వెళ్ళి ఆవిడ మనసు ...చెయ్యకు. సువర్చలకి నచ్చదు. ఇంక నన్ను పనిచేసుకోనీ....మా ...హస్తున్నాడు" అన్నాడు.

"ఇక్కడ దాసూ! అక్కడ పెళ్ళాం....నిన్ను చూస్తుంటే జాలే...సా" అక్కసుగా అని లేచి వచ్చేసాను.

నేను మెచ్యూరిటీతో బిహేవ్ చేయడం లేదా? ఆ మాట తలుచుకుంటున్న కొద్దీ ఒళ్ళు మండిపోతోంది.

ఆ రాత్రే అమ్మా నాన్నలకి ఫోన్‌చేసి వెంటనే బయల్దేరి రమ్మన్నాను.

"మా అక్కయ్యకి అంత ప్రమాదంగా వుందా?" అమ్మ ఏడుపు గొంతుతో అంది.

"అవును."

"చివరిచూపు కూడా దక్కదా?" అడిగింది.

"ఆ ప్రమాదం కాదమ్మా. మీరు రండి చెప్తాను" విసుక్కున్నాను.

మనిషి బ్రతికున్నంతకాలం పట్టించుకోరు. పోతే మాత్రం పరిగెత్తుకొచ్చి ఏడుస్తారు. అక్కడితో బాధ్యత అయిపోయినట్లు చేతులు దులిపేసుకుంటారు.

ఇందిరగారు ఫోన్ చేసి పెద్దమ్మ గురించి అడిగింది.

క్లుప్తంగా చెప్పాను.

"ఆవిడ దీని గురించే భయపడేది. ఇందిరా....చివరి రోజుల్లో వాళ్ళ చేతుల్లో పడనీకూడదు. ఇలా స్వేచ్ఛగా నా ఇంట్లో తిరుగుతూపోవాలి అని అస్తమానం అనేది" ఆవిడ కూడా దుఃఖంతో అంది.

పెద్దమ్మ గురించి తెలిసిన వాళ్ళెవరయినా ఆవిడ్ని ప్రేమిస్తారు. మరి కొడుక్కి కోడలికీ ఎందుకులేదా ప్రేమ?

ఒకరకంగా పిల్లలులేని వాళ్ళే నయమేమో అనుకున్నాను.

మళ్ళీ మధుమతి గుర్తొచ్చింది.

మధుమతికి ఎవరూలేరు. కనీసం ఆమె గురించి వివరాలు చెప్పడానికి ఎవరూలేరు.

ఇక ఇంపార్టెంట్ చాప్టర్ మొత్తం నా బతుకు పుస్తకంలోంచి చింపేసినట్లు మాయమయిపోయింది.

If life has a second editian....ఆ పేజీలు తొలగిపోనివ్వను....జాగ్రత్తచేసుకుని వుండేదాన్ని.

• • • •



అమ్మా నాన్న వచ్చేసరికి జయంత్ నిద్రలేవలేదు.

వాళ్ళు పెద్దమ్మని చూడడానికి బయలుదేరుతుండగా గదిలోంచి బయటికి వచ్చాడు.

"ఎప్పుడొచ్చారూ?" పలకరించాడు.

"ఇందాకే....మీరెలా వున్నారూ?" అడిగారు నాన్న.

"బాగానే వున్నాను."

అమ్మ చెప్పింది "మా మీనాక్షి అక్కయ్యకి హార్ట్ ఎటాక్ వచ్చిందని మైత్రి ఫోన్‌చేస్తే వచ్చాం ఇప్పుడు చూడడానికి వెళుతున్నాం.

"అరెరే....నాకు తెలిసే తెలీదే. కారులో వెళ్ళండి. డ్రైవర్ని పిలిస్తాను" అన్నాడు.

"ఒద్దులేబాబూ! మీకెందుకూ ఇబ్బందీ" నాన్న మురిసిపోతూనే అన్నారు.

"నో....నో....ఇబ్బందేంలేదు. నాకు ఆఫీసు వెహికల్ వస్తుంది" అంటూ జయంత్ ఫోన్ చేసాడు.

జయంత్‌కి అందర్నీ ఆనందపరచడం వచ్చు, నన్ను తప్ప!

పప్పీ టిఫిన్ చేయడానికి వచ్చింది.

అమ్మ పప్పీని ప్రేమగా పలకరించింది.

నేను జయంత్‌తో అన్నాను "పెద్దమ్మని తీసుకురావాలనుకుంటున్నాను."

"అదేమిటీ? ఇంకా ఆస్పత్రిలోనే వున్నారా ఆవిడా?" అడిగాడు.

"లేదు. కొడుకొచ్చి తీసుకెళ్ళాడు" అమ్మ చెప్పింది.

"మరింకేమిటీ? ఆవిడా ఇన్నిరోజులూ కొడుకూ, మనవల దగ్గర వుండాలనేగా కోరుకుందీ" అన్నాడు జయంత్.

"అక్కడ వుండలేనంటోంది. నేను వెళ్ళి చూసొచ్చాను" అన్నాను.

"నాలుగురోజులు వస్తానంటే సరేకానీ....ఇంత కాలానికి కొడుకు వచ్చి తీసుకెళ్ళాడు, నువ్వు ఏమీ మాట్లాడకు" మందలింపుగా అన్నాడు.

"నేనూ ఆ మాటే అంటున్నాను" అమ్మ వంతపాడింది.

కొడుకు దగ్గర వుండడం పెద్ద వరం అనుకుంటాడు ఈ మను షులు. మనిషికి తన ఇష్టమైనచోట నివసించే ప్రాథమిక హక్కులేదా?

"ఎన్ని అనుకున్నా....వాళ్ళు వాళ్ళు ఒకటి" నాన్న అన్నారు.

"కాదు నాన్నా! పెద్దమ్మ అందరిలాంటి మనిషీ కాదు. ఆవిడలో వ్యక్తిత్వం వుంది. జీవితం పట్ల గొప్ప టేస్టున్న వ్యక్తి" అని చెప్పినా వీళ్ళకర్థంకాదు. తీసుకెళ్ళి చూపిస్తేనే నయం అనుకున్నాను.

మమ్మల్ని చూసి సువర్చల ముఖం అప్రసన్నంగా పెట్టుకుంది.

పెద్దమ్మ పడుకుందనీ, ఇప్పుడు లేపితే ఆవిడకి నెప్పి వస్తుందనీ ఏదో చెప్పింది.

నేను వినిపించుకోలేదు. తిన్నగా పెద్దమ్మ గదిలోకి వెళ్ళిపోయాను.

అమ్మ సువర్చలతో పిల్లల గురించీ, ఆవిడ మంచిచెడ్డల గురించీ తెగ మాట్లాడింది.

పెద్దమ్మ నన్ను చూసి నిర్లిప్తంగా నవ్వింది.

"ఎలా వున్నావ్ పెద్దమ్మా?" అడిగాను.

"ఆ భ్రష్టుడితో ఎందుకు మాట్లాడావు? వాడు నిన్నల్లా నోటికొచ్చినట్లు నిన్ను తిట్టాడు. నా కర్మ' నువ్వు కలగజేసుకోకు" అంది.

"ఏమైందీ?" అమ్మ అడిగింది.

నేను సుధాకర్ ఆఫీసుకు వెళ్ళిన విషయం చెప్పాను.

"అన్నీ తొందరపాటు పనులే" అమ్మ విసుక్కుంది.

వాడు ఎలా చూసినా, ఏం చేసినా కానీ కొడుకు దగ్గర పడి వుండాలనే భావం అమ్మ తరం వాళ్ళల్లో బాగా పాతుకుపోయింది. అందుకే ఆవిడకి సుధాకర్ పెద్దమ్మని రానివ్వడమే గొప్పగా వుంది.

సువర్చల అందరికీ కాఫీలు పట్టుకొచ్చి ఇచ్చి తనూ అక్కడే కూర్చుంది.

పెద్దమ్మని తనెంత జాగ్రత్తగా చూసుకుంటున్నదీ, స్పెషల్‌గా వంట పెడుతున్నదీ, వర్ణించి మరీ చెప్తోంది.

అమ్మ సువర్చల మాటలకి తల వూపుతూ తన ఆమోదం, హర్షం ఏక కాలంలో ప్రకటిస్తోంది.



ఎప్పుడూ గలగలా మాట్లాడుతూ వుండే పెద్దమ్మ మాట పడిపోయి ట్ల విలువుగుడ్లు వేసుకుని అందర్నీ చూస్తోంది.

"పెద్దమ్మా! శ్రీ శివరామపల్లి మానసిక చికిత్సాకేంద్రానికి వెళ్ళే వసరింది. దాని గురించి చెప్పు" అన్నాను.

పెద్దమ్మ ఆసక్తిగా చూసింది.

"పిచ్చి ఆసుపత్రికా?" వ్యంగ్యంగా అడిగింది సువర్చల.

"ఒకసారి నువ్వెళ్ళి వచ్చానని చెప్పావుగా" అన్నాను.

"అవును! అది నరకం....అక్కడ రోగుల్ని చూస్తున్న పద్ధతి నాకు నచ్చలేదు. ఇనపగొలుసులతో కట్టేసి. చాలా రోజులు అటువైపు వెళ్ళ ర్తించుకుంటున్న వాళ్ళు కూడాలేరు. అక్కడ కొంతమందికి అసలు పిచ్చే లేదు" అంది పెద్దమ్మ.

"పిచ్చిలేకపోతే పిచ్చాసుపత్రిలో ఎందుకు పెడతారులెండి?" అంది సువర్చల.

"వదిలించుకోడానికి" ముక్తసరిగా చెప్పింది పెద్దమ్మ.

"చూసారా....! అటువంటి పిల్లలున్న ఈ కాలంలో మిమ్మల్ని దేవతలా చూసుకుంటూంటే, మీ అబ్బాయిని ఆడిపోసుకుంటున్నారు. అసలు ఈ రోజుల్లో ఏ కోడలు ఇంటిపట్టునుంటోందీ? అత్తగార్ని చూసుకుంటోందీ చెప్పండి" సువర్చల అందుకుంది.

పెద్దమ్మ ఇంక ఓర్చుకోలేకపోయింది.

"సువర్చలా! చూసుకోవడం అంటే పెద్దవాళ్ళని ఇలా సామాన్ల కొట్టులో పనికిరాని చెత్త విసిరేసినట్లు పడేయడం కాదు. ఆ టాయిలెట్ చూడు....పాకుడు పట్టిపోయి దుర్వాసన వేస్తోంది. ఇంతకుముందు పిల్లలు ఉపయోగించేవాళ్ళని చెప్పావు. కాస్త క్లీన్ చేయించవచ్చుగా. నువ్వు భోజనం పంపుతున్న ప్లేట్లూ, గ్లాసూ కొంచెం శుభ్రంగా వుంచొచ్చుగా.... ఆ పనిపిల్ల చేత పంపిస్తావు. అది వారానికి ఒకసారైనా బట్టలు మార్చుకుని స్నానం చేస్తోందా? స్వతంత్రంగా బ్రతికివచ్చిన నేను ఇవన్నీ అలవాటు

వడటం కష్టం. నా దోవన నన్ను పోనివ్వండి.... మీకు దండం పెడతాను" అంది.

"అయ్యో! అయ్యో! ఎంత లిస్టు చదివారూ? పగలూ రాత్రి సేవ చేసిన చాకిరీ అంతా తీసికట్టేనా? చూశారా చిన్న అత్తయ్యా! పిల్లలున్న ఇంట్లో కాస్త అపరిశుభ్రత వుండదా....? పనిపిల్ల రోజూ మనలా లక్స్ సోప్‌తో స్నానంచేసి షోగ్గా తయారవ్వాలంటే కుదుర్తుందా? ఇంతచేస్తుంటే ఆవిడ ఇలా వంకలు పెట్టచ్చా? అందుకే మీ అబ్బాయి ఈవిడకి పిచ్చి దెయ్యం పట్టింది అని తిడ్తాడు" అంది.

"పోనీ ఆవిడ్ని వెళ్ళనివ్వచ్చుగా?" అన్నాను.

"పడిపోతే ఎవరు చూస్తారమ్మా....? కాలో చెయ్యో విరిగితే జీవితాంతం మంచంలోనే వుంచి అన్నీ ఎత్తిపొయ్యాలి. నావల్ల కాదు. ఈ మాత్రంగా వున్నప్పుడే జాగ్రత్తగా చూసుకుంటే సరిపోతుంది" సువర్చల గయ్యిమంది.

"నువ్వు వూరుకోవే. నీకెందుకూ?" అమ్మ నన్నే కోప్పడింది.

నేను పెద్దమ్మ వైపు జాలిగా చూడటం మినహా ఏమీ చెయ్యలేక పోయాను.

పెద్దమ్మ నెమ్మదిగా గొణగడం వినిపించింది.

"రాజారావు అదృష్టవంతుడు. కొడుకుతో వెళ్ళడంకన్నా ప్రాణాలు వదలడమే మేలనుకుని చులాగ్గా విడిచేశాడు."

"పెద్దమ్మని నేను మా ఇంటికి తీసుకెళ్ళి నాలుగురోజులు వుంచుకుని పంపిస్తాను" అన్నాను.

"మీ ఆయనకూడా వచ్చి అడిగితే పంపించమన్నారు మా ఆయన" చేతులు తిప్పి మరీ చెప్పింది సువర్చల.

నేను విస్మయంగా చూశాను.

అటువంటి కమిట్‌మెంట్స్‌కి సాధారణంగా ఏ మగాడూ ఒప్పుకోడని తెలిసే సుధాకర్ ఈ ట్రిక్ ప్లే చేశాడు.

"నాలుగు రోజులేగా" అన్నాను.

"ఇప్పుడుకాదు. డాక్టర్ ఇక్కడికి దగ్గర" అంది సువర్చల.



"కాస్త నిమ్మళించనీ. మా అక్కని నేను తీసుకెళ్తాను. మా ఆయన ఏం అడుగుతారు కావాలంటే" అంది అమ్మ.

"అవును. గాలిమార్పుగా వుంటుంది. మాతో పంపించమ్మా...." అన్నారు నాన్న.

పెద్దమ్మ ఏదో జీవంలేని వస్తువైనట్లు మేము యాచించడం నాకు ఇబ్బందిగా వుంది.

ఎలా బతికినావిడ ఎలా అయిపోయిందీ.... నాలుగురోజుల్లో అవిడ ఇష్టాన్ని, స్వేచ్ఛనీ కాదనే హక్కు వీళ్ళకి ఎవరిచ్చారూ?

"మీ అబ్బాయిని అడిగి చెప్తాను. ప్రస్తుతానికి మీరు వెళ్ళరండి. పూర్తి రెస్ట్ తీసుకోకపోతే డాక్టర్‌గారు మమ్మల్ని కేకలేస్తారు" అంది.

ఇంటికి వచ్చిన వాళ్ళని ఎలా వదిలించుకోవాలో సువర్చలకి ఏ మేనేజ్‌మెంట్ కోర్సులవాళ్ళు నేర్పించారో.

"వస్తాం పెద్దమ్మా" అని లేచాను.

"గుంటూరు వెళ్దాం. త్వరగా కోలుకో" అంది అక్కగారి చెయ్యి నొక్కి అమ్మ.

మేం వెళ్ళిపోతుంటే పెద్దమ్మ చూసిన చూపు నన్ను ఒకంతట వదిలిపెట్టలేదు.

వృద్ధాప్యం, బాధ్యతల నుండి విముక్తినిచ్చే వరం కావాలి. ఇలా ఒకొకరిమీద ఆధారపడి బతుకు ఈడ్చే శాపం కాకూడదు. పెద్దమ్మలాంటి వాళ్ళ సేవలకోసం ఎదురుచూసే ఆర్తులకి ఈ కొడుకులూ కోడళ్ళూ ఏం జవాబివ్వగలరూ? ఇలా స్వేచ్ఛని హరించేవాళ్ళు అంతటా వుంటే డొక్కా సీతమ్మలూ, మదర్ థెరెసాలూ ప్రపంచంలో వుండేవారే కాదు.

• • • •

"ఆ కనిపించే పాన్‌షాప్‌లో కనుక్కో" అన్నాను డ్రైవర్‌తో.

డ్రైవర్ కారు అద్దం దించి "శ్రీ శివరామపల్లి మెంటల్ హాస్పిటల్‌కి ఇంకా ఎంతదూరం వెళ్ళాలి?" అడిగాడు.

నేను తలతిప్పుకున్నాను.

"ముందు దారి చెప్పవయ్యా బాబూ" డ్రైవర్ విసుక్కున్నారు.

"వెళ్తూనే వుండండి. కమాన్ వస్తుందీ. దానిగుండా పోండి. బోర్డు
వుంటుంది" చెప్పాడు.

"మంచిది" డ్రైవర్ కారు పోనిచ్చాడు.

నాకు చెప్పలేనంత గుబులుగా వుంది.

మధుమతి కోసం నేను వెదుకుతున్నాను. మధ్యలో ఈ పిచ్చాసు
పత్రి గొడవేమిటీ? కొంపదీసి మధుని....చచ్చినా యిక్కడ చూడకూడదు.
కళ్ళు మూసుకుని వెనక్కి వాలి దేవుణ్ని స్మరించుకుంటూ కూర్చున్నాను.

"వచ్చేసిందమ్మా!"

డ్రైవర్ చెప్పేదాకా ధ్యానం చేస్తూనే వున్నాను.

శ్రీ శివరామపల్లి మానసిక చికిత్సా కేంద్రం అన్న బోర్డు కనిపి
చింది.

డ్రైవర్ గేట్ దగ్గరకెళ్ళి హారన్ కొట్టాడు.

వాచ్ మెన్ వచ్చి చిన్న గేటు తీసి తొంగిచూశాడు.

"అమ్మగారు వాళ్ళ బంధువులకోసం వచ్చారు. గేటు తియ్య...
అన్నాడు డ్రైవర్.

"ఎవర్ని కలవాలి? అపాయింట్ మెంట్ వుందా?" వాచ్ మెన్ అ
గాడు.

"పెద్ద డాక్టర్ గారు రమ్మన్నారని చెప్పు..." నోటికొచ్చిన అబద్ధ
ఆడేశాను.

అతను బుర్ర గోక్కుని ఒక నిమిషం ఆలోచించి పెద్ద గేట
తీశాడు.

కారు లోపలికి వెళ్ళి విశాలమైన ఆవరణలో వున్న రేకుల షెడ్డు
దగ్గర ఆగింది.

నేను కారు దిగి చుట్టూ చూశాను.

నాకు తెలీని ప్రపంచం....ఎవరికి వాళ్ళకే ప్రత్యేక ప్రపంచం.

జుట్లు పీకబోసుకుని ఎగుర్తూ, కర్రపుల్లల్తో యుద్ధం చేస్తూ, కిందపడి
దొర్లుతూ చాలామంది పిచ్చివాళ్ళున్నారు.

"పదండమ్మా! ఆఫీసులో అడుగుదాం" అన్నాడు డ్రైవర్.



"ఏయ్....మాధురీ దీక్షిత్.... ఇక్కడకెందు కొచ్చావ్? నన్ను
...ట్టలేదా? శ్రీదేవిని...." ఒకామె నన్ను పట్టుకుని గిరగిరా తిప్పేస్తూ
...కి, అందరూ వచ్చి చుట్టూ మూగారు. వాళ్ళ చూపులూ, మాటలూ
... కలిగిస్తున్నాయి.

"సైదులూ....సైదులూ...." నేను భయంగా కేకలు పెట్టాను.

"మాధురీ దీక్షిత్ జడేసుకుంటుందా? చీర కట్టుకుంటుందా? ఛీ....
...యెయ్...." నా చీర పట్టుకుని లాగేస్తూ అంటోంది ఆ అమ్మాయి.
...పే మిగతావాళ్ళు పెద్దగా నవ్వుతూ ఆ పని అమలులో పెట్టారు.

ఒకావిడ జడ పట్టి లాగేస్తోంది.

"ఏయ్ వదలండి....వదలండి" సైదులొచ్చి అదిలించాడు.

"ఏవిటా గోల? ఇంజెక్షన్ తెచ్చేదా?" ఒక మేట్రన్ లాంటావిడ
... అరిచింది.

అందరూ ఆవిడ్ని చూసి నోటిమీద వేలేసుకుని పిల్లుల్లా అయి
...రు. వెనక్కి వెనక్కి వెళ్ళిపోయారు.

"ఎవరు మీరు?" ఆమె అడిగింది.

గొంతు బొంగురుగా వుంది. అచ్చం మగాళ్ళు మాట్లాడినట్లే అని
...ంది.

"నా పేరు మైత్రి జయంత్! చీఫ్ డాక్టర్ గార్ని కలుసుకోవాలి...."
...ను.

ఆమె ఎగాదిగా చూసి "ఆయన రోజూ వుండరు. చిన్న డాక్టర్
...న్నారు రండి" అంది.

వరండా మీద నడిచి ఆమె వెనకాల వెళ్తుంటే, ఒక్కొక్క
...లో గొలుసులతో మంచాలకి బంధించిన రోగులు కనిపించారు.
...తా కృశించిపోయి దైన్యంగా శూన్యంలోకి చూస్తున్నారు. చాలా
... తలలు గొరిగించి వున్నాయి.

...వీళ్ళని ఎందుకలా కట్టేసారూ?" అడిగాను.

ఆమె నోటినిండా వున్న పాన్ని తుపుక్కున అక్కడున్న కుండీలో

వుమ్మి "వాళ్ళంతా చాలా ప్రమాదకరమైన పిచ్చివాళ్ళు. వదిలిపెడితే హత్యలు కూడా చేస్తారు" అంది.

నాకు అటు చూడాలంటే కూడా భయం వేసింది.

బాగా బలంగా వస్తాదుల్లా వున్న వార్డ్‌బోయ్స్ ఒకచోట కూర్చుని పత్తాలు ఆడుకుంటూ కనిపించారు.

"ముత్యం....కొత్త కేసా?" ఒకడు బీడీ వెలిగించుకుని అడిగాడు.

"కాదు.... డాక్టర్‌గారితో మాట్లాడాలిట" నడుస్తూనే చెప్పింది ముత్యం.

"ఇంకా....పేషెంట్ అనుకున్నా" అతను నవ్వాడు.

డాక్టర్ సహాయం అన్న పేరున్న రూం ముందు ఆగాము

ఆయన ప్రార్థన చేసుకుంటున్నట్లున్నాడు. తల వంచుకుని కనిపించాడు.

ముత్యం వెళ్ళి టేబుల్‌మీద గట్టిగా చరిచింది. కళ్ళు తెరిచి చూశాడు.

"ఎవరో మీ కోసం వచ్చారు" అంది.

ఆయన మా వైపు చూసాడు.

ఆ చూపులో చిరాకు తప్ప డాక్టర్‌కుండాల్సిన దయా, ఆదరం లేవు. బహుశా అనునిత్యం ఈ పిచ్చివాళ్ళ మధ్యలో గడపడంవల్ల అవి పోగొట్టుకున్నాడేమో.

ఎక్కడో కాకులన్నీ ఒకేసారి అరుస్తున్నట్లు గోల వినిపిస్తోంది. అది పక్క రూంలోంచని తెలిసింది. ఒక అమ్మాయి టీచర్‌లా మిగతా వాళ్ళచేత ఏబిసిడీలు చెప్పిస్తోంది.

ముత్యం అటు వెళ్ళి "ఏయ్....నోర్మూయ్యండి" అనగానే అందరూ నోరు మూసేసారు. అంత కంట్రోల్‌లో ఎలా పెట్టిందో మరి.

"రండి....కూర్చోండి" డాక్టర్ పిలిచాడు.

"మీరు నాకో సహాయం చెయ్యాలి" కూర్చుంటూ అన్నాను.

"నా పేరే అది" ఆయన నవ్వాడు. ఆ నవ్వులో సహజత్వం లేదు.



"ఇక్కడినుండి నాకు ఒకటి రెండుసార్లు కాల్స్ వచ్చాయి. నా ..హితురాలి ఆచూకీ చెప్తామని. అవి చేసింది ఎవరో మీరు కనుక్కోవాలి. ..." ముందుకి ఒంగి ప్రాధేయపూర్వకంగా అన్నాను.

ఆయన తల అడ్డంగా ఆడించి ఫోన్‌వైపు వేలు పెట్టి చూపించాడు.

"ఆస్పత్రిలో ఇదొక్కటే ఫోన్ వుంది. దీనికి ఎప్పుడూ లాక్ ..ది, ఆ 'కీ' నా దగ్గర తప్ప ఎవరి దగ్గరా వుండదు. మీరు అను..న్నట్లు ఇక్కడనుండి ఎవరూ చెయ్యలేరు" అన్నాడు.

నేను పర్సులోంచి చీటీ తీసి చూపిస్తూ "ఈ నెంబర్ మీదేనా?" ..న్నాను.

"ఆ... ఇదే!" అన్నాడు.

"నాకు కాలర్ ఐడీ వుంది. ఇక్కడనుండే ఫోన్ వచ్చింది. చేసింది ..వరిపి" చెప్పాను.

ఆయన కాస్త కోపంగా "ముత్యం....ముత్యం" అని పిలిచాడు.

ముత్యం రిజిస్టర్‌తో వచ్చింది.

"నువ్వు ఈవిడకి ఫోన్ చేసావా?" అడిగాడు తీవ్రంగా.

ఆమె నా వైపు చూసింది. "నేనా? లేదే" అంది.

"నా పేరు మైత్రి. మనసుతో స్నేహం అనే టీవీ ప్రోగ్రాంలో ..నా స్నేహితురాలు మధుమతి గురించి ఉత్తరం రాస్తే ఆమె ప్రమా..లో వుందని ఈ నెంబరునుండే ఫోన్ వచ్చింది" గబగబా చెప్పాను.

"టీవీనా....ప్రోగ్రామా ఇక్కడ అలాంటి ఏర్పాట్లేమీ లేవు" ఆమె ..అడ్డంగా వూపుతూనే చెప్పింది.

"మరి ఆ ఫోన్ చెయ్యాలంటే తప్పకుండా టీవీ వుండి వుండాలే" ..న్నాను.

డాక్టర్ వాచీ చూసుకున్నాడు.

"ఒకవేళ నేను ఎప్పుడైనా ఫోన్ లాక్ చెయ్యకుండా వదిలేస్తే.... ..రైనా చేసారేమో అదీ ...బయటి ప్రపంచంనుండి ఈ మధ్య వచ్చిన ..ళ్ళే అయి వుంటారు, దానికి మీరంతా వేల్యూ ఇవ్వనవసరం లేదు.... ..రండి....విజిటర్స్ ఇంతసేపు వుండకూడదు" అన్నాడు.

నేను ఆశగా "కరెక్ట్! ఈ మధ్య అంటే రెండు మూడు వారాల క్రితం వచ్చినవాళ్ళే అయి వుంటారు. అందుకే ఆ ప్రోగ్రామ్ చూసినా నెంబర్ గుర్తుపెట్టుకోగలిగారు. అలాంటివాళ్ళు ఎంతమందున్నారో చెప్ప గలరా?" అడిగాను.

ముత్యం, ఆయనా మొహమొహాలు చూసుకున్నారు.

"ఈ నెలలో....ఓ పదిమంది దాకా వుంటారు" ఆమె చెప్పింది.

"ప్లీజ్ వాళ్ళని నేను కలిసి మాట్లాడతాను" ఆశగా అన్నాను.

"ఇందాకా గేటుదగ్గర చూశారుగా. వాళ్ళ అల్లరీ, ప్రమాదాలు జరిగితే మా పూచీ లేదు" చెప్పింది ముత్యం.

"ఎందుకొచ్చిన గొడవమ్మా....మా చీఫ్‌కి తెలిస్తే కోప్పడతారు....వెళ్ళండి. చూడబోతే పెద్దింటి వాళ్ళలా వున్నారు" అన్నాడు డాక్టర్.

"నేను ఇంతదూరం వచ్చింది ఆ పనిమీదే డాక్టర్" అన్నాను.

ఆయన ముత్యంవైపు చూశాడు.

మేము గదిలోంచి బయటికొస్తుండగా టీ కెటిల్ పట్టుకుని పన్నెండేళ్ళ కుర్రాడు ఎదురొచ్చాడు.

"ఇంతాలస్యం అయిందేరా రంగా?" ముత్యం కోపంగా అని ఆ అబ్బాయి నోరు తెరిచేలోపే "వెళ్ళెళ్ళు డాక్టర్‌గారికి త్వరగా ఇయ్యి" అని ముందుకి నడిచింది.

ఆ అబ్బాయి ఏదో గొణగడం లీలగా వినిపించింది.

ముత్యం వార్డ్‌బోయ్స్ అందర్నీ పిలిచింది.

"వీళ్ళు నూట పదమూడునీ, నూట ఇరవై రెండునీ, ముప్పై ఆరునీ, అలాగే ఆ మూల గదిలో పేషెంటునీ అందర్నీ చూస్తారుట. ఒకసారి దగ్గరుండి చూపించి రండి" అంది.

వార్డ్‌బోయ్స్ ఒక్కొక్కరూ భీకరంగా, కర్కశంగా కనిపించారు.

మానసిక రోగుల దగ్గర ఇంత బలశాలులు వుండవలసిందేనా? ఏమిటి వీళ్ళు చేస్తున్న వైద్యం అనిపించింది,

"ఎవరైనా తీసుకుపోతారా? తీసుకుపోండి. పీడ విరగడవుతుంది. ఒక్కరు తగ్గినా తగ్గడమే. తీసుకొచ్చి చేర్పించేవాళ్ళే కానీ....తీసుకెళ్ళే



...థూ....సీ...." అని తిట్టుకుంటూ మా పక్కన నడుస్తున్నాడు ...

సైదులు అతనితో మాటలు కలిపాడు.

"ఆ గొలుసులు వేసి కట్టిన వాళ్ళని ఎప్పుడైనా విప్పుతారా?"

"ఆ....ఆ మూలనుండే....ఆమెని స్నానం చెయ్యించడానికి ఒక ...ప్పుతే మా ఏసోబు గెడ్డం కింద గుప్పెట బిగించి కొట్టింది. వాడి ...తెగిపోయింది. ఇప్పటికీ సరిగ్గా మాట్లాడలేడు" అన్నాడు.

నేను భయంగా "మరి వైద్యం సంగతో?" అడిగాను.

"అలాగే....పట్టుకుని నోరు చిక్కంతో కట్టేసి కరెంటు షాకు ...' అన్నాడు.

"పిచ్చి తగ్గుతుందా?" సైదులు అడిగాడు.

"ఊహూ! నీరసపడిపోతారు. దాంతో ఉద్రేకం తగ్గుతుంది" అతను ...గించుకుంటూ చెప్పాడు.

...నెల తరబడీ స్నానాలు లేకుండా గదంతా గొలుసులతో తిరుగు ...వాళ్ళని చూస్తుంటే కడుపులో చెయ్యిపెట్టి కెలికినట్లయింది.

వార్డ్స్‌లోంచి వచ్చే దుర్గంధాన్ని భరించలేక ముక్కుకి గుడ్డ అడ్డు ...ని నడుస్తుంటే నరకం వేరే లేదని అనిపించింది.

సమాజంలో ఒకవైపు ఐశ్వర్యం....ఉల్లాసం....ఆనందం....భోగ ...! ఇంకోవైపున ఇలాంటి కుళ్ళిన జీవితాలు....దౌర్భాగ్యం....దుర్గం ... ఈ శాపగ్రస్తులకి విముక్తి చావేనా? ఎందుకు దాన్ని త్వరగా ...? ఏ ఆశతో వీళ్ళు బ్రతకాలి? సూర్యోదయాలూ, సూర్యాస్త ...బా సైతం లెక్కించని ఈ దుర్భర కళేబరాలు సజీవంగా ఇంకా ...శిక్ష అనుభవించాలి?

"బంధువులు అసలు రానే రారా?" అడిగాను.

"కొంతమంది అప్పుడప్పుడూ వస్తారు. ఆ మూల సంగీతం టీచర్ ...వుంది. వాళ్ళాయన పళ్ళు తీసుకుని ఎప్పుడూ వచ్చేవాడు. ఆవిడకి ...పిచ్చిలేదు. షాకలపల్లి కాస్త తెలివిగా మాట్లాడడం మొదలు

పెట్టింది. ఒకసారి చీఫ్ డాక్టర్ గారు "మీ ఆవిడకి తగ్గిపోయింది....ఇక ఇంటికి తీసుకెళ్ళచ్చు అన్నారు. 'దీపావళికి తీసుకెళతాను సార్' అన్నాడు. అంతే! ఎన్నో దీపావళులు వచ్చాయి. వెళ్ళాయి. కానీ ఆయన రాలేదు. ఆవిడ మాత్రం దీపావళి ఎప్పుడూ అని అందర్నీ అడుగుతూ మళ్ళీ పిచ్చిదైపోయింది" అన్నాడు.

నా హృదయంలో కలుక్కుమంది. ఈ జీవులందరూ ఎవరికో ఒకరికి అక్కలూ, అమ్మలూ, అత్తలూ, చెల్లెళ్ళూ కానీ ఇప్పుడు మాత్రం వీళ్ళు ఎవరికీ అక్కర్లేదు. సమాజంలో వీళ్ళని జనాభాలెక్కల నుంచి తప్పించేసారు. ఒకవేళ వీళ్ళు మళ్ళీ జనజీవన స్రవంతిలో కలుద్దామన్నా కలవనియ్యరు.

ఒక్కొక్కరినే మాకు చూపిస్తున్నాడు గోవిందు అనే వార్డ్‌బోయ్.

వాళ్ళల్లో కొందరు మామూలుగానే మాట్లాడారు.

"నా పేరు మైత్రి. మైత్రీ జయంత్. ఎక్కడైనా విన్నట్లుందా?" అని నేను అడిగితే కొందరు ఏ భావం లేకుండా నిస్తేజంగా చూసారు.

"వీళ్ళే....నెలక్రిందట వచ్చిన వాళ్ళు. మిగతా వాళ్ళంతా పాత పేషెంట్లే. టీవీ అనేది వుందనే విషయం కూడా మర్చిపోయి వుంటారు" అన్నాడు గోవిందు.

నేను ఉస్సూరుమంటూ నిట్టూర్చి, పర్సులోంచి డబ్బుతీసి ఇచ్చాను. "అందరూ పంచుకోండి" అని గోవిందుతో చెప్పి "థాంక్స్....నా నెంబర్ ఇచ్చివెళతాను. ఒకవేళ ఎవరైనా నన్ను కలుసుకోవాలనుకుంటే, ఇప్పుడు నోరు విప్పడానికి భయపడిన వాళ్ళు అప్పుడు మధుమతి తమకి తెలుసని చెప్తే మీరు ఫోన్ చెయ్యండి. పెద్ద మొత్తంలో బహుమతి యిస్తాను" చెప్పాను.

"అలాగే" అన్నారు ఉత్సాహంగా.

నేను మరోసారి అందరివైపూ ఆశగా చూసి డాక్టర్ గారితో చెప్పడానికి వెళ్ళాను.

ముత్యం, డాక్టర్ సహాయం ఏదో సీరియస్‌గా మాట్లాడుకుంటున్నారు. నన్ను చూసి ఆపేసి "ఎవరయినా కనిపించారా?" అడిగింది.



"లేదు. ఒకవేళ నా పేరు తెలుసని ఎవరైనా చెప్తే నాకు చెయ్యండి.

నేను నా నెంబర్ ఇస్తూ రిక్వెస్ట్ చేశాను.

"ఓకే" అన్నాడాయన.

"ఆవిడ మీకేమౌతుంది?" అడిగింది ముత్యం.

"నా ఫ్రెండ్. కానీ నాకన్నా పదమూడేళ్ళు పెద్దది. ఇప్పుడు వికి యాభై ఏళ్ళుంటాయి" అన్నాను.

"ఎందుకు మీకు ఈ వృథాప్రయాస? అక్కో, చెల్లో అయితే గా తప్పదు. వాళ్ళ వాళ్ళు చూసుకుంటారులెండి. మీకెందుకూ?" రాయన.

"ఫ్రెండ్....అంటే మీకు పెద్ద ఖాతరు లేనట్లుంది. అదీ ఒక ధమే. రక్తసంబంధం కన్నా ఎక్కువైనది" అంటూంటే నాకు కళ్ళ నీళ్ళొచ్చాయి. అందమైన మధు నా మదిలో మెదిలింది.

మేం బయలుదేరుతుంటే రంగా కనిపించాడు. కెటిల్ చూపించాడు. గమన్నట్లు సైగలు చేసాడు.

"ఒద్దు" సైదులు విసుగ్గా అన్నాడు.

అతనికి ఆకలేస్తున్నట్లుంది. త్వరగా వెళ్ళాలనే తాపత్రయంలో డు.

నేను ఎన్నో ఆశల మూటగట్టుకుని వచ్చాను. ఏ ఆధారం లభించ నే వెళ్ళిపోతున్నాను. కానీ ఎంతో తృప్తిగా వుంది. అక్కడ నా లేనందుకు.

• • • •

కారు రివర్సు చేసుకుని మిర్రర్‌లో చూస్తూ "వీడూ పిచ్చోడిలాగే డు. టీ తాగమని చెప్పినా ఇంకా పరిగెత్తుకొస్తున్నాడు" అన్నాడు లు.

నేను వెనక్కి తిరిగి చూసాను.

మా కారు స్పీడు అందుకోవడంతో రంగా అక్కడే నిలబడిపోయి న్నాడు.

"వీడికి నాలుగు డబ్బులొస్తాయని ఆశ పాపం" అన్నాడు.

"పోనీలేమ్మా....ఇక్కడ మీరు అనుకున్నావిధ లేకపోవడమే మంచిదైంది. అమ్మో! వాళ్ళు మనుషులా? పశువుల్ని కూడా అంతకన్నా శుభ్రంగా వుంచుతారు" అన్నాడు సైదులు.

అప్పుడప్పుడూ ఇలాంటి ప్రదేశాలు చూస్తేనే దేవుడిచ్చిన జీవితం విలువ అర్థం అయ్యేది.

• • • •

"చాలా ఆలశ్యం అయిపోయింది. నువ్వింక ఇంటికెళ్ళు సైదులూ. థాంక్స్" కారు దిగుతూ అన్నాను.

"మమ్మీ....ఎక్కడికెళ్ళావు?" శ్రీయ కారు హారన్ విని బయటి కొచ్చి అరుస్తోంది.

"పనిమీద" చెప్పాను.

దాని మొహంలో చెప్పలేనంత చిరాకు. రోజూ అదీ, వాళ్ళ నాన్నా ఇంటికి ఒక టైమ్ అంటూ లేకుండా వస్తుంటే నేను ఎదురుచూడడం తప్ప చిరాకు పడకూడదు.

"అమ్మా! ఇటు చూడండి" సైదులు పిలిచాడు.

నేను "ఏవిటి సైదులూ?" అంటూ వెనక్కి చూసాను.

సైదులు మొహంలో ఆశ్చర్యం!

"ఇది చదవండి...." అన్నాడు.

కారు వెనకవైపు దుమ్ములో ఒంకర టింకర అక్షరాలు రాసి వున్నాయి. "మధుమతి....ఇక్కడే వుంది."

నా కళ్ళు పెద్దవయ్యాయి.

"ఎవరు రాశారు?" ఒక్క అంగలో పరుగెత్తి కారు దగ్గరకొస్తూ అన్నాను.

"మనం ఆస్పత్రిలో కెళ్ళినప్పుడు ఎవరో రాసుంటారమ్మా" అన్నాడు సైదులు.

నేను వెంటనే ఏమీ మాట్లాడలేకపోయాను. వెన్నులోంచి కరెంట్ షాక్ కొట్టినట్టు ఫీలింగ్. చూడకపోతే ఏమో....కానీ ఆ ఆస్పత్రి పరిస్థితి



సాకా... మధు అక్కడ వుందన్న వూహకూడా భరించడం దుర్భరంగా ది.

"అన్నిసార్లు అడిగాం. ఎవరూ నోరే విప్పలేదూ" సైదులు కూడా బాధని పంచుకుంటున్నాడు.

మానవత్వంలో వున్న గొప్ప వరం ఇదే. పక్కవాళ్ళ బాధలకి స్పందించగలడం.

"భయం!" అన్నాను.

"ఆ!" అర్థం కానట్లు చూసాడు సైదులు.

"ఏదో భయం వాళ్ళని నోళ్ళు విప్పనీయడంలేదు. అందుకే అలా రహస్యంగా కమ్యూనికేట్ చేస్తున్నారు."

"అంతే అయ్యుంటుందమ్మా" అన్నాడు సైదులు.

"ఇంకో విషయం కూడా తెలుస్తోంది. ఈ విషయం నాకు చెప్పాలనుకుంటున్న వాళ్ళు పిచ్చి వాళ్ళు కారు" అన్నాను.

సైదులు బుర్రగోక్కున్నాడు.

"పిచ్చివాళ్ళకి భయం తెలీదు" చెప్పాను.

"అక్కడ ముత్యం తప్ప తెలివిగా వున్న ఆడాళ్ళు ఎవరూ కనిపించలేదే" అన్నాడు.

"ముత్యం మన కారు దగ్గరకే రాలేదు. ఉన్నంతసేపూ మనతోనే వుంది" అన్నాను.

"మళ్ళీ వెళ్దామా?" పట్టుదలగా అడిగాడు సైదులు. అతని అభిమానానికి ఏమివ్వగలను.

"మనం అక్కడ వుండగానే ఈ విషయం తెలియజేయాలని ఎవరో ట్రైచేశారు పాపం" అన్నాను.

"మమ్మీ!" తేజ పరిగెత్తుకొచ్చాడు.

"నేను క్రికెట్ ఆడ్డానికి వెళ్తున్నాను. ఎవరైనా ఫ్రెండ్స్ ఫోన్ చేస్తే గ్రౌండ్‌కొచ్చెయ్యమను" అన్నాడు.

నేను తల వూపి లోపలికి ఆలోచిస్తూనే నడిచాను.

• • • •

"నేను మొదటిసారి మీతో మాట్లాడాలని అడిగినప్పుడు దాదాతో 'ఆవిడకి నా సహాయం అవసరం పడకూడదనే అనుకుంటున్నాను' అన్నా రట కదూ" ఇంటికెళ్ళి సూటిగా అడిగాను.

కుమార్ అవునన్నట్లు చూసాడు.

"కానీ ఇప్పుడు మీ సహాయం అవసరమైంది. మీరు తప్ప ఎవరూ అర్థం చేసుకోలేని పరిస్థితి" అన్నాను.

"ఏమైందీ?" అడిగాడు.

"మధుమతి ఎక్కడ వుందో తెలిసింది."

"ఇంకేం...." అతను సోఫాలో రిలాక్స్ అవుతూ అన్నాడు.

"పూర్తిగా వినండి" అంటూ మొత్తం వివరించాను.

"ఎవరో ఆ విషయం నాకు తెలియజేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ముఖాముఖీ ఎదురుపడి చెప్పడానికే భయపడుతున్నారు. ఆ భయం ఎందుకో మనం తెలుసుకోవాలి. మేం వెళ్ళినప్పుడు మధుమతి ఎందుకు కనిపించలేదో కూడా తెలుసుకోవాలి" అన్నాను.

కుమార్ ఆలోచిస్తున్నట్లుగా చూపుడువేలితో నుదురు రాసుకుంటూ కళ్ళు మూసుకున్నాడు.

"అక్కడ మనం కాసేపున్నా పిచ్చివాళ్ళయిపోవడం ఖాయం కార్తీక్. మనం వెంటనే మధుని బయటికి తీసుకుపోవాలి" అతని చేతులు పట్టుకుని కంగారుగా అన్నాను.

అతను కళ్ళు తెరిచి నా భుజాలు పట్టుకుని "కూల్ డౌన్....కూల్ డౌన్ ఐసే. ఇలాంటివి నిదానంగా ఆలోచించాలి. ఆవేశంగా నిర్ణయాలు తీసుకోకూడదు" అన్నాడు.

"నాకు మధుమతి అక్కడే వున్నదని నమ్మకం కలిగింది. ఆస్పత్రి వాళ్ళమీద పోలీస్ కంప్లైంట్ ఇవ్వచ్చుగా. వాళ్ళు నా దగ్గర ఈ విషయం దాచిపెట్టడం తప్పేగా" అన్నాను కోపంగా.

అతను నావైపు కాస్త జాలిగా చూసాడు.

ప్రపంచం అంతా నీ కిటికీలోంచి కనిపించే అందమైన ప్రకృతి మాత్రమే కాదు....కనిపించని వికృతే ఎక్కువ. ఒకవేళ నీ అనుమానం



...తే....ఆమె చాలా దారుణమైన స్థితిలో వున్నట్టు లెక్క. ఈ ...యం దాచిపెట్టడానికి హాస్పిటల్ స్టాఫ్ ప్రయత్నిస్తున్నారంటే ఘోర ప్రమాదంలో వున్నట్లు లెఖ్క.

నేను నిస్సహాయంగా చూసాను. కాళ్ళల్లో శక్తిలేనట్లుగా కూలబడి...కుంటే అతను తన చేతిని నా చుట్టూ వేసి ఆలంబనిచ్చాడు.

"ప్లీజ్!...." కన్నీళ్ళతో ఆ చేతిని పట్టుకున్నాను.

అతను కళ్ళతోనే జవాబిచ్చాడు.

"నేనున్నాను....నువ్వు ఈ ప్రయత్నంలో ఒంటరివి కావు" అన్న...టే అది.

చాలు. ఈ ప్రపంచంలో ప్రతి మనిషికీ ఇలాంటి స్నేహం....నిలవ...కోలేక పోతున్నప్పుడు....పడిపోతుంటే పట్టి నిలిపే ఒక ఆలంబనా...టే....వాళ్ళు తమ ధ్యేయం వైపు ధైర్యంగా అడుగులు వెయ్యగలరు.

"నీకేం భయంలేదు. నీ తోడుగా నేనున్నాను" అనే మాటలు రాతి ...గ్రహంలోంచి దేవుడు చెప్పలేడు. మనిషికి మనిషే చెప్పగలడు.

• • • •

రాత్రి వంటకి బీన్స్ తరుగుతుంటే ఫోన్ మోగింది.

"అబ్బబ్బా! కాసేపు కూడా ఈ ఫోన్‌కి రెస్టులేదివాళ" శ్రీయ ...గ్గా అని గదిలోకి వెళ్ళిపోయింది.

సాకేత్ బర్త్‌డేకి పెరఫోన్ ప్రెజెంట్ చేసినప్పటి నుండీ దానికి ఈ ...కరో పనిలేదు.

"హలో...." ఫోన్ తీసి అన్నాను.

"హలో...." అది ఆడగొంతులా వినిపించింది.

"ఎవరమ్మా?" ఆత్రుతగా అడిగాను.

"తేజ వున్నాడా? నేను కమల్‌ని ఆంటీ."

"లేడు. గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతున్నాడు."

"సరే ఆంటీ. నేనూ అక్కడికే వెళతాను. థాంక్యూ."

అచ్చు ఆడపిల్ల గొంతులాగే వుంది. కాస్త బొంగురుగా. కమల్‌కి ...ప్పందేక్కుంటాయి. శాలిని కొడుకు.

సీన్స్ తరుగుతూ ఆలోచిస్తున్నాను.

పది పన్నెండేళ్ళ మగపిల్లల గొంతులు ఆడగొంతుల్లాగే వుంటాయి ఫోన్లో. తర్వాత గొంతు మారేటప్పుడు కొంత బొంగురుగా....షాక్ కొట్టి నట్లు వైరిక్ అయింది.

అసలు ఆస్పత్రి నుండి చేసినవాళ్ళు స్త్రీలే అని ఎందుక అను వాలి? నేను గొంతు మాత్రమే విన్నాను....మనిషిని చూడలేదుగా.

వరుసగా అన్నీ గుర్తుచేసుకుంటే....అసలు పురుషులూ, ఆ వయసు వాళ్ళూ ఎవరున్నారో పట్టించుకోకుండా మేము ఆడవాళ్ళనే ప్రశ్నిం చడం గుర్తుకొస్తోంది. స్త్రీనే ఫోన్ చేసిందని ఏమిటి నమ్మకం? అలా అ ఒక్కసారి కూడా చెప్పలేదే అవతలి స్వరం.

ఉద్విగ్నంగా నేను కుమార్ కి ఫోన్ చేసాను

ఆన్సరింగ్ మిషన్ లో నా పేరు చెప్పి పెట్టేశాను.

అతను వెంటనే ఫోన్ చెయ్యాలని దేవుణ్ణి కోరుకుంటూ రాత్రి వంట పూర్తి చేశాను.

పప్పీ, జయంత్ వచ్చారు.

పార్టీ కబుర్లు చెప్పుకుంటూ పప్పీ గదిలోకి వెళ్ళిపోయారు.

అందరూ పడుకునే సమయం కూడా అయింది.

నేను ఒక్కదాన్నీ రిమోట్ చేతిలోకి తీసుకుని ఛానెల్స్ మారుస్తూ టీవీ ముందు కూర్చున్నాను. మాటి మాటికీ పగలు చూసిన పిచ్చివాళ్ళ మొహాలే గుర్తుస్తున్నాయి.

ఒంటిమీద బట్టలు సరిగ్గా వున్నాయా లేదా అనే స్పృహలేనివాళ్ళు... గాయాలయి రక్తం కారిపోతున్నా పట్టించుకునే తెలివిలేని వాళ్ళు....వెర్రిగా చూస్తూ....పిచ్చిగా వాగుతూ....బండబూతులు తిడుతూ....పదిం హత్యలు చేసేలా క్రౌర్యంగా చూస్తూ....ఈ లోకంలో లేనట్టు పైకి ఏ జంగా చూస్తూ....నా మధు ఏ స్థితిలో వుందీ?

కన్నీళ్ళు వెచ్చగా చెంపల మీద కారిపోతున్నాయి.

ఆ నిశ్శబ్దంలో జేగంటలా మోగింది ఫోన్.

గబుక్కున అందుకున్నాను. "హలో!"



"మైత్రీ!" కుమార్ గొంతు కుమార్....ఫోన్ చేసిన గొంతు పించింది. ఆడవాళ్ళదే అయివుండక్కర్లేదు. చిన్నపిల్లల్లో మగపిల్ల కూడా అలాంటి స్వరమేవుండచ్చు" ఏకబిగిన ఆగకుండా చెప్పేసాను.

అవతలి నుండి రెండుక్షణాల నిశ్శబ్దం తర్వాత వినపడింది.

"అక్కడ ఆ వయసు మగపిల్లలు ఎవరైనా కనిపించారా? మీతో ట్లాడాలని ప్రయత్నించారా?"

నేను గుర్తుచేసుకుంటూంటే....

కెటిల్ చూపిస్తూ రంగా మొహం జ్ఞాపకం వచ్చింది.

"వీడూ పిచ్చోడిలాగే వున్నాడు. టీ తాగమని చెప్పినా వినకుండా గెత్తుకొస్తున్నాడు" సైదులు విసుక్కోవడం, "వాడికి డబ్బులొస్తాయని పాపం" అని నేననడం, మా కారు వెనక పరిగెత్తుకొచ్చి అది వేగం జుకోవడంతో దిగాలుపడి చూస్తూ నిలబడ్డ రంగా....గుర్తొచ్చాడు.

"ఆ....అవును....'రంగా' ....'రంగా' అని టీ తెచ్చే కుర్రాడు కో చెప్పాలని ట్రై చేసాడు" అనడం, ఆందోళనా కలగలిపి ను.

"ఐసీ! ఇది కొత్తపాయింట్" గంభీరంగా అన్నాడు కుమార్.

"మనం ఎలాగైనా హాస్పిటల్ కి వెళ్ళి మధు కోసం వెతకాలి" న్నను.

"ముందు రంగాతో మాట్లాడాలి" కుమార్ అన్నాడు.

"ఎలా? అతను భయపడ్తున్నాడుగా" అన్నాను.

"ఎలా అన్నది నాకు వదిలేసి ఈరోజుకి నిద్రపో. ఇంట్లో ఏదైనా మాత్ర వుంటే వేసుకుని పడుకో. చాలా అలిసిపోయావు. గుడ్ నైట్" ఫోన్ క్రెడిల్ చేసాడు.

అతనన్నదీ కరెక్టే....సెడెటివ్స్ వేసుకోకపోతే ఈ రాత్రి నిద్ర దు. ఆలోచనలు గొలుసులుగా వస్తున్నాయి.

అతని కన్సర్న్ కి కొంత ఉపశమనంగా అనిపించింది. మన మాన

సిక స్థితిని అంచనా వేసి ఆ బాధని అర్థం చేసుకునే వాళ్ళు ఒకరున్నారంటే ఎంతో ధైర్యం.

టాబ్లెట్ వేసుకుని గదిలోకి నడిచాను.

జయంత్ నావైపు తిరిగి "గుడ్ నైట్ చెప్పుకుందామా?" అని మీద చెయ్యి వేసాడు.

"ఇవాళ కాదు. ఓపికలేదు" అతని చేతిని తీసేస్తూ అన్నాను.

"ఏం....మీ ఫ్రెండ్‌తో ఫోన్‌లోనే గుడ్‌నైట్ చెప్పేసుకుని అలిసిపోయావా?"

సున్నితమైన చోట దెబ్బ తిన్నట్లు కోపంగా చూసాను.

"ఫిజికల్‌గా ఏపీ లేకుండా ఫోన్ ద్వారా శృంగారం వెంగబెట్టి కోరిక తీర్చేసుకుంటున్నారా?" హేళనగా అన్నాడు.

"ఎక్స్‌టెన్షన్‌లోంచి వినాల్సింది" అన్నాను.

"నాకెందుకా ఎంటర్‌టైన్‌మెంటూ?"

"జయంత్! నేను ఈరోజు చాలా అలిసిపోయాను. వాదించే స్థితిలో లేను" పడుకోబోయాను.

"తెలుస్తోంది. అతనితో మాట్లాడిన మూడ్ లోంచి బయటికొచ్చి నాతో మాట్లాడాలంటే వెగటుగా వుంది కదూ? పండగపూట కూడా పాత మొగుడేనా అన్న సామెత గుర్తొస్తోంది" అన్నాడు.

నేను లేచి కూర్చున్నాను.

"నిజానికి....నేనున్న స్థితిలో, నా స్నేహితురాలి జాడకోసం పడుతున్న అవస్థ గురించి మీతో మాట్లాడాలి. కానీ ఇంకో పరాయి మనిషితో నా బాధలు పంచుకుని పరిష్కారం అడుగుతున్నాను. ఎందుకు? ఇలాగే ఒక పెళ్ళికాని అమ్మాయితో మీరు మీ ఆఫీస్ టెన్షన్స్ అన్నీ వెళ్ళబోసుకుంటున్నారు....నాతో చెప్పకుండా. ఎందుకూ?"

అతను చిరాగ్గా చూసాడు.

"భార్య భర్తనీ, భర్త భార్యనీ స్నేహితుల్లా చూడలేకపోవడంవల్ల ఈ దురదృష్టం. గుడ్‌నైట్" నేను లైట్ ఆర్పేసాను.



జయంత్ ఏమీ జవాబు చెప్పలేదు.

• • • •

"కుమార్! నేను బయలుదేరుతున్నాను...." అని ఫోన్‌లో చెప్పి, డ్‌బ్యాగ్ చేతిలోకి తీసుకుని అడుగు వెయ్యబోయి ఆగాను. ఏదో పోయినట్లు అనిపించింది. అదేమిటో గుర్తొచ్చి చెంపలు వేసుకుంటూ మందిరం తలుపులు తెరిచి, దేవుడ్ని సూటిగా చూస్తూ వేడు న్నాను....

"మధుమతిని క్షేమంగా నాకు చూపించు. నీకు అదిస్తాననీ, ఇది స్తాననీ మొక్కేటంత టైం లేదు. ఒక మానవతా మూర్తిని కాపా . ఇది నీ కర్తవ్యం."

ఫోన్ మోగింది.

మళ్ళీ కుమారే అయ్యుంటాడు. వెళ్ళి లిఫ్ట్ చేశాను. "హలో"

"హలో! మైత్రిగారా?" ఒక మగగొంతు అడుగుతోంది.

నేను చాలా విసుగ్గా "హలో మీరెవరూ?" అన్నాను వాచీ చూసు టూ.

"నా పేరు సద్గుణరావు. రాజగోపాలంగారి అబ్బాయిని అని ఆవిడకి డి. తెలుస్తుంది."

నాకు షాక్ కొట్టినట్లు అనిపించింది.

"నేనే....నేనే మైత్రిని....మీకు మధుమతి ఎక్కడుందో తెలుసా?" తుగా అడిగాను.

"ఆ విషయమే నాన్నగారు మీతో అర్జెంట్‌గా మాట్లాడాలంటు రు. ఆయన వచ్చే పరిస్థితిలో లేరు. మీరు రాగలరా?"

"ఎడ్రెస్ చెప్పండి?"

"పౌలోమి హాస్పిటల్. రూం నెంబర్ వన్ నాట్ త్రీ. ఆయన పరి తి బాగాలేదు. నిన్న మీ నాన్నగారు గుంటూరు నుండి ఫోన్‌లో నాతో డితే ఆయనకి చెప్పాను. మీతో వెంటనే మాట్లాడాలన్నారు. అడ్డే షయం లేదు."

"ఏం....మధు అంత ప్రమాదంలో వుందా?"

"కాదు. నాన్నగారికి సాయంత్రం మరో ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తు న్నారు. పెద్దవయసు....ప్రమాదమే కదా!"

"నేను వెంటనే వస్తున్నాను" ఫోన్ దబ్బున పెట్టేసి పరుగు అందు కున్నాను.

రాజగోపాలంగార్ని కలిసి ఆస్పత్రిలోంచి బయటకొచ్చి కారెక్కాక కూడా నేను దారంతా ఏడుస్తూనే వున్నాను.

"మైత్రీ! కంట్రోల్ యువర్ సెల్ఫ్! నీ గమ్యానికి చాలా దగ్గరగా వచ్చేశావు. ఇంకా ఎందుకీ ఏడుపు?" తన ఎడమచేతిని నా భుజం చుట్టూ వేసి దగ్గరకు తీసుకుంటూ అన్నాడు కుమార్.

"మధు....నా మధుకి రావలసిన కష్టాలా ఇవి....? దేవుడున్నా డంటారా?" ఏడుస్తూనే అడిగాను.

"ఆయనకే తప్పలేదు కష్టాలు....మనుషుల మధ్య దైవత్వం మన లేదు. ఊరుకో...." అతను ఓదార్చాడు.

రాజగోపాలంగారు చెప్పిన విషయాలు గుర్తుచేసుకున్నాను.

"మధుమతి కోసం ఆమె తమ్ముడు గోపాల్ అంత కాలానికి వెతు క్కుంటూ రావడానికి కారణం ఏవిటో మీకు తెలుసా? వంశీ తండ్రి తన యావదాస్తీ కోడలు కాకపోయినా, తన కొడుకు పోయిన వైధవ్యం అనుభ విస్తున్న మధుమతి పేరిట వ్రాసేసి పోయారు.

గోపాల్, అతని భార్య మధుమతి రానన్నా బతిమాలీ, బామాలీ ఆమెను తమతో వుండమని ఒప్పించారు. ఆమెకి అక్కడికి వెళ్ళాకే తెల్ల వారి పల్లెమీద దృష్టి పడింది. ఆ వూరికి దగ్గర్లో వున్న ప్రాంతంలో రక రకాల గిరిజన తెగలవాళ్ళు నివశించేవారు. అక్షరజ్ఞానం లేక, ఆరోగ్యం మీద అవగాహన లేక తెల్లవారి లేచిన దగ్గరనుండీ పనిచేస్తున్నా కడుపుల నిండక వాళ్ళ జీవితాలు దుర్భరంగా తెల్లవారిపోతుండటం ఆమె గమనిం చింది. స్త్రీల రోగాలన్నీ శాపాలుగా నమ్మే అజ్ఞానులు వాళ్ళు కాదని బోధిం చింది. మధుమతి వాళ్ళకి దగ్గరైంది. పిల్లలకి చదువు చెప్తూ, పెద్దలకి వాళ్ళు పండించే పంటలు సహకార సంస్థల ద్వారా ఎలా అమ్మించాలో



ంట చెప్తూ ఒక మార్గదర్శకురాలైంది. 'పంతులమ్మ' అని పిలుస్తూ , చిన్నా ఆమెని దేవతలా కొలిచేవారు.

స్థానికులైన మోతుబరులూ, వ్యాపారస్తులూ వీళ్ళని శ్రమదోపిడీ ద్యం ఆమె ప్రతిఘటించింది. వంశీ పేరుమీద అతని డబ్బుతో ఒక ాలా, ధర్మాసుపత్రి కట్టించడానికి నిర్ణయించుకుంది.

గోపాల్‌కీ, అతని భార్యా పిల్లలకీ అప్పనంగా వచ్చిన కోట్ల ఆస్తి లకపులపాలవడం సుతరామూ నచ్చలేదు. మధుమతి నుండి ఆస్తి కొట్టేయాలా అని ఆలోచించడం మొదలుపెట్టారు.

పగలనకా, రాత్రనకా, నూలుచీర కట్టుకుని, భుజానికి ఒక సంచీ ంచుకుని తమకోసం పాటుపడే పంతులమ్మ మీద ఈగవాలితే క్షమించ ంగా తయారయ్యారు ఆ అనాగరీకులు.

మధుమతికి ఒకనాడు వాళ్ళు సాగుచేస్తోన్నపొలాల్లో కాఫీ గింజలతో , పేరే రకం గింజలు కంటబడ్డాయి. ఆమెకి అవి వింతగా కనిపించి ఏమిటని ఆరాతీసింది.

అమాయకమైన గిరిజనులు అవి చాలా ధర పలుకుతాయి....భూమి శవాటిలు స్వయంగా అమ్ముకుంటారనీ, 'బంగారం' అనే పేరిట హరిస్తారనీ, వాళ్ళకి వచ్చిన భాషలో చెప్పారు.

మధుమతికి అవి 'పాపీ' గింజలనీ, చట్ట విరుద్ధంగా పండిస్తున్నారనీ : అయింది.

వాటి గురించీ, అవి పండించడం మీద ప్రభుత్వ నిషేధం గురించీ ! చెప్పి, వాటిని సాగుచెయ్యొద్దంది.

తను ఎంత పెద్ద ఉచ్చులో ఇరుక్కుంటోందో ఆమెకి అప్పుడు డలేదు.

పరశురాముడు ఒక కేంద్రమంత్రికి దగ్గరివాడు. అతను ఈ ప్రాంత సార్వభౌముడిలా ఎంతోకాలంగా ఏలుతున్నవాడు. అతనికి ఈ నేల గారం పండించే గని. ఇక్కడ మధుమతి బడి పెట్టాననీ, గుడి కడ్తాననీ ం అతనికి సుతరామూ నచ్చలేదు. మగాడైతే సమస్య తేలిగ్గా తనకి

అలవాటైన శైలిలో పరిష్కరించేవారు. కానీ మధుమతి ఆడది....అందుకే ఆమెని పిలిపించి మాట్లాడాడు.

• • • •

"మైత్రీ! మనం ముందు రంగా ఎక్కడుంటాడో వాకబుచేసి అతని ద్వారా ఆమె గురించి తెలుసుకుందాం.... ముందుగా ఆస్పత్రికి వెళ్దాం" కుమార్ చెప్పాడు.

"మీకేది మంచిదని తోస్తే అలాగే చెయ్యండి....నా పరిస్థితి అయోమయంగా వుంది" అన్నాను.

"సమస్యలు మన మేధస్సుకి పదును పెడ్తాయి. ఆలోచిస్తే అవకాశాలిస్తాయి" చాలా ఈజీగా చెప్పేసాడు.

అతని చెయ్యి ఇంకా నా భుజం చుట్టూనే వుంది.

జయంత్ వూహించినట్లు ఒంటరిగా వున్నప్పుడు ముద్దులు పెట్టుకుని, కౌగిలించుకోనక్కర్లేదు....అంటీ అంటనట్లు ఈ చెయ్యి నాకు ఆసరా ఇవ్వకపోతే నేనింత ఆత్మస్థయిర్యంతో ఈ స్థితిలో బయలుదేరేదాన్నా?

మధుమతి.... జీవితంలో ఏ ఆశలు మిగుల్చుకుందని రాజకీయ నాయకులకీ, రౌడీలీడర్లకీ భయపడ్తుంది? ఆమె పరశురాముడి బెదిరింపుకి లొంగలేదు.

ఆమె తన ధ్యేయం వైపు తలవంచక స్థిరంగా అడుగులు వేస్తుంటే, ఆ అడవితల్లి మీద అఘాయిత్యాలు చెయ్యడానికి అలవాటుపడిన బడాబాబులు బెంబేలు పడిపోయారు. కానీ....మధుమతికి ఏ హాని తలపెట్టినా ఆమె వెనకున్న పల్లె జనం సహించేటట్లు లేరు. బలహీనంగా, అబలలా కనిపించే ఆమె ఒక పెద్ద తిరుగుబాటు నాయకురాలు అని ఒప్పుకోడానికి వాళ్ళ అహం అడ్డొచ్చింది.

'చిన్న పాముకి పెద్దకర్ర అవసరంలేదు. ఉపాయం చాలు' అని పరశురాముడు తెలుసుకున్నాడు.

గోపాల్ని పిలిపించి డబ్బు ఆశ పెట్టాడు. మధుమతి ఆస్తికి వారసుడ్ని చేస్తానన్నాడు.



అప్పటికే అక్క చేసే పిచ్చి పనులతో విసిగిపోయానంటున్న ల్ మాటలు విని-

"అదే....అదే....నువ్వూ, మీ ఇంట్లోవాళ్ళూ కలిసి నిరూపించాలి. ల్లని నా మార్గంలోంచి తొలగించాలి...." అని పథకం వివరించాడు రాముడు.

ఫలితంగా మధుమతిని ఇంట్లో వాళ్ళంతా అతిశ్రద్ధగా చూడడం బెట్టారు.

ఆమె భోజనానికి వస్తే, ఆమె మరదలు రంజని "ఇప్పుడే చేసి రుగా వదినగారూ. మీ కంచం తీసి పదినిమిషాలు అవలేదు....గుర్తు !" అనేది.

"అత్తయ్యా! నిన్న నువ్వు అడిగిన మందులు ఇవేనా?" అనేవాడు డు.

"ఇవేం మందులూ? నేనెప్పుడు అడిగానూ?" మధుమతి తెల్ల దీ.

"నిన్న నా ముందే అడిగావుగా అక్కా!" గోపాల్ అందుకునే .

వంశీ పేరుమీద ఆమె పాతకాల కట్టే పనులు ఆపుజేయాలని నిర్ణ ంది. చెక్కులమీద పెద్ద పెద్ద మొత్తాలకి ఆమెకి తెలియకుండానే కాలు పెట్టింది.

ఆమెకి ఏమీ గుర్తువుండడంలేదు. అడవిలోకి వెళితే వెంటే కుటుంబ ులు ఎవరైనా వుండి ఆమె మానసిక స్థితిని వాళ్ళకి చెప్తుండాలి. మాదకరమైన పనులు చేసేస్తోంది. పడుకున్న మంచంమీద కొవ్వొత్తి కుని చదువుతూ అలాగే నిద్రపోయింది. ఇంట్లోవాళ్ళు కాపాడారు. మెంటల్ కండీషన్ బాగాలేదని లాయర్గార్ని పిలిపించి ఆస్తికి వ్యక్తిని లీగల్ గార్డియన్ని చెయ్యాలనుకుంది. లాయర్ వచ్చేదాకా కి తెలీదు, తెలిసాక సంతకాలు పెట్టనని హఠం చేసింది.

"వంశీ తండ్రి ఇచ్చిపోయిన ఆస్తిమీద నాకు ఏ హక్కూ లేదు. కు ప్రేమించిన అర్హులకి, అనాథలకీ తప్ప. ఆ ఆస్తి ఏ ఒక్కరిదీ

కాదు. అందరిదీ....వంశీ కోరుకునే నవసమాజం స్థాపించేవరకూ నేను కన్ను మూయను" అంది.

"ఈ రోజు అత్త పరిస్థితేమీ బాగాలేదు. కనపడిన వాళ్ళందర్నీ రాళ్ళు విసిరికొడుతోంది. ఇదిగో....నా తలకీ దెబ్బ తగిలింది. దగ్గరగా వెళ్ళి ఆపాలని చూస్తే కత్తితో పొడుచుకుని వచ్చి 'వంశీ' దగ్గరకెళ్ళి పోతానంటోంది. రేపు తగ్గితే కలుద్దురుగాని....ఇప్పుడు వెళ్ళిపోండి" అని తలకి కట్టుతో, మొసలి కన్నీరుతో చెప్పి పంపించేవాడు మేనల్లుడు గిరి.

మధుమతి ఆరోగ్యం కోసం వాళ్ళు పూజలు చేసారు. బలులిచ్చారు. ఆమె కనిపిస్తే జాలిగా చూసారు. కన్నీళ్ళు పెట్టుకున్నారు. ఆమె చెప్పే మాటలు మౌనంగా, బాధగా విన్నారే తప్ప పట్టించుకోలేదు. అనాగరీకులు, అమాయకులు!

ఒకనాడు మేడమీదకెక్కి కిందకి దూకేసింది. కాలు ఫ్రాక్చర్ అయింది. మంచం పట్టింది. తమ్ముడు అహోరాత్రులూ కనిపెట్టుకుని సేవలు చేస్తున్నాడు.

మధుమతి కోసం కన్నీళ్ళు పెట్టి, మూఢ నమ్మకాలతో పూజలు చెయ్యడం తప్ప ఆమెని నమ్ముకున్న ఆమె వెనకున్న పేద ప్రజలు ఏమీ చెయ్యలేకపోయారు. ఆమెకి మతిస్థిమితం తప్పింది. 'మన గూడెంలో ఏదో తప్పు జరిగింది. అందుకే దేవతకి కోపం వచ్చి మధమ్మకి పిచ్చి పట్టింది' అనుకున్నారు.

మధుమతి పిచ్చి రోజురోజుకీ పెరిగిపోయింది. డాక్టర్ పిచ్చేనని నిర్ధారించి రాసిచ్చాడు. ఆమె పోలీస్‌స్టేషన్‌కెళ్ళి....తమ్ముడిమీదా, పరశురాముడిమీదా రిపోర్ట్లు రాసిచ్చింది. ఆమె పిచ్చిది కాబట్టి వాళ్ళు వాటిని తీసుకోలేదు.

మధుమతి గొంతు చించుకుని "నాకు పిచ్చి లేదు....ఇదంతా కుట్ర" అని అరిచినా కంటనీరు పెట్టేవారే కానీ వెంట వచ్చేవారు కనబడలేదు.

ఆమె స్థానిక ఎమ్మెల్యే పరామర్శించడానికి వస్తే కొట్టి, కొరికిందిట. ఆమెని వెంటనే మెంటల్ ఎసైలమ్‌లో పెట్టడానికి సిటీకి తీసుకెళ్ళారు.



గోపాల్ భార్య రంజని ఇదంతా ఏడుస్తూ రాజగోపాలంగారు వెళితే ...ంది.

ఆయన కూడా నమ్మి వచ్చేశాడు. ఆమెని ఎసైలమ్‌లో పెట్టిన వారా ...రిజిష్టర్ కవర్‌లో ఆయనకి ఒక ఉత్తరం అందిందట.

అది మధుమతి వ్రాసిన ఉత్తరం. "మావయ్యా! జరిగిన విషయం ...నాకు పిచ్చి లేదు. వీళ్ళకే డబ్బుపిచ్చీ, పదవి పిచ్చీ పట్టింది. ఇప్పుడు ...పాల్ మధుమతి అన్నగా కౌన్సిలర్ పదవికి పోటీ చేస్తున్నాడు. నన్ను ...రక్కర్లేదు....నాకు ఈ దుర్మార్గుల మధ్యలో కన్నా పిచ్చివాళ్ళ మధ్య ...బాగుంది. కానీ వంశీ సొమ్ము అన్యాయంగా వీళ్ళ చేతుల్లో పడింది. ...లకి ఉపయోగపడడం లేదు....అన్నదే నా బాధ. ప్రస్తుతం నన్ను రాజ ...త్రిలో పెట్టారు. ఇక్కడినుండి కూడా మార్చేస్తారని విన్నాను. హైద్రా ...లో మానసిక చికిత్సా కేంద్రం వుందట. ఆ జైల్లో అయితే వీళ్ళకి నా ...భయం వుండదట. చూసారా....ఒక ఒంటరి ఆడదానికి వీళ్ళు ఎంతగా ...పడుతున్నారో, న్యాయానికి అన్యాయం ఎప్పుడూ భయపడుతూనే ...ంది. మావయ్యగారూ! నాకు ఆప్తులు ఈ లోకంలో ఇద్దరే....ఒకరు ...ళ్ళ....రెండవది....మైత్రి. ఈ ఇద్దరు స్నేహితురాళ్ళు; మీకెప్పుడైనా ...స్తే మధుమతి మిమ్మల్ని చచ్చేదాకా జ్ఞాపకం చేసుకుందని చెప్పండి.... ...!" అని వుందిట ఉత్తరంలో.

జ్ఞాపకం చేసుకుంటున్న కొద్దీ తెరలు....తెరలుగా దుఃఖం వస్తూనే ...ది. ఎంత మంచిది....ఎంత గొప్ప మనసున్నది మధూ....తనకే ఇన్ని ...జ రావాలా? ఏం ఆశించిందనీ....ఏం అనుభవించిందనీ....మంచితనా ...ఇన్ని పరీక్షలు పెడ్తుంటే....ఇంక లోకంలో మంచి చెయ్యడానికి ...వు మిగుల్తారూ?

ఈ డబ్బు అనే పాపిష్టి శక్తి ముందు రక్త సంబంధాలూ....రాగ ...బంధాలూ అన్నీ హుళక్కేనా?

స్వంత తమ్ముడు అక్కని డబ్బుకోసం పిచ్చిదాన్ని చెయ్యడమే ...బలవంతంగా పిచ్చాసుపత్రిలో పడేయిస్తాడా? ఈ లోకంలో వరే....

ఆ స్త్రీ, అంతస్తూ, అనుభవిస్తాడు. కింద కోర్టులేం చెయ్యకపోయినా, పైన కోర్టుంది కదా. అక్కడేం జవాబు చెప్పుకుంటారీ స్వార్థపరులా?

"ఇక్కడ దిగి, చుట్టుపక్కల రంగా ఇంటి గురించి అడుగుదాం" అన్నాడు కుమార్.

"టెలిఫోన్ బూత్ వుందేమో చూడండి....అక్కడ అడుగుదాం" అన్నాను.

కారు దిగి కుమార్ చెయ్యి పట్టుకుని "మధు దొరుకుతుందిగా" అన్నాను.

కుమార్ నా కళ్ళలోకి చూశాడు. "ఎంతోమంది ప్రణతుల్లాంటి దేవతల్ని పోగొట్టుకున్నాం. మధుమతి గురించి ఇందాకా విన్నాక....ఆమెని పోగొట్టుకుంటే ఇంక మానవత్వానికే అర్థం లేదనిపించింది. ప్రాణంతో వుంటే గనుక ఆమెని నువ్వు తప్పక చూస్తావు. నాకు నమ్మకంగా వుంది" అన్నాడు.

"ఇక్కడ పీసిఓ ఎక్కడ వుంది?" ఎదురొచ్చిన వ్యక్తిని అడిగాడు.

అతను కుమార్ చేతిలో సెల్‌ఫోన్‌కేసి విచిత్రంగా చూసి "తిన్నగా వెళ్ళి కుడిపక్కకి తిరగండి" అన్నాడు.

"కారు తీసుకెళదామా?" అడిగాడు.

"అక్కర్లేదు....నడుద్దాం" అన్నాను.

ఇద్దరం చాలా ఆత్రుతగా బూత్‌కేసి నడిచాం.

నా కళ్ళకి ఆ ఈడు పిల్లలందరూ రంగాలాగే కనిపిస్తున్నారు.

పబ్లిక్ బూత్ అబ్బాయి జోరుగా కొత్త సినిమా పాటలు పెట్టుకుని ఊగుతున్నాడు

"బాబూ! నీకు వారం క్రితం నేను ఫోన్‌చేసి పిచ్చాసుపత్రి వ్యాన్ ఇటుగా ఎప్పుడొస్తుంది అని అడిగాను గుర్తుందా?" అన్నాను.

అతను ఎగాదిగా చూసాడు.

"మళ్ళీ ఫోన్ చేస్తాను. పిచ్చి హాస్పిటల్ పేరు కనుక్కోమన్నాను. గుర్తుకు రాలేదా?" అడిగాను.



అతను నెమ్మదిగా తలవూపి "ఆ....యాద్‌కొచ్చింది....మీరేనా?" ్నాడు.

"ఔను! ఇక్కడికి రంగా అనే టీ తెచ్చే కుర్రాడు వస్తుంటాడా?" ిగాను.

"రంగానా?" మళ్ళీ అతను ప్రశ్నార్థకంగా మొహం పెట్టాడు.

"టీ కెటిల్ పట్టుకుని ఆస్పత్రికెళతాడు. పన్నెండు పదమూడేళ్ళుం ు. ఉంగరాల జుట్టుతో ఎర్రగా వుంటాడు" గుర్తులు చెప్పాను.

అతను తల వూపి "ఆ....ఆ పిల్లగాడొస్తుంటాడు. ఎందుకూ?" అడి ు.

నేను విజయం సాధించినట్లుగా కుమార్‌కేసి చూసాను.

"రంగా మాకు ఫోన్‌చేసి రమ్మన్నాడు. అతను ఎక్కడుంటాడో ్పగలవా?" కుమార్ అడిగాడు.

"అటు సక్కగపోతే చిన్న హోటల్ వస్తుంది. రాములమ్మ టీ ్ అంటే ఎవులైన చెప్తరు....ఆ రాములమ్మ కొడుకే రంగా" అన్నాడు ను.

"థాంక్స్" ఆనందంగా చెప్పి "పదండి" అన్నాను కుమార్‌తో.

కుమార్ అతనికి జేబులోంచి పది రూపాయల కాయితం తీసి ్చాడు.

"ఒద్దు సార్" అన్నాడతను.

"ఫర్లేదు వుంచు" అని ఇచ్చి ముందుకి నడిచాడు.

రాములమ్మ టీ స్టాల్‌లో బెంచీమీద మేం ఇద్దరం కూర్చునివున్నాం.

"మా రంగా కోసం వచ్చారా?" రాములమ్మ ఆశ్చర్యంగా అడిగింది.

కుమార్ పాకెట్‌లోంచి పర్సు తీసి వందరూపాయల నోట్లు లెక్క ుతూ "అతని దగ్గరనుండి కొంత సమాచారం కావాలి" అన్నాడు.

"ఒరే రంగా! ఆమె నోట్లకేసి ఆశగా చూస్తూ పెద్దగా కేకపెట్టింది. ్తర్వాత నా వైపు తిరిగి పళ్ళన్నీ కనబడేట్లు నవ్వుతూ "టీవీ కొన్నప్ప ుంచీ దానిముందే కూకుంటాడు. పని చెప్పినా ఇనిపించుకోడు తల్లీ.... ్ద్ధి లేని పిల్లగాడని లాడు చేసి పాడు చేసాను" అంది.

టీపీ అన్నమాట వినగానే నా గుండె తేలిక పడింది.

"రంగా....ఒరే....నీ కోసం ఎవరో వచ్చార్రా" ఆమె కేకలు పెట్టింది.

గుమ్మంకేసి ఆశగా చూస్తున్న నా కళ్ళు మెరిసాయి.

రంగా కాళ్ళు ఈడ్చుకుంటూ వస్తున్నాడు.

కుమార్ నా వైపు 'ఇతనేనా?' అన్నట్లు చూసాడు. నేను లేచి నిలబడి "రంగా" అన్నాను.

అతనూ నా వైపు అపనమ్మకంగా చూస్తూ నిలబడ్డాడు.

"మా పిల్లగాడు మీకు తెలుసా?" అడుగుతున్న రాములమ్మ చేతిలో కొన్ని నోట్లు పెడుతూ "రంగాతో మాట్లాడి పంపిస్తాం....మాతో రమ్మనండి" అన్నాడు కుమార్.

ఆమె కాస్త భయంగా "మీరు పోలీసోళ్ళా? వీడు ఏదైనా తప్పు చేసాడా?" అంది.

"లేదమ్మా....నాకు పిచ్చి ఆసుపత్రి గురించిన వివరాలు కావాలి. అందర్నీ అడుగుతున్నాం. ఈ అబ్బాయి రోజూ అక్కడికి వెళ్తాడుకదా....అందుకే ఇతన్ని కూడా అడుగుతున్నాం" అన్నాను.

"వాడికేం తెలుసమ్మా....టీ ఇచ్చి వచ్చేస్తాడు. చిన్నకుర్రాడు" ఆమె యింకా భయంగానే అంది.

"చిన్న కుర్రాడు కాబట్టి చిన్న విషయాలే అడుగుతాం....పద రంగా!" కుమార్ రంగా వీపుమీద చెయ్యివేసి ముందుకి నడిపిస్తూ అన్నాడు.

రంగా తలొంచుకుని నడిచాడు.

"త్వరగా వచ్చెయ్యిరా అయ్యా" అని తల్లి అరిచింది.

రంగా కళ్ళల్లో బెదురు కనపడింది.

నేను రంగా తలమీద చెయ్యివేసి "మధుమతి గురించి కారు అద్దం మీద రాసింది నువ్వేనని నాకు తెలుసు!" అన్నాను.

అతను నావైపు చూసాడు.

కాదంటాడేమోనని భయం భయంగా చూసాను.



రంగా మాట్లాడకుండా కారెక్కి కూర్చున్నాడు. నేను తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

"టీవీలో మనసుకో స్నేహం ప్రోగ్రాం చూశావా?" అతనిపక్కనే కూర్చుంటూ అడిగాను.

తల వూపాడు.

"మధుమతి గుంటూరులో వుండేదనీ ఆమెకి మైత్రీ అనే స్నేహితురాలు వుండేదని నీకెలా తెలుసూ?" అడిగాను.

రంగా తల వంచుకునే చెప్పాడు....

"పంతులమ్మ నాతో చాలాసార్లు మీ పేరూ, మీ విషయాలూ చెప్పింది....ఆవిడ మూడేళ్ళుగా నాకు తెలుసు. పిచ్చిలేని ఆవిడ్ని ఇక్కడ ఎందుకు బంధించారో కూడా నాకు తెలుసు. కానీ ఎవరికి ఈ సంగతి చెప్పాలో ఆ ప్రోగ్రాం చూసాకా తెలిసింది. నాకు చదువు చెప్పినందుకు ఆవిడ ఋణం తీర్చుకోవాలనుకున్నాను" అతని కళ్ళనుండి కన్నీళ్ళు రాలిపడ్డాయి.

కుమార్ స్లోగా కారు నడుపుతూ వింటున్నాడు.

నా చెయ్యి ఆప్యాయంగా అతని తల తడిమింది.

"మధూ ఎలా వుంది? ఆమెని చాలా బాధలు పెట్టేవారా? గొలుసులతో కట్టేవారా? నీతో మాట్లాడనిచ్చేవారా? నాకెందుకు మొన్న కనపడలేదు!" అని వరుసగా ప్రశ్నలు వేసాను.

"మైత్రీ!" కుమార్ హెచ్చరికగా అన్నాడు.

అయినా నా ఆత్రుత ఆపుకోలేకపోయాను.

"నువ్వు నాకు మొన్నే చెప్పుంటే ఈపాటికి మధు బయటకొచ్చేదిరా!"

రంగా అడ్డంగా తల వూపాడు.

"పంతులమ్మ ఆ ఆసుపత్రిలో వుందని వాళ్ళ రికార్డులో కూడా రాయలేదు. మీకు నేను చెప్పానని తెలిస్తే....మా అమ్మనీ నన్నూ బతకనివ్వరు...." అన్నాడు.

నేను షాక్ అయి కుమార్ వైపు చూసాను.

కుమార్ కళ్ళతోనే ధైర్యం చెప్పాడు.

"మధు....ఎలా వుందీ? పిచ్చివాళ్ళతో కలిసి పిచ్చిదై పోయిందా?" ఏడుపు ఆపుకుని అడిగాను.

"ఊహూ! ఎంతో బాగా మాట్లాడుతుంది. ఆమె వున్న గదిలోకి ఎవరూ వెళ్ళరు....రహస్యంగా వార్డుబోయ్స్ లేనప్పుడు నేను తప్ప....ఆమె కటకటాల వెనగ్గా కూర్చొని వుంటుంది. నేను కటకటాల ఇవతల కూర్చుంటే సుద్ద ముక్కతో నాకు అక్షరాలు నేర్పించేది. ఇంకా ఎన్నో కబుర్లు చెప్పేది" రంగా ఒక్కసారిగా ఏడుపు మొదలెట్టాడు.

"నేర్పించేది....కబుర్లు చెప్పేది.... అంటున్నావేమిటి? మధుకి ఏమైందీ? ఇప్పుడు లేదా?" అతన్ని కంగారుగా కుదుపుతూ అడిగాను.

రంగా భోరుమన్నాడు.

కుమార్ వెనక్కి తిరిగి అడిగాడు "చెప్పు రంగా....ఇప్పుడు ఆవిడ ఎక్కడున్నారూ?"

రంగా వెక్కుతూనే చెప్పాడు "మీరు ఆలస్యం చేశారు. మొన్న మీరు వచ్చి వెళ్ళాక ఆమెని ఇక్కడి నుండి వ్యాన్‌లో ఎక్కడికో పంపించేశారు...."

"ఎక్కడికి పంపించారూ?"

"ఏమో నాకు తెలీదు...." రంగా ఇంకా ఏడుస్తున్నాడు.

"అయ్యో! మధూ....మళ్ళీ దూరం అయ్యావా?" నేను నుదుటిమీద కొట్టుకున్నాను.

"ఇంక మీకు పంతులమ్మ కనిపించదు" రంగా చెప్పాడు.

"ఏం?"

"గోవిందు చెప్పాడు....వ్యాన్ బోల్తా పడిందట. డ్రైవర్‌కి దెబ్బలు తగిలి అస్పత్రిలో వున్నాడట. లోపలున్న పంతులమ్మ అందులోనే కాలిపోయి...."

"నో!!!" గట్టిగా అరిచాను.

కుమార్ సెల్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

• • • •



"చెప్పండి....మాకు ఆవిడ డెడ్ బాడీ అయినా కావాలి. మీరు ఎక్క- పంపించారు?" కుమార్ కోపంగా అడుగుతుంటే....

డాక్టర్ సహాయం, పెద్ద డాక్టరూ మొహాలు చూసుకున్నారు. నేను స్తూనే వున్నాను.

"ఆవిడ మా ఆస్పత్రిలో వుండేదని ప్రూఫ్ ఏవిటీ? రిజిస్టర్‌లో డ పేరు వుందా?" పెద్ద డాక్టర్ రిజిస్టర్ చూపిస్తూ అడిగాడు.

"ఆమె ఇక్కడే వుండేది. నన్ను కేసు తిరగదోడనిస్తే మీకే మాదం....అసలే ఎక్స్ సర్వీస్‌మెన్‌ని. హ్యూమన్‌రైట్స్ సంఘంలో ంబర్ని....నాతో గొడవ పెట్టుకోవద్దు" చెప్పాడు కుమార్.

"మేజర్! మీకే మాతో గొడవ మంచిదికాదు. మా మాట వినండి. మతి అనే పేరుతో ఇక్కడ ఎవరూ వుండేవారు కారు...." డాక్టర్ యం చెప్పాడు.

"పోనీ మహాలక్ష్మి అనే పేరుతో ఎవరైనా వుండేవారా?"

అందరం ఆ ప్రశ్న వచ్చిన దిశగా తలలు తిప్పి చూశాం.

శాస్త్రిగారు గంభీరంగా నిలబడి కనిపించారు.

"దాదా!" విస్మయంగా అన్నాను.

శాస్త్రిగారు ముందుకొస్తూ "రాజమండ్రి ఆస్పత్రినుంచి ఇక్కడికి లక్ష్మి అనే ఆవిడ్ని ఏ తేదీన పంపించారో కూడా ఆధారాలు న్నాను....ఆ పేషెంటుని వెంటనే చూపించండి" అన్నారు.

పెద్ద డాక్టర్ ఆయన వైపు కోపంగా చూసాడు.

"మీరెవరు? మీకెందుకు జవాబివ్వాలి?"

"మేం ఈ దేశపు పౌరులం...." ఆయన తన విజిటింగ్ కార్డు చ్చారు.

'శాస్త్రి....సిటిజెన్ ఆఫ్ ఇండియా' అని చదివి గుర్రుగా చూసాడు క్టర్.

"మాకు ఇక్కడ నాయకుల్ని ఎన్నుకునే హక్కే కాదు....ప్రతికే హక్కు కూడా వుంది. మాకు జవాబు చెప్పకపోతే కనీసం పిచ్చికయినా వుండి...." ఆయన బయటికి చెయ్యి చూపించారు.

'ప్రెస్' అన్న బాడ్జీలతో, మైకులతో నలుగురు యువకులూ, ఒక
యువతీ లోపలికి వచ్చారు. దాదా పకడ్బందీగానే వచ్చారన్నమాట.

చీఫ్ బేజారుగా లేచి నిలబడ్డాడు.

వాళ్ళని వార్డుబోయ్స్ ఆపడానికి తంటాలుపడ్డా ప్రయోజనం కని
ంచలేదు.

"శాస్త్రిగారు చెప్తున్నది నిజమేనా? మీరు ఒక మనిషిని యిక్కడ
పిచ్చి లేకపోయినా పిచ్చి పేరుతో బంధించారా?"

"ఆవిడ ఇప్పుడు ఎక్కడున్నారు?"

"ప్రాణాలతో వున్నారా?"

"హెబియస్ కార్పస్....ఫైలు చేస్తే మీరేం జవాబు చెప్తారు?"

"మధుమతి అనే ఆమెని మహాలక్ష్మి పేరుతో ఇక్కడ ఎందుక
ంచారు?"

చివరగా కళ్ళద్దాలు పైకి తోసుకుంటూ అమ్మాయి అడిగింది "వరకు
ాముడిగారి వియ్యంకుడు ఈ హాస్పిటల్ లో చైర్ మెన్ట కదా. మధుమతికీ
ఆయనకీ వున్న పాత పగలవల్ల ఇక్కడ బంధించారుటగా....నిజమేనా?"

పెద్ద డాక్టర్ మొహం తెల్లగా పాలిపోయింది. డాక్టర్ సహాయం
వైపు సహాయం అర్థిస్తున్నట్లు చూశాడు.

"ఒకేసారి ఇన్ని ప్రశ్నలు వేస్తే ఎలా? కూర్చోండి....నెమ్మదిగా
అడగండి" డాక్టర్ సహాయం అన్నాడు.

"మీ దగ్గర జవాబులున్నాయా?" దాదా అడిగారు. ఆయనకి
కుమార్ అంతా చెప్పినట్లున్నాడు.

"మా మధు ఏది?" నేను ఏడుస్తూ బిగ్గరగా అడిగాను.

"సారీ అమ్మా! మహాలక్ష్మి అన్నావిడ నిన్నరాత్రి వ్యాన్ ఏక్సి
డెంట్ లో పోయింది. ముత్యం....ఆ ఫోటోలు తీసుకురా" అన్నాడు
చీఫ్.

విలేకరులు స్పీడ్ గా రాసుకుంటున్నారు.

డాక్టర్ చెయ్యి అడ్డుపెట్టుకున్నా విడవకుండా కెమేరాలు ఫ్లాష్ అవ
ుతూనే వున్నాయి.



ముత్యం తెచ్చిన ఫోల్డర్ వైపు చూడకుండా తోసేస్తూ "ఒద్దు....
....నేను మధుని చూడలేను" అని ఏడ్చాను.

కుమార్ నా భుజంమీద చెయ్యేసి "ఒకసారి చూడు...." అన్నాడు.

ఏడుస్తూనే నా మధు ఫోటోలవైపు చూశాను.

మధుకి ఫోటోలంటే ఇష్టంలేదు.

"మధూ! నీ ఫోటో ఇయ్యవా?" అంటే. "వద్దు....ఫోటోలు తీసు
ంటే మనుషులు దూరమైపోతాం" అనేది.

ఇప్పుడు ఈ విధంగా ఆమె ఫోటో చూడాల్సొస్తోంది.

నల్లగా, మాంసం ముద్దల్లా వున్నాయి ఆ ఫోటోలు. ఏమీ కనిపించ
ు గుర్తుపట్టడానికి.

"ఏం మిగిలిందని....నేను మధుని గుర్తుపట్టాలి?" కుమార్ ని పట్టు
ని ఏడుస్తున్నాను.

"శవాన్ని ఎవరికి అప్పచెప్పారు?" దాదా ప్రశ్నించారు.

"వాళ్ళ వాళ్ళకి అప్పజెప్పాం" అన్నాడు చీఫ్.

"వాళ్ళు గుర్తుపట్టారా?" దాదా ప్రశ్నించారు.

"ఆ వ్యాన్ లో ఆమె ఒక్కత్తే వుంది" చెప్పాడాయన.

"ప్రీ ప్లాన్ మర్డరన్నమాట!" కుమార్ ఆవేశంగా అన్నాడు.

"మీరు ప్రెస్ ముందు అనవసరంగా నోరు జారుతున్నారు. మా
హాస్పిటల్ రెప్యుటేషన్ పాడు చెయ్యడానికి మిమ్మల్ని ఎవరో ఉసి
గొల్పారు" అన్నాడు చీఫ్.

"మీరు రాత్రికి రాత్రి మధుమతిని....అదే....మహాలక్ష్మిని అసు
పత్రి నుండి ఎందుకు తరలించినట్లు?" అడిగాడు కుమార్.

"ఆవిడ బ్రదర్ తనకి దగ్గరగా వైజాగ్ లో వుంటే బావుంటుందని
కోరారు. కావాలంటే గోపాల్ గారిని కాంటాక్ట్ చేసుకోండి. మాకేమీ సంబ
ంధం లేదు" సహాయం చెప్పారు.

16)

మొన్న నేను వచ్చినప్పుడు....ఈ హాస్పటల్ అంతా తిరిగినప్పుడు నా మధు ఇక్కడే వుంది. ఈ దుర్మార్గులు నా కంట పడనివ్వలేదు. వలభై ఎనిమిది గంటలు కాకముందే....మాయం చేశారు. ఆమెని లేకుండా చేసారు. పరోక్షంగా మధు చావుకి నేను కారణమా? నేను తిగ లాగి డొంకంతా కద పడంవల్లే మధు చచ్చిపోయిందా?

అయితే....నన్ను నేను క్షమించుకోగలనా?

మధూ....నీ కోసం వేట మొదలుపెట్టి నిన్ను చంపుకోవడంతో ముగించానా? కోపం అంటే ఏమిటో తెలీని నువ్వు నా మీద కోపగించుకున్నావా? అందుకే ఇలా కనిపించకుండా వేధించి మాయం అయ్యావా? అయ్యో....మధూ....ఎవరి కష్టమైనా నీ కష్టంగా తలచి బాధపడేదానివి.... నీ కష్టాలు ఎవరూ తీర్చలేకపోయారే! నీకెందుకింత శిక్ష? మానవత్వం మూర్తీభవించిన పుణ్యమూర్తివనా? తరతరాలుగా మంచిని ఇలాగే మసి చేస్తూ పోతాడా మానవుడు?

"మాకు శవపంచనామా రిపోర్టు కావాలి. మానవహక్కుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాను...." కుమార్ గట్టిగా వార్నింగ్ ఇచ్చాడు.

విలేఖరులు ఆస్పత్రి అంతా ఫోటోలు తీసారు.

టీఎస్నీ, డాక్టర్ సహాయంనీ, మిగతా స్టాఫ్‌నీ ఇంటర్వ్యూ చేసారు.

"పద...." నన్ను ఆసరా యిచ్చి నడిపిస్తూ అన్నాడు కుమార్.

నేను అతని మొహంలోకి చూసాను.

"తప్పకుండా మధుని చూపిస్తానన్నావు. ఇలాగా!" అని అడుగుతున్నట్లుగా వున్నాయి కాబోలు ఆ చూపులు.

అతను బాధగా కళ్ళు దించుకున్నాడు.

"మంచిని ఏరిపారేసే వరకూ ఈ లోకానికి నిద్రపట్టదమ్మా.... ఊర్కో....ఏడవకు" దాదా నా తలమీద చెయ్యేస్తూ అన్నారు.

కారు దగ్గర రంగా ఏడుస్తూ కనిపించాడు.

అతనూ....నా మధు చల్లని స్నేహాన్ని నాలుగునాళ్ళు అనుభవించి పేదదీరాడు.



అతని కన్నీళ్ళు తుడిచాను.

కారెక్కుతుంటే కొంగుపట్టి లాగాడు. వెనక్కి తిరిగి చూశాను. ప్పిటవిప్పి- పందనోట్లు నా చేతిలో పెట్టేసాడు.

వాళ్ళమ్మకి కుమార్ యిచ్చిన నోట్లు!

వారి పసికళ్ళల్లో వున్న ప్రేమా, ఔదార్యం, మానవత్వం, ఈ ...ం అంతటా పావు వంతైనా వుంటే ఇలా అమాయకులు బలి కాకుండా ...డుకోవచ్చు.

• • • •

"లేమ్మా! ఈ పాలైనా తాగు. ఎన్నిరోజులు ఏడిస్తే మాత్రం ...పన వాళ్ళు వస్తారా?" దాదా పాలగ్లాసు నా ముందర పెట్టి బ్రతి ...రారు.

"అసలు నేను మధుమతి గురించి తెలుసుకోకపోయినా బావుండేది ... ఎక్కడో అక్కడ క్షేమంగా వుందని ఆనందించేదాన్ని." కళ్ళు ...సుతో తుడుచుకుంటూ అన్నాను.

కుమార్ కాస్త దూరంలో నేలమీద కూర్చుని కిటికీలోంచి కనపడే ...శ్యంలోకి చూస్తున్నాడు.

"కుమార్ కూడా నిన్నటినుంచీ ఏమీ తినలేదు" దాదా చెప్పారు.

నా వల్ల పాపం అతనూ బాధపడుతున్నాడు. లేచి పాలు తీసుకుని ...కెళ్ళాను.

"కుమార్! ఈ పాలు తాగండి. నేను మిమ్మల్ని చాలా శ్రమ ...ను" అన్నాను.

కుమార్ దిగ్గున నా వైపు తిరిగాడు.

"ఇప్పుడు తెలిసిందా నేను మనుషులకి ఎందుకు దూరంగా వుంటానో ...లోతుకి వెళ్ళినకొద్దీ కల్మషం, కుట్రలూ, మనం అమాయకుల్ని ...ప్ప కాపాడలేం. ఏమీ చెయ్యలేం. ఏడవడం తప్ప—" ఆవేశంగా ...ాడు.

"కుమార్! ఏదో ఒకటి చెయ్యడానికి ప్రయత్నించాము. చాలు! ...మ్మాయి మొగుడూ, పిల్లలూ తప్ప మరో లోకం తెలియని ఇల్లాలు.

నాకెందుకూ అనుకోలేకపోయింది. స్నేహానికి విలువనిచ్చి వ్యయప్రయాసలని లెక్కచెయ్యకుండా ప్రయత్నించింది.

నువ్వు నిన్ను మనుషులకి దూరం చేసుకుంటే, నడుంకట్టి....మళ్ళీ మామూలు మనిషిని చేసింది. ఆ పట్టుదలా, ప్రయత్నం మానవత్వం ఉనికి చాటుతున్నాయి. ప్రతిఒక్కరూ నాకెందుకు అనుకుంటే ఈ సమాజం మరీ కుళ్ళిపోతుంది. మనవంతు చేసాం. మిగతాది దైవసంకల్పం.!" దాదా మందలింపుగా అన్నారు.

కన్నకొడుకుని దేశానికి అర్పించి అందరిలో తన బిడ్డని చూసుకునే మహాత్ముడి వారసుడాయన.

తనవంటూ ఎవరూ లేకుండా కోల్పోయి కూడా ఇతరుల కన్నీరు తుడవడానికి ఆరాటపడే మహామనిషి కుమార్.

తనకు ఏ సంబంధమూ లేని ఎవరో గిరిజనుల కోసం బతుకు బలి యిచ్చుకుంది మధుమతి. ఇంతమంది గొప్ప బిడ్డల్ని కన్న భరతమాత రత్న గర్భకాక మరేమిటీ? వీళ్ళ సాహచర్యం నాకు ఏ జన్మ వరం?"

"నీకోసం ఇంట్లో వాళ్ళు కంగారుపడుతుంటారు. ఇంక బయల్దేరమ్మా" దాదా చెప్పారు.

"నేను రాత్రికి ఆశ్రమంలో వుంటున్నానని జయంత్‌కి ఫోన్‌చేసి ఎడ్రెస్ కూడా చెప్పాను.

"ఎందుకు?" అని కూడా అడగలేదు.

ఇంట్లో ఒంటరిగా నా బాధని పంచుకునే దిక్కు కూడా లేకుండా నేను వుండదల్చుకోలేదు. అందుకే దాదాతోపాటు వుండిపోయాను. పిల్లలు రాత్రి మధుకోసం భజన చేశారు ఆశ్రమంలో.

"వెళ్ళొస్తాను దాదా!" నేను ఒంగి ఆయన పాదాలకి నమస్కరిస్తుంటే "చిరంజీవ!" అన్నారాయన.

"పద" కుమార్ కూడా లేచాడు.

"ఒద్దు. ఆటోలో వెళ్ళిపోతాను" అన్నాను.

"పద" కుమార్ తర్కించలేదు.

బయటికి నడిచాడు.



"మనసు దిటవు చేసుకో తల్లీ" దాదా చెప్పారు.

మనసునిండా బరువుని మోసుకుని నేను నడిచాను.

కుమార్ కార్లో నా చేతిమీద తన చేతిని వేసి "సారీ!" అన్నాడు.

అతను నా బాధని చూడలేకపోతున్నాడు. అతను అస్సలు ఎవరి
చూడలేదు.

"కార్తీక్....ఈ స్థితిలో మీరు పక్కన లేకపోతే నేను ఏమైపోయే
న్నో....థాంక్యూ....థాంక్స్ ఫర్ ఎవ్రిథింగ్" చెప్పాను.

అతను తల పంకించి వూరుకున్నాడు.

"ఎక్కడ దిగుతావు?"

"ఇంటి ముందు" నాకు చాలా ధైర్యం వచ్చేసింది. లోకంలో
లుచేస్తున్న చాలామంది నిర్భయంగా వెన్నువిరుచుకుని తిరుగుతుంటే,
ప్పు చెయ్యని నేనెందుకు భయపడాలి? ఎవరయినా ధైర్యంగా నా
హన 'అతనెవరు?' అనడిగితే "నా ఫ్రెండ్" అని గర్వంగా చెప్పుకో
ను.

కారు దిగి అతను రివర్స్ చేసుకుని వెళ్ళేవరకూ ఆగాను. నెమ్మ
లోపలికి వస్తుంటే జయంత్ ఎదురొచ్చాడు.

అతని కళ్ళల్లోకి సూటిగా, నిర్భయంగా చూసాను.

"శ్రీయ రాత్రి ఇంటికి రాలేదు" చెప్పాడు.

నేను నీరసంగా కళ్ళు మూసుకుని పడుకున్నాను.

"సాకేత్ కూడా ఇంట్లో లేడన్నారు వాళ్ళవాళ్ళు. నాకు చాలా
ంగా వుంది" జయంత్ నా పక్కనే కూర్చుంటూ అన్నాడు.

అతని గొంతులో నిజంగానే చాలా భయం తొంగి చూస్తోంది.

"ప్లీజ్! ఏదయినా మాట్లాడు" అర్థింపుగా అన్నాడు.

నేనేమీ మాట్లాడలేదు.

"తల్లిగా నీకేమీ పట్టదా?" కాస్త కోపంగా అడిగాడు.

"మీతో కష్టం సుఖం పంచుకోడానికి ఆఫీసులో, ఇంట్లో మీ సమాన
లు వాళ్ళు చాలామంది వున్నారుగా జయంత్! పెద్ద పెద్ద చదువులు లేవి

దాన్ని....అరిస్టోక్రెసి తెలీనిదాన్ని....నేనెలా పంచుకోగలను మీ బాధ?" నిస్తేజంగా చూస్తూ అడిగాను.

"ఇప్పుడు నువ్విలా దెప్పిపొడవచ్చా?" అన్నాడు.

"ఎన్నో రోజులుగా మీరు నాతో ఇలాగే ములుకుల్లాంటి మాటలు మాట్లాడుతున్నారు. హృదయం భయం వల్లో, బాధవల్లో సుకుమారంగా వున్నప్పుడు ఈ వాడి మాటలు ఎంత నెప్పెడ్తాయో ఆలోచించారా?"

జయంత్ పడుకున్న నాకు దగ్గరగా ఒంగి తల ఆన్చాడు.

"నన్ను క్షమించు" అని భావమా?

"పిల్లల గురించి నేనెప్పుడూ నిశ్చింతంగా వుండేవాడిని. ఎందుకంటే ఎప్పుడూ నువ్వు వాళ్ళతో వుండేదానివి కనక....ఇప్పుడు నువ్వు కూడా పట్టించుకోకపోతే ఎలా?" జాలిగా గొంతుపెట్టి అడిగాడు.

"సాకేత్‌ని అడిగారా? శ్రీయ సాకేత్‌తోనే వుంటుంది" చెప్పాను.

"అదే నా భయం!" వెంటనే చెప్పాడు.

నేను ఈసారి అతని కళ్ళల్లోకి చూస్తూ చెప్పాను. "మీరు పప్పీతో ఒంటరిగా వుండే నేనూ ఇంతే బాధపడ్డాను. అదీ మన పిల్లలాంటిదే!"

"ప్లీజ్....మైత్రీ!" మాటకి అడ్డం పడ్డాడు.

"చెప్పనీయండి. వయసొచ్చిన కూతురికి తండ్రిగా మీరు ఏ బాట చూపించారు? మీ సరసాలూ....కులాసాలూ అదిచూసి భరించలేక ఆ బాధని నాతో పంచుకోలేక ఎంత తల్లడిల్లిపోయిందో ఆలోచించారా? అందుకేదాన్ని అర్థంచేసుకోగలిగే తోడుని వెదుక్కుంది. అది తప్పో ఒప్పో అని దానికి చెప్పే అర్హత మనం కోల్పోయాం."

నాకు కార్తీక్‌తో బయటికి వెళ్ళినప్పుడు కనిపించిన స్మృతి, ఆమె ఆమె తండ్రి మాథుర్ జ్ఞాపకం వచ్చారు. వాళ్ళు తండ్రీ కూతుళ్ళలాకాదు, స్నేహితుల్లా ఎంత దగ్గరతనం అనుభవిస్తున్నారూ? ఆ రకంగా ఇతను పిల్లలతో కానీ, నాతో కానీ వున్నాడా? "నాకు టైం లేదూ....నేను పార్టీకెళ్ళాలి....మీటింగ్‌కెళ్ళాలి" అంటూ మమ్మల్ని దూరం చేసుకుని, పప్పీ రాగానే షెర్లకు వెంటేసుకుని తిరిగితే పిల్లల పసిమనసులు ఎంతగా గాయ



యా? ఆ లేత పువ్వుల్లాంటి మనసులకి గుచ్చుకున్న ముళ్ళని ఎవరు స్తారూ?

జయంత్ రెండు చేతుల్లో మొహం దాచుకుని-

"మైత్రీ! ఐ నీడ్ యువర్ హెల్ప్. ఏదయినా చెయ్యి" అన్నాడు.

పిల్లల విషయానికొచ్చేసరికి ఇతనింత బేలగా మాట్లాడతాడని ఆ షం దాకా నాకు తెలీనే తెలీదు.

ఫోన్ తీసుకుని సాకేత్‌కి డయల్ చేశాను. అతని సెల్ నెంబర్ ు తెలుసు. అతను సెల్ తీసాడు.

"హలో! ఆంటీ!" గిల్టీ ఫీలింగ్ అతని గొంతులో తొంగి చూసింది.

"ఎక్కడున్నారు బాబూ....నాకెంత భయం వేసిందో తెలుసా?" మనంత మృదువుగా అడిగాను.

"మా డాడీ ఆఫీసులో ఆంటీ. శ్రీయకి ఎంత చెప్పినా ఇంటికి వెళ్ళ ది. ఐయామ్ సారీ" సిగ్గుపడుతున్నట్లు అన్నాడు.

"శ్రీయకివ్వు" అన్నాను.

శ్రీయ పలికింది "మమ్మీ!" శ్రీయ ఏడుస్తోంది.

ఏదో జరిగింది. ఏమై వుంటుందీ?

"ఏమైందిరా....భయంలేదు చెప్పు. ఇంటికెందుకురాలేదూ?" అడి ను.

"డాడీ పప్పీతో హోటల్‌లో కనిపించారు. నా ఫ్రెండ్స్ మీ డాడీ రితోనో వచ్చాడే. అది మీ డాడీమీద ఎలాపడి మాట్లాడుతోందో రు అని ఏడిపించారు. నాకు అసహ్యం వేసింది. నేను అందుకే ఇంటికి లేదు. నువ్వు ఇంట్లో లేకపోతే వాళ్ళు ఛీ!" అంది.

"ఆమె మా అక్క అని నువ్వు ఫ్రెండ్స్‌తో చెప్పలేదా?" అడి ను.

"అది అక్కలా బిహేవ్ చేయడం లేదమ్మా. ఛీ...." కోపంగా ంది.

"శ్రీయా....ఇంటికి రా! దానికోసం నువ్వు ఇంటికి రాకుండా ఎక్కడో వుంటావా? ఇది నీ ఇల్లు. రామ్మా."

"రావాలని లేదు."

"మా మధు దొరకలేదు. పోయిందన్నారు. నేను చాలా బాధలో వున్నాను. నీతో ఆ బాధని పంచుకోవాలనుకుంటున్నాను. తేజా చిన్నవాడు. నాకింక ఎవరున్నారు చెప్పు!" నాకు నిజంగానే ఏడుపొచ్చేసింది.

"మమ్మీ! డోంట్ క్రై! నేను వచ్చేస్తున్నాను" శ్రీయ చెప్పింది.

ఫోన్ పట్టుకుని అలాగే వెక్కి వెక్కి ఏడ్చాను.

"ఏమైంది?" జయంత్ ఆదుర్దాగా అడిగాడు.

శ్రీయ చెప్పిందంతా అక్షరం మార్చకుండా చెప్పాను.

"మీకేం కావాలో మీరు నిర్ణయించుకోండి జయంత్! అవి నా పిల్లల భవిష్యత్తుకి ఆటంకంగా మారితే మాత్రం నేను సహించను. నా అంత చెడ్డది వుండదు" కరకుగా చెప్పాను.

"నువ్వా ఆ కుమార్‌తో" అని గట్టిగా ఏదో మాట్లాడబోయాడు.

వేలు చూపిస్తూ అన్నాను.... "మీ తుచ్ఛమైన వాంఛలకి నా స్నేహంతో పోలిక పెట్టుకోకండి. మీకు స్నేహమంటే అర్థం తెలీదు. వ్యాపారాన్నీ, కోర్కెనీ ముడిపెట్టకుండా ఆడాళ్ళతో కాని, మగాళ్ళతో కాని స్నేహం చేయలేరు. ఐ పిటీ యూ" అరిచినట్లు అన్నాను.

"మమ్మీ!" తేజా గుమ్మం దగ్గరే ఆగి భయంగా పిలిచాడు.

"రా నాన్నా" చేతులు చాపాను.

వాడొచ్చి నా ఒళ్ళో వాలిపోయాడు. వాడి తల నిమురుతుంటే, భుజంమీద బరువుగా అనిపించింది. ఆశ్చర్యంగా చూస్తే....జయంత్ కళ్ళు గట్టిగా మూసుకున్నాడు.

అవి పశ్చాత్తాపాన్ని కన్‌ఫెస్ చేయడానికి సిగ్గుపడుతున్నా డనుకుంట.

అతన్ని కూడా దగ్గరకు తీసుకున్నాను.

శ్రీయ ఇంటికి వచ్చింది. వెనకే సాకేత్ వచ్చి తల దించుకుని నిల బడ్డాడు.



"సాకేత్! నీకు శ్రీయని అప్పగించాను. జాగ్రత్తగా చూసు న్నావుకదా" మర్మగర్భంగా అడిగాను.

"ఎస్ ఆంటీ!" అతను తలమీద చెయ్యి పెట్టుకుంటూ అనడం చూసి నవ్వాను.

శ్రీయ ఆశ్చర్యంగా అడిగింది "నన్ను అప్పగించావా? వీడికి?" అంది.

"ఔను! సాకేత్ నీ కేర్ టేకర్" అన్నాను.

"ఓ....బుల్‌షిట్ మమ్మీ....అన్నింటికీ భయపడతాడు. వీడు నా కేర్ టేకరా?" శ్రీయ నవ్వింది.

సాకేత్ మొహం చిన్నబోయింది.

"ఎక్కడికీ వెళ్ళిపోకుండా రాత్రంతా కాపలా కాసాను ఆంటీ" అన్నాడు గొప్పగా.

"థాంక్స్" అని ఈ ఐడియా ఇచ్చిన కార్తీక్‌కి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను.

సాకేత్ వెళ్ళిపోయాకా అందరం భోజనాలకి కూర్చున్నాం.

పప్పీ బయటికే రాలేదు. నేనే వెళ్ళి భోజనం పెట్టి మధు విషయం, ఆ అల్లరి గురించి నాలుగు కబుర్లు చెప్పి వచ్చాను.

"శ్రీయా....ఐయామ్ సారీ" జయంత్ శ్రీయని దగ్గరికి తీసుకుని అంటున్నాడు.

శ్రీయ ఏడుస్తోంది. తండ్రి గుండెల మీద వాలి అది ఏడుస్తుంటే తెలిసింది తండ్రిని అది ఎంత మిస్ అయిందో.

జయంత్ మొహంలో పశ్చాత్తాపం కనపడింది.

మర్నాడు పప్పీ కోసం అతనే వర్కింగ్ హాస్టల్లో వుండే ఏర్పాటు చేశాడు.

పప్పీ వెళ్ళిపోతుంటే నేను చీర పెట్టి పంపించాను.

జయంత్ ఆరోజు సాయంత్రం పెందరాళే వచ్చాడు.

"పద....చల్లగాల్లో అలా నడిచి వద్దాం" అనలేదు గానీ, బిస్మిల్లా ఖాన్ సంగీతాన్ని వినుకోక లేదు. నాకోసం మల్లెపూలు తెచ్చాడు.

బహుశా జీవితంలో మొదటిసారి! ఈ మాత్రం మార్పు చాలు.... సర్దుకుపోయి హాయిగా బతికేయచ్చు.

ఆ రాత్రి కిటికీ తలుపుతెరిచే పడుకున్నాం. పారిజాత సుమ పరిమళాలు స్వేచ్ఛగా లోపలికి వెన్నువిరుచుకునొచ్చేశాయి.

"మధుమతి....పాపం!" అన్నాడు.

ఈ మాత్రం సానుభూతి కూడా నేను అతని నుండి ఆలోచించ లేదు. ఆశ్చర్యపోయాను. సందుదొరికింది కదా అని మొత్తం వివరించనూ లేదు.

పిల్లలకి "సారీ" చెప్పాడేకానీ నాకు చెప్పడానికి అహం అడ్డొచ్చింది.

నన్ను దగ్గరకి తీసుకుని తన గెడ్డాన్ని నా మెడవంపులో పెట్టి పడుకున్నాడు. అతని వేళ్ళు ప్రతిసారీలాగా తమకంతో, వేగంగా, ఆత్రంగా కదలడంలేదు....మృదువుగా నా ముంగురులని సవరిస్తున్నాయి.

నా మనస్థితి తెలుసుకుని నన్ను ఓదారుస్తున్న అనుభూతి కలిగింది. మొదటి సారిగా అతని పరిష్వంగంలో నిశ్చింతగా నిద్రపోయాను.

అవసరం కోసం కాకుండా ఆనందం కోసం దగ్గరపడం ఎంత మధురంగా వుందీ!

• • • •

ఆటో దిగి హుటహుటమంటూ లోపలికి వచ్చింది సువర్చల. వెనకాలే సుధాకర్.

"ఏదీ ఆవిడా? ఇక్కడికి రాలేదా?" అడిగింది.

"ఎవరూ?" అర్థంగానట్లు అడిగాను.

"ఇంకెవరు మా అమ్మ. మమ్మల్ని బజార్న పడేస్తేకానీ ఆవిడకి మనశ్శాంతి లేదు....ఛీ....ఛీ....ఏ జన్మలో చేసుకున్న దురదృష్టమో...." అరుస్తున్నాడు సుధాకర్.

"ష్! నెమ్మదిగా మాట్లాడు" విసుగ్గా అన్నాను.

జయంత్ లోపలనుండొచ్చాడు.



"ఏమైందీ?" అడిగాడు.

"పెద్దమ్మ ఇంట్లోంచి పారిపోయిందిట! వాళ్ళ భాషలో. స్వేచ్ఛ లేక తే ఎవరుంటారు? అందులోనూ పెద్దమ్మలాంటి విశాలమైన మనసున్న ళ్ళ."

"ఆవిడ వెళితే పారిపోయిందనకూడదు....మీ వస్తువులేమైనా ంగతనం చేసి పారిపోయిందా? లేక ఆవిడేమైనా మీ మీద డిపెండెంటా? ్లో బాగాలేక మీ ఇంటికొస్తే నానా మాటలూ అని, మీ ఇష్టం వచ్చినట్లు వర్తిస్తే ఆవిడ ఎందుకు సహిస్తుందీ?" కోపంగానే అన్నాను.

"చూశారా....ఎంతైనా వాళ్ళు వాళ్ళు ఒకటి. పెద్దా చిన్నా చూడ ా మిమ్మల్ని ఎలా తీసిపారేసి మాట్లాడుతోందో విన్నారా?" సువర్చల కర్ ని రెచ్చగొట్టింది.

సుధాకర్ ఆవిడ్ని నానా మాటలూ అన్నాడు.

జయంత్ కలుగజేసుకుని "ఇక్కడ గొడవచెయ్యడం కాదు.... డికి వెళ్ళిపోయిందో చూడండి. అసలే ఒంట్లో బాగాలేని మనిషి" న్నాడు.

కాసేపు అరిచి వాళ్ళు వెళ్ళిపోయారు.

పెద్దమ్మ ఎక్కడికి వెళ్ళుంటుందో పాపం! నా మనసంతా పాడై యింది. ఇందిర గారికి ఫోన్ చేశాను.

ఆవిడ నేనెవరో తెలిశాకా చెప్పింది. "ఆవిడ తన ఇంట్లోనే వుంది. వీధి తలుపు లాక్ చేసుకుని వెనకనుండి మసుల్తోంది. ఫోన్ కూడా య్యడం లేదుట. నేను వెళ్ళి భోజనం యిచ్చి వచ్చాను. ఆవిడ పాత పని షి మళ్ళీ వచ్చేసింది. నువ్వేం దిగులు పడాల్సిన పనిలేదు. పోయేదాకా క్కడ ఒంటరిగానే వుంటానంటోంది" అంది.

నాకెంతో రిలీఫ్గా అనిపించింది. "ఈసారి ఒంట్లో బాగాలేకపోతే క్కి కాదు....నాకు ఫోన్ చెయ్యమని పనిమనిషికి నా నెంబర్ ండి" అన్నాను.

ఇంట్లో వాతావరణం ఎంతో ప్రశాంతంగా వుంది. జయంత్ ఆఫీస్ నుండి త్వరగా రావడం, నాతో మాట్లాడటం, పిల్లలతో ఆడడం చేస్తున్నాడు. నేనెప్పుడూ వప్పీ విషయం అతని ముందు ఎత్తలేదు.

వైజాగ్ నుండి ఆడబిడ్డ ఫోన్ చేసింది. "మైత్రి అంటే వప్పి ఇంట్లోంచి గెంటేసింది. హాస్టల్లో వున్నానని మా బావగారమ్మాయి ఒకటే ఏడుపు! ఏమైందీ నీకూ? అది మా తమ్ముడిల్లు....మొత్తం అధికారాలు నీవే అనుకుంటున్నావా? మా అత్తగారి ముందు నాకెంత పరువుపోయిందో తెలుసా?"

ఆమె వాగ్ధోరణిని ఆపుతూ అన్నాను. "మీ తమ్ముడితో మాట్లాడండి" అని జయంత్‌కి రిసీవర్ ఇచ్చేశాను.

అతను అయోమయంగా చూసి "అక్కా! నువ్వా? ఏమిటీ....వప్పి విషయమా? నెల రోజులు అంటే సరే అన్నాను. ఇన్ని రోజులంటే మా ఇంట్లో ఇబ్బందేకదా. పిల్లలకీ పెద్దగా నచ్చలేదు. మైత్రిదేం తప్పుంది? అది చెప్పేది నమ్మకు. మైత్రి కాబట్టి ఆమె ఏం చేసినా సహనంతో భరించింది. ఒక్క మాట కూడా అనలేదు. ఇంక నువ్వు చీటికీ మాటికీ ఫోన్లు చేసి నా భార్యతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మానుకుంటే మంచిది.... అవును....ఇంట్లో ఇల్లాలి ఇష్టమే నడుస్తుంది. మీ ఇంట్లో అయినా అంతే. బై" అతనే ఫోర్సుగా క్రెడిల్ చేసేసాడు.

శ్రీయ పుస్తకం మొహానికి అడ్డంపెట్టుకుని నా ముఖంలో భావాలే గమనిస్తోంది."

జయంత్ వెళ్ళగానే నా వైపు చూసి బొటనవేలు చూపిస్తూ నవ్వింది.

"శ్రీయా! పరీక్షలొస్తున్నాయి చదువుకో. సాకేత్ ఇచ్చిన పెన్ అతనికి రిటర్న్ చేసెయ్యి" చెప్పాను.

"అది గిఫ్ట్."



"గిఫ్ట్స్ తల్లిదండ్రుల సంపాదనతో కాదు....స్వంతంగా సంపాదించి కొనిపెట్టాలి" మెత్తగా అయినా తీర్మానంలా చెప్పాను.

శ్రీయ ఫోన్‌చేస్తే సాకేత్ వాళ్ళమ్మ ఏదో మాట్లాడింది. ఒక రోజంతా అది మూడీగా మారింది. సాకేత్ సెల్ ఒక ఫ్రెండ్ చేత పంపించింది.

సాకేత్ ఇంజనీరింగ్ సీటొచ్చిందని కేరళా వెళ్ళిపోయాడని వాళ్ళమ్మ నాతో చెప్పింది.

ఐదు సంవత్సరాలు దూరంగా వుంటారు. కనిపించకపోతే, ముట్టుకోకపోతే పోయే ఆకర్షణయితే మొదటి మూడు నెలల్లోనే పోతుంది. అలాగాకుండా ఒకవేళ ఈ స్నేహం నిలిచేవుంటే ఆలోచిద్దాం అనుకున్నాను.

శ్రీయకి మళ్ళీ కొత్తస్నేహాలయ్యాయి.

"హో యార్....సీయూ యార్...." అని మళ్ళీ ఫోన్‌లో విరగబడి నవ్వుతూ మాట్లాడుతోంది.

నాకు కావాల్సిందీ అదే....అది ఆనందంగా వుండటం.

• • • •

ఆరోజు ప్రొద్దుటే దేవుడికి గారెలు చేసి నైవేద్యం పెట్టాను. తేజా పుట్టినరోజు. ఇంట్లో ఒకటే సందడి.

ఒక బాక్స్‌లో గారెలూ, అల్లం పచ్చడీ పెట్టుకుని బయటికి వచ్చాను.

జయంత్ పిల్లల్ని తీసుకుని ఆఫీస్‌కి వెళుతున్నాడు.

"రా....నిన్నూ డ్రాప్‌చేసి వెళ్తాను" అన్నాడు.

"నన్నా?" ఆశ్చర్యంగా చూసాను.

"నువ్వు అవి ఎవరికి తీసుకువెళుతున్నావో నాకు తెలుసు" అన్నాడు. అతని గొంతులో వ్యంగ్యం కనబడలేదు.

నేను మాట్లాడకుండా కారెక్కి కూర్చున్నాను.

మొదట తేజానీ, తర్వాత శ్రీయనీ బస్‌స్టాప్‌లో దింపాడు. ఆ తర్వాత "మీ ఫ్రెండ్ ఇల్లెక్కడ?" అడిగాడు.

"ఎక్కడుందేమో.... తెలీదు" కిసుక్కున నవ్వాను.

"ఏయ్...." నన్ను తలమీద చిన్నగా కొట్టాడు.

నేను కుమార్ ఇల్లు చూపించాను.

"లోపలికి రండి" దిగుతూ పిలిచాను.

అతను సంకోచించాడు.

ఈలోగా పనిమనిషి తొంగిచూసి, వెళ్ళి అతనికి చెప్పినట్లుంది. పైజామాలో బయటకొచ్చాడు కుమార్.

"రండి.... ప్లీజ్ కమిన్" ఆహ్వానించాడు.

జయంత్ దిగి లోపలికొచ్చాడు.

ఇద్దరూ కరచాలనం చేసుకున్నారు.

కుమార్ కాఫీ ఆఫర్ చేశాడు. ఒద్దన్నాం. జయంత్ ఇంటిని పరిశీలించి చూసి "గుడ్ టేస్ట్" అని మెచ్చుకున్నాడు.

నేను అతనికి తేజా పుట్టినరోజు అని చెప్పి గారెలు ఇచ్చాను.

"మీరు సాయంత్రం మాతో కలిసి డిన్నర్‌కి రావాలి" సడెన్‌గా జయంత్ ప్రపోజ్ చేసాడు.

"నేనా!" కుమార్ ఆశ్చర్యపోయాడు.

కుమార్ తనకి ఎంత అలవాటు లేదనితప్పించుకోజూసినా జయంత్ వినలేదు.

చివరికి ఒప్పుకున్నాడు.

• • • •

సాయంత్రం.... నేను గ్రీన్ అంచున్న క్రీమ్‌కలర్ గద్వాల్ సిల్క్ చీర కట్టుకున్నాను.

జయంత్ మల్లెపూలు తెచ్చాడు.



శ్రీయా, తేజ కొత్తబట్టల్లో ఉషారుగా తయారయి కెమేరాతో మా ఇద్దర్నీ ఫోటోలు తీశారు.

"ఈలోగా "పార్కు అంకుల్.... హౌ ఆర్ యూ" అని తేజ అరి ది.

కుమార్ తేజ కోసం వీడియోగేమ్స్ కొనుక్కొచ్చాడు. అతన్ని తో పాటు నిలబెట్టి ఫోటో తీసారు.

అందరం కలిసి డిన్నర్‌కి వెళ్ళాం.

ఆరోజు జయంత్, కుమార్ మాట్లాడుకుంటుంటే నేను శ్రోతనే య్యాను. మధ్యలోకి వెళ్ళలేకపోయాను. కుమార్ ఏ విషయమైనా ంకషంగా చర్చించగలడు.

ఆ రాత్రి నాకు అర్థమైంది....జయంత్ కూడా కావాలనే మా డ్‌షిప్ బాండ్‌లోకి ప్రవేశించాడు. అతనూ కుమార్‌తో స్నేహం చుకున్నాడు.

"నాకు తెలీకుండా నువ్వు అతని దగ్గరకు వెళ్ళడం, అతని గురించి చించడం నాకిష్టంలేదు....నాతోనే మాట్లాడు. నాకు తెలిసేటట్లే రా....అతన్నీ రానీ. నేను మనశ్శాంతిగా వుంటాను" అన్నాడు.

నేను అతని ఈర్ష్యకి నవ్వి అతని జుట్టు చెరిపి "నేను శారీరకంగా న్నారుగా. మానసికంగా ఏం ఆలోచించినా పరవాలేదన్నారుగా" న్నాను.

"తెలియక అన్నాను. అమ్మో....అదీ చాలా బాధే...." అన్నాడు.

"అదే ఎక్కువ బాధ. ఇప్పుడు తెలిసిందా?" ఉడికించాను.

"ఆ....ఇప్పుడే తెలిసింది. ఈ అందమైన అమ్మాయిని నేను ఇంతగా మిస్తున్నానని!" నా మెడ ఒంపులో మొహం దాచుకుంటూ అన్నాడు.

మా పెళ్ళయాకా అతనిచ్చిన అతి పెద్ద....అతి అందమైన....అతి విలువైన కాంప్లిమెంట్ అది.

ఇప్పుడు కుమార్ స్నేహం నాకు మాత్రమే కాదు....మాకు సంబంధించిన విషయం అన్న మాట. "జయంత్‌ని ఏమో అనుకున్నాను గానీ... హీ ఈజ్ వెరీ క్లెవర్" మురిపెంగా అనుకున్నాను.

అన్ని పేపర్లలో మధుమతి ఉదంతం, అందులో నా పేరూ పడ్డాకా మా వీధిలో నేను చాలా పాపులర్ అయిపోయాను.

మా కాలనీ లేడీస్ క్లబ్‌కి వైస్‌ప్రెసిడెంట్‌గా వుండమని వాళ్ళు ఒకటే బలవంతం చేశారు. జయంత్ కూడా చేరమని సలహా ఇచ్చారు.

ఇప్పుడు నాకు తీరిక అనేదే లేకుండా పోయింది.

కానీ....మధుమతి జ్ఞాపకాలు మాత్రం అప్పుడప్పుడూ చుట్టుముట్టి నన్ను దోషిని చేసి నిలబెడ్తాయి.

తేజా బడినుండి ఆనందంగా పరిగెత్తుకొచ్చాడు. చేతిలో ఏదో ఇన్విటేషన్ వుంది.

"ఇదేమిటో చెప్పుకో" అన్నాడు.

"స్కూల్ డేనా?" అడిగాను.

"కాదు....ఓడిపోయావు" నాకు చూపించాడు.

చంద్రవదన్ రిసార్ట్స్ వాళ్ళ ఆహ్వానం.... మొదటిసారి అక్కడే కుమార్‌ని....కాదు....కార్తీక్‌ని కలిశాను.

"ఈసారి మీనాక్షి అమ్మమ్మ రావలసిందే" చెప్పాడు.

"సరే" అని నేను కుమార్‌కి ఫోన్‌చేద్దాం అనుకుంటుండే, కుమారే వచ్చాడు.



"ఇప్పుడే ఇన్విటేషన్ చూశాను కార్తీక్" అన్నాను.

"ఈసారి కొన్ని బాధ్యతలు నీమీద కూడా వేస్తున్నాను. ఇదిగో ఈ తీసుకో....ఫండ్స్ కోసం ఈ కాలేజెస్‌కి నువ్వెళ్ళాలి" అతను నాకు లు అప్పజెప్పాడు.

చాలా పొద్దుపోయిందాకా ఇద్దరం ఎరేంజ్‌మెంట్స్ గురించి మాట్లాడు న్నాం.

మధ్యలో జయంత్ ఆఫీస్ నుండి వచ్చాడు.

మేం ఇద్దరం బిజీగా పనిచేస్తుంటే తనే కాఫీ కలిపి తీసుకొచ్చి చ్చాడు.

"యూ ఆర్ లక్కీ!" కార్తీక్ అని నవ్వాడు.

"నో....యూ ఆర్ లక్కీ! నాకోసం ఇన్నేళ్ళలో ఎప్పుడూ కాఫీ లేదు" అన్నాను.

జయంత్ కూడా కాసేపు మా కబుర్లలో పార్టిసిపేట్ చేశాక, ర్ వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి మీనాక్షి పెద్దమ్మకి ఫోన్ చేశాను. చంద్రవదన్ రిసా ర్ట్‌లో జరిగే 'గ్రాండ్ పేరెంట్స్ డే' గురించి చెప్పాను.

"రావాలనే వుంది కానీ....నా మీద ఒక బాధ్యత పడింది. ఆవిడ తం నా గెస్ట్! ఒంట్లో బాలేదు. ఒక్కదాన్ని వదిలి రాలేను" అంది.

నేను డిసప్పాయింట్ అయ్యాను. కానీ పెద్దమ్మ తీరు తెలిసి ఏమీ లేదు.

ఈసారి తేజా పట్టుపట్టి మా అమ్మనీ, నాన్ననీ పిలిపించాడు.

వాళ్ళు ఇంటికి రాగానే ఇల్లంతా సందడిగా మారింది. ఇంట్లో పెద్ద న్న తీరే పేరు.

కార్తీక్‌కీ, నాకూ అయితే ఒక్క నిమిషం తీరికలేదు.

రేపు ఫంక్షన్ అనగా రాత్రి కార్తీక్ ఇంటినుండి మా ఇంటికొస్తుం తగా చెప్పాడు.

"మైత్రీ! నీకో విషయం తెలుసా? నేను మౌంట్ అబూ వెళుతు న్నాను" అన్నాడు.

"ఎన్ని రోజులు?" అడిగాను.

"రోజులు కాదు. నెలలో.... సంవత్సరాలో తెలీదు. 'రిస్కవర్ యువర్ సెల్ఫ్' ప్రోగ్రాంకి గైడ్‌గా వెళుతున్నాను. వాళ్ళు చాలాకాలంగా ఈ విషయం అడుగుతున్నారు. చివరికి సరే అన్నాను. ఒంటరి బ్రతుకు ఎక్కడైతేనేం?" అన్నాడు.

ఒక్కసారిగా నా మనసంతా శూన్యం ఆవరించింది.

ఇప్పుడు నాకు జయంత్, పిల్లలూ, అమ్మా నాన్నా అందరూ వున్నారు. కానీ మళ్ళీ స్నేహం దూరమైపోతోంది.

"ఏం....మాట్లాడవేమిటి?" అడిగాడు.

"కార్తీక్....మళ్ళీ నా మనసుకో తోడు లేక బాధపడాల్సిందేనా?" నా గొంతు రుద్ధమైంది.

"పిచ్చి! అతను చనువుగా నా తలమీద చెయ్యివేశాడు.

"ఎంతో బావుంది నిన్నూ, జయంత్‌నీ, పిల్లల్నీ అలా ముచ్చటగా చూస్తుంటే. ఆ ఫోటో నాతోపాటు తీసుకెళుతున్నాను. ఎప్పుడు వుండలే ననిపిస్తే అప్పుడు వచ్చేస్తాను" అన్నాడు.

నాకెందుకో అతను నానుండి పారిపోతున్నాడనిపించింది.

"ఆరోజు నువ్వు కిటికీలోనుండి అలా నీ ఎడ్రెస్ రాసిన రుమాలు బయట పారెయ్యకుండా వుండి వుంటే...." కార్తీక్ నవ్వుతూనే అన్నప్పటికీ ఆ మాటల వెనుక భారం వున్నట్లు నాకు అనిపించింది. "ఒక స్నేహితుడ్ని పోగొట్టుకునేదాన్ని" అన్నాను.



మధుమతి ఎప్పుడో నాతో అన్నమాటలు జ్ఞాపకం వచ్చాయి.

'భర్తలు దొరకడం తేలిక....స్నేహితులు దొరకడం కష్టం.'

• • • •

చంద్రసదన్ రిసార్ట్సులో ఆరోజు నవ్వులు పువ్వులతో పోటీ యి.

ఎక్కడ చూసినా కోలాహలం. పిల్లలూ, వృద్ధులూ ఒక్కటై ది....పరుగులు....మాటలు. ఎక్కడ చూసినా సందడి. ఒంటరితనాన్ని కోలా తీసుకుని తరుముతున్నట్లు అనిపించింది.

అంత కోలాహలంలోనూ కార్తీక్ ఒంటరిగా కూర్చుని గాలిపటాలు తూ కనిపించాడు. అతనికి ఎందుకో గాలిపటం అంటే అంత ఇష్టం. ఎటు వీస్తే అటు స్వేచ్ఛగా ఎగరాలని ప్రయత్నిస్తుందనా?

గీతాంజలి దాదా గొంతులో వినిపిస్తోంది దూరంగా....

"చిత్త జెథా భొయ శూన్య....ఉచ్చ జెథా శిర్,
జ్ఞాన జెథా ముక్తొ, జెథా గృహేర్ ప్రాచీర్"

అంటే....
ఎక్కడ మనసు నిర్భయంగా వుంటుందో
ఎక్కడ మనుషులు తలెత్తి తిరుగుతారో
ఎక్కడ జ్ఞానం నిరివిగా వెలుస్తుందో
సంసారం గోడల మధ్య ఎక్కడ భాగాల
క్రింద ప్రపంచం విడిపోలేదో....
ఆ స్వేచ్ఛా స్వర్గానికి తండ్రీ, నా దేశాన్ని మేల్కొలుపు!

కార్తీక్ పక్కనే కూర్చున్నాను.

అతను చేతిలో గాలిపటం క్రిందపెట్టి పక్కనేవున్న పెయింట్ లోంచి సున్నం తీసి నా ముక్కుమీద అంటించాడు....అల్లరిగా!

"మళ్ళీ రేపటినుండి ఒంటరిగా...." మాట పూర్తి చెయ్యలేక పోయాను.

"అటు చూడు....ఆ వృద్ధులంతా నీ వాళ్ళు....వాళ్ళకి నీ అవసరం వుంది. వాళ్ళతో గడుపు. కృతజ్ఞతతో కరిగిపోతారు" దూరంగా చెయ్యి పెట్టి వీల్ చైర్స్‌లో కూర్చుని ఆటలు చూస్తున్న వృద్ధుల్ని చూపించాడు.

"అయినా...." అన్నాను.

"జయంత్‌కి నీ అవసరం తెలిసింది. అతనితో స్నేహం చెయ్యి" చెప్పాడు.

అది మామూలుగా అన్న మాటైనా నాకు గురూపదేశంలా వినిపించింది.

తల వూపాను.

• • • •

ఇంటికొచ్చాక జయంత్ చెప్పాడు "నీకు మీ మీనాక్షి పెద్దమ్మ దగ్గర్నుండి ఫోన్ రెండుసార్లు వచ్చింది" కాలర్ ఐడి చూస్తూ చెప్పాడు.

"పెద్దమ్మ మళ్ళీ ఎవరో అనాధకి సాయం చెయ్యమంటుంది....ప్రాణం మీదకొచ్చిందే మైత్రి! అంటుంది" నవ్వుతూ అని ఫోన్ తీసుకున్నాను.

"కుమార్ మౌంట్ అబూ వెళుతున్నాడుట" జయంత్ చెప్పాడు.

"అవును! మీకెప్పుడు చెప్పాడూ?" విస్మయంగా అడిగాను.

"ఆఫీస్‌లో వున్నప్పుడు వచ్చి కలిసాడు. నీ గురించి మాట్లాడాడు."

నేను తల వంచుకుని గోళ్ళు చూసుకుంటూ వుండిపోయాను. చాలా ఇబ్బందిగా అనిపించింది.



"ఆ అమాయకపు పిల్ల అనన్య సామాన్యమైన స్నేహశీలి, మృదు స్వభావి. జీవిత ప్రయాణంలో ఒకసారి నాకే ముందుగా కలిసింది. ఆ తర్వాత మీతో కలిసి మీ స్టేషన్‌లో దిగిపోయింది. కలగన్నంతసేపే మా పరిచయం. మళ్ళీ కలిస్తే ఆ అందమైన స్వప్నం కరిగిపోతుందేమో అనుకుని దూరంగా వున్నాను. కానీ....దగ్గరకొచ్చిన కొద్దీ ఆ పవిత్రత అర్థం అయింది. మీరు అదృష్టవంతులు....నాకో మాట ఇవ్వాలి....ఆమెకు ఎప్పుడూ కష్టం కలిగించకూడదు" అన్నాడు.

నేను నెమ్మదిగా తలెత్తి జయంత్ మొహంలో భావాలు గమనించాను.

"అతనితో మాట్లాడాక తెలిసింది....స్నేహం నిజంగా అంత గొప్పగా వుంటుందని" అన్నాడు.

నేను ఆనందంగా చూసాను.

"అతను వెళ్ళిపోతున్నాడని దిగులుగా వుందా?" నామీద చెయ్యి వేసి గుండెలకి అదుముకుంటూ అడిగాడు.

"ఊ....కానీ ఇప్పుడు మీతో నా భావాలన్నీ పంచుకోవాలనుకుంటున్నాను. అంత దిగులుండదు" సిన్సియర్‌గా చెప్పాను.

అతను ఒవాబుగా తల నిమిరాడు.

క్రింద అమ్మా నాన్నల కబుర్లూ, పిల్లల నవ్వులూ వినిపిస్తున్నాయి.

ట్రింగ్....ట్రింగ్....ట్రింగ్....ఫోన్ మోగింది.

నేను కదలబోతుంటే జయంత్ గట్టిగా హత్తుకున్నాడు.

"అబ్బా....ఉండండి" నేను విడిపించుకుని ఫోన్ తీసుకున్నాను.

"హలో...."

"హలో... మైత్రి!"

ఆ స్వరం ఎక్కడో దిగంతాల అవతలి నుండి వస్తున్నట్లుంది.

"ఎవరూ?" సంభ్రమంగా అడిగాను.

"మైత్రీ....నేనే....నీ మధుని...."

"మధూ!!" బిగ్గరగా అరిచేసాను.

• • • •

మధుమతి పాలనురగలాంటి చీరలో చక్కనమ్మ చిక్కినా అందమే అన్నట్లు....కర్పూరం బొమ్మలా కూర్చుని వుంది.

ఆమె ఒడిలో తల వాల్చి నేను వెక్కి వెక్కి ఏడుస్తున్నాను.

ఆమె ప్రేమగా, దయగా నా ముంగురులు సవరిస్తోంది. ఎంత చల్లని స్పర్శ!

"ఆ రోజు వ్యాన్ లోయలోకి పడిపోయాక మధుమతి కోసం ఎవరూ వెతకలేదుట. చచ్చిపోయిందని రాసుకుని వెళ్ళిపోయారుట పోలీసులు. మూడు రోజులు గమ్యం తెలీకుండా నడిచి హైద్రాబాదు వైపొచ్చే బస్సు పట్టుకుని కండక్టర్ని బతిమాలి ఇక్కడికి చేరింది.

"నేను మానసిక చికిత్సా కేంద్రానికి వెళ్ళినప్పుడే ఈమెని కలిసాను. నా ఎడ్రెస్ ఇచ్చాను....అది పట్టుకుని అతి కష్టంమీద నా దగ్గరికి వచ్చింది" పెద్దమ్మ చెపుతోంది.

"మరి....నా గురించెలా తెలిసింది మధూ?" ఆతృతగా అడిగాను.

"ఈ రోజే ఆస్పత్రినుండి ఇంటికి తీసుకొచ్చారు పెద్దమ్మ....ఏ ఆశతో బ్రతకాలి? నాకు ఎవరున్నారని? ఈ పెద్దావిడకి నేను కాలి వంకెలనయ్యానా అనుకుంటూ బెడ్ మీద నుండి లేచి చుట్టూ చూస్తే రెండు జడలు ముందుకి వేసుకుని 'నేనున్నాను' అన్నట్టుగా నా మైత్రి ఫోటో టేబుల్ మీద కనిపించింది. గట్టిగా అరిచేసాను. అంతే!" మధు కళ్ళనిండా నీళ్ళతో నన్ను కౌగిలించుకుంది.

"తప్పు! వంశీ ఒప్పుకోడు" ఆమె కన్నీళ్ళు తుడిచాను.



"నేను చచ్చిపోయినట్లుగా ప్రూఫ్ సృష్టించారు మొత్తానికి" మధుమతి నిర్లిప్తంగా నవ్వింది.

"ఎన్ని కష్టాలు పడ్డావు మధూ!" ఆమె చెక్కిళ్ళు నిమురుతూ అన్నాను.

కుమార్ ఆమెవైపు భక్తిగా చూస్తూ నమస్కారం పెట్టాడు.

"మీ గురించి తెలుసుకున్నకొద్దీ దేవుడిమీద కోపం పెరిగిపోయింది. ఇప్పుడు కాస్త తీరింది" అన్నాడు.

దాదా ఆమె తల నిమిరి "చిరంజీవ" అన్నారు.

జయంత్, పిల్లలూ దూరంగా నిలబడి కుతూహలంగా మా ప్రపంచంలోకి రావాలా, వద్దా అన్నట్లు చూస్తున్నారు.

"మధూ! మా వారూ, నా పిల్లలూ శ్రీయా, తేజా!" పరిచయం చేసాను.

మధు పిల్లలకోసం చేతులు జాపింది.

వాళ్ళని దగ్గరకి తీసుకుని నా కళ్ళల్లో కాంతుల్ని చూసింది. జయంత్ వైపు కృతజ్ఞతగా చూసింది.

"ఎన్ని కష్టాలుపడ్డావు తల్లీ?" అమ్మ కంటతడి పెట్టింది.

"ఎంతమంది దుర్మార్గులున్నారమ్మా ఈ లోకంలో?" నాన్న బాధగా అన్నారు.

"కాదు. చాలామంది మంచివాళ్ళున్నారు. బాబాయ్, మీరూ, మైత్రీ, కార్తీక్, దాదా....రంగా, నన్ను ఫ్రీగా బస్సెక్కించుకున్న కండక్టరూ!"

ఆమె ఇంకా ఇంత పాజిటివ్‌గా ఆలోచించగలుగుతోందా....ఆశ్చర్యపోయాను.

దటీజ్ మధుమతి!

• • • •

# ఉపసంహారం

మధుమతి ఫోటోలూ, ఆమె కథా అన్ని స్థానిక దినపత్రికల్లో అచ్చయ్యేట్లు చూపారు దాదా. ఆమె పరశురాముడి మీదా, గోపాల్ మీద కేసు ఫైలు చేసింది.

ఆ ప్రతికోపం కాదు....ఆశయం కోసం. ఇప్పుడు ఆమె ఒంటరిది కాదు. మేమంతా ఆమెతో వున్నాం.

మంచి కలలు కన్న నవసమాజ నిర్మాణానికి ఆమెతోపాటు కృషి చేస్తాం. ఆమెతోపాటు కలలన్నీ ఏరి హారం పేనుతాం.

'ఏదీ నిన్నటి స్వప్నం?'

"Where the mind is led forward by thee into ever widening thought and action.

In to the heaven of freedom, My father let my country awake."

—టాగోర్

—: శుభం :—